అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

www.navatelangana.com

సోమవారం 17-03-2025

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 11 సంచిక : 75

Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar

16 పేజీలు వెల : 6.50



ఎట్టకేలకు..

క్రూ-10 మిషన్‌తో ఐఎస్ఎస్ అనుసంధానం విజయవంతం

నలుగురు వ్యోమగాములకు సునీత, విల్మోర్‌లు స్వాగతం

వివరాలు 15లో..



యెమన్‌పై అమెరికా వైమానిక దాడులు

హైతీలే లక్ష్యంగా విరుచుకుపడుతున్న దళాలు

31 మంది మృతి : 100 మందికి పైగా గాయాలు

మా నౌకలు, ఆస్తుల రక్షణకే : ట్రంప్

ఇరాన్‌కూ హెచ్చరికలు

ప్రతీకార దాడులు తప్పవన్న రెబల్స్

సన్నా (ఎమన్) : అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఆదేశాలతో ఆ దేశ సైనిక దళాలు యెమన్‌పై పెద్ద ఎత్తున వైమానిక దాడులు జరిపాయి. హైతీ రెబల్స్ అధీనంలో ఉన్న ప్రాంతాలే లక్ష్యంగా జరిగిన ఈ దాడుల్లో కనీసం 31 మంది చనిపోయారు. మరోవైపు ఇరాన్ మద్దతు ఇస్తున్న హైతీ రెబల్స్‌కు ట్రంప్ తాజాగా హెచ్చరికలు జారీ చేశారు. కీలకమైన ఎర్ర సముద్ర కారిడార్‌లో ప్రయాణిస్తున్న నౌకలపై దాడులు ఆపేవరకూ హైతీలపై ప్రాణాంతక ఆయుధాలతో విరుచుకుపడు తూనే ఉంటామని స్పష్టం చేశారు. తీవ్రమైన శిక్షలు, విధ్వంసం, విపత్తు తప్పవని ...15లో





కేసీఆర్ చిట్టా విప్పుతా

అసెంబ్లీలో ఇప్పటిదాకా చెప్పింది సగమే

హైదరాబాద్‌తో సమానంగా వరంగల్‌ను అభివృద్ధి చేస్తాం : స్టేషన్ ఘన్‌పూర్ బహిరంగసభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

అసెంబ్లీలో కేసీఆర్ చేసిన పాపల చిట్టా చెప్పా. అది కేవలం ఇంటర్వెల్ మాత్రమే.అసెంబ్లీ సమావేశాలు పూర్తయ్యేలోపు మొత్తం చిట్టా విప్పి, ప్రజల ముందు పెడతానని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి అన్నారు. ధనిక రాష్ట్రంగా తెలంగాణను కేసీఆర్‌కు అప్పగిస్తే దాన్ని దివాళా రాష్ట్రంగా తమకు అప్పగించారని తెలిపారు. పదేండ్లలో ఆయన చేసిన అప్పు రూ. 8 లక్షల 29 వేల కోట్లు కాగా, తాము అధికారంలోకి వచ్చాక అసలు, మిత్తి కలిపి రూ. 1 లక్ష 53 వేల కోట్లు చెల్లించామని చెప్పారు. ఆ డబ్బులే ఉండుంటే ఇల్లు లేని పేదలందరికీ ఇండ్లు కట్టించి ఇవ్వొచ్చనీ, మరో 70 లక్షల మందికి రైతు రుణమాఫీ చేయొచ్చని అన్నారు. జనగామ జిల్లా స్టేషన్ ఘన్‌పూర్‌లో రూ.800 కోట్ల నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆదివారంనాడాయన శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా శివునిపల్లిలో జరిగిన 'ప్రజాపాలన-ప్రగతి బాట' బహిరంగసభలో మాట్లాడారు. అధికారం ఉంటే తప్ప కేసీఆర్ ప్రజల్లోకి రాలేరా...అని ప్రశ్నించారు. ఆయన బయటకు రాకుండా కొడుకు, అల్లుడిని ఊరి మీదకు వదులుతున్నాడని విమర్శించారు. జనంలోకి రానప్పుడు ఆయనకు ప్రతిపక్ష హోదా, జీతభత్యాలు ఎందుకని అడిగారు. క్యాప్సికం పండిస్తే కోట్లు వస్తాయన్న కేసీఆర్.. ఆ టెక్నిక్ ఏమిటో ప్రజలకు చెప్పాలని వ్యంగ్యంగా అన్నారు. వ్యవసాయంలో ఆయన లక్ష కోట్ల సంపాదన నైపుణ్యం ఏంటో వివరించాలని కోరారు. వెయ్యి మంది యువకుల్ని ఆయన ఫామ్ హౌస్‌కు పంపిస్తామనీ, ఆ టెక్నిక్‌లు ఏంటో వారికి నేర్పించాలన్నారు. కేసీఆర్ తెలంగాణ జాతిపిత అని హరీశ్‌రావు అనడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన ఎవరికి జాతిపిత అని ప్రశ్నించారు. మందు వాసన లేనిదే కేసీఆర్ నిద్ర లేవరని అన్నారు. తెలంగాణకు జాతిపిత అంటే కొండా లక్ష్మణ్ బాపూజీ, జయశంకర్ వంటి వారు అవుతారే ...7లో

ఓరుగల్లు కీలకపాత్ర

తెలంగాణ ఉద్యమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలు, యూనివర్సిటీ విద్యార్థులు కీలక పాత్ర పోషించారని ముఖ్యమంత్రి తెలిపారు. వరంగల్‌ను హైదరాబాద్‌తో సమానంగా అభివృద్ధి చేస్తామని భరోసా ఇచ్చారు.

ఇచ్చిన హామీలు నెరవేరుస్తాం..

ఎన్ని కష్టాలు ఉన్నా ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలు అమలు చేసే ప్రయత్నం చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. రాష్ట్రంలో 150 కోట్ల మంది ఆడబిడ్డలు ఉచిత బస్సు ప్రయాణాన్ని వినియోగించుకున్నారనీ, దానికోసం ఆర్టీసీకి ప్రభుత్వం రూ. 5005 కోట్లు ఇచ్చిందని తెలిపారు. 50 లక్షల కుటుంబాలకు 200 యూనిట్లు ఉచిత కరెంటు ఇస్తున్నామన్నారు. రూ.20 వేల 610 కోట్ల సొమ్ముతో రైతు రుణమాఫీ చేశామన్నారు. నిరుద్యోగ యువకులకు 57,946 ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని చెప్పారు.

జారుకుంటున్నారు

భారత మార్కెట్లపై విదేశీ ఇన్వెస్టర్ల అనాసక్తి



ఎఫ్ఐఐల అమ్మకాల వెల్లువ

ఈ ఏడాదిలో రూ.1.42 లక్షల కోట్ల విక్రయాలు

గత వారంలో రూ.30వేల కోట్లకు పైగా వెనక్కి

చైనాకు పెట్టుబడుల తరలింపు

ముంబయి : భారత స్టాక్ మార్కెట్లపై విదేశీ ఇన్వెస్టర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దేశీయంగా ఎలాంటి సానుకూల ఆర్థిక పరిణామాలు కానరాకపోగా.. అంతర్జాతీయంగా అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ విధానాలు దలాల్ స్ట్రీట్‌కు ప్రతికూలంగా మారాయి. ఈ నేపథ్యంలోనే విదేశీ సంస్థాగత మదుపర్లు (ఎఫ్ఐఐ) తమ ...15లో

అమెరికాలో తుపాను బీభత్సం



32 మందికి పైనే మృతి

రెండు లక్షల ఇండ్లు, వ్యాపారాలకు పవర్ కట్

వాషింగ్టన్ : అమెరికాలోని అనేక రాష్ట్రాల్లో టోర్నడోలు అల్లకల్లోలాన్ని సష్టిస్తున్నాయి. భయానకంగా ఉన్న పరిస్థితుల నేపథ్యంలో టోర్నడో ప్రభావిత ప్రాంతాల్లో శుక్రవారం నుంచి ఇప్పటివరకు 32 మంది మరణించారు.

ఈ రాష్ట్రాల్లో టోర్నడోల ప్రళయం..

టోర్నడోల కారణంగా అమెరికా వ్యాప్తంగా మొత్తం ...6లో

ఇంకెప్పుడు?

ఆరేండ్లుగా లోక్‌సభ డిప్యూటీ స్పీకర్ పదవి ఖాళీ

కేంద్రం ఇంకా ఎందుకు భర్తీ చేయలేదు?

రాజ్యాంగ ఉల్లంఘన జరుగుతోంది : ప్రతిపక్షాలు, రాజ్యాంగ నిపుణుల ప్రశ్న



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

గత ఆరేండ్లుగా లోక్‌సభ డిప్యూటీ స్పీకర్ పదవి ఖాళీగా ఉంది. కేంద్ర ప్రభుత్వం ఇంకా ఎందుకు భర్తీ చేయలేదని ప్రతిపక్షాలు, రాజ్యాంగ నిపుణులు ప్రశ్నిస్తున్నారు. పార్లమెంటరీ వ్యవస్థలో డిప్యూటీ స్పీకర్‌కు ముఖ్యమైన పాత్ర ఉందనీ, రాజ్యాంగం కల్పించే ఈ పదవిని నియమించకుండా కేంద్ర ప్రభుత్వం ఉల్లంఘిస్తున్నదని విమర్శిస్తున్నారు. గత 17వ లోక్‌సభలో ప్రభుత్వం డిప్యూటీ స్పీకర్‌ను నియమించలేదు. జూన్‌తో ఏడాది పూర్తి చేసుకోనున్న 18వ లోక్‌సభలో కూడా ఆ ఖాళీని భర్తీ చేయాలనే ఉద్దేశ్యం మోడీ సర్కారుకు లేదని ప్రతిపక్ష సభ్యులు విమర్శిస్తున్నారు. స్పీకర్‌తో జరిగిన సమావేశాల్లో ప్రతిపక్ష సభ్యులు డిప్యూటీ స్పీకర్ అంశాన్ని లేవనెత్తినప్పటికీ, ఆ పదవిని భర్తీ చేయడంలో ఎటువంటి పురోగతీ లేదని కాంగ్రెస్ సీనియర్ ఎంపీ ఒకరు అన్నారు. "డిప్యూటీ స్పీకర్ పదవి భర్తీ చేయడంపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని స్పీకర్ చెప్తున్నారు. ప్రభుత్వం ఆ పదవిని ప్రతిపక్షానికి ఇవ్వడానికి ఇష్టపడటం లేదు. పార్లమెంటరీ నిబంధనల ప్రకారం ఆ పదవి ప్రతిపక్ష పార్టీలకు వెళ్తుంది" అని ఆయన ...15లో

విమర్శలను స్వాగతిస్తా

అవి మరింత నిర్మాణాత్మకంగా ఉండాలి

ఆర్ఎస్ఎస్ నుంచి విలువలు నేర్చుకున్నా : పాడ్‌కాస్ట్‌లో ప్రధాని మోడీ 15లో..



నైట్ క్లబ్‌లో అగ్నిప్రమాదం..

50 మందికి పైగా మృతి..100 మందికి పైగా గాయాలు

యూరప్‌లోని నార్త్ మెసిడోనియాలో ఘటన.. 7లో..

భానుడి భగ భగ..

ఉత్తర తెలంగాణ జిల్లాల్లో అక్కడక్కడా వడగాల్పులు

వచ్చే రెండ్రోజులు 2 నుంచి 3 డిగ్రీల ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో వచ్చే రెండు రోజుల పాటు గరిష్ట ఉష్ణోగ్రతలు రెండు నుంచి మూడు డిగ్రీలు పెరిగే సూచనలున్నాయనీ, ఉత్తర తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో అక్కడక్కడా వడగాల్పులు వీచే అవకాశముం దనీ హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రధాన అధికారి డాక్టర్ కె.నాగరత్న ప్రకటించారు. అటు పిమ్మట గరిష్ట ఉష్ణోగ్రతలు కొన్ని రోజుల పాటు ఉష్ణోగ్రతలు తగ్గుతాయని పేర్కొన్నారు. తెలంగాణ మీదుగా దక్షిణ, ఆగ్నేయ దిశల నుంచి కిందిస్థాయి గాలులు వీస్తున్నాయని తెలిపారు. సోమ, మంగళవా రాల్లో పలు జిల్లాలో 41 నుంచి 44 డిగ్రీల వరకు నమోదయ్యే అవకాశాలున్నాయని సూచించారు. ఈ మేరకు ఆదిలాబాద్, జగిత్యాల, కొమ్రంభీమ్ ఆసిఫా బాద్, మంచిర్యాల, రాజన్నసిరిసిల్ల జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేశారు. పై జిల్లాల్లోని ప్రజలు ఎండ వేడి నుంచి ఉపశమనం పొందేందుకు పలు జాగ్రత్తలు తీసుకోవాలనీ, వీలైనంత ఎక్కువ మోతాదులో వాటర్, మరీ ఇబ్బందిగా ఉంటే ఓఆర్ఎస్ తీసుకోవాలని సూచించారు. మిగతా అన్ని జిల్లాల్లో 36 నుంచి 40 డిగ్రీల లోపు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశముండటంతో ఎల్లో హెచ్చరిక చేశారు.

ఆదివారం అత్యధికంగా ఉష్ణోగ్రతలు నమోదైన ప్రాంతాలు	
ఆదిలాబాద్	40.3 డిగ్రీలు
నిజామాబాద్	40.1 డిగ్రీలు
మహబూబ్‌నగర్	40 డిగ్రీలు
భద్రాచలం	40 డిగ్రీలు
మెదక్	39.4 డిగ్రీలు
హైదరాబాద్	39.2 డిగ్రీలు




ప్రజా సంక్షేమమే బడ్జెట్ లక్ష్యం కావాలి

శ్రామికులు, అణగారిన వర్గాలకు ప్రాధాన్యత ఉండాలి

బీఆర్ఎస్ అప్పులు చేసిందంటూ తప్పించుకోవడం సరికాదు

హామీలు నెరవేర్చకపోతే పోరాటాలు తప్పవు



గ్యారంటీల అమలుకు నిర్దిష్ట కేటాయింపులుండాలి

విద్యకు 20 శాతం, వైద్యానికి పది శాతం నిధులను ప్రతిపాదించాలి

రేషన్‌కార్డుదారులకు 14 రకాల సరుకులు ఇవ్వాలి వివరాలు 3లో..

గృహ వినియోగదారులకు 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించాలి

ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి కేంద్రం రూ.పది లక్షలు, రాష్ట్రం రూ.ఐదు లక్షలివ్వాలి

కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై అసెంబ్లీలో తీర్మానం చేయాలి

బీజేపీ విధానాలు, మతోన్మాదాన్ని కాంగ్రెస్, బీఆర్ఎస్ వ్యతిరేకించాలి :

నవతెలంగాణతో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ

ముఖాముఖీ

CPIM

'రాష్ట్ర బడ్జెట్ 2025-26లో కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన గ్యారంటీల అమలు కోసం నిర్దిష్టమైన కేటాయింపులుండాలి. శ్రామికులు, అణగారిన వర్గాల ప్రయోజనాలు, వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రాధాన్యతనివ్వాలి. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా బడ్జెట్‌ను రూపొందించాలి. ధనిక రాష్ట్రాన్ని బీఆర్ఎస్ అప్పుల రాష్ట్రంగా మార్చిందంటూ గత ప్రభుత్వం పేరు చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం తప్పించుకోవాలని చూడటం సరైంది కాదు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వంపై ఉన్నది. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై అసెంబ్లీలో తీర్మానం చేయాలి. బడ్జెట్‌ను సవరించి రాష్ట్రానికి నిధులు వచ్చేలా కేంద్రంపై ఒత్తిడి పెంచాలి.'అని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ అన్నారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఆయన నవతెలంగాణ ప్రతినిధి బొల్లె జగదీశ్వర్‌కు ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే...

ఇచ్చే జీతంలో పావొంతు కట్

అయినా 9 నెలలుగా జీతాల్లేని కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది


సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో పదేండ్లుగా సేవలు

ఇవ్వాల్సిన జీతం రూ.19300 ఇస్తుంది రూ.13400..

పూర్తి వేతనం అందించని కాంట్రాక్టర్.. పైగా బెదిరింపులు

పీఎఫ్, ఈఎస్ఐకి నోచని వాచ్‌మెన్‌లు, వంట మనుషులు, కామాటీలు

ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని వినతి



నవతెలంగాణ- మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్ర వ్యాప్తంగా సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికులకు తొమ్మిది నెలలుగా జీతాల్లేక పస్తులతో పని చేస్తున్నారు. ఇచ్చేది అరకొర జీతమైనా ప్రతి నెలా చేతికందకపోవడంతో అప్పులు చేసి పూట గడుపుకోవాల్సి వస్తోంది. ఒప్పందం ప్రకారం కాకుండా జీతంలో పావొంతు కోత పెట్టి చెల్లిస్తున్న కాంట్రాక్టర్ కార్మికుల్ని శ్రమ దోపిడీకి గురి చేస్తున్న పరిస్థితి ఉంది. జీతభత్యాల గురించి అడిగితే తొలగిస్తామని బెదిరింపులకు పాల్పడటంతో కార్మికులు నోరు మెదపడానికే జంకుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని పెండింగ్ వేతనాల్ని చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కార్మికులు కోరుతున్నారు. సాంఘిక సంక్షేమ హాస్టల్స్‌ల్లో కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ పద్ధతుల్లో ...15లో



కార్మికులకు రూ.26 వేల కనీస వేతనమివ్వాలి : అతిమేల మాణిక్, కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు

సాంఘిక సంక్షేమ హాస్టల్స్‌లో పని చేస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలి. పెండింగ్‌లో ఉన్న 9 నెలల జీతాలను వెంటనే చెల్లించాలి. జీతాలివ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్న కాంట్రాక్టర్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలి. ఇవ్వాల్సిన వేతనాల్లోంచి రూ.6 వేల వరకు కోత పెడుతూ శ్రమ దోపిడీకి గురి చేస్తున్నారు. 9 నెలలుగా జీతాలివ్వకపోవడం వల్ల కార్మికులు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్ర ...15లో

గిరిజన హక్కులను కాలరాస్తున్న కేంద్రం

ఆదివాసి జాతీయ సమావేశాల్లో నేతలు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

గిరిజన హక్కులను కాలరాస్తున్న మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కావాలని ఆదివాసి అధికార్ రాష్ట్రీయ మంచ్ జాతీయ సమావేశాల్లో నేతలు పిలుపు నిచ్చారు. బెంగళూరులో శని, ఆదివారాల్లో నిర్వహించిన ఆ సంఘం జాతీయ సమావేశాల్లో తెలంగాణ నుంచి మాజీ ఎంపీ మిడియం బాబూరావు, ఆర్ శ్రీరాంనాయక్, ఎం ధర్మానాయక్, బండారు రవికుమార్, భూక్యావీరభద్రం, పూసం సచిన్ పాల్గొన్నారు. ఈ సమావేశాల్లో ఆర్మ్ జాతీయ చైర్మెన్, త్రిపుర మాజీ గిరిజన మంత్రి జితేంద్ర చౌదరి, రాజ్యసభ మాజీ సభ్యురాలు బృందా కారత్, జాతీయ కన్వీనర్ పార్లమెంట్ మాజీ సభ్యులు పులిన్ బిహారీ బస్కీ మాట్లాడారు. జితేంద్ర చౌదరి మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారంలోకొచ్చిన నాటి నుంచి రాజ్యాంగంలో గిరిజనులకు కల్పించిన హక్కులను కాలరాస్తోందని ఆరోపించారు. గిరిజన ప్రాంతాల్లోని విలువైన ఖనిజ సంపదను బడా కార్పొరేట్లకు దోచి పెట్టేందుకు రాజ్యాంగం లోని ఆర్టికల్ 5,6 షెడ్యూల్డ్ ప్రాంత హక్కులను కాలరాస్తూ అటవీ సంరక్షణ నియమాల చట్టం 2023 ను చర్చ లేకుండా బలవంతంగా పార్లమెంట్లో ఆమోదించుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. అటవీ ప్రాంతాల్లో కేంద్ర ప్రభుత్వం ఇష్టానుసారం ఖనిజ తవ్వకాలకు అనుమతులు ఇవ్వటంతో లక్షలాదిమంది గిరిజనలు నిర్వాసితులుగా మారి అడవుల నుండి బలవంతంగా గెంటి వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోవు కాలంలో గిరిజన నిర్వాసితులపక్షాన పోరాడాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. బృందా కారత్ మాట్లాడుతూ తరతరాలుగా గిరిజన తెగలు అనుసరిస్తున్న తెగల సంస్కృతి, ఆచారాలు, ఆహార అలవాట్లపై బీజేపీ, ఆర్ఎస్ఎస్, విశ్వహిందూ పరిషత్ వంటి సంస్థలు మనువాద సంస్కృతిని బలవంతంగా రుద్ది హైందవీకరించే ప్రయత్నం చేస్తున్నాయని విమర్శించారు. ఇటువంటి ప్రయత్నాల వల్ల గిరిజన తెగలు ఉనికిని కోల్పోయి తీవ్ర ప్రమాదంలో పడే అవకాశముందని తెలిపారు. గిరిజన తెగలు ఏ మతానికి సంబంధం లేకుండా జాతీయ జనాభా లెక్కల సర్వేలో షెడ్యూల్డ్ ట్రైబ్ గా గుర్తింపు కాలాన్ని ఇచ్చి సర్వే చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రం నుంచి హాజరైన కేంద్ర కమిటీ సభ్యులు మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేవెళ్ల డిక్లరేషన్ పేరుతో గిరిజనులకు 16రకాల హామీలిచ్చిందనీ, ఇప్పటి వరకు ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని విమర్శించారు. త్వరలోనే రాష్ట్ర వ్యాప్త ఉద్యమాన్ని చేపట్టక తప్పదని హెచ్చరించారు. వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో కలపాలనే బీజేపీ వైఖరిలో భాగంగానే ఆ పార్టీ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ మాట్లాడారనీ, దాన్ని వ్యతిరేకిస్తూ కలిసి వచ్చే గిరిజన సంఘాలతో ఆందోళనలు నిర్వహించనున్నట్టు తెలిపారు.

బ్యాంకు ఉద్యోగుల దేశవ్యాప్త సమ్మెకు మద్దతు : సీఐటీయూ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ప్రభుత్వ రంగ బ్యాంకులను బలోపేతం చేయాలనీ, దేశ ఆర్థిక వ్యవస్థలో ముఖ్య భూమిక పోషిస్తున్న బ్యాంకు ఉద్యోగుల న్యాయ సమ్మతమైన డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్(యూఎఫ్‌బీయూ) ఈ నెల 24,25 తేదీల్లో దేశవ్యాప్తంగా తలపెట్టిన సమ్మెకు మద్దతు ప్రకటిస్తున్నట్టు సీఐటీయూ ప్రకటించింది. ఆదివారం ఈ మేరకు ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చుక్కరాములు, పాలడుగు భాస్కర్ ఒక ప్రకటన విడుదల చేశారు. బ్యాంకు ఉద్యోగులకు వారానికి ఐదు రోజుల పని అమలు చేసి భారం తగ్గించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు అన్ని క్యాడర్ల రిక్రూట్‌మెంట్‌తో సహా కీలక సమస్యలను పరిష్కరించాలని కోరారు. కేంద్రంలోని బీజేపీ నేతృత్వంలో గల ఎన్డీఏ సర్కారు ఆర్థిక సంస్కరణలను వేగతరం చేస్తున్న తీరును ఎండగట్టారు. 2025-26 బడ్జెట్‌లో పారిశ్రామిక రంగానికి సుమారు రూ.300 కోట్ల కేటాయింపులు తగ్గించి కార్పొరేట్ సంస్థలకిచ్చే రాయితీలను యథేచ్ఛగా కొనసాగిస్తున్నదని విమర్శించారు. బ్యాంకు ఉద్యోగుల సమ్మెకు తెలంగాణలోని కార్మికవర్గమంతా మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు.

నేడు రాజీవ్ యువవికాసం ప్రారంభం

డిప్యూటీ సీఎంతో అధికారులు భేటీ

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే రాజీవ్ యువవికాసం కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి సోమవారం ప్రారంభించనున్నారు. దీనికి సంబంధించిన విధివిధానాలపై ఆదివారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కతో మంత్రి పొన్నం ప్రభాకర్, ఎస్సీ ,ఎస్టీ , మైనార్టీ కార్పొరేషన్ చైర్మెన్‌లు ప్రీతం, బెల్లయ్య నాయక్, ఒబేదుల్ల కొత్వాల్ తదితరులు భేటీ అయ్యారు. రాజీవ్ యువ వికాసం పథకం అప్లికేషన్‌ల ప్రక్రియను సీఎం లాంఛనంగా ప్రారంభిస్తారనీ, ఆ వెంటనే రిజిస్ట్రేషన్లకు అవకాశం కల్పించాలని చెప్పారు. యువ వికాసంలో ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనార్టీ నిరుద్యోగ యువతీ యువకులకు ప్రత్యేక రిజర్వేషన్లు ఉంటాయనీ, దీనివల్ల కొత్తగా ఉపాధి అవకాశాలు ఏర్పడతాయని మంత్రులు చెప్పారు.



ప్రజా సంక్షేమమే బడ్జెట్ లక్ష్యం కావాలి

కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై అసెంబ్లీలో తీర్మానం చేయాలి

- గ్యారంటీల అమలుకు నిర్దిష్ట కేటాయింపులుండాలి
- శ్రామికులు, అణగారిన వర్గాలకు ప్రాధాన్యత ఉండాలి
- బీఆర్ఎస్ అప్పులు చేసిందంటూ తప్పించుకోవడం సరికాదు
- హామీలు నెరవేర్చకపోతే పోరాటాలు తప్పవు :

నవతెలంగాణతో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ

'అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. రాష్ట్ర ప్రజల ప్రయోజనాలకు అనుగుణంగా సభలో చర్చ జరగాలి. బడ్జెట్‌లో ప్రజల సంక్షేమం, రాష్ట్రాభివృద్ధికి ప్రాధాన్యతనివ్వాలి. విద్యావైద్యం, ఉపాధి అవకాశాలను పెంచే పద్ధతిలో ప్రతిపాదనలుండాలి. కేంద్రం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసింది. రావాల్సిన నిధుల్లో కోత విధించింది. రాష్ట్రంలో ఒక్క ప్రాజెక్టుకూ జాతీయ హోదా ఇవ్వలేదు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీకి అనుమతి ఇవ్వలేదు. విభజన హామీల అమలుకు సంబంధించిన నిధులను కేటాయించలేదు. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి తగిన నిధులను కేటాయించాలని కోరుతూ అసెంబ్లీలో తీర్మానం చేయాలి. కేంద్రంపై అన్ని పార్టీలూ ఒత్తిడి తేవాలి. రాష్ట్రానికి రావాల్సిన నిధులపై నిర్దిష్టమైన ప్రతిపాదనలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సభ దృష్టికి తేవాలి. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలుకు అవసరమైన నిధులను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించాలి. సమస్యలు చర్చకు వస్తే వాటిని ప్రభుత్వం పరిష్కరిస్తే ప్రజలకు మేలు కలుగుతుంది.'

ప్రజలను మభ్యపెట్టడం తగదు

'కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది పాలన పూర్తయ్యింది. ఖజానా ఖాళీ అయ్యిందనీ, బీఆర్ఎస్ రూ.ఏడు లక్షల కోట్లు అప్పు చేసిందని అధికార పార్టీ నాయకులు చెప్తున్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ అనేక హామీలిచ్చింది. రాష్ట్రంలో ఆదాయం, అప్పుల గురించి ముందే తెలుసు. తెలిసే కాంగ్రెస్ తన మ్యానిఫెస్టోను ప్రకటించింది. ప్రజలను మభ్యపెట్టడానికి మోసం చేయడానికి గత ప్రభుత్వం మీద నెపం నెట్టడం సరైంది కాదు. గ్యారంటీల అమలు కోసం 2024-25 బడ్జెట్‌లో నిర్దిష్టమైన కేటాయింపులు చేయలేదు. 2025-26 బడ్జెట్‌లోనైనా హామీల అమలుకు నిర్దిష్టమైన ప్రతిపాదనలుండాలి.'

మాటల్లో కాదు.. చేతల్లో చూపెట్టాలి

'అవసరమైతే ఢిల్లీలో దర్నా చేస్తానంటూ సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. మాటల్లో కాదు ఆచరణలో చూపెట్టాలి. బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలను మతోన్మాద రాజకీయాలను కాంగ్రెస్, బీఆర్ఎస్ విమర్శిస్తూ ప్రకటనల వరకే పరిమితం చేస్తున్నాయి. ప్రజల్లోకి తీసుకెళ్లి వాటి ప్రమాదం గురించి చెప్పి చైతన్యం చేయడం లేదు. లౌకిక భావాలు కలిగిన ప్రజలను తయారు చేయడంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ వైఖరి సరిగ్గా లేదు. బీఆర్ఎస్ వైఖరి ఫలితంగానే బీజేపీ ఎంపీ సీట్లు పెరిగాయి. రెండు ఎమ్మెల్సీ సీట్లు గెలిచింది. బీజేపీ రాష్ట్ర ప్రయోజనాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తోంది. బడ్జెట్‌లో అదనపు నిధులు కేటాయించలేదు. వాటా ప్రకారం ఇవ్వాల్సిన నిధుల్లో కోత విధించింది. కేంద్రం తీరుపై పోరాడాలి. రాష్ట్రానికి రావాల్సిన నిధులను రాబట్టాలి. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి జరిగిన అన్యాయానికి వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానం చేయాలి. కేరళ, కర్నాటక, తమిళనాడు ముఖ్యమంత్రులు ఢిల్లీలో పోరాడుతున్నారు. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి కూడా అఖిలపక్షం నిర్వహించాలి. నిర్దిష్టమైన ప్రతిపాదనలతో కేంద్రంపై ఒత్తిడి పెంచాలి. ఢిల్లీలో ఆందోళన చేపట్టాలి.'

ప్రజాసంక్షేమమే లక్ష్యంగా ఉండాలి

'శ్రామిక వర్గాల ప్రజలు, అణగారిన వర్గాల ప్రయోజనాల కోసం బడ్జెట్‌ను ప్రవేశపెట్టాలి. ఈ పదేండ్లలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బడ్జెట్‌లను చూస్తే కార్పొరేట్ సంస్థలు, పెట్టుబడిదారులు, దోపిడీదారులకు అనుకూలంగా ఉన్నాయి. ఈ బడ్జెట్‌లోనైనా ఇచ్చిన హామీల అమలు కోసం ప్రతిపాదనలుండాలి. లేదంటే సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రజా సమస్యలు, సంక్షేమం కోసం శ్రామికుల హక్కుల కోసం ఉద్యమిస్తాం. ఈనెల చివరి వరకు ప్రజా సమస్యలపై సర్వే చేస్తున్నాం. ఇండ్ల స్థలాలు, కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, ఎస్సీ,ఎస్టీ, బీసీ వాడలు, ప్రభుత్వ విద్యాసంస్థలు, ఆస్పత్రులు, సంక్షేమ హాస్టళ్లలో సమస్యలను పరిశీలిస్తున్నాం. అధ్యయనం చేసి ఆందోళనా పోరాటాలకు పూనుకుంటాం. పాలక పార్టీలు ప్రతిపక్షంగా ఉన్నపుడు ఒకమాట, అధికారంలోకి వచ్చాక ఇంకోమాట చెప్తున్నాయి. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నాయి. అందరికీ విద్యావైద్యం ఉచితంగా అందాలి. ఉపాధి అవకాశాలు పెరగాలి. నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలి. ప్రభుత్వాల తీరు మారాలి. అసమానతలను తగ్గించాలి. అందరికీ సంపద పంపిణీ జరగాలి. ఆ దిశగా బడ్జెట్‌కు రూపకల్పన జరగాలి'

దూషణలు కాదు.. సమస్యలపై చర్చించాలి

'పార్లమెంటు, అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. పార్లమెంటులో ప్రజా సమస్యలపై చర్చ జరగడం లేదు. ప్రతిపక్షాలు గట్టిగా పట్టుబడితే సస్పెండ్ చేస్తున్నారు. రాష్ట్రంలో కూడా ప్రజా సమస్యలపై చర్చ కంటే వ్యక్తిగత దూషణలకే ప్రాధాన్యత ఇస్తున్నారు. రాష్ట్ర ప్రజలకు ఏం చేస్తున్నారో చెప్పకుండా గత ప్రభుత్వ వైఫల్యాల గురించి మాట్లాడుతున్నారు. వ్యక్తిగత దూషణలతో, చర్చను పక్కదారి పట్టించేలా మాట్లాడుతున్నారు. ప్రజల్లో దీని పట్ల వ్యతిరేకత వస్తున్నది. అసెంబ్లీ సమావేశాలంటే తిట్టుకోవడం తప్ప ప్రజా సమస్యలు చర్చకు రావంటూ ప్రజలు భావిస్తున్నారు. బడ్జెట్ ప్రతిపాదనలు నిర్దిష్టంగా ఉండాలి. ప్రతిపక్షాలు నిర్మాణాత్మకంగా చర్చిస్తే ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుంది. ప్రభుత్వం వైపు నుంచి రాష్ట్రాభివృద్ధి, పేదలకు ఉపయోగపడేలా కేటాయింపులుండాలి. సమస్యల మీద చర్చ జరగాలి.'

రేషన్‌కార్డులకు సరిపడా సరుకులివ్వాలి

'రాష్ట్రంలో 85 లక్షల రేషన్‌కార్డులున్నాయి. కేంద్రం సగం మాత్రమే గుర్తించింది. బియ్యం తప్ప మిగతా వస్తువులను ఇవ్వడం లేదు. బియ్యంతోపాటు పప్పు, మంచినూనె, సబ్బులు, కిరసనాయిల్, ఇతర వస్తువులు ఇవ్వాలి. నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయి. పౌష్టికాహారం అందక అనారోగ్యం పాలవుతున్నారు. పిల్లలు బరువు తగ్గి బాధ పడుతున్నారు. రక్తహీనతతో మహిళలు ఇబ్బంది పడుతున్నారు. దీన్ని నివారించాలంటే బియ్యంతోపాటు రేషన్‌కార్డులకు 14 రకాల సరుకులను అందించాలి. అందుకోసం నిధులను కేటాయించాలి. రాష్ట్రంలో అర్హులైన అందరికీ కొత్త రేషన్ కార్డులను ఇవ్వాలి.'

రుణమాఫీలో వాస్తవాలేంటి?



'రైతు రుణమాఫీ చేశామని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్తున్నది. ఇంకా రూ.పది వేల కోట్ల రుణాలు మాఫీ చేయలేదు. రాష్ట్రంలో 30 లక్షల మంది ఇండ్లు లేని వారున్నారు. ఇంటి నిర్మాణానికి రూ.ఐదు లక్షలు, ఎస్సీ,ఎస్టీలకు రూ.ఆరు లక్షలు ఇస్తామని ప్రకటించింది. 30 లక్షల ఇండ్ల నిర్మాణానికి రూ.ఐదు లక్షల చొప్పున కేటాయించినా రూ.1.50 లక్షల కోట్లు అవసరమవుతాయి. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ నియోజకవర్గానికి 3,500 ఇండ్ల చొప్పున 4.50 లక్షల ఇండ్లు నిర్మిస్తామని ప్రకటించింది. దానికోసం రూ.22,500 కోట్లు కావాలి. ఈ నిధులను ఈ బడ్జెట్‌లో కేటాయించి విడుదల చేయాలి. మహిళలకు నెలకు రూ.2,500 ఇస్తామన్నారు. ఇంకా అమలుకు నోచుకోలేదు. గత ప్రభుత్వం చేసిన అప్పులు, వడ్డీల పేరు చెప్పి కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలు నుంచి తప్పించుకోవడం సమంజసం కాదు. గత ప్రభుత్వం సరిగ్గా పనిచేయలేదు కాబట్టే కాంగ్రెస్‌ను ప్రజలు గెలిపించారు. వికలాంగులకు రూ.నాలుగు వేల నుంచి రూ.ఆరు వేలకు పెన్షన్ పెంచుతామన్నారు. ఆ ఊసేలేదు. ఆసరా పెన్షన్లు రూ.నాలుగు వేలకు పెంచుతామన్నారు. తక్షణమే పెంచాలి. వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు ఇస్తామన్నారు. ఇప్పటి వరకు బడ్జెట్ లేదు. ఎంత మంది ఉన్నారో స్పష్టత లేదు. తప్పుడు లెక్కలు చెప్తున్నారు. రాష్ట్రంలో వ్యవసాయ కూలీలు 40 లక్షల మంది ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 5,79,452 మంది ఉన్నారని గుర్తించింది. దీనికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అని పేరు పెట్టింది. 40 లక్షల మందికి ఏడాదికి రూ.12 వేలు ఇవ్వాలంటే రూ.4,800 కోట్లు కావాలి. ప్రస్తుత బడ్జెట్‌లో రూ.50 కోట్లు మాత్రమే కేటాయించింది. వ్యవసాయ కార్మికుల సంఖ్యను తగ్గించింది. వ్యవసాయ కూలీలు, ఉపాధి హామీ కార్మికులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వాలి. ఎస్సీ,ఎస్టీలకు అరకొర నిధులను కేటాయించింది. అవి కూడా ఖర్చు చేయడం లేదు. ఖర్చు చేసినా నిధులను దారిమళ్లిస్తున్నారు. ఎస్సీ సబ్‌ప్లాన్ ప్రకారం రూ.33,124 కోట్లు ప్రతిపాదించారు. ఇందులో సగం కూడా ఖర్చు చేయలేదు. 2025-26 బడ్జెట్‌లో ఎస్సీ సబ్‌ప్లాన్‌కు 16 శాతం నిధులను కేటాయించడంతోపాటు ప్రస్తుత ఏడాది ఖర్చు చేయని నిధులను కూడా కలపాలి. ఎస్టీలకు రూ.17,056 కోట్లు ప్రతిపాదించారు. గిరిజనులు పది శాతానికిపైగా ఉన్నారు. జనాభా ప్రాతిపదికన నిధుల కేటాయింపు ఉండాలి. ఇప్పుడు ఖర్చు చేయని నిధులను కూడా కలపాలి. మైనార్టీల సంక్షేమానికి రూ.3,002 కోట్లు కేటాయించారు. రాష్ట్రంలో 12 శాతానికిపైగా జనాభా ఉన్నది. విద్యలో వెనుకబడి ఉన్నారు. మైనార్టీలకు నిధులను పెంచాలి. బీసీలు జనాభాలో సగానికిపైగా ఉన్నారు. వృత్తులు దెబ్బతింటున్నాయి. వారి సంక్షేమానికి అవసరమైన నిధులను కేటాయించాలి. ఎస్సీ,ఎస్టీలకు వసతితో కూడిన సివిల్ సర్వీసెస్ కోచింగ్ కేంద్రాలు ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో ఉన్నాయి. బీసీలకు వసతి లేకుండా కోచింగ్ కేంద్రాలున్నాయి. ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీలకు అన్ని జిల్లాల్లో వసతితో కూడిన కోచింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలి. అన్ని వర్గాల ప్రజలకు ప్రాధాన్యత కల్పిస్తూ బడ్జెట్ కేటాయింపులుండాలి.'

బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయాలి

'పట్టణాల్లో ఎనిమిది శాతం, గ్రామీణ ప్రాంతాల్లో 20 శాతం నిరుద్యోగం ఉన్నట్టు నివేదికలు చెప్తున్నాయి. మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేస్తామని చెప్పింది. నిరుద్యోగులకు రూ.నాలుగు వేలు నిరుద్యోగ భృతి ఇస్తామని ప్రకటించింది. ఇప్పటి వరకు 55 వేల ఉద్యోగాలను భర్తీ చేశామని ప్రభుత్వం చెప్పింది. మిగిలిన 1.45 లక్షల పోస్టులను వెంటనే భర్తీ చేయాలి. ఎస్సీ,ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేసేందుకు చర్యలు చేపట్టాలి. నిరుద్యోగులకు ఇచ్చిన హామీల అమలు కోసం చర్యలు తీసుకోవాలి. రాష్ట్రంలో 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలుపై సర్వే చేస్తున్నాం. ఇది సక్రమంగా అమలు కావడం లేదు. గృహ వినియోగదారులకు 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను అందించాలి.'

విద్యారంగానికి 20 శాతం కేటాయించాలి

'విద్యారంగానికి సంబంధించి ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల సంఖ్య తగ్గుతున్నది. వసతులు సరిగ్గా లేవు. గ్రామీణ ప్రాంతాల్లో పేద కుటుంబాలు కూడా పిల్లలను ప్రయివేటు బడులకు పంపిస్తున్నాయి. అరకొర ఆదాయంలోనే అప్పులు చేసి ప్రయివేటులో చదివిస్తున్నారు. ప్రయివేటు విద్యాసంస్థలు వేల కోట్ల రూపాయల దోపిడీ చేస్తున్నాయి. రాష్ట్రంలో ఏటా రూ.30 వేల కోట్లకుపైగా వ్యాపారం జరుగుతున్నది. దీన్ని ప్రభుత్వం అరికట్టాలి. విద్యారంగాన్ని ప్రభుత్వరంగంలో కొనసాగించేలా చర్యలు చేపట్టాలి. ప్రస్తుత ఏడాదిలో విద్యకు రూ.21,621 కోట్లు కేటాయించింది. వచ్చే బడ్జెట్‌లో కనీసం 20శాతం నిధులను విద్యారంగానికి కేటాయించాలి. ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీలు, విశ్వ విద్యాలయాలకు సౌకర్యాలు, నిధులను పెంచాలి. నాణ్యమైన విద్యనందించాలి. లేకుంటే వారు వెనుకబడిపోతారు. పీజీ చేసినా ఉపాధి కూలీలు, సెక్యూరిటీ గార్డులుగా పనిచేస్తున్నారు. ఈ దుస్థితి నుంచి మెరుగుపడాలంటే విద్యా ప్రమాణాలను పెంచాలి. నిధుల కేటాయింపును పెంచాలి. ప్రభుత్వ విద్యారంగాన్ని మెరుగుపర్చేలా కేటాయింపులుండాలి. వైద్య రంగానికి సంబంధించి ప్రభుత్వ ఆస్పత్రులకు ఎక్కువ మంది పేదలే వస్తున్నారు. దీనికి కూడా నిధుల కేటాయింపు నామమాత్రంగా ఉంటున్నది. వైద్య రంగానికి రూ.10,996 (3.77 శాతం) కోట్లు కేటాయించింది. కనీసం పది శాతం నిధులను కేటాయించాలి. గ్రామీణ, మండల కేంద్రాల్లో వైద్య సౌకర్యాలను మెరుగుపర్చాలి. పెద్ద గ్రామాల్లో హెల్త్ సెంటర్లను ఏర్పాటు చేయాలి. పీహెచ్‌సీలను బలోపేతం చేయాలి.'

ఓటమి భయంతోనే

తెరపైకి హిందీ, డీలిమిటేషన్

డీఎంకేది రాజకీయ ప్రేరేపిత, దురుద్దేశ చర్య

- కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తమిళనాడులో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతోనే డీఎంకే పార్టీ హిందీ భాష, డీలిమిటేషన్ అంశాలను వివాదాస్పదం చేసి లబ్ధి పొందాలని చూస్తున్నదని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి విమర్శించారు. తమిళనాడు సీఎం స్టాలిన్ వితండవాదం చేస్తూ రాజకీయ ప్రేరేపిత, దురుద్దేశ చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఆదివారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీతో పాటు పార్లమెంటు నియోజకవర్గాలకు సంబంధించిన డీలిమిటేషన్ అంశాలపై డీఎంకే, కాంగ్రెస్ పార్టీలు అనుసరిస్తున్న వైఖరి దివాళాకోరుతనానికి నిదర్శనమని విమర్శించారు. తమిళనాడులో తీవ్రమైన అవినీతి, అధిక పన్నులు, విద్యుత్ చార్జీల పెంపు, గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన సంక్షేమ పథకాలను అమలు చేయకపోవడం ప్రజల్లో అసంతృప్తికి కారణమవుతున్నదన్నారు. లిక్కర్ కుంభకోణంలో డీఎంకే నాయకుల ప్రమేయం ఉందని ఆరోపించారు. హిందీయేతర రాష్ట్రాలకు మరింతగా స్థానిక భాషలను ప్రోత్సహించే విధానాన్ని మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిందని తెలిపారు. కాంగ్రెస్ హయాంలో కొఠారి కమిషన్ త్రిభాషా సిద్ధాంతాన్ని బలపర్చిందని గుర్తుచేశారు. మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడే రూపాయి లోగో రూపొందించారని గుర్తుచేశారు. ఇందిరా గాంధీ దేశంలో ఎమర్జెన్సీ విధించి 42వ రాజ్యాంగ సవరణ ద్వారా ఎడ్యుకేషన్‌ను ఉమ్మడి జాబితాలోకి తీసుకొచ్చిందన్నారు. తమిళ మహాకవి సుబ్రమణ్యభారతి జయంతిని జాతీయ భాషా దినోత్సవంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందనీ, సింగోల్‌ను నూతన పార్లమెంటు భవనంలో స్పీకర్ సమక్షంలో సగౌరవంగా ప్రతిష్ఠించి తమిళ గొప్పతనాన్ని మోడీ చాటిచెప్పారని కొనియాడారు. తమిళ భాష, సంస్కృతిని ప్రోత్సహించేందుకు తిరువల్లువర్ కల్చరల్ సెంటర్లను కేంద్ర ప్రభుత్వం అనేక దేశాల్లో ఏర్పాటు చేసిందని గుర్తుచేశారు. న్యాయస్థాన తీర్పులు మాతృభాషలో ఉండాలని 2023లో కేంద్ర ప్రభుత్వం నూతన విధానాన్ని ప్రవేశపెట్టిందని ప్రస్తావించారు. కేంద్ర ప్రభుత్వం ఇంతవరకు డీలిమిటేషన్ యాక్టుపై చర్చించలేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్, డీఎంకేలు ఆల్ పార్టీ మీటింగ్ పెట్టుకుంటే తమకు అభ్యంతరం లేదనీ, అయితే, అసత్యప్రచారం తగదని హితవు పలికారు. ఇసుక వ్యాపారం, లిక్కర్ దోపిడీ, అక్రమ భూముల వ్యవహారం, భూముల అమ్మకాలు, అప్పులు చేయడం, అహంకారపూరిత వ్యవహారశైలి.. ఇవన్నింటిలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం తరహాలోనే రేవంత్‌రెడ్డి సర్కారు ముందుకు సాగుతున్నదని విమర్శించారు.



మాట్లాడుతున్న సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ చలమేశ్వర్

జనార్థన్ జీవితం ఆదర్శప్రాయం

నిజాయితీ, నిబద్ధత, నిరాడంబరతకు నిదర్శనం : సంస్మరణ సభలో వక్తలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీమా రంగంలో ఉద్యోగుల హక్కుల కోసం పోరాడిన ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సీనియర్ నేత ఆర్. జనార్థన్ జీవితం ఆదర్శప్రాయమని పలువురు వక్తలు కొనియాడారు. ఇటీవల మరణించిన జనార్థన్ సంస్మరణ సభను ఆదివారం కుటుంబ సభ్యులు, ఇతర మిత్రులు ఆధ్వర్యంలో హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఏఐఐఇఏ) మాజీ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ అధ్యక్షత వహించారు. ఆయన చిత్రపటానికి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సభకు హాజరైన ఆయన సహచర ఉద్యోగులు, స్నేహితులు, బంధువులు, ఆయన చేత స్ఫూర్తి పొందిన వ్యక్తులు పలువురు ఆయనతో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. జీవితాంతం నిజాయితీ, నిబద్ధతతో నిరాడంబరంగా కొనసాగిన జనార్థన్ నుంచి నేర్చుకోవాల్సిన విషయాలు చాలా ఉన్నాయని కొనియాడారు. గతంలో ఐసీఇయూ మచిలీపట్నం డివిజన్ ప్రధాన కార్యదర్శి ఎస్.ధనుంజయరావు కార్యక్రమానికి స్వాగతం పలికారు. సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ చలమేశ్వర్ మాట్లాడుతూ కీర్తికాంక్ష లేకుండా జనార్థన్ జీవితం గడిపారని తెలిపారు. తాను నమ్మిన సిద్ధాంతంతో ఏకీభవించని వారు కూడా జనార్థన్‌తో విధేయంగా ఉండేంత గొప్ప వ్యక్తిత్వం కలిగిన వారని చెప్పారు. ఆయనతో కొంత కాలం గడిపే అదృష్టం తమకు దక్కిందనీ, ప్రతి రోజు ఆయన్ను గుర్తు చేసుకుంటామని తెలిపారు. చిన్నతనంలో తమకు నేర్పించిన ఆసనాలు నేటికి ప్రాక్టీస్‌లో పెడుతున్నామని చెప్పారు. జనార్థన్ సహోద్యోగి ఆశీర్వాదరావు మాట్లాడుతూ ఇతరులకు భిన్నంగా ఉండే జనార్థన్ అవసరమైన మేరకే మాట్లాడేవాడని చెప్పారు. అందలం ఎక్కేందుకు పై స్థాయిలో ఉన్నవారిని పొగిడటం అసలు తెలియని వ్యక్తి అని గుర్తు చేసుకున్నారు. పేదలకు సహాయం చేసేందుకు నిరంతరం తపించిన జనార్థన్ గౌరవనీయమైన వ్యక్తి అని కొనియాడారు. మంచి మనసు కలిగిన వారు ఎక్కువ కాలం బతుకుతారని జనార్థన్ జీవితం చూపిస్తుందన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలనీ, కుటుంబం ధైర్యంగా ఉండాలని ఆకాంక్షించారు. నవతెలంగాణ సీజీఎం పి.ప్రభాకర్ మాట్లాడుతూ కరోనా సమయంలో సిబ్బందికి వేతనాలు ఇచ్చేందుకు ఇబ్బందికర పరిస్థితి ఎదురయినప్పుడు వారి కోసం సహాయ కార్యక్రమాలు చేపట్టినట్టు తెలిపారు. ఆ సమయంలో జనార్థన్ ఒక నెల సహాయం అందించారని గుర్తు చేసుకున్నారు. మానసికంగా, ఆనందంగా, ప్రశాంతంగా ఉండి శారీరకంగా శ్రమ చేస్తే ఎంతకాలమైన బతుకొచ్చనేందుకు 93 ఏళ్ల జనార్థన్ జీవితమే నిదర్శనమని తెలిపారు. గత ఐదేళ్లు జనార్థన్ కుమారుడు నవతెలంగాణ సంపాదకులు ఆర్.సుధాభాస్కర్ నుంచి సిద్ధాంతం, రాజకీయం కోసం, నమ్మిన సిద్ధాంతం కోసం ఎలా బతకాలో నేర్చుకున్నట్టు చెప్పారు. సుధా భాస్కర్‌కు తండ్రి నుంచి వచ్చిన నిబద్ధత ఆకట్టుకుందన్నారు. నవతెలంగాణ సిబ్బంది తరపున, వ్యక్తిగతంగా జనార్థన్‌కు నివాళి అర్పించారు. అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి వెంకట్ మాట్లాడుతూ జనార్థన్‌ను మార్క్సిజం, లెనినిజం ఎక్కువగా ప్రేరేపించాయని తెలిపారు. దేశంలో ఒక కుటుంబం నుంచి ఎక్కువ మంది హోల్ టైమర్లు (పూర్తి కాల కార్యకర్తలు) ఉన్న కొన్ని కుటుంబాల్లో జనార్థన్ కుటుంబం ఒకటని తెలిపారు. అంతగా ఆయన కుటుంబాన్ని జనార్థన్ ప్రభావితం చేశారని తెలిపారు. కఠినమైన క్రమశిక్షణ, నమ్రతగా మాట్లాడటం ఆయనకున్న లక్షణాలన్నారు. అన్ని బాధ్యతలను చిన్న, పెద్ద తేడా లేకుండా ఒకేలాగా నిర్వర్తించి ఆదర్శంగా నిలిచారన్నారు. వేణుగోపాల్ మాట్లాడుతూ హుందాతనంతో పెద్దమనిషిగా పేరు గడించిన జనార్థన్ కులంతో సంబంధం లేకుండా అందరితో కలిసి బతికిన వ్యక్తి అని తెలిపారు. వ్యక్తిగత నిర్ణయాల కన్నా సంఘం నిర్ణయాలకే కట్టుబడిన జనార్థన్ ఆదర్శవంతుడన్నారు. తనకు అప్పగించిన అన్ని బాధ్యతలను సమానంగా చూస్తూ ఇతరులకు సాయం చేస్తూ ప్రచారానికి దూరంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యక్షులు పి.అజయ్ కుమార్, ఉదయ్ ఆదితి ఆపార్ట్ మెంట్స్ కార్యదర్శి రాజ్ కుమార్ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జనార్థన్ సతీమణి ఇంద్రావతి, పెద్ద కుమారుడు ఆర్.సుధాభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు విస్మరించిన శాసనసభ

- పరస్పర విమర్శలతో కాంగ్రెస్, బీఆర్ఎస్
- బడ్జెట్‌లో కార్పొరేట్లకు మోడీ వరాలు
- దేశానికి బీజేపీ చెత్త అవసరం లేదు
- అల్లి శ్రీనివాస్‌రెడ్డి ఆశయాలు సాధిద్దాం : సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి. నాగయ్య రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్. వీరయ్య



నవతెలంగాణ-మహబూబాబాద్

శాసనసభ వేదికగా కాంగ్రెస్, బీఆర్ఎస్.. ప్రజా సమస్యలను విస్మరించి వ్యక్తిగత విమర్శలకే పరిమితమయ్యాయని, కేంద్రంలో మతోన్మాద విధానాలు అవలంబిస్తూ.. కార్పొరేట్లకు ఊడిగం చేస్తున్న బీజేపీ చెత్త రాజకీయాలు చేస్తున్నదని, వీరి విధానాలకు వ్యతిరేకంగా అల్లి శ్రీనివాసరెడ్డి స్ఫూర్తితో పోరాటాలు ఉధృతం చేయాలని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్. వీరయ్య పిలుపునిచ్చారు. ఆదివారం మహబూబాబాద్ జిల్లాలోని ఆర్తీ గార్డెన్‌లో పార్టీ పట్టణ కార్యదర్శి బానోతు సీతారాం నాయక్ అధ్యక్షతన ఇటీవల మరణించిన సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు అల్లి శ్రీనివాస్‌రెడ్డి సంతాప సభను నిర్వహించారు. అల్లి శ్రీనివాస్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జి. నాగయ్య మాట్లాడుతూ.. అల్లి శ్రీనివాస్ రెడ్డి మరణం పార్టీకి తీరని లోటని అన్నారు. శ్రీనివాసరెడ్డి తన వ్యాపారం వదిలి తొలి ప్రాధాన్యత పార్టీకి ఇచ్చి పని చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. శ్రీనివాసరెడ్డి కుటుంబానికి పార్టీ అండదండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. దేశంలో, రాష్ట్రంలో అనేక రాజకీయ పరిణామాలు చోటుచేసుకుంటున్నాయని అన్నారు. నిరుద్యోగం పేదరికం, అరాచకత్వం పెరుగుతుందని అన్నారు. శ్రీనివాసరెడ్డి ఉద్యమ స్ఫూర్తితో భవిష్యత్ పోరాటాలు కొనసాగిస్తామని తెలిపారు. ఎస్. వీరయ్య మాట్లాడుతూ.. శ్రీనివాస్ రెడ్డి జీవితాంతం ప్రజల కోసం పనిచేశారని, ఆయన ప్రభావం ప్రజలు, పార్టీ కార్యకర్తలు, ఆయన కుటుంబంపై ఎంతో ఉందని అన్నారు. కమ్యూనిస్టు సంప్రదాయ బద్ధంగా ఆయన అంత్యక్రియలు చేయడం గొప్ప విషయమన్నారు. ఆయన ఆశయ సాధన కోసం కార్యకర్తలు కంకణ బదులు కావాలని పిలుపునిచ్చారు. ప్రజల ఓట్లతో గెలుపొంది శాసనసభకు వెళ్లిన ప్రజాప్రతినిధులు.. ప్రజా సమస్యలను పక్కదారి పట్టిస్తూ వ్యక్తిగత, పరస్పర దూషణలకు పరిమితమవుతున్నారని విమర్శించారు. ప్రతిపక్ష బీఆర్ఎస్ నాయకులు ముఖ్యమంత్రి భార్యను, కూతురిని సోషల్ మీడియా వేదికగా దుర్భాషలవడం తగదని అన్నారు. ఈ క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగం కూడా అందుకు భిన్నంగా ఏమీ లేదని, ఆయన కూడా వ్యక్తిగత విమర్శలతోనే కాలం వెలిబుచ్చుతున్నారని తెలిపారు. 14 నెలల ప్రభుత్వ పాలనలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రూ.57లక్షల వేతనం తీసుకొని రెండు రోజులు మాత్రమే అసెంబ్లీకి వెళ్లడం సరికాదన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వమూ ప్రజా సమస్యలు పట్టించుకోకుండా కార్పొరేట్లకు ఊడిగం చేస్తున్న దని విమర్శించారు. దేశ బడ్జెట్‌లో కార్పొరేట్లకు రూ.14లక్షల కోట్ల రుణమాఫీ, రూ.7లక్షల కోట్ల రాయితీలు ఇచ్చిన బీజేపీ.. రైతుకు మాత్రం రూ.7లక్షల కోట్ల రుణమాఫీ ఇచ్చేందుకు ముందుకు రాకపోవడం సిగ్గు చేటన్నారు. అల్లి శ్రీనివాస్ రెడ్డి ఆశయ సాధన కోసం కార్యకర్తలు మరింతగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు జి. రాములు, రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సుర్ణపు సోమయ్య, ఆకుల రాజు శెట్టి వెంకన్న, అల్వాల వీరయ్య, కుంట ఉపేందర్, కందునూరి శ్రీనివాస్, సమ్మెట రాజమౌళి, గాడిపెల్లి ప్రమీల, అల్లి శ్రీనివాస్ రెడ్డి సతీమణి శ్రీలక్ష్మీ పద్మ, కూతురు స్ఫూర్తి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మెన్ మారినేని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



కార్మికుల సంక్షేమానికి 'శాండ్విక్ యూనియన్'

నిరంతర పోరాటం

సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు, శాండ్విక్ యూనియన్ అధ్యక్షులు చుక్క రాములు

- యూనియన్ 40వ వార్షికోత్సవం సందర్భంగా క్రికెట్ పోటీలు ప్రారంభం

నవతెలంగాణ-పటాన్‌చెరు

కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా 40 ఏండ్లుగా శాండ్విక్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) నిరంతర పోరాటం చేస్తున్నదని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు, శాండ్విక్ యూనియన్ అధ్యక్షులు చుక్క రాములు అన్నారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు పారిశ్రామిక ప్రాంతంలోని శాండ్విక్ పరిశ్రమలో సీఐటీయూకి అనుబంధంగా ఏర్పడిన శాండ్విక్ ఎంప్లాయిస్ యూనియన్.. 40ఏండ్లు (1985-2025) పూర్తి చేసుకుంటున్న సందర్భంగా నిర్వహించిన వార్షికోత్సవ కార్యక్రమాల్లో భాగంగా పోచారం గ్రామ పరిధిలోని క్రీడా మైదానంలో ఆదివారం కార్మికులకు క్రికెట్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను చుక్క రాములు ప్రారంభించి.. బ్యాటింగ్ చేసి కార్మికులను ఉత్సాహపరిచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఒక పరిశ్రమలో 40 ఏండ్లపాటు ఒకే నాయకత్వంలో కార్మికులను ఐక్యంగా నిలబెట్టి ఇతరులకు సాధ్యం కానీ అనేక అద్భుత విజయాలు సాధించడం చారిత్రాత్మకమన్నారు.


కార్మిక సంక్షేమంపై రాజీలేని పోరాటం, పరిశ్రమలో నూతన కార్మికులు రావడానికి యూనియన్ నాయకత్వం ఎప్పటికప్పుడు తీసుకున్న ఎత్తుగడలతోనే పటిష్టమైన కార్యకర్తలను అభివృద్ధి చేసుకోవడం ద్వారానే ఇది సాధ్యమైందని తెలిపారు. కుల, మతాలకు అతీతంగా శాండ్విక్ ఎంప్లాయిస్ యూనియన్ ఈ ప్రాంతంలో ఒక ఆదర్శవంతమైన ట్రేడ్ యూనియన్‌గా సేవలు అందిస్తున్నదని, జీత భత్యాలు, సౌకర్యాలే కాకుండా సామాజిక కార్యక్రమాల్లో కూడా కార్మిక సోదరులు చురుకుగా పాల్గొంటున్నారన్నారు. కార్మికుల సంక్షేమం కోసం నాలుగు కాలనీలు నిర్మించిన ఘనత కూడా యూనియన్‌కే దక్కుతుందని చెప్పారు. 40 వ వార్షికోత్సవ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించుకొని స్వర్ణోత్సవాల వైపుకి మన ప్రయాణం సాగాలని కార్మికులకు పిలుపునిచ్చారు. కొన్ని రోజులుగా కార్యక్రమాలు నిర్వహించుకుంటుండగా వచ్చే నెల 13న శాండ్విక్ ఎంప్లాయిస్ యూనియన్ 40 వసంతాల ముగింపు ఉత్సవాలను కార్దనూర్‌లోని జేపీ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించనున్నామని, ప్రతి ఒక్క కార్మికుడు పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని తెలిపారు. క్రికెట్ పోటీల్లో పాల్గొంటున్న వారికి ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శాండ్విక్ యూనియన్ నాయకులు పాండురంగారెడ్డి, మనోహర్, వీరారావు, సదాశివరెడ్డి, హెచ్ వెంకట్ రావు, బి.మల్లేశం,కే నర్సింలు తదితర కార్మికులు పాల్గొన్నారు.

నవతెలంగాణ దర్వాజ 4
సోమవారం 17-3-2025 || హైదరాబాద్

కవిలోని మనిషిని ఉత్తేజితుని చేసిన కవిత్వం




నాకు అక్షరాలను పరిచయం చేసింది పేదరికమే. పేదరికానికి మించిన గురువు లేడంటారు కదా. ఆ పేదరికమే ఓర్పును నేర్పింది. నడవడికను, నడకను సమస్తం నేర్పింది. నన్ను కవిత్వంలోకి తొలి అడుగులు వేయించింది కూడా నిలువుటద్దం లాంటి పేదరికమే. నన్ను నా కుటుంబాన్ని నడిపిన అమ్మ నాన్నల కష్టమే అక్షరాలతో దోస్తీ చేసేలా చేసింది. నేను శ్రీశ్రీ పుస్తకాలనో, సినారె పుస్తకాలనో మరే కవుల పుస్తకాలను చదివింది లేదు. ఇప్పుడున్న సమకాలిన కవుల పుస్తకాలనే చదివాను. నా జీవిత అనుభవాలను తోచిన విధంగా పుస్తకాలుగా తెచ్చాను. అది కవిత్వమో కాదో తెలియని సందర్భంలో జనజ్వాల గారి మాటలు ప్రేరణ కలిగించాయి. కవిగా నిలదొక్కుకోవడానికి ఒక దారిని ఏర్పరచుకున్నాను కానీ నాలో స్ఫూర్తి రగిలించిన పుస్తకం నిషేధాక్షర స్వప్నం సూర్యచంద్ర కవిత్వం.



నిషేధాక్షర స్వప్నం కవిత్వ సంపుటిని చదివిన తర్వాత రాస్తే ఇట్లాంటి కవిత్వాన్ని రాయాలని మొదటిసారి అనిపించింది. రాస్తున్నది విప్లవ కవిత్వమా, ప్రేమ కవిత్వమా కాదు. చితికిన బతుకులను, చిదిమేసిన కలల్ని కవి ఎంత గాఢంగా కౌగిలించుకుంటాడో, ఆ తడిస్పర్శను అక్షరాలలో చూపించడం నాకు నేనే ప్రేరణ పొందేలా చేశాయి. పువ్వులు రాలిన ఎడారి మైదానాల్లో మా కన్నీటి సుడిగుండాల్లోనే నీవు మళ్ళీ చిగురిస్తావంటాడు సూర్యచంద్ర. మనసును కన్నీళ్ళ వైపు గుంజుకుపోయే ఎన్నో వాక్యాలు ఇందులో సజీవ సాక్షాలుగా ఉన్నాయి.

నిషేధాక్షర స్వప్నం పుస్తకంలో 24 కవితలే ఉన్నాయి. ఏ కవితను ముట్టుకున్న విప్లవ తడిస్పర్శ మదిని ముద్దాడి కలంలోంచి చైతన్య జ్వాలై దుంకుతది. సూర్యచంద్ర ఎప్పుడు వెన్నెలతోనో, కన్నీటితోనో, కసితోనో,అడవితోనో కలిసి సమాజంతో సంభాషించడం, విశ్వవ్యాప్తమైన ప్రేమను కురిపించడం, కవిలోని మనిషిని ఇంకా ఉత్తేజితుని చేసింది.


సూర్యచంద్ర ఆలోచన రీతులు, విభిన్నమైన వ్యక్తీకరణలు, ప్రతీకలు, పదసౌష్టవం, పదబంధాలు నా మనసు చుట్టూ కొన్ని రోజుల పాటు వెంటాడినయి. అక్షరాలతో పేర్చిన కవిత్వం, దృశ్య రూపమై మాట్లాడినట్లే ఉండింది. సూర్యుని తెంపుకొచ్చి వాకిట్లో నాటుకోవడం, నెత్తురుతడిలో పరిమళించే మట్టిని పిడికిలి తోరణాలుగా అల్లడం, చెమట చుక్కలు ఎక్కుపెట్టిన పాటను వినిపించడం తనదైన శైలిలో రాసిన సూర్యచంద్ర కవిత్వం, నా కవిత్వంలో కొద్దో గొప్పో చిక్కదనం రావడానికి, రాయడానికి స్ఫూర్తి కలిగించింది.

మనసును తుమ్మెదరెక్కలుగా మలుచుకొని అద్వి తేనేలాంటి నీ అక్షరాలకోసం అన్వేషిస్తూనే ఉంటాను.

- బోల యాదయ్య

జనగాధలను గానం చేసిన 'చిక్కొండ్ర రవి' శతకం


"ప్రక్రియ ఏదైనా అక్షరం అంతస్సారం మానవ మహేతిహాసాన్ని గానం చేయడమే" అంటాడు శిఖామణి. నిజమే పద్యమైనా, పాటైనా మరేదయినా అంతిమంగా ప్రజా చైతన్యానికి ప్రేరణగా నిలవాలి. సామాజిక సంవేదనలను చిత్రించకపోతే ఆ కవిత్వానికి మనుగడలేదు. కొంతమంది పద్యకవులు భాషా వ్యామోహంతో, సృజనాహంకారాన్ని ప్రదర్శించి, కాకులు దూరని కారడవిలాంటి, చీమలుదూరని చిట్టడవి లాంటి కవిత్వం రాసి, సగటు పాఠకులను భయభ్రాంతులకు గురిచేశారు. ప్రజల బాధలను విస్మరించి, పరమాత్మ గాథలను వర్ణనోద్రేకంతో గానం చేశారు. సామాజిక స్పృహలేని శతకాలు, పద్యకావ్యాలు రాసి, రసహీనమైన చమత్కారాలతో కవితాతత్త్వాన్ని వెగటుపుట్టించారు. అందుకే ఒళ్ళు మండిన వచనకవులు దుడ్డుకర్రలతో పద్యకవులను పరిగెత్తించారు. పద్యాలనడుములు విరగదంతామని సవాల్ చేశారు . ఈ ఛందో బంధోబస్తుల వ్యవహారంలో నేరస్థులు పండితులే కానీ, పద్యం కాదని వేమన ఆటవెలది ఆనాడే తీర్పుచెప్పింది.



ఆటవెలదితో వేమన తెలుగుసాహిత్యానికి కొత్తబాట వేశాడు. మానవీయ విలువలను, ప్రజాస్వామ్య భావజాలాన్ని దశదిశలా ప్రచారం చేశాడు. సాహిత్యంలో వైజ్ఞానిక దృష్టికి వేమనఅంకురార్పణ చేశాడు. పాటకు ఉన్న శక్తి ఆటవెలది పద్యానికి కూడా ఉందని ఆ ప్రజాకవి రుజువుచేశాడు. అందుకే ఎంతోమంది శతకకవులు వేమన ఆటవెలది బాటలో మునుముందుకు సాగిపోయారు.

ఈ మధ్యకాలంలో చాలామంది పాఠశాల, కళాశాలల విద్యార్థులు కూడా శతక ప్రక్రియ వైపు కలం సారిస్తున్నారు. ముఖ్యంగా తెలంగాణప్రాంతంలో అతి చిన్నవయస్సులోనే విద్యార్థులు మంచిశతకాలు వెలువరిస్తున్నారు. శతవసంతాల ఘనచరిత్ర కలిగిన హైదరాబాద్ ప్రభుత్వ సిటీకళాశాల విద్యార్థులు తెలుగు, ఇంగ్లీషు భాషల్లో కవిత్వం రాస్తూ మిగతావారికి మార్గదర్శకంగా నిలుస్తున్నారు. కళాశాల తెలుగుశాఖ గురువుల ప్రోత్సాహంతో శ్రీనిధి, చిన్నపట్ల హరిప్రియ, ఋషి, వంటి విద్యార్థులు ఇప్పటికే కవితా సంపుటాలను ప్రచురించి కవులుగా ఎదిగారు. ఇప్పుడు మరో విద్యార్థి చిక్కొండ్ర రవి వచన కవిత్వంలోనూ, పద్యరచనలోనూ ప్రతిభ కనబరుస్తూ ముందుకు సాగిపోతున్నాడు.

చిక్కొండ్రరవిప్రస్తుతం సిటీ కళాశాలలో డిగ్రీ తృతీయ సంవత్సరం చదువుతున్నాడు. రవి బాల్యాన్ని, కుటుంబ నేపథ్యాన్ని గమనిస్తే గోరటి వెంకన్న రాసిన 'మందెంట బోతుండే ఎలమంద' అనే పాట యాదికి వస్తుంది. 'చూస్తే చిన్న పొరగాడు ఎలమంద వన్నెరుమాలు కట్టిండు ఎలమంద' అని అన్నట్లుగా రవి చిన్న వయస్సులోనే మిన్న కవితాసుమాలు పూయిస్తున్నాడు. పని పాటలే ఉచ్వాస నిశ్వాసలుగా బతికే కుటుంబం నుంచి, గొర్రెలమందను అనుసరిస్తూ చెట్టూ, పుట్టా, చేను, చెలక తిరుగుతూ ప్రతినిత్యం ప్రకృతి ఒడిలో సేదతీరే వృత్తి నుండి, రంగనాథ రామాయణకర్త గోన బుద్ధారెడ్డి నడయాడిన మట్టి వారసత్వం నుండి, తొలి తెలుగు కవయిత్రి కుప్పాంబికకవిత ప్రతిధ్వనించిన ప్రాంతంనుండి వచ్చినరవికవిత్వం రాయకుండా ఎలావుంటాడు. అసలు గొర్రెలకాపరికిమించినగొప్పతత్త్వవేత్త విశ్వంలో ఎవరున్నారు? సంచారమే సమ్యక్ జ్ఞానాన్ని సమకూరుస్తుంది. మందను కాపలా కాస్తూ అలవోకగా పద్యాన్ని అల్లుకున్నాడు రవి.ఆటవెలదిని ఒక ఆయుధంగా చేసుకొని ప్రతీఘాత శక్తులపై రవి అక్షరయుద్ధం చేస్తున్నాడు. "ఇది మా వేమన నడిచిన తొవ్వ. సదువుకు దూరం చేయబడ్డ వాళ్ళు, సామాన్యులు సైతం అర్థం చేసుకొని విజ్ఞాన సోయితో వెలుగులోకి సాగిపోయే శ్రమల సక్కని బాట" (వీరనాగు సుతుని విడుపు మాట) అని రవి అన్నట్లుగా విజ్ఞానసోయితో సాగే శతకంతో పాఠకుల ముందుకొస్తున్నాడు రవి. రవి తల్లిదండ్రులు కష్టజీవులు. ఆ కష్టం విలువఅతనికి తెలుసు. 'పొద్దు కన్న ముందు సద్ది నెత్తినబెట్టి/ పొలము గట్లమీద పొద్దులయ్యె/ బడుగుపడతి కంటె బాహుబలెవరింక?" అని రవి హేతుబద్ధంగా ప్రశ్నిస్తున్నాడు. అసమాన శ్రమైకధీరులు, కార్య శూరులు లోకైక వీరులు, బహుజన స్త్రీలేనని చాటిచెబుతున్నాడు. ఈ మాటను కాదనే ధైర్యం ఎవరికి ఉంది? "చచ్చి పడిన పశువుచర్మంబునువొలిచి/ చెప్పులెన్నొ కుట్టిచేయు మేలు/ ఆది సేవకెపుడు అర్థంబు మాదిగ" అంటూ మాదిగల వృత్తిగతమైన నైపుణ్యాన్ని కొనియాడాడు. 'వెలుగుపుట్టినిల్లు వెలివాడయేనని', మాల, మాదిగలుతనకు తల్లిదండ్రులవంటి వారని, దళిత, బహుజనుల ఐక్యతను శతకంలోరవి ఉదాత్తంగాఉద్బోధించాడు. 'కష్టజీవులంత కలిసి పోరునుజేస్తె/ దోచుకొనెడి వారి గోచి లూడిపోతాయని' వారికి కర్తవ్యాన్ని నూరిశాడు కవి "పరులకడుపు నింపు ప్రథమ వేల్పు రైతు" అంటూ అన్నం పెట్టె రైతే ఆది దేవుడని వాదిస్తున్నాడు. ఈ విధంగా కవి శ్రమతత్వానికి రవి పద్య నీరాజనాలు పలికాడు. ఆర్థిక, సామాజిక అసమానతలపై ధర్మాగ్రహాన్ని ప్రకటించాడు.



- డాక్టర్. కోయి కోటేశ్వరరావు
944048027

"జానపదులనోట జాలువారిన భాష/ మేకపాలతీపి మేలి యాస/ తేటతెనుగు మాది తెలగాణ పలుకురా" అంటూ రవి జానపదుల కేంద్రంగా మాతృభాష గరిమను తెలియజెప్పాడు. అమృతం, చక్కెర, తేనె, పాల మీగడలుఇత్యాది పాతఉపమానలజోలికి పోకుండా, తనవృత్తి గతమైన వాతావరణం నుండి తాజా కవితా పరికరాలను సమకూర్చుకొన్నాడు. సాధారణంగా కవుల్లో 'ప్రౌఢనిర్భర వయః పరిపాకం'లో కనిపించే తాత్త్వికస్ఫూర్తి నూనూగు మీసాల నూత్నయవ్వనం'లోనే రవి కవిత్వంలో చోటు చేసుకోవడం విశేషంగా భావించవచ్చు. అందుకే రవి శతకం ద్వారా ఈతరానికి తక్షణ అవసరమైన గుణపాఠం నేర్పుతున్నాడు. ఋజు మార్గాన్ని, జీవనగమనాన్ని నిర్దేశిస్తున్నాడు. 'భక్తికాదు జనవిముక్తి పథములోన' సాగిపొమ్మని కవిజనావళిక "జాగ్రత్త చెబుతున్నాడు. దీనికి కారణం అతని అధ్యయనం. సిటీకళాశాల గ్రంథాలయం పెట్టే జ్ఞానాన్నంతో నిరంతరం మనసు నింపుకున్నాడు. ప్రజాస్వామ్యవాదుల,మేధావుల ప్రసంగాలను, వ్యాసాలను రవి ఇష్టంగా పరిశీలిస్తాడు. 'చదువుకన్న ముందు జగతిని చదవాలన్న' స్పృహను పెంచుకుంటున్నాడు. అందుకే బుద్ధుడు, పూలే దంపతులు, అంబేద్కర్, పెరియార్ లాంటి మహనీయులను, జాతికి ప్రాణచైతన్యాన్ని అందించే వారి ఆలోచనలను అనుసరిస్తున్నాడు. బహుజన వైతాళికుల ఆశయాల బాటలో ఆటవెలదికి గజ్జకట్టి ఆడిస్తున్నాడు రవి. తద్వారా రవి దళిత, బహుజన తాత్త్వికతను ఈ శతకం ద్వారా చాటిచెప్పాడు."త్యాగ ధనుల తోవ"ను తన పద్యాల ద్వారా పాఠకులకు చూపిస్తున్నాడు కవి.

"మమతకడలి వోలె మానవలోకాన/ సమతమూర్తి లాగ సాగినట్టి/ బుద్ధపథము లోనబుద్ధిగా నడవాలి"అంటూ ఆర్థిక తీవ్రవాదంతో, సాంఘీక ఉగ్రవాదంతో, యుద్ధోన్మాదంతో రగులుతున్న ఈనాటి ప్రపంచానికి బౌద్ధమే శరణ్యమని రవి సహేతుకంగా ప్రబోధిస్తున్నాడు "పేదనీళ్ళు చల్లి పెడబొబ్బలేసిన/ చీడ పురుగులెల్ల చిదిమి వేసి/ చదువు నేర్పి గెలిచెసావిత్రిబాయిరా "భారతదేశ తొలిమహిళా ఉపాధ్యాయురాలిని భక్తితో స్మరించాడు.

ఈనాటి పాలక వర్గాలు ప్రవచిస్తున్నట్లుగా మతగ్రంథాలు బోధించిన సన్మార్గం కాకుండా భారతరాజ్యాంగ పథమే సకలజనులకు సన్మార్గమని కవి శాసిస్తున్నాడు. మానవీయ విలువలను, వీరనాగు శతకంలో కవి సరళసుందరంగా ఆవిష్కరించాడు కవి. అక్కడక్కడా స్వల్పంగా మందగించినప్పటికీ పద్యం నడక వేగంగా సాగుతుంది. పాఠకులను అలరింపజేస్తుంది. ఆలోచింపజేస్తుంది. గోరటి వెంకన్న అన్నట్లుగా రవి 'పద్యం కలిమిపండ్ల వగరు, మేకపాల జిగురు, చింతపూల ఇగురు. (బ్లర్బ్) మహబూబ్ నగర్, వనపర్తి ప్రాంతాల్లో వీరనాగమ్మను శూద్రులు అమ్మతల్లిగా తలుస్తారు. రవి అమ్మ పేరు కూడా నాగమ్మ. అందుకే 'సారమెరిగి సాగు వీర నాగు 'అనే ఈ శతకమకుటం కూడా బహుళార్థ స్ఫోరకంగా, ఔచిత్యమంతంగా ఉంది. రవి, నిత్య కవితాసాధనతో గొప్ప కవిగా రాణించాలని ఆశిద్దాం. వీరనాగుశతకంతో సమకాలీన సాహిత్యంలోకిఅడుగుపెడుతున్న రవికి మేలురాక.

(ఈ నెల 19న వనపర్తి జిల్లా బుద్దారంలో ఆవిష్కరణ సభ)


ముత్యాల నగరం

చార్మినార్ కట్టి నపుడు నేను పుట్టనే లేదు
నేను పుట్టిన తర్వాత చార్మినార్, రెప్ప కూడా కొట్ట లేదు
మూసీ నది పొంగి నపుడు కొట్టుక పోవ డానికి
అప్పుడు నా కవిత్వం లేదు
నేను రాయడం మొదలు పెట్టాక
నగరాన్ని ఏ వరదలూ చుట్టు ముట్ట లేదు
శాలీ బండా నుంచి గోల్కొండా దాకా
కలుసు కునే దోస్తుల్ని
ఏ మత మౌఢ్యాలు ఆప లేదు
గల్లీ గల్లీలో తిరిగి "జంబీ" బంగారం ఇవ్వ డానికి
పండగ నాటి కర్ఫ్యూలు అడ్డు రాలేదు
ఇంద్ర ధనుస్సును చుట్ట చుట్టి పెట్టినట్టు
వాకిట్లో "బతుకమ్మ" ను చూశాను
పువ్వు లను గౌరవించే సంస్కృతిని
చిన్నప్పటి నుంచే నేర్చు కున్నాను
చుక్కలతో కలిసి చందమామను
ఇంట్లోకి పిలిచి నట్టు
కళా ఖండం లాంటి "బోనం" ను, దర్శించాను
మంచి కోసం, మానవ సంబంధాల కోసం
పరిమళంతో, పరమాన్నం రుచిని పంచే
సంస్కారాన్ని స్వీక రించాను
అత్యతగా వెళ్ళిపోయిన మా అమ్మ
ఈ అందాలకు నన్ను అప్ప గించింది
పరాయి వాడు రాయి విసర కుండా
జంట నగరాల ఆత్మను ప్రేమించే విద్య నేర్పింది
ఈ ముత్యాల నగరంలో హారాలు తెగి పోకుండా
సిల్కు దారాలు చుట్టడం పట్టు బట్టి అల్లించింది
పగడాల మీద పాదలు పడితే
పగిలి పోయిన ముక్కలు
కత్తుల్లా గుచ్చు కుంటా యని తెలిపింది
పచ్చల మెరుపులు కలల నుండి జారకుండా
జోడించడం చూపించింది
నేను మహిఫిల్ లో వున్నంతకాలం
"షెమా" వెల్తురు ఎప్పుడూ తరిగి పోదు
కవిత్వం వినిపించి,
నేను ఈ లోకం వదిలి వెళ్ళి పోయినా
హైద్రాబాద్ నా పేరును మరిచి పోలేదు

- రాజా హైదరాబాదీ, 9392302245

వొక గది రెండు దుఃఖాలు

అతడు నడిచివొచ్చిన పాదముద్రలు
వెతుక్కుంటున్నాను.
కళ్లలో సుడులు తిరుగుతున్న కన్నీళ్ళకి
కాపలా కాస్తున్నాను.
వొణుకు తున్న మాటలు
జారిపోతున్న క్షణాలు లెక్కిస్తూ
ఇద్దరమూ.. వోదార్చుకుంటాం
వెళ్లి పోయిన తల్లులు
ముడుతలు పడిన జ్ఞాపకాల్లోంచి
తొంగి చూస్తుంటారు
నిటారుగా నడిచిన నడుం వెనుక
నీడలు వెంటాడుతుంటాయి




అనేకానేక ఋతువుల్లో
అతడు వేసిన అడుగులు ప్రతి రాత్రి
నిశ్శబ్దంగా నిదురించే వేళ ..
వెళ్లిన దారులు.. దాటిన తుఫాను
తీరపు పెనుగాలులు
గుండె కింద వీస్తుంటాయి
అతడు దుఃఖిస్తూనే కాలమొక
గ్రీన్ ఫీల్డ్ హైవే గామారిన వేళ
కళ్లాపు చల్లిన వాకిట్లోంచి
నడిచి వెళ్ళిన మనుషులజాడలను
వెతుకుతుంటాడు.
మెట్రో రైలు నుంచి హఠాత్తుగా
దిగుతారని ఎదురు చూస్తుంటాడు
కాలం.. కలలు కన్నీరయ్యాక
కదలడమే .. కనులు వైపు..

- ఎం.వి.రమణ

కాలం కత్తి మొనమీద

'మత కర్మాగారాల లైసెన్సులను రద్దు చేసి : మానవతా మత మందిర నిర్మాణానికి పునాది వెయ్యండి" అంటూ సామజిక స్పృహతో కవిత్వం రాస్తున్న కవి. గార రంగనాథం, కాలానికి అనుగుణంగా మార్పులను. స్వీకరస్తూ, తనదైన శైలిలో సృజనాత్మకత తో కవిత్వధారలను ప్రవహింపతేస్తున్నారు. ఇటీవల రాజాం రచయితల వేదిక ఆధ్వర్యంలో 'ఆవిష్కరించుకున్న కవితా సుపుటి "కాలం కత్తి మొన మీద". ఇందులో అభ్యుదయ భావజాలం తో పాటు సామాజక చైతన్యం స్త్రీ స్వేచ్ఛ కవితలు, ప్రకృతి కవిత్వం వంటి సుమారు 60వరకు కవితలు ఉన్నాయి. ప్రజా స్వామ్యానికి తూట్లు పొడుస్తున్న నేటి సామాజిక తీరును "అహింసా వృక్షానికి అణుబాంబులు ఫలాలు. - త్యాగధనుల దేశం లో ధనస్వాముల పెత్తనాలు" అంటూ తన అభిప్రాయాన్నివ్యక్త పరిచారు. స్వాతంత్రం వచ్చి ఇన్నేళ్ళయినా బతుకు జీవుడా అంటూ వలసలకు పోవడం, అభివృద్ధి బాట లో నిలవక పోవడం సిక్కోలు ప్రాంత ప్రజల దీనస్థితి. కరువు రక్కసి ఇక్కడ పేదరికాన్ని కంటుంది ప్రజాస్వామ్య సవతి తల్లి దాన్ని మాకు పంచుతుంది "అనే వాక్యాలు సిక్కోలు ప్రజల జీవిత వాస్తవికతను చిత్రిస్తుంది. సహజ వనరులకు నిలయమైన భారత దేశు లో ఆదినుండి ప్రకృతి ని ఆరాదిస్తూనే ఉంటుంది. కాని నేడు నాశనం చేస్తున్నాము "ప్రకృతి ఆరాధనే మునుల జీవరహస్యం. - ప్రకృతి విధ్వంసకులు. కనలేరాసత్యం. అన్న కవి మాటలు అక్షర సత్యం. ఒక నాడీ ప్రకృతి ఆరోగ్యదాయిని నేడు సకలరోగ ప్రదాయినిగా మారడానికి మనమే కారణం. ప్రకృతి ప్రేమ పెదాలపై తప్ప విధానంలో లేదని మనం గమనించాల్సిన విషయం, కుటుంబ వ్యవస్థ బలీయమైనదని ప్రపంచానికి చాటి చెప్పిన దేశం భారత దేశం, అలాంటి దేశంలో కుటుంబానికే వెన్నెముక లాంటి స్త్రీ జీవితానికి స్వేచ్ఛ లేకపోవడం, కుటుంబ స్త్రీ లకు సరియైన గౌరవం. లభించక పోవడం మానవ సమాజానికి మాయని మచ్చ, మగాడు మొగుడుగా మారిన తర్వాత "నిన్ను భరిస్తానంటాడు - పసుపు తాడుతో నీ ఊపిరికి ఉరి బిగిస్తాడు, నీవు లేని నాడు మగాడు లేడు, నీవు లేకుంటే జగానికి మనుగడే లేదు" అంటాడు. రైతు దేశానికి వెన్నెముక. అతను లేకుంటే లేదు మనకు బ్రతుకిక, మరి అలాంటి రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధరలు లేక ఆమ్ముకునే స్వేచ్ఛ లేకపోవడం, రైతు చట్టాలు తేవడం రాజకీయ కోణం. లో ఇమిడి ఉన్న దిక్కులు. దీనికి నిరసన గా ఢిల్లీ లో లైతులు వేసిన నేపథ్యంలో రాసిన కవిత "నాగళ్ళన్నీ రోడ్డెక్కితే". "ఐదు వేళ్ళు బురదలోకి జొప్పించి ం ముత్యాల పోగులు సృష్టిస్తావు జాతి ఆకలి తీర్చే రంతి దేవుడువవుతావు' అని రైతు ల పై కవికున్న గౌరవభావాన్ని వెల్లడి చేస్తారు. ఆత్మ విశ్వాసం ఉంటే దేనినైనా అధిగమించ గలం. అని నిరూపించిన మేధావి స్టీఫెన్ హాకింగ్, శరీరం. చచ్చుబడిన, మస్తిష్కపు హస్తంతో జ్ఞాన బీజాలు వెదజల్లిన కర్షకుడు, మనవాభ్యుదయం కోసం చివరి. శ్వాస వరకు శ్వాసించిన హాకింగ్‌ను సత్యాన్వేషిగా మలిచారు. వసంతం వస్తుందంటే మనకు గుర్తుకొచ్చేది కోకిల. పాట, ఆ వసంత కోకిలను వర్ణిస్తూ "మావిచిగురు తింటే మాత్రం మా గాత్రాలకు నీ మాధుర్యం సాధ్యమా, తియ్యదనం చిగురు నుండి కంఠానికా, నీ గొంతు లోంచి చిగురికా, ప్రతి వసంతం పిలవకనే వస్తావ్ - కమ్మని పాటలతో మనసులను దోస్తావ్'. అంటూ కోకిల గొప్పతనాన్ని ప్రకృతిలో దాగి ఉన్న మాధుర్యాన్ని చవిచూపెడతారు. ఈ విధంగా కాలం కత్తి మొన మీద అనే కవితా సంపుటిలో ఇంకా అనేక కవితలూ చోటు చేసుకున్నాయి. నేటి సామాజిక భక్తినీ" చూస్తుండు. గురజాడ మరికొన్నాళ్లాగితే, నీకు గుడి కట్టి అభిషేకాలు. చేస్తారు' అని నేటి భక్తి భావం ఎక్కడకు దారితీస్తుందో అన్న సందేహాన్ని. వ్యక్త పరిచారు. అలాగే చూడరానా. 'అప్పారాయ, ఆంధ్రనగరి, నీలాటి రేవు, దేవతా వస్త్రం, అమ్మోరు, ఓ ఘోర కలీ తితిలి, చరిత్ర ఇంద్రజాలికుడు, కడలి కేరళ, రక్షకీతనం, సత్యం ఓ జ్ఞాపకం, విశ్వగురుడు, మా కళాశాల, అరకు, మొదలైన కవితలు ఉన్నాయి. ప్రతీ కవిత చదివి ఆలోచింప దగ్గ విషయమే. అక్కడక్కడా ఉత్తరాంధ్ర మాండలికాలు 'తో పాటు త్రేతాగ్ని లాంటి పారమార్థిక పదాల తో చిత్ర కారుడు చెక్కిన బొమ్మల్లా పటం కట్టించడం రంగనాథుని రచనా వైచిత్రి.



- రాజాపు, కాంతారావు.
8495111044

సాహితీ వార్తలు

సుధామ, చంద్రశేఖర అజాద్‌లకు మునిపల్లెరాజు శతజయంతి పురస్కారాలు

మునిపల్లెరాజు శతజయంతి సందర్భంగా 'మునిపల్లెరాజు స్మారక సాహిత్య పురస్కారం' ప్రదాన సభ ఈ నె 17వ తేదీ సాయంత్రం 6 గంటలకు హైదరాబాద్ రవీంద్రభారతి మొదటి అంతస్తు సమావేశ మందిరంలో జరుగుతుంది. ఈ సభలో 2023 సంవత్సరానికి గాను శ్రీ సుధామకీ, 2024 సంవత్సరానికి గాను శ్రీ పి.చంద్రశేఖర అజాద్‌కి ప్రదానం చేస్తారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, కణ్వస ట్రస్ట్, శ్రీ మట్టిగుంట వెంకటరమణ గారి ఎం.వి.ఆర్.ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగే ఈ సభలో శ్రీ బైస దేవదాసు, శ్రీ అనిల్ అట్లూరి, శ్రీ సి.ఎస్.రాంబాబు, శ్రీ బొడ్డపాటి చంద్రశేఖర్, మునిపల్లె రాజు గారి కుమారులు శ్రీ అనిల్ కిశోర్ పాల్గొంటారు. సాహితీ ప్రియులందరికీ ఆహ్వానం.

- డా. ఉష మునిపల్లె, మట్టిగుంట వెంకట రమణ

రావిరాల సంస్మరణ సభ

ప్రముఖ కవి, కథా రచయిత రావిరాల బుచ్చయ్య సంస్మరణ సభ ఈనెల 20న ఉదయం 10 గంటలకు హైదరాబాద్, మౌలాలిలోని సౌత్ సెంట్రల్ రైల్వే ఇన్‌స్టిట్యూట్‌లో జరుగుతుంది. ఈ సందర్భంగా రావిరాల బుచ్చయ్య రచించిన చైతన్య బావుటా, విముక్తి పథంలో రెండు గ్రంథాల ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుంది. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి, కె.ఆనందాచారి, డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య, దర్శనం అంజయ్య ఎదుళ్ళ అంజిరెడ్డి, నర్రా లవేందర్రెడ్డి, డాక్టర్ సాగర్ల సత్తయ్య తదితరులు పాల్గొంటారు.

- పెరుమాళ్ళ ఆనంద్

23న ప్రపంచ కవితాదినోత్సవ సభ

కవి సంధ్య, యానాం- హైదరాబాద్, చిన్ని నారాయణరావు సాహితీ ఫౌండేషన్, నెల్లూరు సంయుక్త నిర్వహణలో ప్రపంచ కవితా దినోత్సవ సభ ఈ నె 23వ తేదీ సాయంత్రం 5 గంటలకు తెలుగు విశ్వవిద్యాలయం, పొట్టి శ్రీరాములు కమిటీ హాల్లో జరుగుతుంది. ఈ సభలో సుధామ, శిఖామణి, దర్భశయనం శ్రీ నివాసచార్య, ఆచార్య ఎన్. గోపి, ఓల్గా, దీర్ఘాశి విజయ్ భాస్కర్, మామిడి హరి కృష్ణ, ఏనుగు నరసింహారెడ్డి, కొప్పర్తి, ప్రసాదమూర్తి, యాకూబ్, కోడూరి విజయ్ కుమార్, కోయి కోటేశ్వరరావు, చిన్ని నారాయణరావు పాల్గొంటారు. ఇదే సభలో కవి సమ్మేళనం, పోటీ విజేతలకు బహుమతి ప్రదానం వుంటుంది.

- కవి సంధ్య, యానాం- హైదరాబాద్

'రాణీ పులోమజాదేవి కథా పురస్కారం -2025' ఫలితాలు

'రాణీ పులోమజాదేవి కథా పురస్కారం - 2025' పోటీలో విజేతలుగా పురస్కారం అందుకోబోతున్న వారు ఈతకోట సుబ్బారావు - 'పోడుగాలి'. మరో రెండు పురస్కారాలను నెల్లుట్ల రమాదేవి - 'తల్లి వేరు', శ్రీఊహ "బల్కావ్'. ఈ పురస్కారాన్ని తన తల్లి సినీ గీత రచయిత కీ.శే. డా. రాణీ పులోమజాదేవి పేరిట సంగీత దర్శకులు ప్రద్యోధన్ ఇస్తున్నారు. తెలుగు సాహితీవనం జూలై లో నిర్వహించే 8వ వార్షికోత్సవం సభలో ఈ పురస్కార సన్మానాలు ఉంటాయి.

- శాంతి కృష్ణ టీం

దర్వాజ పేజీపై మీ అభిప్రాయాలను, సూచనలను, సలహాలను, రచనలను darwajapage@gmail.com కు పంపించగలరు. చిరునామా : దర్వాజ, నవతెలంగాణ, ప్లాట్‌నెం. 21/1, అజమాబాద్, ఇండస్ట్రియల్ ఏరియా, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్- 500020

సీఎం మార్పు తథ్యం

- కలహాల, అవినీతి క్యాబినెట్‌గా ముద్ర
- దాన్ని కడిగేసే పనిలో మీనాక్షి నటరాజన్
- కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలది దూప్ ఫైటింగే : బీజేపీ ఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో కొన్ని నెలల్లో సీఎం రేవంత్‌రెడ్డి మార్పు తథ్యమనీ, ఆయన ఆఫ్ టర్మ్ సీఎంగా కూడా ఉండరని బీజేపీ ఎల్పీనేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి మరోమారు బాంబు పేల్చారు. అదే పనిలో ఆ పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ ఉన్నారని తనకు తెలిసిందన్నారు. కాంగ్రెస్ సర్కార్‌పై కలహాల, అవినీతి క్యాబినెట్ ముద్ర పడిందనీ, దాన్ని కడిగేసే పనిలో ఆమె ఉన్నారని చెప్పారు. రేవంత్‌రెడ్డికి ఈ బట్టలిప్పి అనే ఫాంటసీ ఏందీ? అని ఎద్దేవా చేశారు. ఆదివారం సాయంత్రం అసెంబ్లీలోని బీజేపీ ఎల్పీ కార్యాలయంలో ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి రెండు గంటలపాటు ఏకపాత్రాభినయంతో సభను రక్తి కట్టించారని ఎద్దేవా చేశారు. తాము లేవనెత్తిన అంశాలకు సమాధానాలు చెప్పకుండా దాటవేసారనీ, అందుకే రేవంత్ రెడ్డిని హామీల ఎగవేతల, సమాధానాల దాటవేతల సీఎం అనాల్సి వస్తోందని చెప్పారు. ప్రజలకు మేలు చేయాలని ప్రయత్నిస్తుంటే ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయనే ధోరణిలో సీఎం మాట్లాడటం సిగ్గుచేటన్నారు. హామీలు అమలు చేస్తామంటే ఎవరు అడ్డుపడ్డారో, ఎక్కడ అడ్డుపడ్డారో చెప్పాలని డిమాండ్ చేశారు. తన నిర్మల్ నియోజకవర్గంలో ఒక్కగ్రామంలోనైనా పూర్తిస్థాయిలో రుణమాఫీ జరిగినట్టు నిరూపిస్తే ఏశిక్షకైనా సిద్ధమేనని ప్రకటించారు. దుర్గం చెరువు బఫర్ జోన్‌లో సీఎం రేవంత్ సోదరుడి ఇల్లుందనీ, దాన్ని హైడ్రా ఎందుకు కూల్చలేదని ప్రశ్నించారు. మూసీ నదీ ప్రక్షాళన ప్రాజెక్టు అంచనా వ్యయం మూడు నెలల్లోనే రూ.50వేల కోట్ల నుంచి రూ. లక్షన్నర కోట్లకు ఎలా పెరిగింది? దాని మతలబు ఏంటి? డీపీఆర్ ఏది? అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ కుటుంబానికి కాళేశ్వరం, మిషన్ భగీరథ ప్రాజెక్టులు ఎలాగైతే కామధేనువుగా ఉన్నాయో .... ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డికి మూసీ ప్రక్షాళన, ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టులు ఏటీఎంగా మారబోతున్నాయని ఆరోపించారు. గులాబీ దొంగలకు రేవంత్‌రెడ్డి కొమ్ముకాస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల ఫైటింగ్ అంతా దూపేనన్నారు. కేటీఆర్ దుబాయి లోగుట్టును ఎందుకు బయట పెట్టడం లేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పాలనలో జరిగిన అవినీతిపై ఎందుకు విచారణలు చేయించడం లేదని నిలదీశారు. ఆ కాలంలో ఆస్తులు పోగేసుకున్న కొందరు కీలక అధికారులను బెదిరించి రేవంత్‌రెడ్డి సెటిల్ మెంట్లు చేసుకుని డాన్‌లకే డాన్‌గా మారారని ఆరోపించారు.

OFFER OPENING PUBLIC ANNOUNCEMENT UNDER REGULATION 18(7) OF SECURITIES AND EXCHANGE BOARD OF INDIA (SUBSTANTIAL ACQUISITION OF SHARES AND TAKEOVERS) REGULATIONS, 2011, AS AMENDED, FOR THE ATTENTION OF THE ELIGIBLE EQUITY SHAREHOLDERS OF

SUPRA TRENDS LIMITED

(CIN: L56100TG1987PLC007120)

Registered Office at: Flat No. 112, 'A' Block, Paragon Venkatadri Apts, 3-4-812, Barkatpura, Hyderabad-500027, Telangana

Contact No.: +91 9666966605 | **Email ID:** supratrends1987@gmail.com | **Website:** www.supratrendsltd.com

This advertisement is issued by Mark Corporate Advisors Private Limited ("**Manager to the Offer**") for and on behalf of Mr. Koppuravuri Naga Venkata Shyam Anirudh ("**Acquirer 1**"), Mrs. Ajjarapu Bhavani ("**Acquirer 2**"), Mr. Vishwa Prasad Nethi ("**Acquirer 3**") and Mr. Chelikam Raghuram Reddy ("**Acquirer 4**") ("**Acquirer 1**", "**Acquirer 2**", "**Acquirer 3**" and "**Acquirer 4**" hereinafter collectively referred to as "**Acquirers**"), Ms. Jhansi Sanivarapu ("**PAC 1**"), Ms. Vanaja Veeramreddy ("**PAC 2**"), Ms. Jwala Chaitanya ("**PAC 3**"), Ms. Padma Rajender Thodupunur ("**PAC 4**"), Mrs. Yandra Kavitha ("**PAC 5**"), Mrs. Sharada Kovuri ("**PAC 6**"), Mr. Nethala Sainag ("**PAC 7**"), Mrs. Kovuri Manjula ("**PAC 8**") and Mrs. Kovuri Kalpana ("**PAC 9**") ("**PAC 1**", "**PAC 2**", "**PAC 3**", "**PAC 4**", "**PAC 5**", "**PAC 6**", "**PAC 7**", "**PAC 8**" and "**PAC 9**" hereinafter collectively referred to as "**PACs**") pursuant to Regulation 18(7) of Securities and Exchange Board of India (Substantial Acquisition of Shares and Takeovers) Regulations, 2011, as amended ("**SEBI (SAST) Regulations, 2011**"), in respect of the Open Offer to acquire upto 37,83,000 Equity Shares of ₹10 each of Supra Trends Limited ("**Supra**"/"**Target Company**") at a price of ₹10 per equity share, representing 27.95% of the Emerging Voting Share Capital of the Target Company.

This Pre-Offer Advertisement should be read in continuation of, and in conjunction with the:

(i) Public Announcement dated August 14, 2024 ("**Public Announcement**" or "**PA**");

(ii) Detailed Public Statement which was published on August 22, 2024 in the newspapers namely Business Standard (English), Business Standard (Hindi), Navshakti (Marathi) and Nava Telangana (Telugu) ("**Detailed Public Statement**"/"**DPS**");

(iii) Draft Letter of Offer dated August 29, 2024 ("**Draft Letter of Offer**"/"**DLoF**");

(iv) Corrigendum to PA, DPS and DLoF ("**Corrigendum**"), published on January 16, 2025.

(v) Letter of Offer dated March 05, 2025 ("**Letter of Offer**"/"**LoF**").

The Equity Shareholders of the Target Company are requested to kindly note the following information related to the Open Offer:

1) **Offer Price:** The Open Offer is being made by the Acquirers and PACs to the Public Shareholders of Supra Trends Limited ("**Supra** "/"**Target Company**") to acquire up to 37,83,000 Equity Shares having face value of ₹10 each at a price of ₹10 per equity share ("**Offer Price**"), payable in cash. There has not been any revision in the Offer Price.

2) **Recommendation of the Committee of Independent Directors** ("**IDC**"): The Committee of Independent Directors ("**IDC**") of the Target Company has issued recommendation (*relevant extract*) on the Offer, which was published on March 12, 2025 in the above-mentioned newspapers and the same are as under:

Recommendation on the Open offer, as to whether the offer is fair and reasonable	IDC is of the view that Open Offer is fair and reasonable.
Summary of reasons for recommendation	IDC has taken into consideration the following for making the recommendation: IDC has reviewed (a) The Public Announcement ("**PA**") dated August 14, 2024 in connection with the Offer issued on behalf of the Acquirers; (b) The Detailed Public Statement ("**DPS**") dated August 22, 2024; (c) DLoF dated August 29, 2024; (d)Corrigendum to PA dated August 14, 2024, DPS dated August 22, 2024 and DLoF dated August 29, 2024 ("**Corrigendum**"), published on January 16, 2025; and (e) The Letter of Offer ("**LoF**") dated March 05, 2025. Based on the review of PA, DPS, DLoF, Corrigendum and LoF, the IDC is of the opinion that the Offer Price of ₹10 per equity share for public shareholders offered by the Acquirers and the PACs (more than the highest price amongst the selective criteria mentioned under Justification of Offer Price) is in line with the regulation prescribed by SEBI under the Regulations and prima facie appears to be justified. However, the Public Shareholders should independently evaluate the Offer and take informed decision in the matter.

3) There was no Competitive Bid.

4) The dispatch of Letter of Offer to the Public Shareholders as on the Identified Date i.e., March 03, 2025 is in accordance with Regulation 18(2) of SEBI (SAST) Regulations, 2011 and has been completed (either through electronic mode or physical mode) on March 10, 2025. The Identified Date was relevant only for the purpose of determining the Public Shareholders to whom the LoF was to be sent. It is clarified that all the Public Shareholders (even if they acquire equity shares and become shareholders of the Target Company after the Identified Date) are eligible to participate in the Open Offer.

5) A copy of the LoF is also available on the website of SEBI at www.sebi.gov.in and BSE at www.bseindia.com. A summary of the procedure for tendering of equity shares in the Open Offer is as below:

   a) **In the case of Equity Shares held in physical form:** Public Shareholders holding Equity Shares in physical form may participate in the Open Offer through the relevant Selling Broker by providing name, address, distinctive numbers, folio numbers, number of Equity Shares held, number of Equity Shares tendered and other relevant documents as mentioned in paragraph 8.12 of the LoF along with duly filled and signed Form SH-4.

   b) **In case of Equity Shares held in dematerialized form:** Public Shareholders who desire to tender their Equity Shares under the Open Offer would have to approach their respective stockbrokers ("**Selling Broker**") registered with BSE within the normal trading hours of the secondary market, during the Tendering Period in accordance with the procedure as mentioned in point no. 8.11 of the LoF.

   c) **In case of non-receipt/non-availability of the form of acceptance/ withdrawal, the application can be made on plain paper along with the following details:**

   - In case of physical shares: Name, address, distinctive numbers, folio nos. number of shares tendered/withdrawn.
   - In case of dematerialized shares: Name, address, number of shares tendered/withdrawn, DP name, DP ID, Beneficiary account no. and a photocopy of delivery instruction in "off market" mode or counterfoil of the delivery instruction in "off market" mode, duly acknowledged by the DP in favour of the Depository Escrow Account.

6) The Open Offer will be implemented by the Acquirers & PACs through Stock Exchange Mechanism made available by the Stock Exchanges in the form of separate window ("**Acquisition Window**") as provided under the SEBI (SAST) Regulations, 2011 and SEBI circular CIR/CFD/POLICYCELL/1/2015 dated April 13, 2015 issued by SEBI as amended via SEBI circular CFD/DCR2/CIR/P/2016/131 dated December 09, 2016 and SEBI circular SEBI/HO/CFD/DCRIII/ CIR/P/2021/615 dated August 13, 2021, as amended, including any guidelines and circulars issued in relation to the same by the Stock Exchange, clearing corporations and SEBI ("**Acquisition Window Circulars**").

7) All Documents/information referred under the "Documents for Inspection" will be made available electronically as well as physically for inspection by the Public Shareholder(s) of the Target Company.

8) The Final Observation Letter No. SEBI/HO/CFD/CFD-RAC-DCR1/P/OW/2025/6279/1 dated February 27, 2025 and the comments received from SEBI in terms of Regulation 16(4) of the SEBI (SAST) Regulations, 2011 have been duly incorporated in the Letter of Offer and also in this advertisement to the extent applicable.

9) As on date, there were no Promoters/Promoter Group in the Target Company.

10) As on date, the PACs do not have any relationship/association with the Acquirers/Target Company/Public Shareholders of the Target Company

11) There are no regulatory actions/ administrative warnings/directions subsisting or proceedings pending against Acquirers & PACs under SEBI Act, 1992 and Regulations made there under or by any other Regulator.

12) As on date, there are no penalties levied by Securities and Exchange Board of India ("**SEBI**")/Reserve Bank of India ("**RBI**")/Stock Exchanges on Acquirers & PACs. Further, as on date, no penalties are paid by the Acquirers & PACs.

13) None of the directors in the Target Company represent Acquirers/PACs

14) The transaction has not been consummated and control has not been taken pursuant to Regulation 22 of SEBI (SAST) Regulations, 2011, as amended. Further, the equity shares of the Target Company which were allotted to the Promoters/ Promoter Group of Rasvat Food Specialities Private Limited are kept in a separate Demat Escrow Account, operational authority of which is lying with the Manager to the Offer.

15) As on date, the Target Company does not have any Equity Shares under lock-in, except pre-preferential holding of Acquirer 1 (6,224 equity shares) and public shareholders namely Mr. Bhaskara Reddy Kasa (8 equity shares) and G Raghavendra Rao (160 equity shares). Further, 1,29,37,241 equity shares allotted on October 21, 2024 and 1,00,000 equity shares allotted on October 22, 2024, are also locked in, whose details are as under:

Sr. No.	Category	No. of Equity Shares locked in upto	
		June 30, 2025	June 30, 2026
1)	Acquirers	6,97,626	4,09,717
2)	PAC 1 to PAC 9	29,61,008	17,39,004
3)	Deemed PACs forming part of Promoter Group	9,82,788	5,77,190
4)	Public	56,69,913	-
	Total	**1,03,11,335**	**27,25,911**

16) The consummation of the Underlying Transaction was subject to requisite approval from the Shareholders' and BSE. However, the approval from the shareholders was received on September 19, 2024 and In-Principle Approval was received from BSE on October 08, 2024. Further, the Listing and Trading approvals from BSE was received on December 02, 2024 and December 11, 2024 respectively.

17) Pursuant to Underlying Transaction mentioned under para 3.1.2.2., the Open Offer is triggered and the Acquirers and the PACs are making this Open Offer in terms of Regulations 3(1) and 4 of the SEBI (SAST) Regulations, 2011 to acquire up to 37,83,000 equity shares having face value of ₹10 each, representing 27.95% of the Emerging Voting Share Capital of the Target Company at a price of ₹10.00 per equity share ("Offer Price"), aggregating to ₹3,78,30,000, payable in cash, subject to the terms and conditions set out in the Public Announcement ("PA"), Detailed Public Statement ("DPS") and the Letter of Offer ("LoF"), which is sent to the Eligible Equity Shareholders of the Target Company. Upon completion of the Underlying Transaction and the Open Offer, the Acquirers and the PACs shall have control over the Target Company and be classified as the Promoters/Promoter Group of the Target Company. Further, apart from the Acquirers and the PACs, none of the other allottees will exercise control over the Target Company. Further, Deemed PACs will form part of the Promoter Group of the Target Company.

18) The name of Yandra Kavitha was inadvertently disclosed in the definition of Deemed PACs under 'Abbreviations/ Definitions'. We have deleted the name of Yandra Kavitha from the said definition. Please note that Yandra Kavitha is a PAC for the purpose of this Open Offer.

19) There are Deemed PACs to the Acquirers & PACs, to whom 15,59,974 equity shares and 24,00,000 convertible warrants are allotted in the Preferential Issue. They have been categorised as Deemed PACs by virtue of their relation/association with the Acquirers and/or PACs. The Deemed PACs neither intend to control the management of the Company nor intend to be part of this Open Offer.

20) As on date, there are no partly paid-up Equity Shares but there are 1,09,50,000 convertible warrants having face value of ₹10 each convertible at a price of ₹10 per equity share, pending for conversion.

21) The Target Company has confirmed that till date, they have not received any complaint from anyone in relation to either the Open Offer or the Valuation of Offer Price.

22) As on the date, no Statutory Approvals are required to acquire Equity Shares that are validly tendered pursuant to this Open Offer. However, in case of any statutory or regulatory approvals being required and/or becoming applicable at a later date before the closing of the Tendering Period, this Open Offer shall be subject to the receipt of such approvals.

23) **Schedule of Activities:**

The Schedule of Activities have been revised and the necessary changes have been incorporated in the LoF. The Revised Schedule of Activities is in compliance with the applicable provisions of SEBI (SAST) Regulations, 2011 and the same is as under:

Sr. No.	Nature of Activity	Original Schedule	Revised Schedule[1]
		Day & Date	Day & Date
1)	Date of the Public Announcement	Wednesday, August 14, 2024	Wednesday, August 14, 2024
2)	Date of publishing the Detailed Public Statement	Thursday, August 22, 2024	Thursday, August 22, 2024
3)	Last date for filing of Draft Letter of Offer with SEBI	Thursday, August 29, 2024	Thursday, August 29, 2024
4)	Last date of a Competing Offer(s)[2]	Thursday, September 12, 2024	Thursday, September 12, 2024
5)	Last date for receipt of SEBI observations on the DLOF (in the event SEBI has not sought clarifications or additional information from the Manager)	Friday, September 20, 2024	Thursday, February 27, 2025[3]
6)	Identified Date[4]	Tuesday, September 24, 2024	Monday, March 03, 2025
7)	Last date by which the Letter of Offer will be dispatched to the Eligible Equity Shareholders as on the identified date	Tuesday, October 01, 2024	Monday, March 10, 2025
8)	Last date by which the recommendation of the committee of Independent Directors of the Target Company will be given and published	Friday, October 04, 2024	Wednesday, March 12, 2025
9)	Last Date for revising the Offer Price/number of shares	Monday, October 07, 2024	Thursday, March 13, 2025
10)	Date of Public Announcement for Opening the Offer	Tuesday, October 08, 2024	Monday, March 17, 2025
11)	Date of Commencement of the Tendering Period ("**Offer Opening Date**")	Wednesday, October 09, 2024	Tuesday,March 18, 2025
12)	Date of Closing of the Tendering Period ("**Offer Closing Date**")	Tuesday, October 22, 2024	Tuesday, April 01, 2025
13)	Last date for communicating Rejection/acceptance and payment of consideration for accepted equity shares or equity share certificate/return of unaccepted share certificates/credit of unaccepted shares to Demat Account	Wednesday, November 06, 2024	Thursday, April 17, 2025

<u>Notes</u>:

(1) *Where last dates are mentioned for certain activities, such activities may take place on or before the respective last dates.*

(2) *There is no competing offer to this Offer.*

(3) *Actual date of receipt of SEBI observations on the DLoF.*

(4) *Identified Date is only for the purpose of determining the names of the Eligible Shareholders as on such date to whom the Letter of Offer will be sent. It is clarified that all the holders (registered or unregistered) of Equity Shares of the Target Company except the Acquirers and Promoter of the Target Company, are eligible to participate in this Offer any time during the tendering period of the Offer.*

Capitalized terms used in this advertisement, but not defined herein, shall have the same meanings assigned to such terms in the PA, DPS and the Letter of Offer. This advertisement will be available on the website of SEBI i.e., www.sebi.gov.in.

Issued by the Manager to the Offer:

MARK

Mark Corporate Advisors Private Limited
CIN: U67190MH2008PTC181996
404/1, The Summit Business Bay, Sant Janabai Road (Service Lane), Off W. E. Highway, Vile Parle (East), Mumbai- 400 057
Tel. No.: +91 22 2612 3207/08
Contact Person: Mr. Manish Gaur
E-Mail ID: openoffer@markcorporateadvisors.com
Investor Grievance Email ID: investorgrievance@markcorporateadvisors.com
SEBI Registration No.: INM000012128

For and on behalf of the Acquirers & PACs:

Sd/- **Koppuravuri Naga Venkata Shyam Anirudh ("Acquirer 1")**	Sd/- **Ajjarapu Bhavani* ("Acquirer 2")**	Sd/- **Vishwa Prasad Nethi* ("Acquirer 3")**
Sd/- **Chelikam Raghuram Reddy* ("Acquirer 4")**	Sd/- **Jhansi Sanivarapu* ("PAC 1")**	Sd/- **Vanaja Veeramreddy* ("PAC 2")**
Sd/- **Jwala Chaitanya* ("PAC 3")**	Sd/- **Padma Rajender Thodupunur* ("PAC 4")**	Sd/- **Yandra Kavitha* ("PAC 5")**
Sd/- **Sharada Kovuri* ("PAC 6")**	Sd/- **Nethala Sainag* ("PAC 7")**	Sd/- **Kovuri Manjula* ("PAC 8")**
Sd/- **Kovuri Kalpana* ("PAC 9")**		

**Signed by duly constituted Power of Attorney holder, Koppuravuri Naga Venkata Shyam Anirudh*

Date : March 17, 2025
Place : Hyderabad



హామీలను అమలు చేయాలి

- ఎస్టీయూటీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పర్వత్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఎస్టీయూటీఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎం పర్వత్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం హైదరాబాద్‌లోని కాచిగూడలో ఆ సంఘం కార్యాలయంలో రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటైన ఆర్నెలల్లో కొత్త పీఆర్సీ సిఫారసులను అమలు చేస్తామంటూ హామీ ఇచ్చారని గుర్తు చేశారు. పెండింగ్‌లో ఉన్న డీఏలను తక్షణమే విడుదల చేయాలని కోరారు. మెడికల్, జీపీఎఫ్, సరెండర్ లీవ్, సప్లిమెంటరీ బిల్లులను ఈ ఆర్థిక సంవత్సరం పూర్తయ్యేలోపు చెల్లించాలని డిమాండ్ చేశారు. సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయాలని కోరారు. డీఎస్సీ-2003 ఉపాధ్యాయుల విషయంలో కేంద్ర ప్రభుత్వ ఆదేశాలను వెంటనే అమలు చేయాలని చెప్పారు. ఎస్టీయూటీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి సదానందంగౌడ్ మాట్లాడుతూ 317 జీవో బాధిత ఉద్యోగులు, ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని అన్నారు. ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులకు క్యాలెండర్‌ను విడుదల చేయాలని చెప్పారు. ఉద్యోగుల కాంట్రిబ్యూషన్‌తో అన్ని రకాల జబ్బులకు అన్ని ప్రయివేటు, కార్పొరేట్ ఆస్పత్రుల్లో వైద్యం అందించేలా ఆరోగ్య కార్డులను జారీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రపతి ఉత్తర్వులు-2018 ప్రకారం ప్రభుత్వ, పంచాయతీరాజ్ ఉపాధ్యాయులకు ఏకీకృత సర్వీసు నిబంధనలను రూపొందించాలనీ, ఎంఈవో, డిప్యూటీఈవో, డైట్ లెక్చరర్ల పోస్టులకు పదోన్నతులను కల్పించాలని కోరారు. ఈనెలాఖరులోపు సమస్యలను పరిష్కరించకుంటే వచ్చేనెలలో ఉద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో దశలవారీగా ఉద్యమాలకు శ్రీకారం చుడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూటీఎస్ ఆర్థిక కార్యదర్శి ఆట సదయ్య, నాయకులు కృష్ణారెడ్డి, బి రవి, జుట్టు గజేందర్, ఎవి సుధాకర్, కరుణాకర్‌రెడ్డి, రాధ జయలక్ష్మి, అజర్‌జహా, శీతల్ చౌహాన్, రాజమణి, శంకర్, శ్రీనివాస్‌రెడ్డి, పరమేశ్, గంగాధర్‌తోపాటు 33 జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

మధుమేహం ఉన్న పిల్లలకు ఉచితంగా ఇన్సులిన్ పంపుల అందజేత



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

టైప్ 1 డయాబెటిస్ ఉన్న పిల్లలకు రాష్ట్ర ప్రభుత్వం 100కు పైగా ఇన్సులిన్ పంపులను ఉచితంగా అందించింది. ఇటీవల అహ్మదాబాద్‌లో జరిగిన వరల్డ్ కాంగ్రెస్ ఆఫ్ డయాబెటీస్‌లో నిమ్స్ ఎండోక్రైనాలజీ విభాగం అధిపతి డాక్టర్ బీట్రైస్ అన్నే పిల్లలకు ఇవి ఏ విధంగా ఉపయోగపడతాయో వివరించారు. మధుమేహ నిర్వహణలో పిల్లల జీవితాల్లో ఇది మంచి మార్పుకు దారి తీస్తుందని ఉత్సాహపరిచారు. ఈ పంపుల ద్వారా ఖచ్చితమైన మోతాదులో ఇన్సులిన్ అందుతుందని చెప్పారు. రోజువారి దినచర్యను సౌలభ్యంగా మార్చడంతో పాటు తీవ్రమైన హెచ్చు, తగ్గుల ప్రమాదాన్ని నివారిస్తుందని వివరించారు. ఒక ఇన్సులిన్ పంపు ధర దాదాపు రూ.2 లక్షలు. ఈ పరికరాలను డయాబెటీస్ కలిగిన పేద పిల్లలకు ఉచితంగా అందించాలని ప్రభుత్వం యోచిస్తున్నది. ఉచిత పంపిణీ ఆలోచనతో ద్వారా ఇతర రాష్ట్రాలకు కూడా తెలంగాణ ప్రభుత్వం స్ఫూర్తిగా నిలిచింది. ఈ పంపులను అందుకున్న చిన్నారులు అవి తమ జీవితాల్లో గొప్ప మార్పును తీసుకొచ్చాయని హర్షం వ్యక్తం చేశారు. వాటిని ఉపయోగించిన తర్వాత తాము ఇతర పిల్లల మాదిరిగా ఉండగలుగుతున్నామని వివరించారరు. నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ నగరి బీరప్ప రాష్ట్ర ప్రభుత్వ నిబద్ధతను ప్రశంసిస్తూ, పిల్లలు ఆరోగ్యంగా, సంతోషంగా, స్వతంత్రంగా జీవించేందుకు ఉపయోగపడతాయని చెప్పారు. ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డికి, వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు కతజ్ఞతలు తెలిపారు. దీనిని అంకితభావంతో అమలు చేస్తున్నందుకు వైద్యారోగ్యశాఖ కార్యదర్శి డాక్టర్ క్రిస్టీనా, కుటుంబ సంక్షేమ కమిషన్ ఆర్.వీ.కర్ణన్‌లకు ధన్యవాదాలు తెలిపారు.

విద్యార్థుల్లో ఆత్మహత్యల కట్టడికి పకడ్బందీ చర్యలు

- గురుకుల కార్యదర్శి అలుగు వర్షిణి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

గురుకులాల సొసైటీల్లో ఆత్మహత్యల కట్టడికి పకడ్బందీ చర్యలు తీసుకుంటున్న టీజీఎస్‌డబ్ల్యూఆర్‌ఈఐఎస్ గురుకుల కార్యదర్శి డాక్టర్ అలుగు వర్షిణి తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో వివిధ సొసైటీల ఆధ్వర్యంలో నడుస్తున్న గురుకులాల్లో విద్యార్థుల ఆత్మహత్యల పరిస్థితులను కట్టడి చేయాలని ధృడ సంకల్పంతో ఉన్నట్టు పేర్కొన్నారు. మెల్బోర్న్ వర్సిటీ, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ అండ్ న్యూరో సైన్సెస్ పలు ఇండియన్ మెడికల్ కాలేజీ సంయుక్తంగా (ఎన్ఐఎంహెచ్ ఏఎన్ఎస్) దేశంలో నిర్వహించిన రిపోర్టు ఆధారంగా టీజీఎస్‌డబ్ల్యూఆర్‌ఈఐఎస్‌లలో విద్యార్థులకు తగిన విధంగా ముందస్తు చర్యలు చేపట్టనున్నట్టు తెలిపారు. అందులో భాగంగా గురుకుల విద్యార్థుల మానసిక ఆరోగ్యంపై , మానసిక పరివర్తనలపై టీచర్ల కు శిక్షణ ఇప్పించాలని సంకల్పించినట్టు పేర్కొన్నారు. విద్యార్థుల్లో కుంగుబాటును దూరం చేసి మానసిక ఆరోగ్యం పెంపొందించే కార్యక్రమంలో భాగంగా దేశంలో ప్రతిష్టాత్మకమైన ఎస్ఎల్‌పీ మాస్టర్ ట్రైనర్ రఫీ నేతృత్వంలో (మ్యాజిక్ ఆఫ్ ఛేంజ్ సంస్థతో కలిసి) గురుకుల టీచర్లకు శిక్షణ ఇస్తారని తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని సోమ మంగళవారాలు (17 , 18) రెండు రోజుల పాటు మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల శిక్షణ సంస్థలో గురుకుల టీచర్లకు శిక్షణ ఇవ్వనున్నట్టు తెలిపారు. . మొదటి విడతలో రాష్ట్రవ్యాప్తంగా 120 మందికి, 19, 20 తేదీల్లో 118 మందికి శిక్షణ ఉంటుందని పేర్కొన్నారు. ఈ శిక్షణలో ఉపాధ్యాయులు, విద్యార్థుల మధ్య మరింత అర్థవంతమైన భావోద్వేగ అనుబంధాన్ని నెలకొల్పడం, విద్యార్థుల మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, విద్యలో మెరుగైన పనితీరు కనబర చడం లాంటి ముఖ్యమైన లక్ష్యాలతో ఈ శిక్షణ ను రూపొందించినట్టు తెలిపారు.

ప్రతి పనికో రేటు..!


నాలా కన్వర్షన్ లేకుంటే రూ.లక్ష

ముడుపులు ఇస్తేనే రిజిస్ట్రేషన్లు

పలువురు సబ్ రిజిస్ట్రార్లపై ప్రభుత్వానికి భారీగా ఫిర్యాదులు

గ్రామ కంఠాలకు రూ.50వేలు





నవతెలంగాణ-సిటీబ్యూరో

"గ్రామకంఠాల రిజిస్ట్రేషన్లకు రూ.20 నుంచి రూ.50 వేలు.. వ్యవసాయ భూములకు నాలా కన్వర్షన్ లేకుండానే రిజిస్ట్రేషన్లు చేయడానికి ఒక్కో డాక్యుమెంటుకు రూ.లక్ష నుంచి రూ.2 లక్షలు ఇచ్చుకోవాలి లేదంటే.. రిజిస్ట్రేషన్ కాదు.." ఇదీ రాష్ట్రంలో కొంతమంది సబ్ రిజిస్ట్రార్ల భాగోతం. అవినీతిలో ఆరి.. అందినకాడికి దండుకుంటున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. వారు చెప్పినంత సమర్పించుకోకపోతే డాక్యుమెంటు రిజిస్ట్రేషన్లు కావడం లేదని పలువురు వినియోగదారులు ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారు. అంతేకాదు పలువురు సబ్ రిజిస్ట్రార్లు ఔట్‌సోర్సింగ్ సిబ్బందిని అడ్డుపెట్టి బేరసారాలు మాట్లాడుకుంటున్నారని కొందరు ప్రభుత్వానికి ఆధారాలతో ఫిర్యాదు చేసినట్టు తెలిసింది.

సర్వే నెంబర్ల ఆధారంగా రిజిస్ట్రేషన్లు

తప్పుడు పత్రాలతో ఎల్ఆర్ఎస్ కట్టకుండా రిజిస్ట్రేషన్లు చేయడంలో కొందరు సబ్ రిజిస్ట్రార్లు ఆరితేరారు. దీంతోపాటు గ్రామ కంఠాలకు ఒక్కో ప్రాంతానికి ఒక్కో రేటును ఫిక్స్ చేసి మరీ వసూళ్లు చేస్తున్నట్టు ఆరోపణలు వస్తున్నాయి. వేల గజాలకు ప్రభుత్వ అనుమతి లేకుండా డోర్ నెంబర్లతో రిజిస్ట్రేషన్లు చేయడం, పంచాయతీ లేఔట్లకు ప్లాట నెంబర్లు తీసేసి సర్వే నెంబర్ ఆధారంగా రిజిస్ట్రేషన్లు చేయడం, కోర్టు ఆర్డర్లతో ప్రభుత్వ భూములను కొల్లగొట్టడం, వ్యవసాయ భూములకు నాలా కన్వర్షన్ లేకుండానే రిజిస్ట్రేషన్లు చేయడం, అనుమతి లేని ఇండ్లకు డోర్ నెంబర్ల ఆధారంగా రిజిస్ట్రేషన్లు చేయడం.. కొన్ని సబ్ రిజిస్ట్రార్ల పరిధిలో షరా మాములుగా ఈ వ్యవహారం నడుస్తోంది. దీనివల్ల భారీగా ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతుండటంతో కొందరు ఆయా సబ్ రిజిస్ట్రార్లపై ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారు.

ఆ సబ్‌రిజిస్ట్రార్ రూటే సపరేటు..!

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో మొత్తం 12 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలున్నాయి. ఇందులో ముఖ్యంగా నారపల్లి, మేడ్చల్-1, కాప్రా, ఘట్‌కేసర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఇలాంటి ఘటనలు చోటు చేసుకున్నాయని ఆయా సబ్ రిజిస్ట్రార్లపై ప్రభుత్వానికి ఫిర్యాదులు అందాయి. కొన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏకంగా ప్రయివేటు సిబ్బంది రెగ్యులర్ ఉద్యోగుల సీట్లలో కూర్చొని డాక్యుమెంట్లను సిస్టంలో ఎంట్రీ చేయడం వివాదాస్పదమవుతోంది.

వీటితోపాటు కొన్ని సబ్ రిజిస్ట్రర్ కార్యాలయాల్లో పని చేసే సబ్ రిజిస్ట్రార్లు ప్రతి డాక్యుమెంట్‌కు ఇంత ఇస్తేనే రిజిస్ట్రేషన్ చేస్తామంటూ డిమాండ్ చేస్తుండటంతో ఇప్పటికే వారిపై ప్రభుత్వానికి ఫిర్యాదులు అందినట్టు సమాచారం. మరోవైపు ఓ సబ్ రిజిస్ట్రార్ తనకు డీఆర్ పదోన్నతి అయినా ఇవ్వాలి.. లేకపోతే మంచి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో పోస్టింగ్ ఇవ్వాలని డిమాండ్ చేసి మరీ మల్కాజిగిరి రెవెన్యూ డివిజన్‌లో పోస్టింగ్ తెచ్చుకున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ సబ్ రిజిస్ట్రార్ అవినీతిపై ఐజీ కార్యాలయానికి సైతం ఇప్పటికే పలు ఫిర్యాదులు అందినట్టు తెలిసింది.

సర్కార్ భూములకు ఎసరు..!

సర్వే నెంబర్లు వేయకుండా ప్రభుత్వ భూములను కొందరు సబ్ రిజిస్ట్రార్లు భారీగా రిజిస్ట్రేషన్ చేస్తున్నట్టు విమర్శలు వస్తున్నాయి. దీనికితోడు గ్రామాల్లో ఉండే గ్రామకంఠాలకు రూ.20 వేల నుంచి రూ.లక్ష వరకు ఆయా ప్రాంతాలను బట్టి ఒక ధరను ఫిక్స్ చేసుకుని రిజిస్ట్రేషన్లు చేస్తుండటం, అనుమతి లేని అపార్టుమెంట్లలోని ఫ్లాట్లకు రూ.లక్ష నుంచి రూ.3 లక్షలు వసూలు చేస్తుండటంతో ప్రభుత్వం భారీగా ఆదాయం కోల్పోతోంది. ఇలా గ్రామకంఠాలు, ప్రభుత్వ భూములు, బిల్డింగ్ రెగ్యులరైజేషన్ కోసం కట్టిన ప్లాట్లకు ఒక్కోదానికి ఒక్కో రేటు ఫిక్స్ చేసి రిజిస్ట్రేషన్లు చేస్తున్నారు. మరికొన్ని చోట్ల నాలా కన్వర్షన్ లేకుండానే ప్లాట్లకు రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే అనుమతి లేని వెంచర్లలోని ప్లాట్లకు సంబంధించి నకిలీ పత్రాలతో కొందరు సబ్ రిజిస్ట్రార్లు రిజిస్ట్రేషన్లు చేయడంతో ప్రభుత్వం భారీగా ఆదాయం కోల్పోయింది. ఎల్ఆర్ఎస్ లేని వెంచర్లలోని ప్లాట్లకు ఇప్పటికే లక్షల గజాల్లో రిజిస్ట్రేషన్ అయ్యాయని ప్రభుత్వం గుర్తించింది. ప్రస్తుతం ఉన్న వాటికైనా ఎల్ఆర్ఎస్ కట్టాలని కొద్ది రోజుల కిందట మార్గదర్శకాలు విడుదల చేసింది. ఎక్కువగా మేడ్చల్-1, కీసర, ఘట్‌కేసర్, తదితర ప్రాంతాల్లో పనిచేస్తున్న సబ్ రిజిస్ట్రార్లపై ప్రభుత్వానికి ఫిర్యాదులు అందడం విశేషం. డీఐజీలు, డీఆర్‌లు నిబంధనలకు విరుద్ధంగా రిజిస్ట్రేషన్లు చేసే సబ్ రిజిస్ట్రార్లపై చర్యలు తీసుకోవడం లేదని సీఎంకు ఫిర్యాదులు అందడం విశేషం. అయితే తప్పు చేసిన సబ్ రిజిస్ట్రార్లను బెదిరించి పై అధికారులు కూడా ఆ తప్పులో భాగస్వామ్యం అవుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

అమెరికాలో తుపాను బీభత్సం

(మొదటిపేజీ తరువాయి)

మీద 20 రాష్ట్రాలు ఇబ్బంది పడుతున్నట్టు సమాచారం. మిస్సోరి, అర్కాన్సాస్, టెక్సాస్, ఓక్లహోమా రాష్ట్రాలు తీవ్రంగా ప్రభావిత మయ్యాయి. మిస్సోరీలో అత్యధిక మరణాలు నమోదయ్యాయి. ఈ ఒక్క రాష్ట్రంలో 12 మంది మరణించారు. కాన్సాస్ లో శుక్రవారం హైవేపై 50కి పైగా వాహనాలు ఢీకొనడంతో ఎనిమిది మంది మతి చెందారు.

మేం గోడలపై నడుస్తున్నాం : బాధితుడు

బట్లర్ కౌంటీకి చెందిన కరోనర్ జిమ్ ఆకర్స్ అనే వ్యక్తి మాట్లాడుతూ ... టోర్నడోల కారణంగా అనేక ఇండ్లు ధ్వంసమయ్యాయి. రోడ్లు కొట్టుకు పోయాయన్నారు. "అది ఇల్లుగా కనిపిం చడం లేదు. కేవలం శిథిలాలు మాత్రమే ఉన్నాయి. నేల తలకిందులైంది. మేం గోడలపై నడుస్తున్నాం," అని చెప్పారు.

అత్యవసర పరిస్థితిని ప్రకటించిన గవర్నర్లు

శనివారం అర్ధరాత్రి నుంచి వాతావరణం మరింత తీవ్రమయ్యే అవకాశం ఉండటంతో అర్కాన్సాస్, జార్జియా గవర్నర్లు అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. క్షతగాత్రులను ఆదుకునేందుకు అర్కాన్సాస్ గవర్నర్ సారా హుకాబీ డిజాస్టర్ రికవరీ ఫండ్ గా 2,50,000 డాలర్లను విడుదల చేశారు.

పరిస్థితులు ఆందోళనకరం : గవర్నర్ కెవిన్ స్టిట్

టోర్నడోల మధ్య ఓక్లహోమాలో పరిస్థితులు మరింత ఆందోళనకరంగా కనిపిస్తున్నాయి. తన రాష్ట్రంలో 689 చదరపు కిలోమీటర్ల భూమి కాలిపోయిందని, గాలుల కారణంగా మంటలు పెరుగుతున్నట్టు, 300 ఇళ్లు దెబ్బతిన్నట్టు గవర్నర్ కెవిన్ స్టిట్ పేర్కొన్నారు. టోర్నడోల నేపథ్యంలో ప్రమాదకర పరిస్థితులు, ప్రాణాంతక పరిస్థితులు ఎదుర్కొంటుంటే వెంటనే 911కి ఫోన్ చేయాలని అధికారులు తెలిపారు. టోర్నడోలతో పాటు, టేనస్సీ, కంబర్లాండ్, ఒహియో నదీ లోయలు వంటి ప్రాంతాలకు ఆకస్మిక వరదల ముప్పు సైతం పొంచి ఉంది. భారీ వర్షం, తక్కువ దశ్యమానత వల్ల టోర్నడోలను గుర్తించడం కష్టతరం అవుతుందని అధికారులు చెబుతున్నారు.

విపరీతమైన వాతావరణ పరిస్థితులు....

దేశవ్యాప్తంగా టోర్నడోల కారణంగా ఏర్పడిన విపరీత వాతావరణ పరిస్థితులు యూఎస్ అంతటా 100 మిలియన్లకు పైగా ప్రజలను ప్రభావితం చేయనున్నాయి. ప్రాణాంతక గాలులు టోర్నడోలు, ధూళి తుపానులకు కారణమయ్యాయి. అనేక చోట్ల కార్చిచ్చులు కూడా పుట్టుకొచ్చాయి. "హర్యారికెన్ స్పీడ్ (100ఎంపీహెచ్) దాటితే ఈ తుపానులు మరింత ప్రాణాంతకంగా ఉంటాయి. బేస్‌బాల్స్ అంత పెద్దగా టోర్నడోలు ఉంటాయి." అని అమెరికన్ స్టార్మ్ ప్రెడిక్షన్ సెంటర్ వెల్లడించింది.

2 లక్షల ఇండ్లు, వ్యాపారాలకు పవర్ కట్ ...!

తూర్పు లూసియానా, మిసిసిపీ నుంచి అలబామా, పశ్చిమ జార్జియా, ఫ్లోరిడా దీవుల్లో టోర్నడోల ముప్పు ఎక్కువగా ఉంది. మరోవైపు టెక్సాస్, కాన్సాస్, మిస్సోరి, న్యూ మెక్సికోలో కార్చిచ్చు చెలరేగే అవకాశం ఉంది. బలమైన గాలుల కారణంగా టెక్సాస్, ఓక్లహోమా, మిస్సోరి, ఇల్లినాయిస్, ఇండియానా, మిచిగాన్‌లలో రెండు లక్షల ఇండ్లు, వ్యాపారాలకు విద్యుత్ అంతరాయం ఏర్పడిందని పవర్ ఔటేజ్.యూఎస్ తెలిపింది.

మంచు తుపాను కూడా..!

పశ్చిమ మిన్నెసోటా, తూర్పు దక్షిణ డకోటాలోని కొన్ని ప్రాంతాలకు మంచు తుపాను హెచ్చరికలను నేషనల్ వెదర్ సర్వీస్ జారీ చేసింది. ఈ ప్రాంతాల్లో 6 అంగుళాల వరకు మంచు పేరుకుపోతుందని, గంటకు 60 మైళ్ల వేగంతో గాలులు వీస్తాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేసింది.

బోగస్ విత్తన కంపెనీలపై కఠిన చర్యలు

సీడ్ కార్పొరేషన్ ఛైర్మెన్ సుంకేట అన్వేశ్ రెడ్డి హెచ్చరిక

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో బోగస్ విత్తనోత్పత్తి కంపెనీలున్నాయనీ, వాటిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీడ్ కార్పొరేషన్ ఛైర్మెన్ సుంకేట అన్వేశ్‌రెడ్డి హెచ్చరించారు. సీడ్ బౌల్ ఆఫ్ తెలంగాణగా పిలవబడుతున్న రాష్ట్రంలో నకిలీ విత్తనం రాజ్యమేలుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం హైదరాబాద్‌లోని హాకాభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ములుగు జిల్లా వాజేడు, వెంకటాపురం, కన్నాయి గూడెం మండలాల్లో అనేక మల్టీ నేషనల్ కంపెనీలు నకిలీ విత్తనాలు సరఫరా చేసి రైతులకు నట్టేట ముంచాయని చెప్పారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రైతు సంక్షేమ కమిషన్ ఛైర్మెన్ కోదండరెడ్డి ఆదేశాలమేరకు ఇటీవల ఆయా ప్రాంతాల్లో పర్యటిస్తే, భయంకరమైన నిజాలు బయటపడ్డాయన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసుల అమా యకత్వం ఆసరాగా చేసుకుని సీడ్ కంపెనీలు, ఏజెంట్లు మోసం చేస్తున్నా రని ఆగ్రహం వ్యక్తం చేశారు.

వాజేడు, వెంకటాపురం, కన్నాయి గూడెం మండ లాల్లో సింజెంటా, హైటెక్, బియర్ అనే మూడు మల్టీనేషనల్ కంపె నీలు చేస్తున్న మోసాలు అన్ని ఇన్ని కావని చెప్పారు. విత్తనోత్పతితో కోసం మల్టీనే షనల్ కంపెనీలు ఆర్గనైజర్స్‌కు ఏ ధర ఇస్తున్నాయో రైతులకు తెలియ దని చెప్పారు. నోటి మాట, తెల్లకాగితాలపై రాసుకోవడం తప్ప ఎక్కడా పక్కా లెక్కలు, బిల్లులు ఉండవని తెలిపారు. ఆర్గనైజర్స్ రైతులకు కావాల్సిన ఇతర పురుగు మందులు ఇచ్చి రైతులకు నుంచి ఐదుశాతం వడ్డీ వసూల్ చేస్తు న్నారని, ఇలాంటి దందా ఒక్కో జిల్లాలో ఒక్కో రకం ఒప్పందం చేసుకొని డబ్బులు వసుల్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ విషయా లను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంటుందన్నారు. త్వరలో సీడ్ కార్పొ రేషన్ ఆధ్వర్యంలో ఓ నివేదికను సీఎం రేవంత్ రెడ్డికి ఇవ్వనున్నట్టు తెలిపారు.

బాల మేధావి.. చెస్‌లో ప్రపంచ రికార్డు

9:41 నిమిషాల్లో 180 బోర్డులపై వేగంగా పావులు కదుపుతూ చెక్‌మేట్లు

నారా దేవాన్ష్ రికార్డ్ బ్రేక్

ఆటతో ప్రపంచస్థాయి గుర్తింపు పొందాలి : బీసీ కమిషన్ సభ్యులు సురేందర్



నవతెలంగాణ-మిర్యాలగూడ

180 చదరంగం బోర్డులపై ఏకధాటిగా.. అత్యంత వేగంగా పావులు కదుపుతూ.. కేవలం 9.41 నిముషాల్లో చెక్‌మేట్లు పెట్టి సరికొత్త ప్రపంచ రికార్డును నెలకొల్పాడు.. నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణానికి చెందిన 10 ఏండ్ల చిన్నారి గుండా కార్తికేయ. గతంలో ఇదే సమస్యను 11:59 నిమిషాల్లో పరిష్కరించి ప్రపంచ రికార్డు సాధించిన నారా దేవాన్ష్ రికార్డును బ్రేక్ చేస్తూ కార్తికేయ ఈ ఘనతనందుకుని, నోబుల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్‌లో స్థానం సంపాదించాడు. మిర్యాలగూడ పట్టణంలోని మహా టీవీ రిపోర్టర్ గుండా మహేష్, చంద్రకళ దంపతుల కుమారుడైన కార్తికేయ.. స్థానిక సంస్కృతి పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్నాడు. ఆదివారం మిర్యాలగూడ మండలం యాద్గార్‌పల్లిలోని డైమండ్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో కాంపిటీషన్‌లో నోబెల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ ఏర్పాటు చేశారు. ప్రతినిధులుగా అంతర్జాతీయ చెస్ క్రీడాకారులు ఆశ, అంకిత్ గౌడ్, అరవిండ్‌లు హాజరయ్యారు. కార్తికేయ ప్రతిభను గుర్తిస్తూ నోబెల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సంస్థ ధ్రువీకరణ పత్రం, రివార్డును అందజేశారు. చిన్నతనం నుంచే చెస్ క్రీడపై కార్తికేయ ఆసక్తిని గమనించిన తల్లిదండ్రులు ప్రోత్సహిస్తూ ఆన్‌లైన్ కోచింగ్ ఇప్పించారు. అనంతరం ఇటీవల మిర్యాలగూడలో అంతర్జాతీయ చెస్ క్రీడాకారిణి, కోచ్ మాశెట్టి దివ్యశ్రీ ఏర్పాటు చేసిన డైమండ్ చెస్ అకాడమీలో నాలుగు నెలలుగా శిక్షణ పొందుతూ రాటుతేలాడు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన బీసీ కమిషన్ సభ్యులు తిరుమలగిరి సురేందర్ మాట్లాడుతూ.. చిన్న వయసులోనే అత్యంత మేధా సంపత్తితో చదరంగంలో ప్రపంచ రికార్డు సాధించిన కార్తికేయను ప్రత్యేకంగా అభినందించారు. ఆటలో మరింత నైపుణ్యం పొంది ప్రపంచస్థాయి గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు. చిన్నారిని ప్రతిభావంతునిగా తీర్చిదిద్దిన తల్లిదండ్రులను, కోచ్ దివ్యశ్రీని ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్ర మిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్ మాట్లాడుతూ.. చిన్నారుల్లో ప్రతిభను వెలికి తీసేందుకు అకాడమీ నెలకొల్పిన దివ్యశ్రీని, గిన్నీస్ బుక్ రికార్డు సాధించిన కార్తికేయను కొనియాడారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు మాశెట్టి శ్రీనివాస్, గీత, పల్లి రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.



ఓయూలో ఆంక్షలు ఎత్తేయాలి

ప్రజాస్వామిక సర్క్యులర్‌ను వెనక్కి తీసుకోవాలి : ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ డిమాండ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఉస్మానియా విశ్వవిద్యాలయం (ఓయూ)లో ఆంక్షలను వెంటనే ఎత్తేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఓయూ రిజిస్ట్రార్ అప్రజాస్వామికంగా, నియంతృత్వంగా తెచ్చిన సర్క్యులర్‌ను తక్షణమే వెనక్కి తీసుకోవాలని కోరింది. ఈ మేరకు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి, కార్యదర్శి టి నాగరాజు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో విద్యార్థి, ప్రజా పోరాటాలకు ఓయూ కేంద్రమని తెలిపారు. విద్యార్థులు హక్కుల కోసమే కాకుండా క్యాంపస్ వెలుపల జరిగే పోరాటాలకూ వెన్నుదన్నుగా నిలుస్తారని వివరించారు. వందేమాతరం ఉద్యమం మొదలు తెలంగాణ ఉద్యమం వరకు ఉస్మానియా విశ్వవిద్యాలయం కేంద్రబిందువుగా ఉందని గుర్తు చేశారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను ఇచ్చిందని తెలిపారు. ఏడో గ్యారంటీగా ప్రజాస్వామ్య పరిరక్షణ అని ప్రకటించిందని వివరించారు. ఇప్పుడు నియంతృత్వ విధానాన్ని అవలంభిస్తున్నదని విమర్శించారు. ప్రగతి భవన్ కంచెలు తొలగించిన కాంగ్రెస్ ఓయూలో నినాదాలు, పోరాటాలు, ధర్నాలు చేయొద్దంటూ సర్క్యులర్‌ను జారీ చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఇది అప్రజాస్వామికం, అనైతికం తక్షణమే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. మెస్ బకాయిలు, స్కాలర్‌షిప్‌లు, హాస్టల్ మరమ్మతులు, పెండింగ్‌లో ఫెలోషిప్‌లు ఉన్నాయని పేర్కొన్నారు. ఓయూ అభివృద్ధికి రాష్ట్ర బడ్జెట్‌లో నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు. నూతన భవనాల నిర్మాణం, రెగ్యులర్ కోర్సులు కాకుండా సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సుల పేరుతో వేలాది రూపాయల ఫీజుల పెంపు భారాలపై విద్యార్థులు ఆందోళన చేస్తున్నారని తెలిపారు.

వాటి గురించి మాట్లాడకుండా విద్యార్థుల గొంతు నొక్కే ప్రయత్నం చేయడం దుర్మార్గమని విమర్శించారు. ప్రజాపాలన పేరుతో నియంతృత్వ విధానాన్ని అమలు చేయడం సరైంది కాదని తెలిపారు. ఓయూ రిజిస్ట్రార్ ఇచ్చిన సర్క్యులర్‌ను వెనక్కి తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

ప్రజాస్వామిక హక్కులను కాలరాస్తున్న కాంగ్రెస్ : ఏఐఎస్ఎఫ్

ఓయూలో నిరసనలు, ధర్నాలు, ఎటువంటి కార్యక్రమాలను నిర్వహించొద్దంటూ వీసీ, రిజిస్ట్రార్ విడుదల చేసిన సర్క్యులర్‌ను వెంటనే వెనక్కి తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠరెడ్డి, కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. విద్యార్థి ఉద్యమాలను అణచివేస్తే విద్యార్థుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ప్రజాపాలన అంటూ ప్రజాస్వామిక హక్కులను కాంగ్రెస్ ప్రభుత్వం కాలరాస్తున్నదని విమర్శించారు.

వర్సిటీలను నిర్వీర్యం చేస్తున్న కాంగ్రెస్ సర్కారు : పీడీఎస్‌యూ

రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తున్నదని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు ఆవుల నాగరాజు, కార్యదర్శి కోట ఆనందరావు విమర్శించారు. హెచ్‌సీయూ భూముల వేలాన్ని నిలిపేయాలని డిమాండ్ చేశారు. ఓయూతోపాటు ఇతర వర్సిటీల్లో విద్యార్థి సంఘాల కార్యక్రమాలపై ఆంక్షలను ఎత్తేయాలని కోరారు. విద్యార్థి సంఘాలకు ఎన్నికలను నిర్వహించాలని తెలిపారు. వర్సిటీల్లో బోధన, బోధనేతర సిబ్బంది పోస్టులను భర్తీ చేయాలని పేర్కొన్నారు. వసతుల కల్పన కోసం ప్రత్యేక బడ్జెట్‌ను కేటాయించాలని తెలిపారు.

నైతికతలేని జర్నలిజం విశ్వసనీయత కోల్పోతుంది

మహిళలు మానసిక స్థైర్యంతో ముందుకెళ్లాలి

నాయకత్వ స్థానాల్లోకి మహిళాపాత్రికేయులు రావాలి : టీడబ్ల్యూజేఎఫ్, హెచ్‌యూజే సెమినార్‌లో వక్తలు



నవతెలంగాణబ్యూరో/ కల్చరల్-హైదరాబాద్

నైతికతలేని జర్నలిజం విశ్వసనీయత కోల్పోతుందని ఎన్‌డీటీవీ తెలుగు రాష్ట్రాల ఇన్‌చార్జి ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ ఉమా సుధీర్ అన్నారు. గృహిణిగా ఇంటి పనులు చేస్తూనే బాధ్యతాయుతమైన జర్నలిస్టుగా మహిళలు రాణించాలని సూచించారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్), హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (హెచ్‌యూజే) సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరిం చుకుని 'జర్నలిజం- మహిళలు- సవాళ్ళు' అనే అంశంపై హైదరాబాద్‌లోని చిక్కడపల్లిలో ఉన్న త్యాగరాయ గానసభలో సెమినార్ నిర్వహిం చారు. టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. రాధిక అధ్యక్షత నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉమా సుధీర్ మాట్లాడుతూ మహిళా జర్నలిస్టులు ఎందరో కథలను చెప్పడమో, రాయడమో చేస్తూ ఉంటారని, కథ అంటే వాస్తవానికి దగ్గరగా చెప్పటమన్నారు. మహిళా జర్నలిస్టుల స్వానుభవాలను చెబితే జర్నలిజంలోకి కొత్తగా వచ్చే వారికి ఎంతో స్ఫూర్తిగా ఉంటుందన్నారు. జర్నలిజం సులువు కాదనీ, మహిళలకు మరింత కష్టమన్నారు. పురుషాధిక్యత రంగంలో నాయక త్వస్థాయికి ఎదగడం అంత సులువు కాదని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జర్నలి స్టులపై చేసిన వ్యాఖ్యాలను ప్రస్తావిస్తూ జర్నలి స్టులకు ప్రత్యేక హక్కులంటూ ఏమీ లేవన్నారు. హద్దు మీరిన వ్యాఖ్యానాలు సామాజిక మాధ్యమాల్లో వస్తున్నా యని ఆందోళన వ్యక్తం చేశారు. ఇది జర్నలిజాన్ని దిగజారుస్తుందన్నారు. సీనియర్ జర్నలిస్టు స్వేచ్ఛ మాట్లాడుతూ జర్నలిజం రంగం ఎంచుకొనే మహిళలు మానసిక స్థైర్యంతో ఉండాలని సూచించారు. ఇతర ఉద్యోగాల మాదిరిగా జర్నలిజం కాదని, పలు మీడియా సంస్థల్లో కనీస సౌకర్యాలు కూడా ఉండవని తెలిపారు. అందువల్ల మహిళలు జర్నలిజంలోకి ఎక్కువగా రావటం లేదన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి వ్యక్తికీ భావస్వేచ్ఛ ఉందనీ, అందువల్లనే సామాజిక మాధ్యమాల్లో ఎవరి ఆలోచనలను వారు ప్రచారం చేస్తున్నారని తెలిపారు.

సామాజిక సభ్యత, విలువలు కచ్చితంగా పాటించాలని స్పష్టంచేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో నిజం చెప్పినా నమ్మని పరిస్థితులు జర్నలిజానికి వచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. స్వతంత్ర జర్నలిస్టు తులసీ చందు మాట్లాడుతూ సోషల్ మీడియాలో మహిళలపై వస్తున్న ట్రోలిం గ్స్‌ను ఎదుర్కోవటం మహిళా జర్నలిస్టులకు ఎంతో కష్టంగా మారిందని చెప్పారు. ప్రజా సమస్యలపై నిత్యం అధ్యయనం చేయాల్సిన అవసరముం దన్నారు. జర్నలిజంలో అన్ని విభాగాల్లో ప్రావీణ్యత సాధించాలని మహిళా జర్నలిస్టులకు పిలుపునిచ్చారు. టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్‌కే సలీమా మాట్లాడుతూ మహిళా జర్నలి స్టులపై పని ఒత్తిడి పెరుగు తోందన్నారు. జర్నలి జంలో వస్తున్న మార్పులక నుగుణంగా జర్నలి స్టులు అప్‌డేట్ కావాలని సూచించారు.

రాధిక మాట్లాడుతూ ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియాలో మహిళలు లీడర్లుగా ఎదగడం చాలా అరుదు అన్నారు. ఎన్నో సవా ళ్లను ఇంటా, బయటా ఎదుర్కొ వడంతో మహిళా జర్నలిస్టులు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారని వివరించారు. సీనియర్ జర్నలిస్టులు సురేఖ (ఇండియన్ టీవీ), కే.లలిత (నవతెలంగాణ), వాణిపుష్ప (వార్త), దివ్య (ఆంధ్ర జ్యోతి), నవీన (10టీవీ), భువన (ఎన్‌టీవీ)లకు శాలువా కప్పి సన్మానించారు. మోమెంటో అందజేశారు. ఈ కార్యక్రమానికి సమన్వయ కర్తలుగా నాగవాణి, మణిమాల, విజయ, రోజారాణి వ్యవహరించారు. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మామిడి సోమయ్య, బి. బసవపున్నయ్య, ఉపాధ్యక్షులు బండి విజయ్‌కుమార్, గుడిగ రఘు, బి. రాజశేఖర్, హెచ్‌యూజే కార్యదర్శి బి.జగదీష్ తదితర నాయకులు పాల్గొన్న కార్యక్రమంలో ఖమ్మం జిల్లా నాయకులు మధుశ్రీ, సునీత తోపాటు పెద్ద ఎత్తున మహిళా జర్నలిస్టులు హాజరయ్యారు.

కేంద్రానివి మతోన్మాద రాజకీయాలు

వాగ్దానాలు అమలు పరచడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ

బీసీ కులగణనకు బీజేపీ వ్యతిరేకంగా మారింది



నవతెలంగాణ - సిరిసిల్ల / సిరిసిల్ల టౌన్ / జగిత్యాల

కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం మతోన్మాద రాజకీయాలను నడుపుతుందని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు అమలుపరచడంలో విఫలమైందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ అన్నారు. ఆదివారం రాజన్న సిరిసిల్ల, జగిత్యాల జిల్లా కేంద్రాల్లో జరిగిన ఆ పార్టీ విస్తృతస్థాయి సమావేశాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెండు పట్టణాల్లో ద్విచక్ర వాహనాల ర్యాలీతో జాన్‌వెస్లీకి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం జరిగిన సభల్లో ఆయన మాట్లాడుతూ.. దక్షిణాది పార్లమెంటు సీట్లు తగ్గించడానికి బీజేపీ ఉద్దేశపూర్వకంగానే ప్రయత్నిస్తున్నదని, ఆ చర్యలను సీపీఐ(ఎం) ఉపేక్షించబోదని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి అన్ని పార్టీలతో అఖిలపక్ష సమావేశం తక్షణమే ఏర్పాటు చేసి బీజేపీ విధానాలపై రాష్ట్రం తరపున ఒత్తిడి తేవాలని కోరారు. సిరిసిల్లలో లక్షలాది మంది కార్మికులు నివసిస్తున్నారని, వారికి వైద్యం కోసం ఏర్పాటు చేస్తామన్న ఈఎస్‌ఐ హాస్పిటల్‌కు మోక్షం ఎప్పుడో సిరిసిల్లకు వచ్చిన కేంద్రమంత్రి బండి సంజయ్ బదులివ్వాలని డిమాండ్ చేశారు. మత విద్వేషాలు రెచ్చగొట్టడం తప్ప ప్రజల కష్టాలు ఆయనకు పట్టవని, ఎంపీగా గెలిచినప్పటి నుంచి సిరిసిల్ల జిల్లా అభివృద్ధికి నయాపైసా ఖర్చు పెట్టలేదని విమర్శించారు. కాంగ్రెస్ ఏడాదిన్నర పాలనలో ప్రజలకు అమలు చేస్తానన్న హామీలు అమలు జరిగేలా ఈ రాష్ట్ర బడ్జెట్‌లో కేటాయింపులు ఉండాలన్నారు. ప్రజల్లో ఇప్పటికే వ్యతిరేకత పెరుగుతుందని, హామీలు అమలు చేయకుంటే కాంగ్రెస్‌కు గత బీఆర్‌ఎస్‌కు పట్టిన గతే పడుతుందన్నారు.

కేంద్రం బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగిందని, కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ రాలేదని, బయ్యారం ఉక్కు ఊసే లేదని అన్నారు. ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా రాష్ట్రానికి ఒక్క రూపాయి అభివృద్ధికి కేటాయించలేదని.. ఇద్దరు మంత్రులు, ఎంపీలు ఉండి ఎందుకని ప్రశ్నించారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి వ్యతిరేకంగా కేంద్రం వ్యవహరిస్తోందన్నారు. మనువాదాన్ని పెంచి పోషించేలా బీజేపీ వ్యవహారశైలి ఉందని, కులగణనకు బీజేపీ వ్యతిరేకంగా ఉందని అన్నారు. సెంట్రల్ యూనివర్సిటీ 400ఎకరాల భూములు అమ్మాలని రాష్ట్ర సర్కారు చూస్తోందని, కానీ ప్రభుత్వ విద్యను మెరుగుపరిచేందుకు ఎలాంటి ప్రణాళికలు లేవని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని అభివృద్ధి చేయడానికి 15శాతం నిధులు కేటాయించాలన్నారు. రాష్ట్రంలో విద్య, వైద్యం పూర్తిగా ఉచితంగా ఇవ్వాలని, కేంద్ర, రాష్ట్ర బడ్జెట్‌ల్లో ఈ రెండు రంగాలకు బడ్జెట్ కేటాయింపులు పెంచాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని, పవర్‌లూమ్ కార్మికుల కోసం వర్కర్ టూ ఓనర్ పథకానికి తక్షణమే నిధులు మంజూరు చేయాలని, టెక్స్‌టైల్ పార్కులో మూతబడిన పవర్‌లూమ్‌లను తక్షణమే తెరిపించి కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈనెలాఖరు వరకు పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై అధ్యయనం చేస్తున్నామని, వాటిని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లామని, సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశాల్లో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు టి.స్కైలాబ్‌బాబు, సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మూషం రమేష్, జగిత్యాల జిల్లా కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్, నాయకులు లెల్లల బాలకృష్ణ, బూతం సారంగపాణి, ఎగమంటి ఎల్లారెడ్డి, జవ్వాజి విమల, కోడం రమణ, మల్లారపు అరుణ్ కుమార్, అన్నల్దాస్ గణేష్, ఎర్రవల్లి నాగరాజు, తిరుపతినాయక్, సులోచన తదితరులు పాల్గొన్నారు.

రంగనాయక సాగర్ కాల్వ పనులు సత్వరమే పూర్తి చేయాలి

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం పెద్ద లింగాపూర్ రంగనాయక సాగర్ కాల్వ వద్ద 14రోజులుగా రైతులు చేస్తున్న దీక్షలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ పాల్గొని సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేవలం రూ.10 కోట్లు కేటాయిస్తే 9500 ఎకరాలు సాగులోకి వచ్చే రంగనాయక సాగర్ కాలువ పనులు తక్షణమే పూర్తి చేయాలని 14రోజులుగా రైతులు, మహిళలు ఎర్రటి ఎండలో దీక్షలు చేస్తున్నా కనీసం పట్టించుకోని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, ఎంపీ బండి సంజయ్ ఎందుకు ఉన్నట్టని విమర్శించారు. రంగనాయక సాగర్ కాలువ సమస్య పరిష్కారం అయ్యే వరకు అండగా ఉంటామన్నారు.



14రోజులుగా రైతులు చేస్తున్న దీక్షకు సంఘీభావం తెలిపిన జాన్‌వెస్లీ

ముడుమల్ నిలువురాళ్లకు యునెస్కో శాశ్వత గుర్తింపునకు ప్రభుత్వం కృషి

- నిలువురాళ్ల పరిరక్షణకు చర్యలు తీసుకుంటాం
- పర్యాటక, చారిత్రక, పరిశోధన కేంద్రంగా తీర్చిదిద్దుతాం : పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



నవతెలంగాణ-కృష్ణ

ముడుమల్ నిలువురాళ్లకు యునెస్కో గుర్తింపు కోసం ప్రపంచ వారసత్వ తాత్కాలిక జాబితాలో చోటు దక్కడం తెలంగాణకు గర్వకారణమని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఆదివారం నారాయణపేట జిల్లా కృష్ణ మండలం ముడుమల్ నిలువు రాళ్లను మంత్రి సందర్శించారు. నిలువురాళ్లు, సప్తర్షి మండలంతో ఖగోళ పరిజ్ఞానాన్ని, కాలాలను, వాతావరణ మార్పులను ఆనాడే తెలుసుకునేవారని, కాలాలను గుర్తించడానికి ఆది మానవులు నిలువురాళ్లను ఓ క్రమంలో ఏర్పాటు చేసినట్టు చారిత్రక పరిశోధకులు, ఖగోళ శాస్త్రవేత్తలు మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఎలాంటి సాంకేతికత లేని 4 వేల సంవత్సరాల క్రితమే రాళ్ల ద్వారా తెలుసుకోవడం అనేది అబ్బురపరిచేలా, అద్భుతంగా ఉందని అన్నారు. నిలువురాళ్లకు యునెస్కో శాశ్వత గుర్తింపు కోసం ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలిపారు. నిలువురాళ్లకు ప్రపంచస్థాయిలో ప్రత్యేక స్థానం దక్కుతుందని, ప్రపంచ పటంలో ముడుమల్ గ్రామ పేరు నిలుస్తుందన్నారు. అప్పుడు అంతర్జాతీయ స్థాయిలో వీటికి ప్రాధాన్యం ఉంటుందని, అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించడంతో పాటు ఉద్యోగ అవకాశాలు, మౌలిక వసతులు మెరుగవుతాయని, పర్యాటకంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. నిలువురాళ్ల పరిరక్షణకు చర్యలు తీసుకుంటామని, పర్యాటక, చారిత్రక, పరిశోధన కేంద్రంగా తీర్చిదిద్దుతామని వివరించారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కృషి, దక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్, తెలంగాణ హెరిటేజ్ శాఖ, టిటా గ్లోబల్ ట్రస్ట్ సహకారం వల్లే నిలువు రాళ్ళకు ఈ గుర్తింపు లభించిందని వెల్లడించారు. ఈ ప్రాంత అభివృద్ధి, శాశ్వత గుర్తింపు కోసం తదుపరి కార్యాచరణ ప్రణాళిక, తదితర అంశాలపై త్వరలోనే ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహిస్తామని చెప్పారు. ఈ సైట్‌లో భూములు కోల్పోయిన వారికి పరిహారం చెల్లిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎస్పీ యోగేష్ గౌతమ్, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, డెక్కన్ హెరిటేజ్ అకాడమీ చైర్మెన్ వేదకుమార్, ఖగోళ శాస్త్ర విభాగ ప్రొఫెసర్ రుక్మిణి, డోసియర్ ఆర్కిటెక్ట్ నిపుణులు సూర్యనారాయణ, హెరిటేజ్ విభాగం అసిస్టెంట్ డైరెక్టర్ నాగలక్ష్మి, రీసెర్చ్ స్కాలర్ డా.ప్రవీణ్, ఆర్డీఓ రాంచందర్ నాయక్, డీఎస్పీ నల్లపు లింగయ్య, టిటా గ్లోబల్ ట్రస్ట్ నిర్వాహకులు సందీప్ మక్తలా తదితరులు పాల్గొన్నారు.

నైట్ క్లబ్‌లో అగ్నిప్రమాదం..

- 50 మందికి పైగా మృతి
- యూరప్‌లోని నార్త్ మెసిడోనియాలో ఘటన..

నార్త్ మెసిడోనియా: యూరప్‌లోని నార్త్ మెసిడోనియాలో నైట్ క్లబ్‌లో భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో 50 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. మరో 100మందికిపైగా గాయపడినట్టు అంతర్గత మంత్రిత్వ శాఖ వెల్లడించింది. గంటలు గడిచినా మంటలు అదుపులోకి రాలేదని సమాచారం.నార్త్ మెసిడోనియా రాజధాని స్కోప్జేకు సుమారు 100కి.మీ దూరంలో కొకాని అనే పట్టణంలోని పల్స్ క్లబ్‌లో శనివారం రాత్రి జరిగిన కాన్సర్ట్‌లో దాదాపు 1500 మంది పాల్గొన్నారు. అయితే, ఆదివారం తెల్లవారుజామున ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ఈవెంట్‌లో మండే స్వభావం కలిగిన వస్తువుల వాడటంతోనే సీలింగ్‌కు నిప్పు అంటుకొందని ప్రాథమికంగా నిర్ధారించినట్టు స్థానిక మీడియా వెల్లడించింది.

బాలికపై బాలుడు లైంగికదాడి

- సంగారెడ్డి సఖి కేంద్రానికి బాలిక తరలింపు
- ఆలస్యంగా వెలుగులోకి.. పోక్సో కేసు నమోదు

నవతెలంగాణ-పటాన్‌చెరు

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు పారిశ్రామికవాడలో బాలికపై బాలుడు లైంగికదాడికి పాల్పడిన అమానుష ఘటన ఆదివారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పటాన్‌చెరు పట్టణంలోని గొల్లబస్తీ కాలనీలో నివాసం ఉండే పదేండ్ల బాలికపై.. 15 ఏండ్ల బాలుడు లైంగికదాడికి పాల్పడ్డాడు. శుక్రవారం ఈ ఘటన చోటు చేసుకోగా బాలిక తల్లిదండ్రులు ఆదివారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాలునిపై పోక్సో కేసు నమోదు చేసి బాలికను చికిత్స నిమిత్తం సంగారెడ్డిలోని సఖి సెంటర్‌కు తరలించినట్టు పోలీసులు తెలిపారు.

రూ.1000 కోట్లతో ఏఎమ్ఆర్‌పీ ప్రధాన కాలువలకు మరమ్మతులు

మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



సుమారు రూ.1000 కోట్ల నిధులతో ఏఎమ్ఆర్‌పీ ప్రధాన కాలువలు, డిస్ట్రిబ్యూటరీల లైనింగ్, మరమ్మతు పనులను చేపట్టనున్నట్టు రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. ఆదివారం అయన ఏఎంఆర్‌పీ ఆయకట్టు పరిధిలోకి వచ్చే నల్లగొండ జిల్లా కనగల్ మండల కేంద్రం సమీపంలోని మైల సముద్రం చెరువు వద్ద సాగునీటి పరిస్థితిని పరిశీలించారు .ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ.. ఈ ఏడాది అన్ని గ్రామాలకు సాగునీటిని ఇచ్చామని, ఏఎంఆర్‌పీ కింద సుమారు 2,20,000 ఎకరాలకు గాను ఇప్పటివరకు 2,15,000 ఎకరాలకు సాగునీటిని ఇచ్చామని, అలాగే ప్రస్తుతం సాగులో ఉన్న పంట పొలాలన్నింటికీ పంటకోత వచ్చేవరకు సాగునీటిని అందిస్తామని తెలిపారు.ప్రధాన కాలువ లైనింగ్ చేపట్టేందుకు రూ.850 కోట్లు, మరో రూ.350 కోట్లతో డిస్ట్రిబ్యూటరీల మరమ్మతుకు టెండర్లు పిలిచి లైనింగ్ కార్యక్రమం 6 నెలల్లో పూర్తి చేస్తామని అన్నారు. ఈ ఏడాది డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్‌లో కంప చెట్లు తొలగించేందుకు తన సొంత నిధులు రూ.90 లక్షలు వెచ్చించి తొలగించామని తెలిపారు. రైతులు కాలువలకు గండి కొట్టడం, మోటర్లు పెట్టడం వంటివి చేయొద్దని, ఆయకట్టు చివరి వరకు సాగునీటిని అందించేందుకు రాజకీయాలకతీతంగా అందరూ సహకరించాలని కోరారు. ఉపాధి హామీ కింద ఫామ్ పాండ్ల నిర్మాణాన్ని చేపట్టనున్నామని తెలిపారు. ఫామ్ పాండ్ల నిర్మాణం వల్ల భూగర్భ జలాలు పెరిగి రైతుల బోర్లలో నీటి మట్టాలు పెరుగుతాయని అన్నారు. అలాగే వ్యక్తిగతంగా నీటి నిల్వ కట్టడాలతో పాటు ఇండ్ల వద్ద ఇంకుడు గుంతలు నిర్మించుకునేందుకు ముందుకొచ్చే వారికి ఉపాధి హామీ కింద మంజూరు చేస్తామని, దీన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

అనంతరం డీ-25 కాలువను, 6ఎల్ కాలువను పరిశీలించి అక్కడ రైతులతో మాట్లాడి కాల్వ చివరి భూముల వరకు సాగునీరు అందుతున్నది, లేనిది అడిగి తెలుసుకున్నారు. ఈనెల 28వ తేదీన సుమారు రూ.74 కోట్లతో చేపట్టనున్న పునుగోడు, నర్సింగ్ బట్ల, కంచనపల్లి, బక్కసాయికుంట 4 కొత్త లిఫ్టులకు, అలాగే జిల్లా కలెక్టర్ కార్యాలయ అదనపు భవనాల నిర్మాణానికి మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేయనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఇరిగేషన్ ఇంజనీర్లు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రావణ్, నల్గొండ ఆర్డీవో వై.అశోక్ రెడ్డి, డీపీఓ వెంకయ్య, ఇరిగేషన్, వ్యవసాయ, పోలీస్, రెవెన్యూ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎస్ఎల్‌బీసీ టన్నెల్ సహాయక చర్యలు మరింత వేగవంతం

- సహాయక బృందాల ఉన్నతాధికారులతో నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోశ్ సమీక్ష



నవతెలంగాణ మహ బూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఎస్ఎల్‌బీసీ టన్నెల్ లోపల సహాయక చర్యలు వేగంగా కొనసాగుతున్నట్టు డీ-1, డీ-2 ప్రదేశాల్లో రెట్టింపు సహాయక బందాలతో పనులు మరింత వేగవంతం చేసినట్టు నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోశ్ తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం దోమల పెంటలోని ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ఆఫీస్ వద్ద సహాయక బృందాల ఉన్నతాధికారులతో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోశ్ ఆదివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..దక్షిణ మధ్య రైల్వే బృందం, ఎన్డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, సింగరేణి మైన్స్ రెస్క్యూ బృందం, హైడ్రా, ర్యాట్ మైనర్స్ తదితర బృంద సభ్యులతో భారీ స్థాయిలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. సహాయక బృందాలకు అవసరమైన అన్ని సౌకర్యాలను, పనికి కావలసిన సామగ్రిని నిరంతరం అందిస్తున్నట్టు చెప్పారు. సహాయక చర్యలు నిరంతరాయంగా కొనసాగే విధంగా బృందాలకు పౌష్టికాహారం, తాగునీరు, మెడికల్ సపోర్టు, సమయానికి అందేలా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్టు వివరించారు. ఆధునాతనమైన సాంకేతిక పరిజ్ఞానంతో పాటు, టన్నెల్ ప్రమాదంలో రెస్క్యూ నిర్వహించే నిపుణుల నుంచి సలహాలు సూచనలు స్వీకరిస్తూ, సహాయక చర్యలు జరుగుతున్న విధానాన్ని రోజూ అధికారులు సమీక్షిస్తూ సహాయక బృందాల మధ్య సమన్వయంతో పనిచేస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో సహాయక బృందాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ చిట్టా విప్పుతా

(మొదటిపేజీ తరువాయి)

తప్పు, రూ. లక్ష కోట్లు దోచుకున్నోడు.. తాగుబోతోడు.. తెలంగాణ ప్రజల రక్తం తాగినోడు ఏనాటికీ జాతిపిత కాబోడని తీవ్రంగా ధ్వజమెత్తారు. పదేండ్లు అధికారంలో ఉండికూడా ప్రొఫెసర్ జయశంకర్ సొంత గ్రామాన్ని రెవెన్యూ గ్రామం చేయలేకపోయారనీ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాకే రెవెన్యూ గ్రామంగా చేశామని తెలిపారు. ఎమ్మెల్యేగా, ప్రతిపక్ష నేతగా కేసీఆర్ నెలకు రూ.3.92 లక్షల చొప్పున ఇప్పటివరకు రూ.58లక్షల ప్రభుత్వ ధనాన్ని జీతభత్యాలుగా తీసుకున్నారనీ, అసెంబ్లీకి మాత్రం రావట్లేదని ఎద్దేవా చేశారు. జీతం తీసుకొని పని చేయకపోతే ప్రశ్నించకుండా ఎలా ఉంటామన్నారు.

ప్రాజెక్టులపై చర్చకు సిద్ధమా..!

కాంగ్రెస్ పార్టీ ఏ ప్రాజెక్టు కట్టిందంటూ బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు చేసిన విమర్శలకు సీఎం కౌంటర్ ఇచ్చారు. ప్రాజెక్టుల గురించి చర్చించేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. నాగార్జునసాగర్, శ్రీశైలం, శ్రీరాంసాగర్ ప్రాజెక్టులు ఎవరి హయాంలో కట్టారో తెల్వదా.. వాటిపై చర్చకు సిద్ధమా అంటూ కేసీఆర్‌కు సవాల్ విసిరారు. కేసీఆర్ హయాంలో కాంట్రాక్టర్లకు రూ.40వేల కోట్ల బిల్లులు చెల్లించకుండా, పెండింగ్ పెట్టిపోయారనిచెప్పారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని హామీల అమలును వాయిదా వేయబోమని స్పష్టం చేశారు.

ఎయిర్‌పోర్ట్‌కు క్లియరెన్స్ ఎందుకు తీసుకురాలేదు ? : మంత్రి పొంగులేటి

రాష్ట్ర ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేతలు దుష్ప్రచారం చేస్తున్నారని, వరంగల్ మామునూరు ఎయిర్‌పోర్ట్‌కు పదేండ్ల పాలనలో క్లియరెన్స్ ఎందుకు తీసుకురాలేకపోయారో సమాధానం చెప్పాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చి రాష్ట్ర ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. అసెంబ్లీలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై సీఎం మాట్లాడితే వినే ఓపిక కూడా ఆ పార్టీ ఎమ్మెల్యేలకు లేదన్నారు. దళిత స్పీకర్ పట్ల అమర్యాదగా మాట్లాడారన్నారు. కృష్ణా జలాల విషయంలో బీఆర్ఎస్ కేంద్రంతో కుమ్మక్కై ఆంధ్రాకు మేలు చేసిందని ఆరోపించారు. వరంగల్‌ను టూరిజం హబ్‌గా తీర్చిదిద్దాలని మంత్రి కొండా సురేఖ.. సీఎం రేవంత్‌రెడ్డిని కోరారు. మన ముఖ్యమంత్రి రేవంతన్న చెప్పిందే చేస్తారని, చేసిందే చెబుతారని మంత్రి ధనసరి అనసూయ సీతక్క తెలిపారు. ఈ సభలో సీఎం సలహాదారులు వేం నరేందర్‌రెడ్డి, ఎంపీలు డాక్టర్ కడియం కావ్య, పోరిక బలరాంనాయక్, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, విప్ రామచంద్రునాయక్, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాశ్‌రెడ్డి, నాయిని రాజేందర్‌రెడ్డి, కెఆర్ నాగరాజు, యశస్వినీరెడ్డి, గండ్ర సత్యనారాయణరావు, మురళీనాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులపై సీఎం వ్యాఖ్యలు సరిగాదు

- వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలి : సీఐటీయూ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

జీతాలకే కష్టంగా ఉన్న నేపథ్యంలో డీఏలు, వేతన పెంపు ఉండదు కాబట్టి ఉద్యోగులు అర్థం చేసుకుని సహకరించాలనీ, లేనిపక్షంలో జపాన్ దేశంలో మాదిరిగా రెండు గంటలు అదనపు పనిచేసి నిరసన తెలపాలని అసెంబ్లీలో సీఎం వ్యాఖ్యానించడం సరిగాదని సీఐటీయూ అభిప్రాయపడింది. ఆదివారం ఈ మేరకు సీఐటీయూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చుక్కరాములు, పాలడుగు భాస్కర్ ఒక ప్రకటన విడుదల చేశారు. రెండో పీఆర్సీని అమలు చేయాలనీ, పెండింగ్ డీఏలను చెల్లించాలని డిమాండ్ చేశారు. డబ్బులు లేవనే విషయం పదేపదే చెప్పి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించకుండా నాన్చడం సరిగాదని సూచించారు. జపాన్‌లో అదనపు ఉత్పత్తి చేస్తే ప్రభుత్వానికి ఇబ్బంది కాబట్టి అక్కడ కార్మికులు, ఉద్యోగులు ఆ మార్గంలో నిరసన తెలుపుతున్నారనీ, ఇక్కడ రోడ్ల మీదకొచ్చి ఆందోళనలు చేస్తున్నా పాలకులు పట్టించుకోవడం లేదని తాజా పరిస్థితులను వివరించారు. కార్మికులు, ఉద్యోగుల పట్ల ప్రభుత్వ వైఖరిలో మార్పు రావాలని ఆకాంక్షించారు. ఫ్రెండ్లీ ప్రభుత్వం అనేది మాటల్లో కాకుండా ఆచరణలోనూ చూపాలని సీఎం రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు.

మోడల్ స్కూల్ టీచర్ల సమస్యలు పరిష్కారానికి కృషిచేస్తా

ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మోడల్ స్కూళ్లలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని నూతన ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఆదివారం హైదరాబాద్‌లో శ్రీపాల్‌రెడ్డి, పీఆర్టీయూటీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుండు లక్ష్మణ్‌ను పీఎంటీఏటీఎస్ రాష్ట్ర అధ్యక్షులు తరాల జగదీశ్, కార్యదర్శి పోచయ్య నేతృత్వంలో సత్కారం చేశారు. ఈ సందర్భంగా శ్రీపాల్‌రెడ్డి మాట్లాడుతూ మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 పద్దు ద్వారా వేతనాలను ఇప్పించడం కోసం కృషి చేస్తానని అన్నారు. నోషనల్ సర్వీసు, ఇంక్రిమెంట్, ఆరోగ్య కార్డులను ఇప్పించే బాధ్యత తీసుకుంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో పీఎంటీఏటీఎస్ రాష్ట్ర నాయకులు, పీఆర్టీయూటీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుల్గం దామోదర్‌రెడ్డి, అసోసియేట్ అధ్యక్షుడు సోమిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మోడల్ స్కూల్స్ ప్రిన్సిపాల్ అసోసియేషన్ అధ్యక్షులు రాము, నాయకులు స్లీవ్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

వేతన 'కుదుపు'

గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్‌లో వర్కర్ల వేతనాల కుదింపు

డైలీవేజ్ వర్కర్లకు జీవో నం.64తో వేతనాల్లో కోత

పాత పద్ధతిలో జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం చెల్లించాలని డిమాండ్

నేటి నుంచి ఆందోళనకు తెలంగాణ గిరిజన, ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్ డైలీవేజ్, ఔట్‌సోర్సింగ్ వర్కర్లు



(ఫైల్)

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

గిరిజన్ ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్‌లో పనిచేస్తున్న డైలీవేజ్ వర్కర్ల వేతనాలు తగ్గించారు. గతంలో జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు పూర్తిస్థాయిలో చెల్లించేవారు. దీనికి భిన్నంగా ఇప్పుడు జీవో నంబర్ 64 తీసుకొచ్చి కొన్ని జిల్లాల్లో వేతన కోత విధించారు. ఇప్పటికే భారీ మొత్తంలో వేతనాలు పెండింగ్‌లో ఉండగా ఇప్పుడు వేతన కోత కూడా పెట్టడంపై వర్కర్లు ఆందోళన బాట పట్టారు. ఇప్పటికే గిరిజన సంక్షేమశాఖ కమిషనర్, ఉమ్మడి ఖమ్మం జిల్లాల కలెక్టర్లు, డీడీలకు వర్కర్లు వినతిపత్రాలు ఇచ్చారు. అయినా ఎలాంటి స్పందన లేకపోవడంతో సోమవారం నుంచి ప్రత్యక్ష కార్యాచరణకు దిగుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 3వేల మంది వర్కర్లు పనిచేస్తుండగా ఖమ్మం జిల్లాలో 18 విద్యాసంస్థల్లో 80 మందికి పైగా కార్మికులు విధులు నిర్వహిస్తున్నారు.

కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాల కోసం డిమాండ్

గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్‌లో పనిచేస్తున్న డైలీవేజ్, కాంటినెంట్, తాత్కాలిక కార్మికులకు 30 ఏండ్లుగా జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లిస్తున్నారు. 2021 జూన్ 15వ తేదీన బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆర్థికశాఖ జీవో నంబర్ 64 విడుదల చేసింది. ఈ జీవో ప్రకారం వేతనాలు చెల్లించాలని మౌఖిక ఆదేశాలు ఇచ్చింది. తద్వారా వేతనాలు భారీగా తగ్గుతున్నాయి. కాబట్టి జీవో 64 ప్రకారం కాకుండా పాత పద్ధతిలోనే కలెక్టర్ కనీస వేతనాల సర్క్యులర్ (గెజిట్) ద్వారా విడుదల చేయాలని వర్కర్లు డిమాండ్ చేస్తున్నారు.

జీవో నం.64తో వేతన తగ్గుదల ఇలా..


పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాల్సిన ప్రభుత్వం దానికి విరుద్ధంగా ఎప్పుడో బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 64 ప్రకారం వేతనాలు చెల్లిస్తామనడంపై కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీని ప్రకారం ఒక్కో వర్కర్‌కు నెలకు రూ.4 వేల నుంచి రూ.12వేల వరకు వేతనాలు తగ్గుతున్నాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో నెలకు రూ.26వేల వేతనం వస్తుంటే.. ఈ జీవో అమలు చేస్తే నెలకు రూ.11,700 మాత్రమే లభిస్తుంది. అంటే ఒక్కో వర్కర్ నెలకు రూ.14,310 నష్టపోతారు. మున్సిపల్ పరిధిలో పనిచేస్తున్న డైలీవేజ్ వర్కర్ నెలకు రూ.5,270, నాన్ మున్సిపాల్టీ పరిధిలో పనిచేస్తున్న వర్కర్ నెలకు రూ.4,530 వేతనాన్ని కోల్పోతారు. అన్ని జిల్లాల్లో కలెక్టర్ గెజిట్‌లు అమలవుతున్నా ఖమ్మం జిల్లాలో మాత్రమే ట్రెజరీ అధికారులు వేతనాలు నిలిపివేశారు. వేతనాలను సగానికి పైగా తగ్గించే జీవో నంబర్ 64ను రాష్ట్రవ్యాప్తంగా అమలు చేసే అవకాశాలున్న దృష్ట్యా కార్మికులంతా ఆందోళనకు పూనుకోవాలని తెలంగాణ గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్ డైలీవేజ్ అండ్ ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది. గతంలో ఇదే రీతిలో జీవో నంబర్ 64 ప్రకారం రంగారెడ్డి జిల్లాలో వేతనాలను తగ్గించారు. కార్మికుల ఆందోళన ఫలితంగా అక్కడ అమలు చేస్తున్నారు. ప్రస్తుతం రోజువారీ వేతనం రూ.867 అమలవుతుండగా జీవో అమలైతే అది రూ.390కి తగ్గుతుంది. అంటే ఏజెన్సీలో ఒక్కో కార్మికుడు రోజుకు రూ.477, నెలకు రూ.15,310 కోల్పోతారు. మున్సిపల్ ప్రాంతాల్లో రూ.390 నుంచి రూ.209కి రోజువారీ వేతనం తగ్గుతుంది. నెలకు రూ.6,270 నష్టపోతారు. నాన్ ఏజెన్సీ పంచాయతీల్లో రోజుకు రూ.541 ఉండగా జీవోతో అది రూ.390కి తగ్గుతుంది. అంటే రోజుకు రూ.151 కోల్పోగా నెలకు రూ.4,530 కోల్పోతారు. ఈ వేతనాల చెల్లింపులు రకరకాల నిబంధనలు అమలవుతున్న దృష్ట్యా కార్మికులు సమ్మెకు సమాయత్తం అవుతున్నారు. ఇంకా పలు డిమాండ్‌లను గిరిజన ఆశ్రమ, హాస్టల్స్ వర్కర్లు ప్రభుత్వం ముందుంచుతున్నారు.

పర్మినెంట్ చేయాలని డిమాండ్

జీవో నంబర్ 64 నిలిపివేసి, పాత పద్ధతిలో కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనం చెల్లించాలని వర్కర్లు డిమాండ్ చేస్తున్నారు. అలాగే, పెండింగ్ వేతనాలు చెల్లించాలని కోరుతున్నారు. 212 జీవోను సవరించి 2014 నాటికి ఐదు సంవత్సరాల సర్వీస్ ఉన్న వారందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. కొత్త మెనూ ప్రకారం పెరిగిన పనిభారానికి అనుగుణంగా సిబ్బందిని పెంచాలని కోరుతున్నారు. పూర్తికాలం పనిచేస్తున్న కార్మికులకు పూర్తి వేతనం ఇవ్వాలని, మరణించిన కార్మికుల కుటుంబ సభ్యులను డైలీవేజ్ వర్కర్లుగా నియమించాలని, విద్యార్థులతో పాటు కార్మికులకు కూడా రెండు జతల యూనిఫాం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు.

గిరిజన ఆశ్రమాల వర్కర్ల వేతనాలు తగ్గిస్తే ఊరుకోం..

దాదాపు 30 ఏండ్లుగా గిరిజన ఆశ్రమాలు, హాస్టల్స్‌లో వర్కర్లు పనిచేస్తున్నారు. వారి వేతనాల్లో ఆశించిన స్థాయిలో పెంపుదల లేకపోగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నం.64ను అడ్డుపెట్టుకొని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల కడుపుగొట్టాలని చూస్తే ఊరుకొనేది లేదు. నేడు ఉమ్మడి ఖమ్మం జిల్లాల్లోని కలెక్టరేట్ల వద్ద ఆందోళనకు సిద్ధమవుతున్నాం. రాష్ట్రవ్యాప్తంగానూ ఈ జీవో అమలయ్యే అవకాశం ఉన్నందున కార్మికులను ఆందోళనలకు సమాయత్తం చేశాం.



- బి. మధు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తెలంగాణ గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్ డైలీవేజ్ అండ్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్

బిజినెస్

నేడు ఐఆర్‌ఎఫ్‌సీ మధ్యంతర డివిడెండ్..!

న్యూఢిల్లీ : దేశంలోనే మూడో అతిపెద్ద నాన్ బ్యాంకింగ్ విత్త సంస్థ ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్ప్ (ఐఆర్‌ఎఫ్‌సీ) బోర్డు సమావేశం మార్చి 17న జరుగనుంది. సోమవారం నాటి ఈ భేటీలో మధ్యంతర డివిడెండ్‌ను ప్రకటించే అవకాశం ఉంది. 2024-25కు గాను రెండో మధ్యంతర డివిడెండ్‌ను ప్రతిపాదిస్తే మార్చి 21ని రికార్డ్ తేదిగా ప్రకటించవచ్చు. ఈ నవరత్న కంపెనీ భారత రైల్వేలకు దాదాపు 80 శాతం నిధులను సమకూర్చుతుంది. అదే విధంగా విద్యుదుత్పత్తి, మైనింగ్, ఇంధనం, బొగ్గు, వేర్ హౌసింగ్, టెలికాం, హాస్పిటాలిటీ సెక్టార్లకు రుణాలను అందిస్తుంది.

బీఓబీ మరో ఫిజిటల్ శాఖ ఏర్పాటు



న్యూఢిల్లీ : ప్రభుత్వ రంగంలోని బ్యాంక్ ఆఫ్ బరోడా (బీఓబీ) మరో ఫిజిటల్ శాఖను న్యూఢిల్లీలోని పార్ల మెంట్ స్ట్రీట్‌లో ఏర్పాటు చేసింది. పూర్తిగా డిజి టల్ సేవలను అందించే ఈ ఫిజిటల్ నూతన శాఖను ఆ బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ దేబదత్త చంద్ లాంచనంగా ప్రారంభించారు. ఈ శాఖలో ఖాతాదారులే స్వయంగా అన్ని రకాల బ్యాంక్ సేవలను పూర్తి చేసుకోవచ్చు. సెల్ఫ్ సర్వీసు కియోస్క్, విత్తయేతర సర్వీసుల కోసం వీడియో కాంటాక్ట్‌లను పొందవచ్చు. వీటిని దేశ వ్యాప్తంగా అన్ని ప్రధాన నగరాల్లో అందుబాటులోకి తేనున్నామని దేబదత్త పేర్కొన్నారు.

సిల్వర్ ఈటీఎఫ్‌ను ఆవిష్కరించిన 360 వన్ అసెట్

ముంబయి : సిల్వర్ ఇటిఎఫ్ ఫండ్‌ను ఆవిష్కరించినట్లు 360 వన్ అసెట్ మేనేజ్‌మెంట్ (గతంలో ఐఐఎఫ్ఎల్ అసెట్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్) వెల్లడించింది. ఇది దేశీయంగా వెండి ధరలను ప్రతిబింబించే లేదా ట్రాక్ చేసే ఓపెన్ ఎండెడ్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్ అని ఆ సంస్థ పేర్కొంది. ఈ న్యూ ఫండ్ ఆఫర్ (ఎన్ఎఫ్ఓ) 2025 మార్చి 20 వరకు అందుబాటులో ఉంటుందని వెల్లడించింది. కనీస దరఖాస్తు మొత్తం రూ.1,000గా నిర్ణయించింది. తాము ఇన్వెస్టర్లకు సరళతరమైన, సమర్థవంతమైన మార్గాన్ని అందించదల్చుకున్నామని 360 వన్ అసెట్ సీఈఓ రాఘవ్ అయ్యంగార్ తెలిపారు. ఇన్వెస్టర్లకు సౌలభ్యాన్ని కల్పించేలా ఈ ఈటీఎఫ్‌లో ఎగ్జిట్ లోడ్ ఉండదన్నారు.

పబ్లిక్ ఇష్యూకు ఆల్‌కెమ్ లైఫ్‌సైన్స్

సెబీకి డిఆర్‌హెచ్‌పి సమర్పన

హైదరాబాద్ : ఫార్మా రంగంలోని యాక్టివ్ ఫార్మా ఇంగ్రీడియెంట్స్ (ఏపీఐ) ఇంటర్మీడియట్స్, స్పెషాలిటీ కెమికల్స్ తయారు చేసే ఆల్‌కెమ్ లైఫ్‌సైన్స్ లిమిటెడ్ ఇన్షియల్ పబ్లిక్ ఆఫర్‌కు సిద్ధం అయ్యింది. ఇందుకోసం తమ ముసాయిదా ప్రాస్పెక్టస్‌ను (డీఆర్‌హెచ్‌పీ) మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీకి సమర్పించింది. ఈ ఇష్యూ ద్వారా రూ.190 కోట్ల వరకు విలువ చేసే షేర్లను తాజాగా జారీ చేయనుంది. మరో 71,55,000 షేర్లను ఆఫర్ ఫర్ సేల్ విధానంలో విక్రయించనుంది. ఈ షేర్ల ముఖ విలువ రూ. 10గా ఉంటుంది. సమీకరించిన నిధుల్లో సుమారు రూ. 130 కోట్లను నిర్దిష్ట రుణాల చెల్లింపునకు, కార్పొరేట్ అవసరాలు, ఇతరత్రా వ్యాపార అవసరాల కోసం కంపెనీ ఉపయోగించుకోనుంది.

స్కూట్‌కు 'వాల్యూ ఎయిర్‌లైన్ ఆఫ్ ది ఇయర్' అవార్డు

న్యూఢిల్లీ : సింగపూర్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన చౌక ధరల విమానయాన సంస్థ స్కూట్‌కు 'వాల్యూ ఎయిర్‌లైన్ ఆఫ్ ది ఇయర్' అవార్డు దక్కింది. న్యూఢిల్లీలో ఎయిర్ ట్రాన్స్‌పోర్ట్ వరల్డ్ (ఏటీడబ్ల్యూ) నిర్వహించిన 51వ ఏటీడబ్ల్యూ ఎయిర్‌లైన్ ఇండస్ట్రీ అచీవ్‌మెంట్ అవార్డుల కార్యక్రమంలో తమకు ఈ ప్రశంస లభించిందని స్కూట్ ఎయిర్‌లైన్స్ తెలిపింది. ఈ సందర్భంగా మార్చి సేల్‌ను ప్రారంభించినట్లు వెల్లడించింది. ఇందులో భారత్‌లోని పలు గమ్య స్థానాల నుంచి సింగపూర్, బ్యాంకాక్, లంకావీ, కౌలాలంపూర్, వియత్నాంలకు కేవలం రూ.5,700 నుంచే ప్రయాణాలు చేయవచ్చని ప్రకటించింది. విశాఖ నుంచి బ్యాంకాక్‌కు ఒక వైపు రూ.8,200కే విమానయానం కల్పిస్తున్నామని తెలిపింది.

మహిళలను కెరీర్‌లో ప్రోత్సహించండి

కుటుంబాలకు జస్టిస్ డాక్టర్ రాధారాణి పిలుపు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మహిళలు కెరీర్‌లో ఎదిగేందుకు వీలుగా కుటుంబాలు తగిన ప్రోత్సాహాన్ని ఇవ్వాలని హైకోర్టు జస్టిస్ డాక్టర్ రాధారాణి పిలుపునిచ్చారు. ఆదివారం హైదరాబాద్‌లో బ్యాంక్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (బెఫీ), తెలంగాణ ఆధ్వర్యంలో ఆర్బీఐ ప్రాంగణంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉద్యోగాల్లో రిజర్వేషన్లతో మహిళలు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పని స్థలాల్లో లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా అంతర్గత కమిటీల కోసం డిమాండ్ చేయాలని సూచించారు. హైకోర్టు న్యాయవాది చేతన మాట్లాడుతూ పోష్ యాక్ట్‌కు ఉన్న విభిన్న కోణాలను వివరించారు. ఆల్ ఇండియా రూరల్ బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఏఐఆర్‌ఆర్బీఈఏ) సెక్రెటరీ జనరల్ ఎస్.వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ బ్యాంకింగ్ రంగంలో మహిళల భాగస్వామ్యం ఎక్కువగా ఉందని తెలిపారు. వినియోగదారుల డిమాండ్‌కు తగినట్టు సిబ్బందిని పెంచకపోవడంతో ఉన్న సిబ్బంది పని ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని చెప్పారు. మహిళా ఉద్యోగాలు ట్రేడ్ యూనియన్ కార్యక్రమాల్లో పాల్గొంటూనే, తాము కూడా సొంతంగా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. సీఐటీయూ కార్యదర్శి ఎం.పద్మశ్రీ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవ నేపథ్యాన్ని వివరించారు. పోష్ చట్టం రూపకల్పనలో సీఐటీయూ, ఐద్వా కీలక భూమిక పోషించాయని తెలిపారు. మహిళా ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో క్రియాశీలకంగా పని చేయాలని ఆమె ఉమెన్ సబ్ కమిటీకి సూచించారు. అదే విధంగా ట్రేడ్ యూనియన్ కార్యక్రమాల్లోనూ చురుగ్గా పాల్గొనాలని ఉత్సాహపరిచారు.

బెఫీ, తెలంగాణ మొదటి మహిళా సదస్సు పలు తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించింది. సిబ్బంది నియామకం చేపట్టాలనీ, తాత్కాలిక ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలనీ, సామాజిక భద్రతా ప్రమాణాలు పాటించాలనీ, పని ప్రదేశాల్లో లైంగిక వేధింపులను ఆపాలనీ, క్రెచ్ సౌకర్యాలు కల్పించాలనీ, మహిళా ఉద్యోగులకు ప్రత్యేకంగా రెస్ట్ రూంలను ఏర్పాటు చేయాలని తీర్మానించారు. వివిధ బ్యాంకులకు చెందిన 14 మందితో ఏర్పాటు చేసిన మహిళా ఉద్యోగుల సబ్ కమిటీకి ఆర్.దివ్య కన్వీనర్‌గా ఉన్నారు. ఈ కార్యక్రమంలో బెఫీ జాయింట్ సెక్రెటరీ ఎం.వీ.హరీశ్ బాబు, బెఫీ తెలంగాణ అధ్యక్షులు టి.సతీష్, యూనియన్ బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్, తెలంగాణ ప్రధాన కార్యదర్శి పి.శ్రీనివాస్, బెఫీ తెలంగాణ డిప్యూటీ జీఎస్ కె.గంగాధర్, ఆర్బీఐ ఎంప్లాయిస్ కోశాధికారి సి.సృజన తదితరులు పాల్గొన్నారు.

కేంద్రం డేటాను నమ్మేదెలా?

- స్కూళ్లలో పడిపోతున్న ఎన్‌రోల్‌మెంట్ లెక్కలపై అనుమానాలు
- కచ్చితత్వం, జవాబుదారీతనంపై ఆందోళనలు
- మేధావులు, విద్యావేత్తల నుంచి వెల్లువెత్తుతున్న ప్రశ్నలు



న్యూఢిల్లీ : విద్యపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉదాసీన వైఖరి కారణంగా దేశవ్యాప్తంగా పాఠశాలల్లో ఎన్‌రోల్‌మెంట్ పడిపోతున్నది. లక్షలాది మంది విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారు. దేశంలో 2018-19 నుంచి 2023-24 మధ్య స్కూళ్లలో విద్యార్థుల ఎన్‌రోల్‌మెంట్ సంఖ్య కోటికి పైగా పడిపోయింది. పార్లమెంటులో కేంద్రం వెల్లడించిన సమాచారం ఈ విషయాన్ని తెలియజేస్తున్నది. అయితే, ఈ డేటాపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ సంఖ్య మరింత ఎక్కువే ఉండొచ్చని పలువురు విశ్లేషకులు అంటున్నారు. కేంద్రం చెప్పిన సమాచార కచ్చితత్వాన్ని, అనుసరించిన విధానాన్ని, ఎన్‌రోల్‌మెంట్ పడిపోవటానికి గల కారణాలను దేశంలోని విద్యావేత్తలు, మేధావులు ప్రశ్నిస్తున్నారు. పడిపోయిన ఎన్‌రోల్‌మెంట్ సంఖ్యను మరింత తక్కువగా చూపించే ప్రయత్నం కేంద్రం చేస్తున్నదని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. యునిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ఫర్ ఎడ్యుకేషన్ ప్లస్ (యూ-డీఐఎస్ఈప్లస్) సమాచారాన్ని ఉటంకిస్తూ ఎన్‌రోల్‌మెంట్ డేటాను రాజ్యసభలో కేంద్రం వివరించింది. ఈ ఐదేండ్ల కాలంలో దేశంలో మొత్తం ఎన్‌రోల్‌మెంట్ సంఖ్య 26.03 కోట్ల నుంచి 24.8 కోట్లకు పడిపోయిందని పేర్కొన్నది. ఎన్‌రోల్‌మెంట్ పడిపోవటానికి గల కారణంపై కాంగ్రెస్ సభ్యుడు ప్రమోద్ తివారీ ప్రశ్నను లేవనెత్తగా.. కేంద్రం లిఖితపూర్వక సమాధానాన్నిచ్చింది. కేంద్ర మంత్రి జయంత్ చౌదరీ ఎన్‌రోల్‌మెంట్ డ్రాపౌట్‌కు తొమ్మిది కారణాలను తన రిప్లైలో వివరించారు. 2023-24లో విద్యార్థుల నమోదు సంఖ్య అంతకముందు ఏడాదితో పోలిస్తే 37 లక్షలు తగ్గిందని పేర్కొన్నారు. ఇంటి ఆదాయం, పనుల్లో చేరటం, చదువుపై ఆసక్తి లేకపోవటం, చదువును కొనసాగించలేకపోవటం, వైకల్యం, పేలవ ఆరోగ్యం, చదువును తల్లిదండ్రులు తప్పనిసరి అంశంగా గుర్తించకపోవటం, పోటీపరీక్షల సన్నద్ధత, పెండ్లిండ్లు వంటి తదితర కారణాలతో ఎన్‌రోల్‌మెంట్లు తగ్గిపోతున్నాయని కేంద్ర మంత్రి వివరించారు.

'స్కూలింగ్ కాకుండానే పోటీపరీక్షలకు ప్రిపేర్ అవుతారా?'

కేంద్ర మంత్రి ఉదహరించిన కారణాలతో పలువురు విద్యావేత్తలు, మేధావులు ఏకీభవించటం లేదు. మంత్రి వివరించిన కారణాలు నిరాధారంగా ఉన్నాయనీ, నమ్మశక్యంగా లేవని కేంద్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగి రోహితాస్ భాంఖర్ అన్నారు. "స్కూలింగ్ పూర్తి కాకుండా విద్యార్థులకు పోటీ పరీక్షలకు సన్నద్ధం అయ్యే అవకాశం ఉండదు. దీనిని కారణంగా చెప్పలేం. ఎలాంటి ఆధారం లేకుండానే ఈ రిప్లైను రూపొందించి ఉండొచ్చు" అని కేంద్ర మంత్రి ప్రతిస్పందనపై భాంఖర్ అనుమానం వ్యక్తం చేశారు.

లోపించిన జవాబుదారీతనం..!

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్లానింగ్ అండ్ అడ్మినిస్ట్రేషన్ (ఎన్ఐఈపీఏ)... 2017-18 నుంచి యూ-డీఐఎస్ఈ నివేదికను పబ్లిష్ చేస్తోందని ఒక విద్యావేత్త గుర్తు చేశారు. అప్పటి మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ, ప్రస్తుత విద్యా మంత్రిత్వ శాఖ 2018-19 నుంచి దీని బాధ్యతను తీసుకున్నది. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ద్వారా ప్రతి స్కూల్ నుంచీ ఎన్ఐఈపీఏ సమాచారాన్ని సేకరించేది. అయితే, ప్రభుత్వం బాధ్యత తీసుకున్న తర్వాత.. డేటాను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని స్కూళ్లను అడుగుతోంది. యూ-డీఐఎస్ఈప్లస్, 2023-24 నివేదిక ప్రకారం దాదాపు 46 శాతం స్కూళ్లకు ఇంటర్నెట్ సదుపాయాలు లేవు. అలాంటపుడు తగిన సమాచారం ఎలా అందుతుందని అనుమానం వ్యక్తం చేశారు. అయితే, ప్రభుత్వం బాధ్యత తీసుకున్న తర్వాత డేటా వెరిఫికేషన్ ఆగిపోయిందని సదరు విద్యావేత్త గుర్తు చేశారు. 46 శాతం స్కూళ్ల సమాచారం స్పష్టంగా లేదని వివరించారు. దీనిని బట్టి ప్రభుత్వం వెల్లడించిన సమాచారంపై జవాబుదారీతనం లేనట్టుగా కనిపిస్తున్నదని సదరు విద్యావేత్త ఆందోళన వ్యక్తం చేశారు.



రెహమాన్‌కు అస్వస్థత

ఆస్పత్రి నుంచి డిశ్చార్జి

చెన్నై : ప్రముఖ సంగీత దర్శకుడు, ఆస్కార్ విజేత ఎ.ఆర్.రెహమాన్ ఆదివారం అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆసుపత్రిలో చేరిన ఆయన కొన్ని గంటల్లోనే నుండి డిశ్చార్జి అయ్యారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యంగానే ఉన్నారని ఆయన సోదరి రిహేనా తెలిపారు. ఆదివారం తెల్లవారుజామున అస్వస్థత కారణంగా రెహమాన్ చెన్నై ఆస్పత్రిలో చేరారు. ఇటీవల ప్రయాణం కారణంగా రెహమాన్ వెన్ను నొప్పి, డీహైడేషన్ గురయ్యారని, వైద్యులు ఆయనకు అన్ని పరీక్షలు నిర్వహించారని, ఆరోగ్యంగా ఉన్నారని ఆయన తరపు బృందం పేర్కొంది. కాగా, రెహమాన్ ఆరోగ్య పరిస్థితిపై తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ స్పందించారు. రెహమాన్ ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను సంప్రదించి, వివరాలు తెలుసుకున్నారు. రెహమాన్ క్షేమంగా ఉన్నారని వైద్యులు సంతోషకరమైన వార్త చెప్పారని స్టాలిన్ సోషల్ మీడియా పోస్ట్‌లో తెలిపారు.

కార్పొరేషన్ల ద్వారా రుణాలు

వికలాంగుల కార్పొరేషన్ చైర్మెన్ ముత్తినేని

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుద్యోగులకు ఆయా కార్పొరేషన్ల ద్వారా రూ.ఆరు వేల కోట్ల రుణాలు అందించనున్నట్టు వికలాంగుల కార్పొరేషన్ చైర్మెన్ ముత్తినేని వీరయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, వికలాంగులకు శుభవార్తని పేర్కొన్నారు. రాజీవ్ యువ వికాసం ద్వారా నిరుద్యోగులకు రూ. ఆరు వేల కోట్ల స్వయం ఉపాధి రుణాలు ఇవ్వనున్నట్టు తెలిపారు. వీటిలో వికలాంగులకు ఐదు శాతం నిధులు ఆయా కార్పొరేషన్లలో అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కని నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి, ఎస్టీ కార్పొరేషన్ చైర్మెన్ బెల్లయ్య నాయక్, ఎస్సీ కార్పొరేషన్ చైర్మెన్ ప్రీతమ్, మైనార్టీ కార్పొరేషన్ చైర్మెన్ ఒబేదుల్లా కొత్వాల్ సన్మానించినట్టు ముత్తినేని తెలిపారు.

గ్వాలియర్ ప్రభుత్వాస్పత్రిలో అగ్ని ప్రమాదం

భోపాల్ : మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్ ప్రభుత్వాస్పత్రిలో ఆదివారం తెల్లవారుజామున భారీ అగ్ని ప్రమాదం జరిగింది. అయితే ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదని అధికారులు తెలిపారు. కమలారాజా ఆస్పత్రిలోని గైనకాలజీ విభాగం ఐసియులోని ఎయిర్ కండిషనర్‌లో ఆదివారం తెల్లవారుజామున 1.00 గంట ప్రాంతంలో మంటలు చెలరేగాయని గ్వాలియర్ కలెక్టర్ రుచికా చౌహాన్ తెలిపారు. ఆస్పత్రి గార్డులు కిటికీ అద్దాలను పగులగొట్టి రోగులను మంటల నుండి కాపాడారని అన్నారు. ఐసియులోని 13 మందితో సహా 190 మందికి పైగా రోగులను సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రికి తరలించామని చెప్పారు. ఈ ఘటనపై దర్యాప్తుకు ఆదేశించామని అన్నారు. షార్ట్‌సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగి ఉండవచ్చని ప్రాథమికంగా అనుమానిస్తున్నామని అన్నారు.

ఒయూలో ఆంక్షలంటే ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే : కేటీఆర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్ లో విద్యార్థుల ఆందోళనలపై నిషేధం విధిస్తూ ఉత్తర్వులు జారీచేయడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఆరు గ్యారెంటీలను అటకెక్కించిన కాంగ్రెస్ సర్కారు ఏడో గ్యారెంటీకి కూడా ఏడాదిన్నరలోనే ఘోరీ కట్టిందని విమర్శించారు. ఏడో గ్యారెంటీగా ప్రజాస్వామ్య పాలన అందిస్తానన్న ముఖ్యమంత్రి, నిరసనలపై ఉక్కుపాదం మోపడం అత్యంత దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు. ప్రజాపాలనలో నిరసన తెలిపే హక్కును కాపాడతామని అభయహస్తం మ్యానిఫెస్టోలోని మొదటి పేజీ, మొదటి లైన్ లోనే ఇచ్చిన హామీ ఏమైందో ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. ఉస్మానియా వర్సిటీ విద్యార్థులు తమ సమస్యల పరిష్కారం కోసం రోడెక్కకూడదని అల్టిమేటం జారీచేయడం ఇందిరమ్మ రాజ్యంలోని ఎమర్జెన్సీ రోజులను గుర్తుచేస్తున్నదని తెలిపారు. విద్యార్థులు తినే భోజనంలో ఇటీవల పురుగులే కాకుండా ఏకంగా బ్లేడ్లు కూడా దర్శనమిచ్చిన సంఘటన సర్కారు నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలిచిందని చెప్పారు. అలాంటి దారుణాలు పునరావృ తం కాకుండా చూడాల్సింది పోయి విద్యార్థులను అణచివేయాలని చూడటం అన్యాయమని పేర్కొన్నారు. నిర్బంధ పాలనతో విశ్వవిద్యాలయం విద్యార్థుల గొంతునొక్కే ఇలాంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లో సహించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థులపట్ల కాంగ్రెస్ సర్కారు అనుసరిస్తున్న నిరంకుశ వైఖరిని ఇప్పటికైనా మార్చుకోకపోతే నియంత పాలనకు గుణపాఠం తప్పదని హెచ్చరించారు.

అబద్ధాలకు వేదికగా అసెంబ్లీ

రేవంత్‌రెడ్డిపై హరీశ్‌రావు ఆగ్రహం


నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శాసనసభను అబద్ధాలకు వేదికగా మార్చుకున్నారని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు విమర్శించారు. తెలంగాణ జాతిపితగా కేసీఆర్ పేరు తెచ్చుకుంటే, రేవంత్‌రెడ్డి బూతుపితగా పేరు తెచ్చుకున్నారని ఎద్దేవా చేశారు. ఆదివారం హైదరాబాద్‌లోని తెలంగాణభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఆయనకు బూతులు మాట్లాడందే బువ్వ లోపటికి పోదన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి ఏకవచనం వాడకపోయినా, అన్‌పార్లమెంటరీ మాట లేకపోయినా ఆయన్ను సభ నుంచి అన్యాయంగా సస్పెండ్ చేశారని తెలపారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సొంత పార్టీ నాయకులపై సోషల్ మీడియాలో ట్రోల్ చేసిన చరిత్ర రేవంత్‌రెడ్డిదేనని తెలిపారు. అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్ సీఎంయేనని విమర్శించారు. అందాల పోటీలే కాదు హైదరాబాదులో తిట్ల పోటీలు నిర్వహించాలని సీఎంకు సూచించారు.

కులం గురించి మాట్లాడితే ఊరుకోను..

కేంద్ర మంత్రి గడ్కరీ

ముంబయి : కుల వివక్షపై కేంద్ర మంత్రి నితీన్ గడ్కరీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎవరైనా దీని గురించి మాట్లాడితే.. ఊరుకోనని స్పష్టం చేశారు. కుల మతాలు, భాష తదితరాల ఆధారంగా సమాజంలో ఎవరిపైనా వివక్ష చూపరాదని నాగ్‌పూర్‌లో నిర్వహించిన ఓ కార్యక్రమంలో అన్నారు. దేశాభివృద్ధి, సమాజ వికాసానికి విద్యే అత్యంత కీలకమైనదని పేర్కొన్నారు. "ఎవరూ కులం, మతం, భాష ఆధారంగా గొప్ప వ్యక్తి కాలేరు. వారికి ఉన్న గుణాలను బట్టే గొప్పవారవుతారని విశ్వసిస్తాను. అందుకే.. ఎవరిపైనా కులం ఆధారంగా వివక్ష ప్రదర్శించొద్దు. నేను రాజకీయాల్లో ఉన్నా. నా చుట్టూ చాలా విషయాలు జరుగుతుంటాయి. కానీ, నేను మాత్రం నా దారిలోనే నడుస్తాను. ఎవరైనా నాకు ఓటేయాలనుకుంటే వేయొచ్చు. వద్దనుకొనే స్వేచ్ఛ కూడా వారికి ఉంటుంది. నా తీరు గురించి మిత్రులు అడుగుతుంటారు. అయితే.. ఎన్నికల్లో ఓడినంత మాత్రాన సర్వం కోల్పోయినట్టు కాదని చెబుతుంటా. విలువల విషయంలో మాత్రం రాజీపడను" అని గడ్కరీ తెలిపారు. సమాజంలో విద్యను ప్రోత్సహించేందుకు గతంలో తాను ఓ మైనారిటీ విద్యాసంస్థకు ఇంజినీరింగ్ కళాశాల మంజూరయ్యేలా చొరవ చూపిన విషయాన్ని ఈ సందర్భంగా గడ్కరీ గుర్తుచేసుకున్నారు. ఈ విషయంలో తనను అనేక మంది ప్రశ్నించారని.. కానీ, చదువు అత్యంత అవసరమైనవారు మైనారిటీలేనన్నారు. "ఒక వ్యక్తి కులమతాలు, భాష, లింగ వివక్షకు అతీతంగా ఎదిగినప్పుడే.. గొప్పవారు కాగలరు" అని మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం చెప్పిన మాటలు అందరికీ స్ఫూర్తిదాయకమని గడ్కరీ అన్నారు.



ఐదు రోజుల పర్యటన కోసం

భారత్‌కు న్యూజిలాండ్ ప్రధాని

నేడు మోడీతో భేటీ

న్యూఢిల్లీ : భారత్‌లో ఐదు రోజుల పర్యటన కోసం న్యూజిలాండ్ ప్రధానమంత్రి క్రిస్టోఫర్ లక్సన్ ఆదివారం న్యూఢిల్లీకి చేరుకున్నారు. ఢిల్లీ విమానాశ్రయంలో క్రిస్టోఫర్ లక్సన్‌కు కేంద్ర మంత్రి ఎస్‌పి సింగ్ బాఘేల్ స్వాగతం పలికారు. న్యూజిలాండ్ ప్రధాని వెంట ఆ దేశ మంత్రులు, ప్రముఖ వ్యాపారవేత్తలు, కివీస్‌లోని భారతీయ సమాజపు ప్రతినిధి బృందం, పార్లమెంటేరియన్లతో కూడిన భారీ బృందం ఉంది. ఈ నెల 20 వరకూ ఈ పర్యటన జరగనుంది. 2023 నవంబర్‌లో న్యూజిలాండ్ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత క్రిస్టోఫర్ భారత్‌లో పర్యటించడం ఇదే మొదటిసారి. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం, ఆర్థిక సంబంధాలను మరింతగా బలోపేతం చేయడమే లక్ష్యంగా క్రిస్టోఫర్ పర్యటన సాగనుంది. సోమవారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో విస్తృత స్థాయి చర్చల్లో క్రిస్టోఫర్ పాల్గొననున్నారు.

అలాగే రైసినా డైలాగ్ ప్రారంభ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరవుతారు. ఆదివారం కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్‌తో క్రిస్టోఫర్ సమావేశమయ్యారు. ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ (ఎఫ్‌టీఏ)పై చర్చలు ప్రారంభించారు. 19 నుంచి 20 వరకూ వరకూ న్యూఢిల్లీలో పర్యటించిన తరువాత వెల్లింగ్టన్‌కు క్రిస్టోఫర్ తిరిగివెళతారు.

చట్టాల్లోని లొసుగులే భూసమస్యలకు కారణం

- రైతు సంఘం జాతీయ ఉపాధ్యక్షులు సారంపల్లి మల్లారెడ్డి
- ఎస్వీకేలో "ధరణి భూభారతి చట్టాలు" పుస్తకావిష్కరణ



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

చట్టంలోని లొసుగులే భూ సమస్యలకు ప్రధాన కారణమని రైత సంఘం జాతీయ ఉపాధ్యక్షులు సారంపల్లి మల్లారెడ్డి అన్నారు. ఆదివారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఐలూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటు పార్థసారథి రాసిన "తెలంగాణలో భూ చట్టాల పరిణామక్రమం ధరణి, భూ భారతి చట్టాలు" పుస్తకాన్ని ముఖ్య అతిథిగా పాల్గొని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బారత దేశంలో భూమి అనేది సామాజికాంశంగా స్థిరపడిందనీ, అన్ని సమస్యలు దానితోనే ముడిపడి ఉన్నాయని అభిప్రాయపడ్డారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణ వరకు ఆయా ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తెచ్చినా భూ సమస్యలు తీరడం లేదని వ్యాఖ్యానించారు. చట్టాల్లో ఉన్నా లొసుగులు ప్రజలకు మరణ శాపంగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు. నిజాం హయాంలో 1940లో జరిగిన భూ సర్వే తర్వాత ఇప్పటి వరకు సర్వే జరగలేదని పేర్కొన్నారు. ఫలితంగా భూ హక్కులకు సంబంధించి అనేక కొత్త సమస్యలు ఉత్పన్నమవుతూనే ఉన్నాయని అన్నారు. తెలంగాణ ఏర్పడ్డ తర్వాత బీఆర్ఎస్ సర్కార్ పాత చట్టాన్ని మార్చి, 2020లో ఆర్వోఆర్ చట్టాన్ని ధరణి పేరుతో తెచ్చిందని చెప్పారు. ఆ పోర్టల్ వచ్చిన తర్వాత రైతుల సమస్యలు పరిష్కారం కాకపోగా, మరిన్ని పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ సర్కార్ నిర్వహించిన ప్రజాపాలనలో వచ్చిన లక్షా30వేల దరఖాస్తుల్లో 70 వేలకు పైగా భూ సమస్యలకు సంబంధించినవేనని గుర్తు చేశారు. తెలంగాణలో భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకు రాబోతున్న భూ భారతి చట్టం ఎంత వరకు ప్రజలకు మేలు చేస్తుందో వేచి చూడాల్సిందేనని చెప్పారు. ఈ క్రమంలో రాష్ట్రంలో ప్రజలెదుర్కొంటున్న భూ సమస్యలపై లోతుగా అధ్యయనం చేసి తెలంగాణలో భూ చట్టాల పరిణామక్రమం ధరణి, భూ భారతి చట్టాలు అనే పుస్తకాన్ని పార్థసారథి తీసుకురావడం హర్షణీయమని పేర్కొన్నారు. హైకోర్టు సీనియర్ న్యాయవాది జి.విద్యాసాగర్ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాలు సరైన చట్టాలను రూపొందించడంలో విఫలమయ్యాయని వ్యాఖ్యానించారు. ఆయా ప్రభుత్వాలు తమకు అనుకూలంగా చట్టాలను మార్చారని అభిప్రాయపడ్డారు. ఆర్టీఐ యాక్టివిస్ట్ ఎం.శ్రీనివాస్ మాట్లాడుతూ ధరణి ఏర్పడ్డ తర్వాత భూ సమస్యలతో పాటు రెవెన్యూ శాఖలో అవినీతి మరింత పెరిగిందని అన్నారు. ఐలూ నాయకులు ఎన్.వెంకటేష్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో పీఎస్ఎన్ మూర్తి, న్యాయవాది సి.రాంచంద్రారెడ్డి, ఎం.రాధేశ్యాం, రోజా, డి.ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఎల్బీనగర్ -మహేశ్వరం
సోమవారం | మార్చి 17, 2025 | www.navatelangana.com

బీసీ జాతీయ అధ్యక్షుడు కృష్ణయ్యకు ఘన సన్మానం



నవతెలంగాణ-చంపాపేట్

బీసీ జాతీయ అధ్యక్షులు ఆర్. కృష్ణయ్యను ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపాల్ ముదిరాజ్ ఆదివారం స్థానిక నాయకులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. తర్వాత పుష్పగుచ్ఛం అందజేస్తూ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో చంపాపేట్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు గోకుల్ సరోజ, స్రవంతి, కవిత తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ శంకర్ నాయక్‌కు అభినందనలు



నవతెలంగాణ-చంపాపేట్

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, నూతన ఎమ్మెల్సీ శంకర్ నాయక్‌ను ఆదివారం హైదరాబాద్ హార్టికల్చర్ జాయింట్ డైరెక్టర్ బాబు, ఏసిటిఓ రవీందర్ నాయక్, మూలార్ ఎంపీడీవో ఉద్యోగులు, బంజారా నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. తర్వాత ఆయనకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి, పుష్పగుచ్ఛం అందజేస్తూ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసం సీఎంను కలుస్తా



- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

నవతెలంగాణ-హయత్‌నగర్

ప్రజల సమస్యల పరిస్కారం కోసం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలుస్తానని ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. హయత్ నగర్ డివిజన్ పరిధిలోని కమర్షియల్ టాక్స్ కాలనీ వద్ద జైహింద్ పార్కు సమీపంలో ఆదివారం జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. చుట్టు పక్కల కాలనీలు బ్లడ్ బ్యాంక్ కాలనీ, సిటిఓ కాలనీ, ఖాది బోర్డు కాలనీ, కమర్షియల్ టాక్స్ కాలనీ, వాసవి కాలనీల వాసులకు సరైన డ్రైన్ ఔట్ లేట్ లేక మురుగునీరు మొత్తం రోడ్ల మీద పొంగిపొర్లుతున్న విషయాన్ని స్థానికులు తన దృష్టికి తీసుకొచ్చారని చెప్పారు. అలాగే తాగునీటి సౌకర్యం, సీసీ రోడ్లు, కరెంటు స్తంభాలు నిర్మించాలని కోరినట్టు పేర్కొన్నారు. జైహింద్ పార్క్ నిర్మాణ పనులు ఏడాది కిందట పూర్తైందని, గత కొన్ని రోజుల కిందట బీఆర్ఎస్ నాయకులు చేసిన పోరాటం వలన ఈ పార్క్ ప్రారంభం అయిందని గుర్తుచేశారు. అలాగే మురుగునీరు పోవడానికి ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేసినట్టు పేర్కొన్నారు. అతి త్వరలోనే నూతన డ్రైన్స్ నిర్మించడం జరుగుతుందని హామీ ఇచ్చారు. డ్రైన్స్ నిర్మించాక మంచినీరు, రోడ్లు నిర్మించడం జరుగుతుందని తెలిపారు. అలాగే ఎక్కడెక్కడ కరెంటు స్తంభాలు అవసరమో గుర్తించి, తగు స్తంభాలు ఎర్పాటు చేసి, స్ట్రీట్ లైట్స్ వెయిస్తామని చెప్పారు. నియోజకవర్గ పరిధిలోని శివారు ప్రాంతాల్లో ఉన్న కాలనీవాసులకు మౌలిక సదుపాయాలు కల్పించడమే తన లక్ష్యం అని అన్నారు.

అలాగే 118జీఓ విషయంలో ఎవరు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. రెండు రోజుల కిందట తాము ఈ పార్కుల్లో పర్యటించనప్పుడు ప్రజలు మమ్మల్ని మిగతా కన్వియన్స్ డీడ్ లు కూడా ఇప్పించాలని కోరగా..ఈ విషయంలో మేము ముఖ్యమంత్రిని కలుస్తామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం కావాలని మిగతా కన్వియన్స్ డీడ్ ఇవ్వకుండా అడ్డుపడుతుందని ఆరోపించారు. దీనికి పూర్తిగా నైతిక బాధ్యత కాంగ్రెస్ పార్టీ భరించాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సామ తిరుమల రెడ్డి, డివిజన్ అధ్యక్షులు చెన్నగొని శ్రీధర్ గౌడ్, మాజీ అధ్యక్షులు మల్లేష్ ముదిరాజ్, సీనియర్ నాయకులు మల్లీశ్వరీ తదితరులు పాల్గొన్నారు.



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-హయత్‌నగర్

సీఎం రిలీఫ్ ఫండ్‌తో ఎంతో మంది పేదలు ఆర్థికంగా ఉపశమనం పొందగలుగుతున్నారని, ప్రైవేట్ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న సామాన్యులకు వైద్యభారం తగ్గుతుందని టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మెన్, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ అన్నారు. వివిధ అనారోగ్య కారణాలతో ప్రైవేటు ఆస్పత్రుల్లో చికిత్స పొందిన ఎల్బీనగర్ నియోజకవర్గానికి చెందిన పలువురు మధుయాష్కీని సంప్రదించగా ఆయన సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయించారు. సదరు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆదివారం లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ పేదల పక్షమేనని, వారి సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. ఎంతోమంది సీఎం రిలీఫ్ ఫండ్ పొందడం ద్వారా ఆర్థిక ఉపశమనం పొందగలుగుతున్నారని అన్నారు. ఎల్బీనగర్ మన్సూరాబాద్ డివిజన్ చెందిన షాయిన్ భేగం(రూ.60 వేలు), అహ్మదీ బేగం(60వేలు), ధనరకుల లక్ష్మీ భాయి(60వేలు), బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ కు చెందిన కొత్త కావ్య (35,500)లకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసినట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బుడ్డ సత్యనారాయణ, ఎస్కే మున్నా, సుధాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

షిరిడి నగర్ కాలనీలో పర్యటించిన కళ్లెం



నవతెలంగాణ-హయత్‌నగర్

కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు హయత్ నగర్ డివిజన్‌లోని షిరిడి నగర్ కాలనీలో ఆదివారం కార్పొ రేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా పలు సమస్యలను కార్పొరేటర్ దృష్టికి తీసుకొచ్చారు. కాలనీలో సరిపడా భూగర్భ డ్రైనేజ్ పైప్ లైన్ సదుపాయం, సీసీ రోడ్ల సదుపాయం లేకపోవడంతో కాలనీ వాసులు అవస్థలు పడుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ సమస్యలను త్వరగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ రాజు, సూపర్వైజర్ బాలు నాయక్, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

ఫతుల్లాగూడ

కాలనీ వాసులకు ఇండ్ల పట్టాలివ్వాలి



- సీపీఐ(ఎం) నాయకుల డిమాండ్

నవతెలంగాణ- నాగోల్

నాగోలు డివిజన్ పరిధిలోని ఫతుల్లాగూడ సర్వే నెంబర్ 58 కాలనీలోని నివాసితులకు వెంటనే ఇండ్ల పట్టాలు ఇవ్వాలని సీపీఐ(ఎం) నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) హయత్‌నగర్ సర్కిల్ కార్యదర్శి కీసర నర్సిరెడ్డి, సర్కిల్ కమిటీ సభ్యులు చెన్నారం మల్లేష్, గంధం మనోహర్‌లు ఆదివారం నాగోలులోని ఫతుల్లాగూడ సర్వేనెంబర్ 58 కాలనీని సందర్శించారు. తర్వాత కాలనీ వాసులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు ఎన్నో ఏండ్ల తరబడి ఇక్కడ నివాసాలను ఏర్పాటు చేసుకొని ఉంటున్నాం కానీ.. పూర్తిస్థాయిలో ఇండ్ల పట్టాలను అందుకోలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం సీపీఐ(ఎం) నాయకులు మాట్లాడుతూ 20 సంవత్సరాలుగా నివాసం ఉంటున్న వారికి ఇండ్ల పట్టాలు ఇవ్వకపోవడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇండ్ల పట్టాల కోసం స్థానిక శాసనసభ్యులు సుధీర్ రెడ్డి, కార్పొరేటర్ అరుణ సురేందర్ యాదవ్‌లతో పాటు ఉప్పల్ మండల రెవెన్యూ అధికారులకు ఎన్నో పర్యాయాలు విన్న వించుకోవడంతో కాలనీలో నివసిస్తున్న కొంతమందికి మాత్రమే ఇళ్ల పట్టాలను అందజేశారని తెలిపారు. ఇంకా కాలనీలో 800 మంది నివాసితులు ఇండ్ల పట్టాలు అందుకోలేదని చెప్పారు. కాలనీలో ఒక విభాగానికి సరిపడ నీరు రావడంలేదని, ఈ ఎండాకాలంలో తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. దీంతో ముందు జాగ్రత్తగా సంబంధిత అధికారులు తాగునీటి సమస్య లేకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. మరికొన్ని కాలనీలలో వీధి దీపాలతో పాటు కరెంటు స్తంభాల సమస్య ఉందని, వెంటనే ప్రభుత్వం స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు. అదేవిధంగా నిరుపేదలున్న ఈ కాలనీలో అంగన్‌వాడీ సెంటర్‌ను కూడా ఏర్పాటు చేయాలన్నారు. బస్తీ దావఖానా నిర్మాణాన్ని పూర్తిచేసి పేద ప్రజలకు అందుబాటులోకి తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు కీసర నరసింహారెడ్డి, మల్లేష్, గంధ మనోహర్, జింకల శివ, నరసమ్మ, అలివేలు పాల్గొన్నారు.

స్థానికులకే ఉద్యోగ అవకాశాలు ఇవ్వాలి



- మామిడిపల్లి గ్రామ ప్రజల సమస్యలు పరిష్కరిస్తాం
- కిచ్చేన్నగారి లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గంలోని ప్రైవేటు కంపెనీల్లో స్థానిక యువతీ యువకులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చేన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. మహానగరంగా మారుతున్న మహేశ్వరం నియోజకవర్గంలో ఇళ్లు, స్థలాలు ఎయిర్ పోర్ట్ కోసం త్యాగం చేసిన తమకు ఇంకా న్యాయం జరగలేదని మహిళలు మొరపెట్టుకున్నారు. తుక్కుగూడ కార్యాలయంలో అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని, వారి సమస్యలను సావదానంగా కేఎల్ఆర్ విన్నారు. తర్వాత వెంటనే కేఎల్ఆర్ అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యలు పరిష్కరించాలని కోరారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు, కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని కేఎల్ఆర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



లక్ష్మీ గార్డెన్స్‌లో జరిగిన చంపాపేట్ డివిజన్ మహిళా నాయకురాలు విజయలక్ష్మి కూతురు వివాహానికి ముఖ్య అతిథులుగా ఇబ్రహీంపట్నం శాసన సభ్యులు మల్రెడ్డి రంగారెడ్డి, లింగోజిగూడ డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాసరావులు హాజరయ్యారు. తర్వాత వారు నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోపాల్ ముదిరాజ్, గోకుల్ సరోజ, ఊరుకొండ రమాదేవి, రాధిక, విజిత, రజిని, లక్ష్మీ, పుష్ప, సరిత, భాగ్య తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ-చంపాపేట్

బ్యాంకుల అభివృద్ధికి ప్రజలు సహకరించాలి

- మాజీ మేయర్ పారిజాత నర్సింహారెడ్డి



నవతెలంగాణ- బడంగ్‌పేట్

బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో నూతనంగా ప్రారంభిస్తున్న ఆదర్శ కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు అభివృద్ధికి ప్రజలు సహకరించాలని, మహిళలకు రుణాలు అందచేసి ఆర్థికాభివృద్ధికి బ్యాంకులు సహకరించాలని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ పారిజాత నర్సింహారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇంచార్జి అందెల శ్రీరాములు యాదవ్‌లు అన్నారు. ఆదివారం మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బడంగ్ పేటలో నూతనంగా ఏర్పాటు చేసిన ది ఆదర్శ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ బడంగ్‌పేట బ్రాంచ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, అందెల శ్రీరాములు యాదవ్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రం ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేద ప్రజల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. బ్యాంకులలో ప్రజలు అధిక మొత్తంలో డబ్బు పొదుపు చేయడం వలన బ్యాంకులు అభివృద్ధి చెందుతాయని, బ్యాంకులు అభివృద్ధి చెందడం వలన ప్రజలకు వివిధ రకాల రుణాలు అందచేసి ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్దబావి ఆనంద్ రెడ్డి, నాయకులు గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయపల్లి గోవర్దన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్దబావి శ్రీనివాస్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, బండారి మనోహర్, రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, ఎర్ర జైహింద్, అమృత నాయుడు, గుర్రం లక్ష్మారెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు యాదగిరి, మాజీ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి, అధ్యక్షులు ఆర్.రామకృష్ణా రెడ్డి, ఆదర్శ బ్యాంక్ చైర్మెన్ ధూళిపాళ్ల వెంకటరత్నం, డైరెక్టర్ గోపినిధి మదన గోపాల స్వామి, బ్రాంచ్ హెడ్ ముప్పరాజు బ్రహ్మయ్య, సీఈవో ఎం.వెంకట రమణ, మేనేజర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

30టన్నుల రేషన్ బియ్యం, లారీ సీజ్

నవతెలంగాణ-హయత్‌నగర్

అక్రమంగా తరలిస్తున్న 30టన్నుల రేషన్ బియాన్ని సీజ్ చేసిన ఘటన హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం చోటుచేసుకుంది. ఇన్‌స్పెక్టర్ నాగరాజు గౌడ్ తెలిపిన వివరాలు ప్రకారం.. పెద్ద అంబర్‌పేటలో పెట్రోలింగ్ చేస్తున్న పోలీస్ వాహనం మునగనూరుకు వెళ్లే దారిలో ఒక పాత గోదాం ముందు టీఎస్ 3టి 5049 నెంబర్ గల లారీలో రేషన్ బియ్యాన్ని తరలిస్తున్నారు. ఈ క్రమంలో ఆ వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. 30 టన్నుల రేషన్ బియ్యం, సుల్తాన్ బాగ్‌కు చెందిన డ్రైవర్ రేకుల శివకుమార్, రేషన్ బియ్యాన్ని సేకరిస్తున్న హయత్ నగర్, అంబేద్కర్ కాలనీలో నివాసం ఉంటున్న కాత్రోతు తిరుపతిలను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం గోదాంలో ఉన్న ఏడు టన్నుల రేషన్ రేషన్ బియ్యాన్ని, గోదాం కూడా సీజ్ చేసుకుని తిరుపతిని రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.



నాణ్యమైన స్వీట్స్ అందించాలి : సినీ నటి అనన్య



నవతెలంగాణ-హయత్‌నగర్

భోజన ప్రియులకు నాణ్యతతో కూడిన రుచికరమైన స్వీట్స్‌ను అందజేసినప్పుడే షాపు అభివృద్ధి చెందుతుందని ప్రముఖ సినీనటి అనన్య నాగళ్ల అన్నారు. ఆదివారం వనస్థలిపురం సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన "స్వీట్ వన్ స్వీట్ హౌస్" సాంప్రదాయ రుచులను స్వీట్ హౌస్ ఎండి ఎస్.శంకర్ నారాయణతో కలిసి సినీ నటి అనన్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాణ్యమైన తీపి తినుబండారాలను అందించాలని షాపు నిర్వాహకులకు సూచించారు. స్వీట్ హౌస్ ఎండి. ఎస్.శంకర్ నారాయణ మాట్లాడుతూ నగరంలోని వనస్థలిపురంలో మొదటి బ్రాంచ్ చింతల్ ప్రధాన రహదారి వద్ద రెండో బ్రాంచి ప్రారంభించామని అన్నారు. కస్టమర్ దేవుళ్లకు రుచి, శుచితో తినుబండారాలను అందజేస్తూ మెరుగైన సేవలను అందజేస్తామని తెలిపారు. సుమారు 50పైగా స్వీట్లను స్వయంగా తయారుచేసి అమ్మడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కేఎం.గౌరీశ్, మిత్రులు ఆ3ఆర్.వాసు, భాను ప్రసాద్ జె ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

'పన్నులు తగ్గించే వరకూ పోరాటం కొనసాగిస్తాం'



నవతెలంగాణ-మీర్ పేట్

విపరీతంగా పెంచిన ఇంటి పన్నులు, నీటి పన్నులు, వ్యాపార పన్నులను తగ్గించే వరకూ పోరాటం ఆపేదిలేదని, పోరాటాన్ని కొనసాగిస్తామని అన్ని ప్రధాన పార్టీలు (అఖిలపక్షం) ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆదివారం ఫెడరేషన్ ఆఫ్ కాలనీస్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శుల చంద్రశేఖర్ రెడ్డి, వంటేరు నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఓల్డ్ గాయత్రీ నగర్ కమ్యూనిటీ హాల్లో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఇంటి పన్నులు రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఉండడం వల్ల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పక్కన ఉన్న జీహెచ్ఎంసీలో సైతం ఇంత ఎక్కువగా ఇంటి పన్నులు లేవని తెలిపారు. కేవలం మీర్‌పేట్ కార్పొరేషన్ లో మాత్రమే ఎందుకు ఎక్కువగా వసూలు చేస్తున్నారని ప్రశ్నించారు. గత ప్రభుత్వం జీవో తీసుకురావడం వలన ఇలా పెరిగిపోయాయని, అవి తగ్గించాలంటే ఆ జీవోను ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని కోరారు. పన్నులు తగ్గించే వరకు అందరం కలిసి పోరాటం చేయాలని, ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చి పరిష్కారం అయ్యే వరకు పోరాటం చేయాలని అన్ని పార్టీల ప్రతినిధులు తీర్మానం చేసినట్టు వివరించారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆంజనేయులు, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మల్లారెడ్డి, వెంకటయ్య ప్రేమ్ చందర్ రెడ్డి, శాంతమూర్తి, వై దేశాయ్ రెడ్డి, కేశవ రావు, శ్రవణ్, కిరణ్, సుధాకేశవ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం



నవతెలంగాణ-హయత్ నగర్

దళిత స్పీకర్‌ను అవమానించిన బీఆర్ఎస్ పార్టీ సూర్యాపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి సభ్యత్వం రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ టీపీసీసీ పిలుపు మేరకు మాజీ ఎంపీ మధు యాష్కీ గౌడ్ ఆదేశాలతో ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ నేతలు ఆదివారం అంబేద్కర్-జగ్జీవన్ రామ్ విగ్రహాల వద్ద జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ మల్రెడ్డి రాం రెడ్డి, జీహెచ్ఎంసీ ఫ్లోర్ లీడర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్‌లు మాట్లాడుతూ.. స్పీకర్‌కు ఉన్న గౌరవాన్ని కించపరిచేలా అహంకారంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి మాట్లాడారని విమర్శించారు. అతని సభ్యత్వాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. స్పీకర్ పదవికి కనీస గౌరవం, మర్యాద ఇవ్వాలన్న సంస్కారం బీఆర్ఎస్ వాళ్లకు లేదు అని విమర్శించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, నాయకుల తీరును ప్రజలు గమనిస్తున్నారని, అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించడంతోపాటు పార్లమెంట్ ఎన్నికల్లో జీరో సీట్లు ఇచ్చినప్పటికీ బుద్ధి రాలేదని విమర్శించారు. దళిత సీఎం, దళితులకు మూడెకరాల భూమి అని మోసం చేసిన కేసీఆర్ ఇప్పుడు దళి తుడైన స్పీకర్ను కూడా బెదిరిస్తూ అవమానాలకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్ర మంలో డివిజన్ అధ్యక్షులు కుట్ల నర్సింహా యాదవ్, శశిధర్ రెడ్డి, వేణుగోపాల్ యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్, బుడ్డ సత్యనారాయణ, పన్యాల జయపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-బడంగ్‌పేట్

రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై అసెంబ్లీలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ దిష్టి బొమ్మను దహనం చేసినట్టు బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, టీపీసీసీ కార్యదర్శి ఎల్మేటి అమరేందర్ రెడ్డిలు అన్నారు. ఆదివారం టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, గడ్డ అన్నారం మార్కెట్ కమిటీ సభ్యులు బోయపల్లి గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో కేటీఆర్, ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డిల దిష్టిబొమ్మలను దహనం చేశారు. తర్వాత బడంగ్ పేట్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరిని గౌరవించుకోవడం మన కర్తవ్యమని, ప్రజా జీవితంలో ఉన్నప్పుడు జాగ్రత్తగా మాట్లాడాలి అన్నారు. రాష్ట్ర అసెంబ్లీ సభాపతిగా ఉన్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను అవమానిస్తే రాష్ట్ర ప్రజలను అవమానించినట్టుగానే భావించాలని, గతంలో మంత్రులుగా పనిచేసిన కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డిలకు తెలవకపోవడం చాలా బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. ఇలాంటి వ్యాఖ్యలు పునరావృతం చేస్తే ఇంకా కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, బండారి మనోహర్, సీనియర్ నాయకులు నవ్వారు మల్లారెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు బాల్ లింగని జంగయ్య,మహేశ్వరం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సుభాన్ యాదవ్, నాయకులు రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, ఎర్ర జైహింద్, క్యారగారి శ్రీధర్, మహిళా అధ్యక్షురాలు అమృత నాయుడు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీలో చేరికలు



నవతెలంగాణ-బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న మామిడిపల్లి రంగనాయకుల కాలనీకి చెందిన బీఆర్ఎస్, బీజేపీ నాయకులు ఆదివారం మాజీ ఎంపీటీసీ ఆదిల్ల జంగయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి అన్ని పార్టీల నాయకులు కాంగ్రెస్ చేరుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మామిడిపల్లిలో భారీ పరిశ్రమలు ఏర్పాటు చేస్తుందని, రాబోయే కాలంలో మామిడిపల్లి మరో హై టెక్ సిటీగా మారనుందాన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, ఆదిల్ల నరేందర్, చుక్కల సుధాకర్, నరేందర్ పి రాములు, బాలకృష్ణ, వి. కృష్ణ, రాములు నాయక్‌తో పాటు వివిధ పార్టీలకు చెందిన యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-మల్కాజిగిరి-ఉప్పల్
సోమవారం | మార్చి17, 2024 | www.navatelangana.com

ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కలిసిన జేపీసీ నాయకులు



నవతెలంగాణ-కాప్రా

దళిత సంఘాల జేఏసీ నాయకులు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని తన నివాసంలో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. తర్వాత దళిత సంఘాల జేఏసీ కన్వీనర్‌గా కరాటే శ్రీరామ్ ఎన్నికవ్వడం అభినందనీయమని ఆయన అన్నారు. తర్వాత కొత్తగా ఎన్నికైన జేఏసీ నాయకులను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో DSS నాయకులు నల్ల రాధాకృష్ణ, BRTU రాష్ట్ర అధ్యక్షుడు వేముల మారయ్య, పోరపాక అంజి, కొమ్ము గళ్ళ వెంకటేష్, దాసరి కర్ణ సంతోష్, మహేష్, అశోక్ కుమార్, సురేందర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి పేదలకు వరం

మాజీ కార్పొరేటర్ నవీన్ కుమార్



నవతెలంగాణ-జవహర్ నగర్

సీఎం సహాయనిధి పేదలకు వరం లాంటిదని జవహర్ నగర్ మాజీ కార్పొరేటర్ జమలాపూర్ నవీన్ కుమార్ అన్నారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ 25వ డివిజన్ బాలాజీ నగర్‌లోని చంద్రపురి కాలనీలో నివాసం ఉంటున్న వెంకటలక్ష్మి భర్త బిక్షపతి అనారోగ్యంతో బాధపడుతూ మాజీ కార్పొరేటర్ జమాలపూర్ నవీన్ కుమార్ సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేశారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుండి మంజూరైన 21,500 రూపాయల చెక్కును ఆదివారం కార్పొరేటర్ కార్యాలయంలో కుటుంబ సభ్యుల సమక్షంలో లబ్దిదారుడికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బిక్షపతి, కార్తీక్, చరణ్ పాల్గొన్నారు.

స్వశక్తితో బతికితే ఆత్మగౌరవం పెరుగుతుంది

డీజీపీ జితేందర్ ఐపీఎస్



నవతెలంగాణ ఉప్పల్

స్వశక్తితో బతకడం ద్వారా మహిళల ఆత్మగౌరం మరింత పెరుగుతుందని డీజీపీ జితేందర్ ఐపీఎస్ అన్నారు. రాచకొండ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో ఆదివారం రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ వారి భాగస్వామ్యంతో మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పించి.. వారు జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదిగేందుకు దోహదపడేలా భారీ జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా డీజీపీ జితేందర్, రాచకొండ కమిషనర్ సుధీర్ బాబులు హాజరయ్యారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ సమాజంలో సగభాగం ఉన్న మహిళలను గౌరవించడం ప్రతి ఒక్కరీ విధి అని అన్నారు. మహిళలు గృహిణిగా, తల్లిగా, ఉపాధ్యాయురాలిగా, స్నేహితురాలిగా, కూతురిలా ఇలా విభిన్న పాత్రలు పోషిస్తూ.. పురుషుడి విజయంలోనూ, అతని సుఖసంతోషాలలోనూ ప్రముఖ పాత్ర పోషిస్తారని కొనియాడారు. అటువంటి స్త్రీలను గౌరవించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అయితే స్త్రీలు కేవలం ఇంటికి పరిమితం కాకుండా ఉన్నత చదువులు చదివి, వారిలో ఉన్న విభిన్న నైపుణ్యాలను, మేధస్సును ఉపయోగించుకొని వారి అర్హతలకు తగిన విధంగా ఉన్నత ఉద్యోగ అవకాశాలు దక్కించుకొని ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఐపీఎస్ మాట్లాడుతూ స్త్రీని గౌరవించే చోట దేవతలు కొలువై ఉంటారని, స్త్రీని గౌరవించడం అంటే మనల్ని మనం గౌరవించుకోవడమేనని తెలిపారు. మహిళలు తమ నైపుణ్యాలు మరియు మేధస్సును ఉపయోగించుకొని తమ స్వశక్తితో జీవించడం ద్వారా వారి ఆత్మవిశ్వాసం మరియు ఆత్మగౌరవం మరింతగా పెరుగుతాయని, అందుకు దోహదపడేలా ఈ జాబ్ మేళా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ జాబ్ మేళా ద్వారా దాదాపు 2800 మంది ఉత్సాహవంతులైన మహిళలు ఉద్యోగ అవకాశాల కోసం నమోదు చేసుకోగా వారిలో విభిన్న అర్హతలు, నైపుణ్యాలు కలిగిన దాదాపు 2323 మంది ఉద్యోగాలు పొందినట్లు పేర్కొన్నారు. ఈ జాబ్ మేళా ద్వారా ఉద్యోగాలు పొందిన మహిళలు తమ వృత్తి జీవితంలో మరింతగా ఎదిగేందుకు అవసరమైన అన్ని రకాల తోడ్పాటును కూడా భవిష్యత్తులో అందిస్తామని హామీ ఇచ్చారు. రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్‌లోని సభ్య కంపెనీలు గొప్ప మనసుతో ముందుకు వచ్చి ఎంతోమంది ఆశావహులైన మహిళలకు ఉద్యోగాలు కల్పించడం అనేది ఎంతో గొప్ప విషయమని ప్రత్యేకంగా అభినందించారు. మహిళలను పురుషులతో సమానంగా చూడడమే మనం వారికి ఇచ్చే గౌరవమని, ప్రతి రంగంలోనూ పురుషులతో సమానంగా పోటీ పడుతున్న మహిళలను ప్రతి ఒక్కరూ గౌరవించాలన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి డీసీపీ పివి పద్మజ ఐపీఎస్, డీసీపీ యాదాద్రి అక్షాంశ్ యాదవ్ ఐపీఎస్, డీసీపీ ఎల్బీనగర్ ప్రవీణ్ కుమార్ ఐపీఎస్, డీసీపీ క్రైమ్ అరవింద్ బాబు, డీసీపీ అడ్మిన్ ఇందిర, డీసీపీ ట్రాఫిక్ శ్రీనివాసులు, డీసీపీ ఉమెన్ సేఫ్టీ ఉషా విశ్వనాథ్, డీసీపీ రోడ్ సేఫ్టీ మనోహర్, డీసీపీ స్పెషల్ బ్రాంచ్ జి.నరసింహారెడ్డి, డీసీపీ ఎస్ఓటీ రమణారెడ్డి, డీసీపీ శ్యామ్ సుందర్, డీసీపీ సైబర్ క్రైమ్స్ నాగలక్ష్మి మరియు ఫోరమ్ వైజ్ జాయింట్ సెక్రటరీలు సేఫ్టీ & సెక్యూరిటి ఫోరమ్ వాసుదేవ్ రావు - గ్రూప్ డైరెక్టర్ CDC SNIST, ఉమెన్స్ ఫోరం: డాక్టర్ రాధికానాథ్, శ్రీ సాయి సెక్యూరిటీ డైరెక్టర్, సైబర్ సెక్యూరిటీ ఫోరమ్, ట్రాఫిక్ ఫోరమ్: శ్రీనివాస్, శ్రీనివాస టూర్స్ & ట్రావెల్స్ వ్యవస్థాపక డైరెక్టర్, సోషల్ ఔట్రీచ్ ఫోరమ్: మిస్టర్ వంశీ ప్రోగ్రామ్ మేనేజర్ ఇన్ఫోసిస్, ఆర్.కె.ఎస్.సి చీఫ్ కోఆర్డినేటర్ సావిత్రి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ప్రారంభమెప్పుడో..?

- వినియోగంలోకి రాని రాష్ట్ర మత్స్య శిక్షణా కేంద్రం
- రూ.6 కోట్లతో ఐదెకరాల్లో నిర్మాణం
- పట్టించుకోకుండా మీనమేశాలు లెక్కిస్తున్న అధికారులు



నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్ర మత్స్య శిక్షణా కేంద్రం ప్రారంభానికి నోచుకోవడం లేదు. నిర్మాణం పూర్తయి ఏండ్లు గడుస్తున్నా.. వినియోగంలోకి రావడం లేదు. మత్స్యకారుల శ్రేయస్సు కోసం నిర్మించిన ఈ సెంటర్‌ను ప్రారంభించేందుకు అధికారులు మీనమేశాలు లెక్కిస్తున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం దృష్టి సారించక.. ప్రస్తుత ప్రభుత్వం పట్టించుకోక.. జిల్లా అధికారులు అటువైపే చూడకపోవడంతో ఈ పరిస్థితి నెలకొంది. దీంతో సర్కార్ లక్ష్యం నీరుగారుతోంది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా అధికారులు స్పందించి మత్స్య శిక్షణా కేంద్రాన్ని ప్రారంభించాలని మత్స్యకారులు కోరుతున్నారు.

ఐదెకరాలు.. రూ.6 కోట్లు..

మేడ్చల్ చెక్‌పోస్టు నుంచి మేడ్చల్ వెళ్లే దారిలో జాతీయ రహదారి పక్కనే ఐదెకరాల్లో దాదాపు రూ.6కోట్లతో రాష్ట్ర మత్స్య శిక్షణా కేంద్రాన్ని నిర్మించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాకినాడలో మాత్రమే ఏకైనా రాష్ట్ర మత్స్య శిక్షణా కేంద్రం ఉండేది. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత మేడ్చల్‌లో ఏర్పాటు చేశారు. రాష్ట్రంలో నీటి వనరులు, అనువైన భూములు, అవసరమైన మౌలిక సదుపాయాలు పుష్కలంగా ఉండటంతో అభివృద్ధి పర్చి మత్స్యకారులను ఆర్థికంగా బలోపేతం చేయాలనే ఉద్దేశంతో ఈ రాష్ట్ర మత్స్య శిక్షణా కేంద్రానికి శ్రీకారం చుట్టారు. ఉమ్మడి రాష్ట్రంలో అలంకరణ చేప పిల్లల ఉత్పత్తి కేంద్రం ఉండేది. అక్వేరియంలో పెంచుకునే రంగురంగుల చేప పిల్లలను ఉత్పత్తి చేసి విక్రయించేవారు. కొన్నేండ్ల తర్వాత ఈ చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాన్ని మూసేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత మేడ్చల్‌లో మత్స్య కారుల శిక్షణా కేంద్రాన్ని అన్ని సౌకర్యాలతో నిర్మించినప్పటికీ ప్రారంభానికి మోక్షం లభించడం లేదు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే ప్రారంభించాల్సి ఉన్నా.. అనివార్య కారణాలతో పలుమార్లు వాయిదా పడింది. ఆడిటోరియం, ల్యాబ్ భవనం, అడ్మిన్ భవనాలను నిర్మించారు. శిక్షణ సమయంలో ఉండేందుకు హాస్టల్ భవనాన్ని కూడా నిర్మించి ప్రారంభానికి రెడీగా ఉంచారు.

ఇక్కడ పలు రకాల శిక్షణలు..

మేడ్చల్‌లో నిర్మించిన రాష్ట్ర మత్స్య శిక్షణా కేంద్రంలో రాష్ట్రంలోని మత్స్య సంఘాలకు చేపల పెరుగుదల, రోగాలు, ఉత్పత్తి తదితర అంశాలపై శిక్షణ ఇవ్వనున్నారు. ఏడాదికి మూడు బ్యాచ్‌లకు చొప్పున శిక్షణ అందిస్తారు. ముఖ్యంగా ఆక్వా కల్చర్‌ను సుస్థిరపర్చుటకు అనేక చర్యలు తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఆక్వా కల్చర్‌పై సైతం ఇక్కడ శిక్షణ ఇక్కడ అందించనున్నారు. ఈ శిక్షణ కేంద్రంలో దాదాపు రూ.50 లక్షలతో ఆక్వా ల్యాబ్‌ను కూడా ఏర్పాటు చేస్తున్నారు. మత్స్య సాగుబడి ద్వారా రైతులకు సాంకేతిక సలహాలు, సూచనలిచ్చి ఆక్వా రైతులకు నాణ్యమైన ఇన్‌పుట్స్ అందేలా చూడటం, ఇంటిగ్రేటెడ్ ల్యాబ్‌ల ద్వారా వ్యాధుల పర్యవేక్షణ, నివారణ, తదితర అంశాలపై మత్స్య సంఘాలకు ఇక్కడ శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు చేశారు. ఇక ఆక్వాలో ఉత్పన్నమయ్యే సామాజిక, ఆర్థిక విషయాలు, సాంకేతిక అంశాలు, ఆక్వా సాగుకు అవలంబించాల్సిన పద్ధతులపై కూడా ఇక్కడ అవగాహన కల్పిస్తారు. ప్రస్తుత ప్రభుత్వమైనా దృష్టి సారించి ఈ 'టీఎస్ఎఫ్‌టీఐ'ని ప్రారంభించి అందుబాటులోకి తీసుకురావాలని మత్స్యకారులు కోరుతున్నారు.

కురెళ్లి సంతోష్ గౌడ్‌కు ఘన నివాళి

నవతెలంగాణ- కాప్రా



ఇటీవల హఠాన్మరణం చెందిన సీనియర్ జర్నలిస్టు కురెళ్లి సంతోష్ గౌడ్ పెద్దకర్మను ఆదివారం గాయత్రి నగర్‌లోని ఆయన నివాసంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రాజకీయ నాయకులు, జర్నలిస్టులు, కాలనీ సంక్షేమ సంఘాల నాయకులు సంతోష్ గౌడ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, పజ్జూరి పావని రెడ్డి, BRS నాయకులు సింగి రెడ్డి సోమశేఖర్ రెడ్డి, బైరి భాస్కర్ గౌడ్, రామచంద్ర గౌడ్, నవీన్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు నాగ శేషు, TUWJ-IJU రాష్ట్ర కోశాధికారి మోతే వెంకటరెడ్డి, కాప్రా ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి వేముల శంకర్, వర్కింగ్ ప్రెసి డెంట్ బి.విజయ్ కుమార్, సలహాదారుడు వి.జ్యోతిర్మయాచారి, జర్నలిస్టులు భిక్షపతి, రమేష్ యాదవ్, రాము, రమేష్ పాల్గొన్నారు.

సాగు భూమిలో కొనసాగిస్తున్న నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి

తాళ్ల మహేశ్వర్ రెడ్డి

నవతెలంగాణ- మేడ్చల్

రాష్ట్ర ప్రభుత్వ అనుమతులు లేకుండా సర్వే నంబర్ 6లోని మూడు ఎకరాల సాగు భూమిలో కొనసాగిస్తున్న నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని మేడ్చల్ మండల పరిధిలోని పూడూరు గ్రామానికి చెందిన తాళ్ళ మహేశ్వర్ రెడ్డి ప్రభుత్వ అధికారులను కోరారు. ఈ మేరకు ఆదివారం రాష్ట్ర విజిలెన్స్ కమిషనర్, జిల్లా విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ అధికారి, రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ప్రిన్సిపల్ సెక్రెటరీ,హెచ్ఎండీఏ కమిషనర్, మేడ్చల్ మున్సిపల్ కమిషనర్, జిల్లా కలెక్టర్, జిల్లా అడిషనల్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పూడూరు గ్రామంలోని సర్వేనెంబర్ 6లోని మూడు ఎకరాల సాగు భూమిని వాణిజ్య భూమిగా మారుస్తూ.. నిర్మాణాలు కొనసాగిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నట్టు తెలిపారు. ఈ భూమిపై ఎలాంటి నిర్మాణాలు చేపట్టకుండా 2023మే 26న మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా కోర్టు ఐఎఎస్ 159/2023 స్టేటస్ కో ఆర్డర్ ఇచ్చిందని గుర్తుచేశారు. అయినప్పటికీ కోర్టు తీర్పును గౌరవించకుండా అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారని ఆరోపించారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి ఆ నిర్మాణాలను ఆపివేయాలని కోరారు.

కాప్రా మండల్ జమ్మిగడ్డ ప్రాంత పరిధిలోని బి.జె.ఆర్ కాలనీలో జ్ఞానమాల టీం ఆధ్వర్యంలో 146వ వారం జ్ఞానమాల కార్యక్రమం సందర్భంగా మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బీఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్‌ల విగ్రహాలకు పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో జ్ఞానమాల టీం ఆర్గనైజర్ తాడూరి గగన్ కుమార్, సభ్యులు ఎస్.ఏ.రహీమ్, నర్సింహా చారి, వెంకటయ్య, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కాప్రా



రెడ్డి సంఘం సభ్యుల సంక్షేమమే లక్ష్యం

రెడ్డి సంఘం అధ్యక్షుడు రామిడి విజయ్ రెడ్డి



నవతెలంగాణ-కీసర

రెడ్డి సంఘం సభ్యుల సంక్షేమమే మా ప్రధాన లక్ష్యం అని రెడ్డి సంఘం అధ్యక్షుడు రామిడి విజయ్ రెడ్డి అన్నారు. రెడ్డి సంక్షేమ సంఘం, కీసరగుట్ట ఆధ్వర్యంలో రామిడి (తాటి బాయి) యాదిరెడ్డి పరమపదించినందుకు ఆయన కుటుంబానికి రూ.10,000 ఆర్థిక సహాయాన్ని ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు రామిడి విజయ్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ అండగా ఉండడం మా బాధ్యత అని అన్నారు. సంఘం తరఫున కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, భవిష్యత్తులో మరింత సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు ప్రధాన కార్యదర్శి బండారి శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి రామిడి సుధాకర్ రెడ్డి, కందాడి నరసింహా రెడ్డి, నూకలగూడెం కృష్ణా రెడ్డి, కామసాని మోహన్ రెడ్డి, బలిజోని బావి రాజిరెడ్డి, బలిజోని బావి అంజిరెడ్డి, కీర్తి శేషులు యాదిరెడ్డి కుటుంబ సభ్యులు సాయి రెడ్డి, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంపూలోకి దిగిన యువకుడి మృతి

నవతెలంగాణ-బోడుప్పల్

ఓ ఇంట్లో నీటి సంపూను శుభ్రం చేసేందుకు సంపూలోకి దిగిన యువకుడు మృతి చెందిన ఘటన మేడిపల్లి పీఎస్ పరిధిలో ఆదివారం చోటు చేసుకుంది. మేడిపల్లి పోలీసులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. పీర్జాదిగూడ కార్పొరేషన్ బుద్ధ నగర్‌లో తన తల్లితో కలిసి నివాసం ఉంటున్న పల్లే గణేష్(20) అనే యువకుడు.. ఓ ప్రయివేటు కళాశాలలో బీటెక్ చదువుతున్నాడు. ఈ క్రమంలో పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలోని మల్లికార్జున్ నగర్‌లో శ్యాం అనే వ్యక్తి తన ఇంట్లో ఉన్న వాటర్ సంపూను క్లీన్ చేసేందుకు గణేష్ కూలికి పిలిచాడు. నీటి సంపూలోకి దిగిన గణేష్ ఊపిరాడక మృతి చెందాడు. అయితే సంపూ శుభ్రం చేసేందుకు అందులో వాడిన రసాయనాల కారణంగానే ఊపిరాడక మృతి చెందాడా లేక ఇతర కారణాలేవైన ఉన్నాయా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు. అనంతరం ఆయన మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు.

అక్రమ డంపింగ్ యార్డ్‌ను తొలగించాలని ధర్నా



నవతెలంగాణ-అల్వాల్

మచ్చబోల్లారం డివిజన్ పరిధిలోని స్మశానవాటికలో అక్రమ డంపింగ్ యార్డును తొలగించి, అక్రమ నిర్మాణాలను నిలిపి వేయాలని డిమాండ్ చేస్తూ మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి.. డంపింగ్ యార్డులోని చెత్తలోనే కూర్చొని ధర్నా నిర్వహించారు. "స్టాప్ ఇల్లీగల్ డంపింగ్ ఇన్ హిందూ గ్రేవ్ యార్డ్" అనే నినాదంతో దాదాపు నలభై కాలనీల ప్రజలతో కలిసి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజారోగ్యాన్ని, హిందూ సాంప్రదాయాలను, మనోభావాలను లెక్క చేయకుండా అధికారులు ఇష్టానుసారం వ్యవహరించడం సమంజసం కాదన్నారు. డంపింగ్ యార్డులో కుప్పలుగా పేరుకుపోయిన చెత్త వల్ల ప్రజాజీవనం కాలుష్య భరితమై, చిన్న పిల్లలు, వృద్ధుల ఆరోగ్యాలు ప్రశ్నార్థకంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. భూగర్భ జలాలు కాలుష్యమవుతున్నాయని, పర్యావరణం పూర్తిగా కాలుష్య భరితంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు కార్పొరేట్ సంస్థలకు తొత్తులుగా పనిచేయడం మానుకోవాలని హెచ్చరించారు. ఈ సమస్య పరిష్కారం అయ్యేంత వరకు ప్రతి రోజూ ధర్నా నిర్వహిస్తామని, అవసరమైతే అల్వాల్ బల్దియా కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి దృష్టికి కూడా ఈ సమస్యను తీసుకెళ్లి, అవినీతి అధికారులపై చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఈ ధర్నాలో బీఆర్ఎస్ నాయకులు ఎంబీసీ మాజీ చైర్మెన్ నంది కంటి శ్రీధర్, అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, అనిల్ కిషోర్ గౌడ్, ఢిల్లీ పరమేష్, డోలి రమేష్, చరణ్ గిరి, శోభన్ బాబు, జేఏసీ ప్రెసిడెంట్ ఉదయ్ ప్రకాష్, దిలీప్, సుధాకర్ పడాల, బాణాపురం ఆనందరావు, ప్రవీణ్, సురేష్, అమరేందర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, సహదేవ్, శ్రీనివాస్ రావు, కవిత, పుష్ప, పేద ఎత్తున కాలనీ వాసులు పాల్గొన్నారు.

కాలనీ అభివృద్ధికి కృషి చేస్తా : ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-కాప్రా

కాలనీ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మీర్‌పేట్ హెచ్‌బి కాలనీ డివిజన్ పరిధిలోని లక్ష్మీనగర్ కాలనీ కమ్యూనిటీ హాల్ ఆవరణలో ఇటీవల నూతనంగా మంజూరైన షెడ్ ఎక్సటెన్షన్‌ను ఆదివారం కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీవాసులకు ఎలాంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకొస్తే..వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు రామ్మోహన్ రావు, ఉపాధ్యక్షులు కృష్ణమోహన్, ప్రధాన కార్యదర్శి కోటిరెడ్డి, కోశాధికారి జి. రాంరెడ్డి, సంయుక్త కార్యదర్శులు BSR మూర్తి, ప్రచార కార్యదర్శి బి. శ్రీనివాస్ రెడ్డి, యాదవ రెడ్డి, కార్యవర్గ సభ్యులు, స్థానిక నాయకులు కామేశ్వర రావు, రాజేశ్వర రావు, బట్టు సుబ్బారెడ్డి, వెంకట్ రెడ్డి, గుమ్మడి జంపాల్ రెడ్డి, హరినాథ్ రెడ్డి, పూస రమేష్, నవీన్ గౌడ్, నిసార్ అహ్మద్ గోరి, దండెం నరేందర్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని బాలుడు మృతి

నవతెలంగాణ-బోడుప్పల్

ఆర్టీసీ బస్సు ఢీకొని బాలుడు మృతి చెందిన ఘటన మేడిపల్లి పీఎస్ పరిధిలో ఆదివారం చోటు చేసుకుంది. మేడిపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మేడ్చల్ జిల్లా కాచవాణి సింగారం కాంతిదీప కాలనీకి చెందిన పీ.గోపి కుమారుడు అక్షిత్(13).. స్థానిక పాఠశాలలో 7వ తరగతి చదువుతున్నాడు. ఆదివారం మధ్యాహ్న సమయంలో గోపి అన్న కొడుకుతో పాటు మృతుడు అక్షిత్ స్కూటీపై పీర్జాదిగూడ వైపు వస్తుండగా.. ఉప్పల్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఎదురుగా వచ్చి ఢీకొనడంతో స్కూటి వెనకాల కూర్చొని ఉన్న అక్షిత్ కింద పడడంతో ఆర్టీసి బస్సు అతని తలపై నుండి పోయింది. దీంతో అక్షిత్ అక్కడికక్కడే మృతి చెందాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు బాలుడి మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు.

మేడ్చల్‌లో నీటి సమస్యను పరిష్కరించాలి

ఫోన్‌లో మిషన్ భగీరథ డీఈకి సూచించిన ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మున్సిపాలిటీలో తలెత్తిన నీటి సమస్యను వెంటనే మిషన్ భగీరథ అధికారులు పరిష్కరించాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి సూచించారు. కాగా మున్సిపాలిటీలో గత పది రోజులుగా నీటి సమస్య తీవ్రంగా ఉందని పలువురు మున్సిపల్ ప్రజలు ఆదివారం ఎమ్మెల్యే మల్లారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఆయన మిషన్ భగీరథ డీఈకి ఫోన్ చేసి నీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. వేసవి ప్రారంభ దశలోనే నీటి సమస్య ఇంత తీవ్రంగా ఉంటే వచ్చే రోజుల్లో ఎలా సరఫరా చేస్తారని ప్రశ్నించారు. వెంటనే ప్రతిరోజు గంట పాటు మున్సిపల్ ప్రజలకు నీటిని సరఫరా చేయాలని, లేని పక్షంలో ధర్నా చేయాల్సి వస్తుందని డీఈపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

జోరుగా తాగునీటి ట్యాంకర్ల దందా ..

వేసవికాలం ప్రారంభ దశలోనే తాగునీటి సమస్య మున్సిపల్ పరిధిలో తీవ్రతరం కావడంతో తాగు నీటి ట్యాంకర్ల దందా జోరుగా కొనసాగుతోంది. మున్సిపల్ పరిధిలోని అత్వెల్లి, కింది బస్తీ, ఎయిర్ ఫోర్స్ కాలనీ తదితర కాలనీలలో ట్యాంకర్ల ద్వారా వచ్చే నీటిని రూ.500 నుండి 800వరకు వేచించి ప్రజలు కొనుగోలు చేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్, మిషన్ భగీరథ అధికారులు స్పందించి.. సమస్యను పరిష్కరించాలని పలువురు మున్సిపల్ ప్రజలు కోరుతున్నారు.

ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం



నవతెలంగాణ- కాప్రా

శాసనసభ స్పీకర్ ప్రసాద్ కుమార్ పట్ల బీఆర్ఎస్ ఎమ్మెల్యే దురుసు ప్రవర్తనను ఖండిస్తూ నిరసనగా.. నియోజకవర్గంలోని ప్రతి డివిజన్, కాలనీ, బస్తీల్లో ఆదివారం ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో కాప్రా డివిజన్ అధ్యక్షులు కొబ్బనూరి నాగశేషు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ విఠల్ నాయక్ , కాప్రా కాంగ్రెస్ నాయకులు పడమటి మల్లారెడ్డి, కొబ్బనూరి నాగరాజు, జి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కాప్రా



అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్ కుమార్ పట్ల అసభ్యకరంగా, దురుసుగా ప్రవర్తించిన ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలని పలువురు కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. స్పీకర్‌ని అగౌరపరిచేలా మాట్లాడిన ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి అసెంబ్లీ సభ్యత్వాన్ని పూర్తిగా రద్దు చేయాలన్నారు. అహంకార పూర్తిగా వ్యవహరించిన జగదీశ్వర్ రెడ్డి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్పీకర్ పట్లా ఎమ్మెల్యే వ్యవహరించిన తీరును నిరసిస్తూ టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, జిల్లా అధ్యక్షులు సింగి రెడ్డి హరివర్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు ECIL క్రాస్ రోడ్డులో ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ కార్యక్రమంలో చెర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, మాజీ కార్పొరేటర్ పావని రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అంజి రెడ్డి, సీత రాం రెడ్డి, రాఘవ రెడ్డి, అల్లూరయ్య సింగి రెడ్డి వెంకట్ రెడ్డి, పెద్ది నాగరాజ్ ,పెద్ది శ్రీనివాస్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-మేడ్చల్

శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పట్ల దురుసుగా ప్రవర్తించిన ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలని



మేడ్చల్ కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మేడ్చల్ పట్టణంలోని వివేకానంద విగ్రహం వద్ద ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. తర్వాత ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మేడ్చల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లవంగు రాకేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు దుర్గం శివశంకర్, రేగు రాజు, నాయకులు మర్రి నర్సింహ రెడ్డి, సత్యనారామణ మాజీ కౌన్సిలర్లు చాపరాజు, మర్రి శ్రీనివాస్ రెడ్డి, కౌడే మహేష్, మల్లేష్ గౌడ్, జాకట దేవ, సంతోష్ గౌడ్, రాజశేఖర్ రెడ్డి, బాలమల్లేష్, పత్తి శంకర్, టైలర్ రాజు గౌడ్, వరదా రెడ్డి, బట్టు మధు, సద్ది సుదర్శన్ రెడ్డి, కాలేరు శ్రీకాంత్ వంజరి, శ్రీరామ్ రెడ్డి పాల్గొన్నారు.

నవతెలంగాణ-చర్లపల్లి

తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ రావును ఏకవచనంతో దూషించిన ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి వైఖరిని నిరసిస్తూ ఆదివారం ఈసీఐఎల్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్,



కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు సింగిరెడ్డి వెంకటరెడ్డి, మేడ్చల్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు మొసలి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ పేదల ప్రభుత్వం

మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కాంగ్రెస్ పేద, బడుగు బలహీన వర్గాల ప్రభుత్వమని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారంలోలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఇటీవలే అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందిన కొట్టె రామాంజనేయులుకు రూ.40వేలు, నునవత్ శంకర్‌కు రూ.40 వేల ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను ఆదివారం వారికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజక వర్గంలో పేదలకు సీఎం సహాయనిధి ఎంతో మేలు చేస్తుందన్నారు. బడుగు,బలహీన ఆశాజ్యోతి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని కొనియడారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రత్యేక చొరువతో నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు అవుతున్నాయి అన్నారు. ఈ



కార్యక్రమంలో బుచ్చిరెడ్డి, అరుణ్, ఆంజనేయులు, శంకర్, గుజ్జుల శ్రీనివాస్ రెడ్డి, పాల్గొన్నారు.

'సీఎం సహాయ నిధి పేదలకు వరం'



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

సీఎం సహాయ నిధి...పేదలకు వరం అని బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ అన్నారు. చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో సుభాష్ నగర్ ప్రాంతానికి చెందిన మైలరాం భార్గవి, గాజుల రామారం ప్రాంతానికి చెందిన షాజత్ బేగంలు తమ ఆరోగ్య పరిస్థితి బాగులేదని ఎమ్మెల్యేని ఆశ్రయించారు. వారి ఆర్థిక పరిస్థితి, ఆరోగ్య పరిస్థితిపై చలించిన ఎమ్మెల్యే ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మైలరాం భార్గవి భర్త మైలారం రమేష్‌కు రూ.1,25,000, షాజత్ బేగం భర్త లేట్ షేక్ చంద్ పాషా రూ.2,00,000లకు ఎల్ఓసీ మంజూరు చేయించారు. లబ్ధిదారులకు చెక్కులను ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సుభాష్ నగర్ డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీ నారాయణ, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

19వ వార్షిక బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యేకు ఆహ్వానం..

128 - చింతల్ డివిజన్ రంగానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు ఆదివారం చింతల్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్‌ని 19వ తేదీ నుంచి నిర్వహించనున్న శ్రీ సీతా రామాంజనేయ స్వామి దేవస్థానం 19వ వార్షిక బ్రహ్మోత్సవాలకు ముఖ్యఅతిథిగా ఆహ్వానిస్తూ.. ఆహ్వాన పత్రిక అందజేశా రు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. శ్రీ సీతా రామాంజనేయ స్వామి వారి దయతో ప్రజలంతా సంతోషంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బండారు వరప్రసాద్, ప్రధాన కార్యదర్శి జన్ను లక్ష్మణ్ రావు, వైస్ ప్రెసిడెంట్ మండవ రాంప్రసాద్, కమిటీ మెంబర్లు ఆనంద్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.



చలివేంద్రాల ఏర్పాటు అభినందనీయం..

జగద్గిరిగుట్ట: ప్రజల దాహార్తిని తీర్చడం ఎంతో పుణ్యఫలమని, చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని బీఆర్ఎస్ పార్టీ విప్, స్థానిక ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. చింతల్ డివిజన్ బాలాజీ రెసిడెన్స్ అధ్యక్షులు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏ.ఆదినారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఆవుల జయమ్మ జ్ఞాపకార్థం ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఆదివారం రంగారెడ్డినగర్ డివిజన్ కార్పొ రేటర్ బి.విజయ శేఖర్ గౌడ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చలివేంద్రాల ఏర్పాటుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు మహమ్మద్ రషీదా రఫి, ఓల్డ్ చింతల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రవి, సభ్యులు డేగల రాము, మురళీ, రాధాకృష్ణ రెడ్డి, చంద్రానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, నర్సింగ్ రావు నాయకులు సతీష్ గట్టోని, ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.



సమస్యలు పరిష్కరించాలి: ఎమ్మెల్యేకు వీఆర్ఏల జేఏసీ సభ్యులు వినతిపత్రంఅందజేత..

కుత్బుల్లాపూర్: చింతల్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో "వీఆర్ఏ - జేఏసీ" సభ్యులు బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్‌ని ఆదివారం కలిశారు. పెండింగ్‌లో ఉన్న వీఆర్ఏల సర్వీస్ ఉత్తర్వుల సమస్యను పరిష్కరింప చేయాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అపరిష్కృతంగా ఉన్న విఆర్ఏల పోస్టింగ్‌లతో పాటు గత రెండు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే విడుదల చేసేలా ప్రభుత్వము దృష్టికి తీసుకెళ్లి 3797 మంది వీఆర్ఏల సమస్యలను పరిష్కరించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ....2023 ఎన్నికల కోడ్‌తో నిలిచిపోయిన వీఆర్ఏ సర్వీస్ ఉత్తర్వులను పునఃపరిశీలించి వారికి ఉద్యోగ భద్రత కల్పిస్తూ సర్వీస్ ఉత్తర్వులను ప్రభుత్వం వెంటనే విడుదల చేసేలా ప్రభు త్వం దృష్టికి తీసుకొస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్ ఎ జేఏసీ సభ్యులు రాజశేఖర్, రవి సాగర్, సంగమేశ్వర్, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.



అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

- రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెన్షన్ సౌకర్యం కల్పించాలి
- బకాయిలు, 6నెలల స్కూల్ కిరాయి, కూరగాయల బిల్లులు వెంటనే ఇవ్వాలి
- అధికారులు వేధింపులను అరికట్టి, పని భారం తగ్గించాలి
- నేడు, రేపు కలెక్టరేట్ల ఎదుట 48 గంటల మహా ధర్నా
- తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అధ్యక్షురాలు జి.సునిత, కార్యదర్శి బి.శోభారాణి





నవతెలంగాణ-సిటీబ్యూరో

అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని నేడు, రేపు కలెక్టరేట్ ఎదుట జరిగే 48 గంటల మహాధర్నా, వంటవార్పు కార్యక్రమాలు చేపడుతున్నట్టు తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అధ్యక్షురాలు జి.సునిత, కార్యదర్శి బి.శోభారాణి తెలిపారు. ఈ విషయమై ఇప్పటికే జిల్లా ఐసీడీఎస్ పీడీ, జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసినట్టు తెలిపారు. తమ సమస్యలను పరిష్కరించాలని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం, మంత్రులు, ఎమ్మెల్యేలకు అనేక వినతిపత్రాలు ఇచ్చినా స్పందన కరువైందన్నారు. అందుకే తమ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈ కార్యక్రమాలు చేపడుతున్నట్టు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించి, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలనీ, మొబైల్ అంగన్‌వాడీ సెంటర్లను రద్దు చేయాలనీ, నూతన విద్యా విధానాన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో అమలు చేసే విధానాన్ని విరమించుకోవాలన్నారు. రిటైర్‌మెంట్ అయిన అంగన్‌వాడీకు వెంటనే బెనిఫిట్స్ ఇవ్వాలనీ, పెరిగిన ధరలకు అనుగుణంగా ఆరోగ్యలక్ష్మి మెనూ చార్జీలు పెంచాలనే తదితర సమస్యలు పరిష్కరించాలని చేపట్టే ఈ మహా ధర్నాలో జిల్లాలోని అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

నాణ్యమైన రుచులతోనే మనుగడ

- ప్రముఖ సినీనటి అనన్య నాగల్ల
- చింతల్ మెయిన్ రోడ్‌లో 'స్వీట్ వన్ సాంప్రదాయ రుచులు' స్వీట్ హౌస్ ప్రారంభం



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

భోజన ప్రియులకు రుచికరమైన స్వీట్లు అందజేసినప్పు డే షాపు మనుగడ సాగిస్తాయని ప్రముఖ సినీనటి అనన్య నాగల్ల అన్నారు. ఆదివారం సాయంత్రం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ మెయిన్ రోడ్ మాంగళ్య షాపింగ్ మాల్ సమీపంలో నూతనంగా ఏర్పాటుచేసిన "స్వీట్ వన్ సాంప్రదాయ రుచులు" స్వీట్ హౌస్‌ను ఆమె ముఖ్య అతిథి గా హాజరై స్వీట్ హౌస్ ఎండి. ఎస్.శంకర్ నారాయణతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాణ్యమైన తీపి తినుబండారాలను అందించాలని షాపు నిర్వాహకులకు సూచించారు. ఈ ప్రాంతంలో స్వీట్ వన్ షాపు ఏర్పాటు చేసినందుకు నిర్వా హకులను అభినందించారు. స్వీట్ వన్ ఎండి.ఎస్.శంకర్ నారాయణ మాట్లాడుతూ నగరంలోని వనస్థలి పురంలో మొదటి బ్రాంచ్, చింతల్ ప్రధాన రహదారి వద్ద రెండో బ్రాంచి ప్రారంభించామని అన్నారు. కస్టమర్ దేవుళ్లకు రుచి, శుచి శుభ్రతతో కూడిన తినుబండారాలను రుచి చూపిస్తూ మెరుగైన సేవలను అందజేస్తామని తెలిపారు. సుమారు 50 పైగా స్వీట్లను స్వయంగా తయారుచేసి అమ్మడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కేఎం. గౌరీశ్, మిత్రులు ఆర్.వాసు, భాను ప్రసాద్, జె.ఉపేందర్, స్థానిక నాయకులు నల్ల ప్రసాద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఒడిశా రాష్ట్ర ప్రజలకు మెడికల్ క్యాంప్ ఉపయోగపడుతుంది



- పీఏసీ చైర్మెన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

ఒడిశా రాష్ట్ర ప్రజలకు ఈ మెగా మెడికల్ క్యాంప్ ఎంతగానో ఉపయోగపడుతుందని పీఏసీ చైర్మెన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని నిజాంపేట్ రోడ్డులో గల శ్రీశ్రీశ్రీ హోలిస్టిక్ హాస్పిటల్‌లో తెలంగాణ ఒడిశా డాక్టర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా మెడికల్ క్యాంప్‌ను శ్రీశ్రీశ్రీ హోలిస్టిక్ హాస్పిటల్ చైర్మెన్ రాంచందర్, డాక్టర్ రవిశంకర్‌లతో కలసి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ఒడిశా డాక్టర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో హోలిస్టిక్ హాస్పిటల్ వారి సౌజన్యంతో మెగా మెడికల్ క్యాంప్‌ను నిర్వహించుకోవడం చాలా అభినందించదగ్గ విషయం అన్నారు. నిష్ణాతులైన ఒడిశా డాక్టర్ల బృందం అన్ని రకాల ఉచిత పరీక్షలు నిర్వహించునని అన్నారు. ఒడిశా కార్మికులకు, ప్రజలకు ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. ఈ చక్కటి సదవకాశంను సద్విని యోగం చేసుకోవాలన్నారు. ఉచిత పరీక్షలతో పాటు మెరుగైన వైద్యం సరసమైన ధరలకు అందుబాటులో ఉంటుందన్నారు. కాలనీ వాసులకు, చుట్టుపక్కల పేద, మధ్య తరగతి ప్రజలకు ఉచిత పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించడం చాలా శుభపరిణామమన్నారు. పరిసర ప్రాంతాల్లో మధ్యతరగతి,పేద ప్రజలు నివసిస్తున్నారని ఈ ఉచిత మెగా మెడికల్ క్యాంప్ ఇక్కడి ప్రాంత ప్రజలకు దోహదపడుతుందన్నారు. అదేవిధంగా ఇక్కడ ఉచితంగా గుండె సంబంధిత పరీక్షలు, రక్త పరీక్షలు, జనరల్, దంత వైద్యం, బీపీ, షుగర్, గైనకలజీ, ఆర్థో,ఈసీజీ, ఈఎన్టీ వంటి తదితర సేవలు ఒకే చోట ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పేద ప్రజలకు ఉచితంగా మందులు పంపిణీ చేయడం మంచి కార్యక్రమం అని తెలియచేసారు. మానవతా దృక్పతంతో ఉచితంగా మందులు పంపిణి చేసి పేదల వద్దకు నాణ్యమైన వైద్యాన్ని అందించడం గొప్ప విషయం అని పేర్కొన్నారు. ఈ ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాన్ని నిర్వహించిన నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు ఈ చక్కటి అవకాశాన్ని సద్వినియోగపర్చుకోవాలని, సీజనల్ వ్యాధులు రాకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఒడిశా డాక్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ నిహార్ ప్రధాన, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ అనురాధ పాండా, సెక్రటరీ డాక్టర్ కలీల్, డాక్టర్ సునీల్ స్వైన్, నాయకులు దామోదర్ రెడ్డి, ఎండీ. ఇబ్రహీం, అష్రాఫ్, వైద్య సిబ్బంది సునీత , కాలనీవాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలు పేదలకు వరం



- టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,ఎస్‌పీఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

ఉచిత వైద్య శిబిరాలు పేద ప్రజలకు వరమని తప్పక సద్వినియోగం చేసుకోవాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎస్‌పీఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ సొంటిరెడ్డి పున్నారెడ్డి అన్నారు. ఆదివారం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి శ్రీనివాస నగర్ చౌరస్తాలో ఎస్‌పీఆర్ చారిటబుల్ ట్రస్ట్, లలిత హాస్పిటల్ మహాదేవ్ పురం, సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన హాజరై ప్రారంభించారు. వివిధ విభాగాలకు చెందిన వైద్య నిపుణుల చే సుమారు 300 మందికి పైగా పరీక్షలు చేయించుకున్నారు. పరీక్షలు చేసుకున్న రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల నివసిత ప్రాంతంలో ఇటువంటి వైద్య శిబిరాలు నిర్వహించేందుకు ముందుకు వచ్చిన లలిత హాస్పిటల్ వైద్య బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు సాయి స్వరూప్,రోహిత్, వెంకట సాయి,దినేష్ సింగ్, మనోజ్, రామకృష్ణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రషీద్ బేగ్, డి.రాజు, అబేద్, పవన్ మరలింగ, శ్రీనివాస్ గౌడ్, ముఖేష్ హర్యజన్, పాల్గొన్నారు.

ఆరోగ్య రక్షణకు వ్యాయామం తప్పనిసరి



- అవని స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు చేసిన 5 కే రన్‌లో మంత్రి జూపల్లి కృష్ణారావు

నవతెలంగాణ-కూకట్‌పల్లి

ప్రతి నిత్యం వ్యాయామం చేస్తేనే ఆరోగ్యంగా ఉండగలమని ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని.. కూకట్‌పల్లి ఆల్విన్ కాలనీ తులసి వనం వద్ద, అవని స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకురాలు శిరీష సత్తూర్ ఆధ్వర్యంలో, ఏర్పాటుచేసిన ఐదు కిలోమీటర్ల పరుగు కార్యక్రమాన్ని టూరిజం కార్పొరేషన్ చైర్మెన్ పటేల్ రమేష్ రెడ్డి, కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్‌తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా అభివృద్ధికి పెద్దపీట వేస్తుందన్నారు. వారి ఆర్థిక అభివృద్ధిలో మన ప్రియతమ నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందుంటుందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు హామీల్లో నాలుగు హామీలు మహిళలను ఉద్దేశించినవే అని తెలియజేశారు. ప్రతి రోజు వ్యాయామం చేయడం ద్వారా మంచి ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి జగదీశ్వర్ గౌడ్, కార్పొరేటర్ పూజిత గౌడ్, నాయకులకు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, శివా చౌదరి, రమణ, సలీం, ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

మెగా హెల్త్ క్యాంప్‌ను ప్రారంభించిన కార్పొరేటర్



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

సూరారం 129 డివిజన్‌లోని సంజయ్ గాంధీ నగర్‌లో "ప్రాణదార సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సారథ్యంలో.. మెగా హెల్త్ క్యాంప్‌ను ఆదివారం స్థానిక కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ ప్రారంభించారు. స్వయంగా ఆయన వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ వైద్య శిబిరంలో బీపీ, షుగర్, ఈసీజీ, టూడీఈకో వంటి పరీక్షలను వైద్య నిపుణులు చేశారు. రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. నిరుపేదలకు ప్రత్యేక వైద్య సేవలు అందుబాటులోనికి తేవడానికి ప్రాణదార సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమని కార్పొరేటర్ అన్నారు. ఉచిత వైద్య సేవలను డివిజన్ ప్రజలు సద్వినియోగపరచుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాణదార సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్లు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల దాహార్తిని తీర్చే చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం



నవతెలంగాణ-కూకట్‌పల్లి

ప్రజల దాహార్తిని తీర్చే చలివేంద్రం అభినందనీయం అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు అన్నారు.

మోతి నగర్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ మాజీ అధ్యక్షుడు, ఎస్ అంజిరెడ్డి, మోతి నగర్ సీనియర్స్ సిటిజన్స్ కౌన్సిల్ సభ్యులు, సంయుక్తంగా, ఏర్పాటు చేసిన చలివేంద్రంను సొసైటీ సభ్యుల ఆహ్వానం మేరకు.. ఆయన పాల్గొని, చలివేంద్రాన్ని వారి చేతుల మీదుగా ప్రారంభించారు. ఎండాకాలం మొదలై ఎండలు తీవ్రంగా ఉండడంతో, ప్రజల యొక్క దహార్థిని తీర్చడం కోసం, మోతి నగర్ చౌరస్తాలో చలివేంద్రన్ని అంజి రెడ్డి కాలనీవాసులతో కలిసి, ఏర్పాటు చేయడం చాలా మంచి నిర్ణయం అని అన్నారు ,చలివేంద్రాన్ని ప్రారంభించ డానికి విచ్చేసిన రాజేశ్వరరావు ని మోతి నగర్ కోపరేటివ్ హౌసింగ్ సొసైటీ సభ్యులు ఘనంగా స్వాగతించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కార్యకర్తలు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రయ్య సేవలు అభినందనీయం



నవతెలంగాణ-బాలానగర్

బాలానగర్, ఫతేనగర్ కార్పొరేటర్లు రవీందర్‌రెడ్డి, సతీశ్ గౌడ్, సీనియర్ సిటిజన్ రామచంద్రయ్యను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బాలానగర్ ప్రాంతానికి చెందిన హెచ్ఏఎల్ విశ్రాంత ఉద్యోగి పలుగుల రామచంద్రయ్య సీనియర్ సిటిజన్ల సంక్షేమానికి కృషి చేస్తున్న సేవలు అభినందనీయమని కార్పొరేటర్లు కొనియాడారు. గత కొన్నేండ్లుగా బాలానగర్‌లోని హెచ్ఏఎల్ ప్రాంగణంలో తెలంగాణ సీనియర్ సిటిజన్ల ఫోరం అధక్షుడు రామచంద్రయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన పలు కార్యక్రమాలకు వారు హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు మాట్లాడుతూ సీనియర్ సిటిజన్లు తమ శేష జీవితంలో సుఖ సంతోషాలతో ఆనందంగా జీవించాలని ఆకాంక్షిస్నట్టు తెలిపారు. సీనియర్ సిటిజన్ల సలహాలు, సూచనల మేరకు మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు నిరుపేదకు చేయూతను అందించి ఆదరించాలన్నారు. అనంతం రాజస్థాన్ ప్రభుత్వం నిర్వహించిన వయోవృద్ధుల వార్షిక మహాసభలో పాల్గొన్న పలువుల రామచంద్రయ్యను అక్కడి గవర్నర్ వారు చేసిన సేవాకార్యక్రమాలు గుర్తించి.. గవర్నర్ హరిభౌ బగాడే చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. కేవలం బాలానగర్‌లోనే కాకుండా రాష్ట్రంలో ఎక్కడున్నా పేదలను, అనాథలను గుర్తించి వారికి అన్ని విధాల చేయూతనిచ్చి ఆదుకుంటామని తెలిపారు. అందరి ప్రోత్సాహంతో నిరుపేదలకు సేవాకార్యక్రమాలు నిర్వహించేందుకు సీనియర్ సిటిజన్స్ సంక్షేమ సంఘం మరింత ముందుకు వెళ్తుందన్నారు.

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరికలు



నవతెలంగాణ-బాలానగర్

బీఆర్ఎస్‌లో నుంచి పలువురు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్‌లోని నాయకులు వి.రాజశేఖర్ బీఆర్ఎస్ నాయకుడు, పి.రాజశేఖర్, కె.విశ్వనాథ్, ఏ.శ్రీకాంత్, జి.శంకర్, జి.నారాయణ, వి. శ్రీకాంత్, వి.నిషికాంత్, వి.అరవింద్, బి.నరేంద్ర, శైలేంద్ర సింగ్ తదితరులు కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్ సమక్షంలో బాలానగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ కూకట్‌పల్లి కాంగ్రెస్ తరుపున స్వాగతం పలుకుతూ.. కాంగ్రెస్ కండు వాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ నేపథ్యంలో డివిజన్ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయా లని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడే వారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. కాంగ్రెస్ చేపడుతున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై పార్టీలో చేరినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి, పుష్పా రెడ్డి, డివిజన్ నాయకులు, యూత్ నాయకులు, మహిళ నాయకురాలు పెద్ద ఎత్తున్న కార్యకర్తలు, ముఖ్యనాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
సోమవారం | మార్చి 17, 2025 | www.navatelangana.com

ప్రజా సమస్యల పరిష్కారానికే బస్తీబాట



నవతెలంగాణ-ఓయూ

సికింద్రాబాద్ నియోజకవర్గములో కాంటెస్టింగ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదం సంతోష్ కుమార్ ఆదివారం అడ్డగుట్ట డివిజన్‌లో బస్తీబాట కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రజలు దీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. డ్రయినేజీ సమస్యను పరిష్కరించాలని కోరారు. తాగు నీరు సమస్య లేకుండా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. సి సెక్షన్‌లోని మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్‌ను స్థానిక నాయకలుతో కలసి పరిశీలించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కోటి నలభై లక్షలు కేటాయించింది కాబట్టి త్వరగతిన పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకరవాలని మున్సిపల్ అధికారులకు ఆదం సంతోష్ సూచించారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి



నవతెలంగాణ-జూబ్లీహిల్స్/అమీర్‌పేట్

ఎస్సార్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తు తెలియని వ్యక్తి చనిపోయి పడి ఉండగా స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఎస్సార్ నగర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శనివారం మధ్యాహ్నం మూడు గంటల ప్రాంతంలో ఎస్సార్ నగర్ పెట్రోలింగ్ పోలీసులు డ్యూటీలో ఉండగా, మెట్రో పిల్లర్ నెంబర్ ఎ975 సుందర్ నగర్ ఫుట్‌పాత్ వద్ద గుర్తుతెలియని వ్యక్తి చనిపోయి ఉన్నాడని తెలిసి వెళ్లి పరిశీలించారు. చనిపోయిన వ్యక్తి 60 ఏండ్లు ఉంటాయని, సమీపంలో ఉంటున్న అనేకమందిని విచారించినప్పటికీ ఎలాంటి సమాచారం దొరకలేదని, ఈ ఫోటోలోని వ్యక్తిని ఎవరైనా గుర్తించిన ఎడల, ఎస్సార్ నగర్ పోలీస్ స్టేషన్ నెంబర్ 8712661077కు కాల్ చేసి తెలపాలని పోలీసులు కోరుతున్నారు. మృతదేహాన్ని గాంధీ హాస్పిటల్ మార్చురికి తరలించినట్టు తెలిపారు.

ఎమ్మెల్యే సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-కంటోన్మెంట్

కంటోన్మెంట్ నియోజకవర్గంలోని చీమలబ్ధిదారులకు ఆదివారం ఎమ్మెల్యే శ్రీగణేష్ పికెట్ లోని తన క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. 11 మంది లబ్ధిదారులకు అయిదున్నర లక్షల రూపాయల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి పేదవానికి కార్పోరేట్ వైద్యం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అందులో భాగంగానే సీఎంఆర్ఎఫ్ చెక్కుల ఎల్ఓసీలు గతంలో కన్నా వేగంగా అందిస్తున్నామని అన్నారు. అలాగే నగరం చుట్టూ టిమ్స్ హాస్పిటల్స్ నిర్మాణం, ఉస్మానియా నూతన భవన నిర్మాణం వేగంగా జరుగుతున్నాయని ఎమ్మెల్యే అన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఎమ్మెల్యే శ్రీగణేష్‌కు ధన్యవాదాలు తెలియచేశారు.

స్వాన్ మోడల్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు



- అలరించిన చిన్నారుల సాంస్కృతిక నృత్యాలు

నవతెలంగాణ-బంజారాహిల్స్

విద్యార్థుల ఆటపాటలతో ఫిలింనగర్ స్వాన్ మోడల్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఆదివారం ఫిలింనగర్‌లో జరిగిన ఈ వేడుకల్లో విద్యార్థులు వేదికపై సాంస్కృతిక నృత్యాలు, ఆట, పాటలతో ఉర్రూతలూగించారు. ప్రత్యేకంగా డ్రగ్స్ వినియోగం మానుకోవాలని డ్రగ్స్, మత్తు పదార్థాలు వినియోగించడం వల్ల వచ్చే దుష్పరిణామాలపై విద్యార్థులు చేసిన నాటిక ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు స్కూల్ ప్రిన్సిపాల్ హరిప్రసాద్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ వాసు, చైర్మెన్ రాందాసు తదితరులు పాల్గొన్నారు.

రిలీజ్ సర్క్యులర్‌ను వీసీ వెంటనే ఉపసంహరించుకోవాలి



- ఆల్ ఇండియా డెమోక్రటిక్ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్

నవతెలంగాణ-అంబర్‌పేట్

ఆల్ ఇండియా డెమొక్రటిక్ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఓయూ రిలీజ్ చేసిన విద్యార్థి వ్యతిరేక సర్క్యులర్‌ను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్, సైఫాబాద్, ఓయూ ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. యూనివర్సిటీ రిలీజ్ చేసిన సర్క్యులర్ ప్రతులను దహనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు మల్లేష్ రాజ్ సత్యనారాయణ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ.. ఉస్మానియా యూనివర్సిటీ ఉద్యమాలకు పెట్టని కోట అని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ప్రముఖమైన పాత్ర పోషించిందని పేర్కొన్నారు. విద్యార్థులు తమ హక్కుల కోసం తమ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించే హక్కు ఉందని చెప్పారు. యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్ క్యాంపస్ నందు ఉద్యమాలు, కార్యక్రమాలు, మీటింగులు నిర్వహించకూడదని సర్క్యులర్ నందు పేర్కొనడం వ్యతిరేకించదగినదని ఈ సందర్భంగా చెప్పారు. గతంలో యూనివర్సిటీ నందు విద్యార్థి సంఘ ఎన్నికలు జరిగేవని తత్ఫలితంగా విద్యారంగ సమస్యలు యూనివర్సిటీలో విద్యార్థులు ఎదుర్కొనే సమస్యలు ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి, ప్రభుత్వం దృష్టికి వెళ్లేవని గుర్తు చేశారు. ఏఐడీఎస్ఓ రాష్ట్ర కార్యదర్శి సత్యనారాయణ మాట్లాడుతూ.. యూనివర్సిటీ క్యాంపస్ నందు ప్రజాస్వామిక వాతావరణం అతి ముఖ్యమని చెప్పారు. నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న పాలసీల వలన యూనివర్సిటీ స్వయం ప్రతిపత్తి దెబ్బతింటుందని గుర్తు చేశారు. ఇటీవల యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ విడుదల చేసిన సిఫారసులు కూడా యూనివర్సిటీ విద్య, స్వయం ప్రతిపత్తిని కాలరాచే విధంగా ఉన్నాయని తెలియజేశారు. యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్ రిలీజ్ చేసిన సర్క్యులర్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐడీఎస్ఓ హైదరాబాదు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నితీష్, నాగరాజులతో పాటు ఏఐడీఎస్ఓ నాయకులు వినోద్, స్రవంతి, శశాంక్, ప్రణీత్, కార్తీక్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత

- డీజీపీ జితేందర్
- వివక్ష లేని సమాజం మహిళల హక్కు
- సమానత్వమే మనం వారికిచ్చే గౌరవం
- సీపీ సుధీర్ బాబు



నవతెలంగాణ-సిటీబ్యూరో

రాచకొండ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో ఆదివారం రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ భాగస్వామ్యంతో మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పించి వారు జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదిగేందుకు దోహదపడేలా భారీ జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర డీజీపీ జితేందర్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో సగభాగం ఉన్న మహిళలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. మహిళలు గృహిణిగా, తల్లిగా, ఉపాధ్యాయురాలిగా, స్నేహితురాలిగా, కూతురిలా ఇలా విభిన్న పాత్రలు పోషిస్తూ పురుషుడి విజయంలోనూ, అతని సుఖసంతోషాలలోనూ ప్రముఖ పాత్ర పోషిస్తుందని, అటువంటి స్త్రీలను గౌరవించాల్సిన అవసరం ఎంతైన ఉందని పేర్కొన్నారు. స్త్రీలు కేవలం ఇంటికి పరిమితం కాకుండా ఉన్నత చదువులు చదివి, వారిలో ఉన్న విభిన్న నైపుణ్యాలను, మేధస్సును ఉపయోగించుకొని వారి అర్హతలకు తగిన విధంగా ఉన్నత ఉద్యోగ అవకాశాలు దక్కించుకొని ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. స్త్రీలు ఆత్మగౌరవంతో బతకడం ద్వారా వారి విలువ మరింతగా పెరుగుతుందని, స్వశక్తితో బతకడం అనేది అందుకు మరింతగా దోహదం చేస్తుందని పేర్కొన్నారు. స్త్రీలు తమకున్న నైపుణ్యాలను కోల్పోకూడ ్దని, వారికున్న మేధస్సును సమాజానికి ఉపయోగపడేలా చేయాలని అందుకోసం ఉత్సాహంగా అందుబాటులో ఉన్న ఉద్యోగ అవకాశాలను దక్కించుకొని సమాజ నిర్మాణంలో తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు. మనదేశంలో అధిక సంఖ్యలో ఉన్న యువ జనాభా మనకు గొప్ప సంపద అని, ఆ యువశక్తిని సరైన రీతిలో ఉపయోగించుకుంటే దేశం మరింతగా అభివృద్ధి పథంలో పయనిస్తుందని పేర్కొన్నారు. రోజురోజుకూ ప్రపంచం మరింతగా కొత్త పుంతలు తొక్కుతోందని, అన్ని రంగాల్లోనూ పోటీతత్వం పెరుగుతోందని, కాబట్టి ప్రతి ఒక్కరూ ఎప్పటికప్పుడు తమ నైపుణ్యాలను, శక్తియుక్తులను మెరుగుపరుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరైన రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఐపీఎస్ మాట్లాడుతూ.. స్త్రీని గౌరవించే చోట దేవతలు కొలువై ఉంటారని, స్త్రీని గౌరవించడం అంటే మనల్ని మనం గౌరవించుకోవడమేనని తెలిపారు. మహిళలు తమ నైపుణ్యాలు, మేధస్సును ఉపయోగిం చుకొని తమ స్వశక్తితో జీవించడం ద్వారా వారి ఆత్మవిశ్వాసం, ఆత్మగౌరవం మరింతగా పెరుగుతాయని, అందుకు దోహదపడేలా ఈ జాబ్ మేళా ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ జాబ్ మేళా ద్వారా దాదాపు 2800 మంది ఉత్సాహవంతులైన మహిళలు ఉద్యోగ అవకాశాల కోసం నమోదు చేసుకోగా వారిలో విభిన్న అర్హతలు, నైపుణ్యాలు కలిగిన దాదాపు 2323 మంది ఉద్యోగాలు పొందినట్టు పేర్కొన్నారు. ఈ జాబ్ మేళా ద్వారా ఉద్యోగాలు పొందిన మహిళలు తమ వృత్తి జీవితంలో మరింతగా ఎదిగేందుకు అవసరమైన అన్ని రకాల తోడ్పాటును కూడా భవిష్యత్తులో అందిస్తామని కమిషనర్ హామీ ఇచ్చారు. రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్‌లోని సభ్య కంపెనీలు గొప్ప మనసుతో ముందుకు వచ్చి ఎంతోమంది ఆశావహులైన మహిళలకు ఉద్యోగాలు కల్పించడం అనేది ఎంతో గొప్ప విషయమని ప్రత్యేకంగా అభినందించారు. మహిళలను పురుషులతో సమానంగా చూడడమే మనం వారికి ఇచ్చే గౌరవమని, ప్రతి రంగంలోనూ పురుషులతో సమానంగా పోటీ పడుతున్న మహిళలను ప్రతి ఒక్కరూ గౌరవించాలన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి డీసీపీ పీవీ పద్మజ ఐపీఎస్, డీసీపీ యాదాద్రి అక్షాంశ్ యాదవ్ ఐపీఎస్, డీసీపీ ఎల్బీనగర్ ప్రవీణ్ కుమార్ ఐపీఎస్, డీసీపీ క్రైమ్ అరవింద్ బాబు, డీసీపీ అడ్మిన్ ఇందిర, డీసీపీ ట్రాఫిక్ శ్రీనివాసులు, డీసీపీ ఉమెన్ సేఫ్టీ ఉషా విశ్వనాథ్, డీసీపీ రోడ్ సేఫ్టీ మనోహర్, డీసీపీ స్పెషల్ బ్రాంచ్ జి.నరసింహారెడ్డి, డీసీపీ ఎస్‌ఓటీ రమణారెడ్డి, డీసీపీ శ్యామ్ సుందర్, డీసీపీ సైబర్ క్రైమ్స్ నాగలక్ష్మి ఇతర అధికారులు పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్స్ సేవా ట్రస్ట్‌ను అభినందించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-జూబ్లీహిల్స్/అమీర్‌పేట్

సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణతో పాటు తమ ఆరోగ్యం విషయంలో కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, సీనియర్ సిటిజన్స్‌ను మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కోరారు. ఆదివారం సనత్‌నగర్‌లోని బీకేగూడలో శ్రీనివాస సమాజ సేవా చారిటబుల్ ట్రస్ట్, ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్‌కు వైద్య పరీక్షల పరికరాలు, మందులతో కూడిన కిట్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీనియర్ సిటిజన్స్ సేవా ట్రస్ట్ అనేక సేవా కార్యక్రమాలలో ఎంతో ఉత్సాహంగా పాల్గొంటుందని, ప్రతి ఏడాది వేసవి కాలంలో పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తూ, వేలాదిమంది ఆకలి తీరుస్తున్నారని, ఉచిత వైద్య శిబిరాల నిర్వహణ, పేద విద్యార్థులకు పుస్తకాల పంపిణీ వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ యాజమాన్యం శ్రీనివాస సమాజ సేవ చారిటబుల్ ట్రస్ట్‌కు ఎమ్మెల్యే చేతుల మీదుగా సీఎస్ఆర్ ఫండ్ క్రింద రూ.10 లక్షల చెక్కును ఆర్థిక సహాయంగా అందజేశారు. సీనియర్ సిటిజన్స్ ఆరోగ్య పరిరక్షణ కోసం ఆర్థిక సహాయం అందించడం పట్ల హాస్పిటల్ యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నామన శేషకుమారి, సనత్‌నగర్ బీఆర్ఎస్ అధ్యక్షుడు కొలన్ బాల్ రెడ్డి, శ్రీనివాస సమాజ సేవ చారిటబుల్ ట్రస్ట్ ట్రస్టీ పార్థసారధి, మాణిక్ రావ్ పాటిల్, ప్రైమ్ హాస్పిటల్ ప్రతినిధులు డాక్టర్లు సుష్మ, రవి శంకర్, అనంత రెడ్డి, కృష్ణారెడ్డి, అమీర్‌పేట్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు హన్మంతరావు, నాయకులు ప్రవీణ్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, రాజేష్ ముదిరాజ్, కూతురు నర్సింహ, గోపిలాల్ చౌహాన్, బలరాం, వనం శ్రీనివాస్, హరి, మధు తదితరులు ఉన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

- అతిథులుగా ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే శ్రీ గణేష్



నవతెలంగాణ-కంటోన్మెంట్

సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డ్ నామినేటెడ్ సభ్యురాలు బానుక నర్మద మల్లికార్జున్ ఆదివారం కంటోన్మెంట్ బోర్డ్ నిధులతో పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ పాల్గొని వార్డ్ 2 లోని హనుమాన్ టెంపుల్ లైన్, బీరప్ప టెంపుల్ లైన్, అర్జున్ నగర్‌లో 75 లక్షల కంటోన్మెంట్ బోర్డు బోర్డ్ నిధులతో సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అధ్యక్షుడు శ్రవణ్, బీజేపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు స్థానిక బస్తీ వాసులు భారీ సంఖ్యలో పాల్గొ న్నారు. అంతకుముందు నామినేటెడ్ సభ్యురాలు నర్మదా మల్లికార్జున్, ఎంపీ ఈటెల రాజేందర్, ఎమ్మెల్యే శ్రీ గణేష్‌తో కలిసి బస్తీలో పాదయాత్ర చేశారు.

అక్రమ నిర్మాణాలలో చైన్‌మెన్‌ల పాత్ర కీలకం

- ముప్పిడి నవీన్ కుమార్ మాదిగ



నవతెలంగాణ-కంటోన్మెంట్

జీహెచ్ఎంసీ పరిధిలో అక్రమ నిర్మాణాలను అరికట్టేందుకు జీహెచ్ఎంసీ మేయర్, కమిషనర్‌లు చర్యలు చేపట్టాలని దళిత చైతన్య సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ముప్పిడి నవీన్ కుమార్ మాదిగ కోరారు. ప్రజా సమస్యలు పరిష్కారం కోసం ఆదివారం సికింద్రాబాద్ బేగంపేట్ సర్కిల్ ప్రాంతాలలో పర్యటించి అనంతరం తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు పాదయాత్ర చేస్తున్న సందర్భంగా తనకు పలువురు అక్రమ నిర్మాణాల సమస్య గురించి చెప్పారని అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిదిలోని జోనల్, సర్కిల్ పరిదిలో ఉన్న టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. టౌన్ ప్లానింగ్ విభాగంలో కిందిస్థాయి చైన్‌మెన్‌లు అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తూ అందినకాడికి దండుకుంటు న్నారని ఆరోపించారు. అనుమతులకు మించి నిర్మించిన నిర్మాణాలపై చర్యలు తీసుకోకుండా బిల్డర్లు, నిర్మాణదారుల నుంచి అక్రమంగా వసూలు చేసుకుంటూ సెక్షన్ ఆఫీసర్, ఏసీపీ స్థాయి అధికారులను మేనేజ్ చేస్తూ అక్రమ నిర్మాణా లను ప్రోత్సహిస్తున్నారు. కింది స్థాయిలో ఎక్కడెక్కడ అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయో అవి చైన్‌మెన్‌లకు మాత్రమే తెలుస్తుంది. అక్రమ నిర్మాణాలను చేపట్టే పెద్ద బడా బాబుల కొమ్ము కాస్తూ.. పేద ప్రజలు చిన్న ఇండ్లు కట్టుకుంటే పిర్యాదు రాగానే వచ్చి కూల్చే వేసే టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది బడా బాబుల జోలికి వెళ్లారు. సికింద్రాబాద్ జోన్ పరిధిలోని సికింద్రాబాద్ సర్కిల్‌లో నలుగురు చైన్‌మెన్‌లు చాలా ఏండ్లుగా విధులు నిర్వహిస్తూ ఈ సర్కిల్లోనే ఉంటున్నారు. అలాగే బేగంపేట సర్కిర్‌లో ఐదుగురు చైన్‌మెన్‌లు విధులు నిర్వహి స్తున్నారు. వీరు కూడా చాలా ఏండ్లుగా ఒకే ప్రాంతంలో తిష్ట వేసి అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తూ కోట్లు సంపాదిస్తున్నారు. ఇలా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ పరిధిలో ఉన్న అన్ని సర్కిలలో ఏండ్లుగా చైన్‌మెన్‌లు ఒకే చోట ఎక్కువ సంవత్సరాలు పనిచేస్తూ సర్కిల్ మొత్తాన్ని శాశిస్తున్నారని పేర్కొన్నారు. సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో సీతాఫల్‌మండీ, బౌద్ధ నగర్, మేట్టుగూడ, తార్నాకలో ఎక్కడ చూసిన అక్రమ నిర్మాణాలే దర్శనమిస్తు న్నాయన్నారు. బేగంపేట సర్కిల్ పరిధిలోని బేగంపేట్, రామ్ గోపాల్పేట్, మోండా, బన్సీలాల్ పేట్ డివిజన్లో అక్రమ నిర్మాణాలు పుట్టగొడుగుల వెలుస్తున్నాయి. దీంతో ప్రభుత్వానికి గండి పడుతుందని నవీన్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అక్రమ నిర్మాణాల వెనుక చైన్‌మెన్‌ల అస్తం ఉందని బహిరంగంగానే అర్థమైతుందని తీవ్రంగా ఆరోపించారు. చైన్‌మెన్‌లను తక్షణమే బదిలీ చేయాలని జీహెచ్ఎంసీ మేయర్ కమిషనర్‌లను కోరారు. జీహె చ్ఎంసీ పరిధిలో విధులు నిర్వహిస్తున్న అన్ని సర్కిల్‌ల చైన్‌మెన్‌ల అక్రమ ఆస్తులపై ఏసీబీ అధికారులు విచారణ చేస్తే వారి అక్రమ ఆస్తులు బయట పడతాయన్నారు. వారిని బదిలీ చేయని పక్షంలో న్యాయ స్థానాన్ని కూడా ఆశ్రయిస్తామని అలాగే భారీగా ఆందోళన కార్యక్రమాలు కూడా చేపడతామని ముప్పిడి స్పష్టం చేశారు.

తెలంగాణ సాధించిన కేసీఆర్‌పై సీఎం వ్యాఖ్యలు శోచనీయం



నవతెలంగాణ-ఓయూ

తెలంగాణా రాష్ట్రాన్ని సాధించి తొలి ముఖ్యమంత్రిగా వ్యవహరించిన కేసీఆర్ పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు బాధాకరమని, స్ట్రెచర్, మార్చురీ అనే పదాలను వినియోగించడం దారుణమని బీఆర్ఎస్ సికింద్రాబాద్ నియోజకవర్గ నేతలు అభిప్రాయపడ్డారు. బీఆర్ఎస్ యువ నేత తీగుల్ల రామేశ్వర్ గౌడ్ నేతృత్వంలో ఈ మేరకు ఆదివారం బీఆర్ఎస్ సికింద్రాబాద్ నేతలు చిలకలగుడా పోలీస్ స్టేషన్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా ఫిర్యాదు చేశారు. అగౌరవ పరచేలా వ్యాఖ్యానించిన ముఖమంత్రిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని రామేశ్వర్ గౌడ్ తదితరులు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో నేతలు జి.చంద్రశేఖర్, రాజేష్, సాయి యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిలకలగుడా పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ అనుదీప్‌కు నాయకులు ఫిర్యాదు చేశారు.

డ్రగ్స్, గంజాయి నిర్మూలన కోసం కృషి చేద్దాం



- ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ నాయకులు

నవతెలంగాణ-ఓయూ

ఎస్ఎఫ్ఐ-డీవైఎఫ్ఐ హైదరాబాద్ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో ఆదివారం ఉస్మానియా యూనివర్సిటీలో ఎన్‌సీసీ గెట్ నుంచి ఆర్ట్స్ కాలేజీ వరకు నిర్వహించిన 2కె రన్‌ను ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శులు టి.నాగరాజు, ఎ.వెంకటేష్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎల్.మూర్తి, డీవైఎఫ్ఐ మాజీ జిల్లా అధ్యక్షుడు జె.కె.శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డ్రగ్స్ పారద్రోలుద్దాం అసలైన భారతదేశాన్ని నిర్మిద్దామని సే నోటూ డ్రగ్స్ నినాదంతో యువజన ఉత్సవాలు నిర్వహిస్తున్నారని అన్నారు. హైదరాబాద్ మహానగరంలో రాష్ట్రంలో గంజాయి డ్రగ్స్ నేడు మహ్మమరిగా మారి జీవితాలు ఆగం చేసుకుంటున్నారని అన్నారు. యువత, విద్యార్థులు అవగాహన లేక మత్తుకు బానిసలుగా మారుతున్నారు. నేడు జాతీయోద్యమం అంటే డ్రగ్స్ లేని సమాజాన్ని నిర్మించడమే. నాడు భగత్ సింగ్ అతని సహచరులు బ్రిటిష్‌పై దేశాన్ని దేశంలో ఉన్న యువతకు మంచి దేశాన్ని అందించాలనే సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా పోరాడి ప్రాణాలు కోల్పోయారు. భగత్ సింగ్ స్ఫూర్తితో పని చేయడం అంటే మంచి భారతదేశాన్ని నిర్మించడమే డ్రగ్స్ లాగా నేడు మరో మత్తు దేశాన్ని కబలిస్తుంది. అదే మతోన్మాదం యువత, విద్యార్థులు, మతోన్మాదం, కులోన్మాదం, వివక్ష వ్యతిరేకంగా పోరాడాలి. మన దేశం, రాష్ట్రం వృధి చెందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ హైదరాబాద్ జిల్లా అధ్యక్షు కార్యదర్శులు అశోక్ రెడ్డి, లెనిన్, జావీద్, హస్మి బాబు, నాయకులు స్టాలిన్, ప్రశాంత్, నాగేంద్ర, దేవేందర్, సహన, రజనీకాంత్ రాజయ్య, హస్మిత, రవి, మాజీ నాయకులు మహేందర్, దశరథ్, విజయ్, శ్రీనివాస్ రావు, విజయ్ కుమార్, మల్లేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

'గ్లకోమా'పై అవగాహన కలిగుండాలి

- టీజీఆర్‌టీసీ ఎండీ సజ్జనార్



నవతెలంగాణ-బంజారాహిల్స్

'గ్లకోమా'పై అవగాహన కలిగి ఉండాలని తెలంగాణా రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్, మాజీ ఏడీజీపీ వీసీ సజ్జనార్ తెలిపారు. ప్రపంచ గ్లకోమా వారోత్సవాన్ని పురస్కరించుకొని ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో బంజారాహిల్స్‌లో ఆదివారం నిర్వహించిన గ్లకోమా అవగాహన వాక్‌ను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ నడక ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ కల్లం అంజిరెడ్డి ప్రాంగణంలో ప్రారంభమయింది. జూబ్లీహిల్స్‌లోని కేబీఆర్ పార్క్ ముఖద్వారం వద్ద ముగిసింది. ఈ సందర్భంగా సజ్జనార్ మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మందిని ప్రభావితం చేసే గ్లకోమాపై అవగాహన పెంచేందుకు ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ తీసుకున్న ఈ చర్య అభినందనీయం అన్నారు. అత్యున్నత స్థాయి కంటి సంరక్షణ సేవలతో ఈ సంస్థ కేవలం వైద్య రంగంలోనే కాకుండా, హైదరాబాదును అంతర్జాతీయ వైద్య కేంద్రంగా మార్చడంలోనూ కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. గ్లకోమా ముఖ్యంగా 40 ఏండ్లు దాటిన వారిలో కనిపించే సమస్య అన్నారు. అధిక శాతం దీనిని గుర్తించకుండానే అంధత్వానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ తరహా అవగాహన కార్యక్రమాలు దీని నివారణకు ఎంతో అవసరమన్నారు. ఆర్టీసీ కూడా ఈ ప్రచారంలో చురుకుగా పాల్గొంటుందన్నారు. బస్టాండ్‌లు, బస్సులు, సిబ్బంది ద్వారా గ్లకోమా ప్రమాదం, కంటి పరీక్షల ప్రాముఖ్యతను ప్రజల్లోకి తీసుకెళ్తామని తెలిపారు. ఈ సందర్భంగా ప్రముఖ సినిమాటోగ్రాఫర్ సెంథిల్ మాట్లాడుతూ.. ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ తీసుకున్న ఈ మహత్తర ప్రయత్నాన్ని అభినందించారు. దృష్టి సంరక్షణ కోసం అంకితభావంతో పని చేస్తున్న సంస్థగా ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ పేరుగాంచిందన్నారు. నా వృత్తి పూర్తిగా మంచి దృష్టిపై ఆధారపడి ఉంటుందన్నారు. అయితే, అంధత్వం ఎంత బాధాకరమో? తెలుసన్నారు. నా తల్లి చూపును కోల్పోయారన్నారు. ఈ లోకం ఎంతో అందంగా ఉందన్నారు. దానిని ఆస్వాదించడానికి మనకున్న శక్తి మన చూపేనన్నారు. గ్లకోమా పూర్తిగా నివారించదగిన వ్యాధి అయినా, 90 శాతం మందికి ఈ విషయం తెలియదన్నారు. కంటి చూపు కోల్పోయే పరిస్థితికి దారి తీసే ముందు గ్లకోమాను గుర్తించడం చాలా అవసరమన్నారు. ఈ విషయంలో మనకు ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ వంటి ప్రఖ్యాత సంస్థలు ఉన్నందుకు మనం అదృష్టవంతులం అన్నారు. అందరూ కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ కల్లం అంజి రెడ్డి క్యాంపస్‌లో గ్లకోమా నిపుణుడిగా సేవలందిస్తున్న కన్సెంట్ ఆఫ్తల్మాలజిస్ట్ డాక్టర్ సిద్దార్థ్ దీక్షిత్ మాట్లాడుతూ.. గ్లకోమాను ప్రారంభ దశల్లో గుర్తించడం చాలా అవసరమన్నారు. అంధత్వాన్ని నివారించడం కోసం ప్రతి ఒక్కరూ సమగ్ర కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. మీ కుటుంబంలో ఎవరైనా గ్లకోమాతో బాధపడితే ఏ మాత్రం ఆలస్యం చేయకుండా పరీక్షలు చేయించుకోవాలన్నారు. గ్లకోమా వచ్చినా జీవితంపై నమ్మకం కోల్పోవాల్సిన అవసరం లేదన్నారు. సరైన పరీక్షలు చేయించుకుంటూ.. అవసరమైన కంటి చుక్కలు వాడుతూ ఉంటే, ఆనందకరమైన జీవితం గడపవచ్చన్నారు. ఈ సందర్భంగా ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ గ్లకోమా విభాగాధిపతి డాక్టర్ శిరిషా సెంథిల్ మాట్లాడుతూ... గ్లకోమా వల్ల కంటి చూపు క్రమంగా తగ్గిపోతుందన్నారు. చికిత్స అందించకపోతే పూర్తిగా అంధత్వానికి దారితీస్తుందన్నారు. 40 ఏళ్ల దాటిన ప్రతి 8 మందిలో ఒకరికి గ్లకోమా ఉన్నందున, కంటి పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు. ఏ కుటుంబంలో అయినా గ్లకోమా చరిత్ర ఉంటే మరింత జాగ్రత్తగా ఉండాలన్నారు. గ్లకోమా వృద్ధాప్యంతో ముడిపడి ఉన్నట్లు అనిపించినా.. ఇది నవజాత శిశువులకు కూడా వచ్చే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా రక్త సంబంధిత వివాహాల్లో పుట్టిన పిల్లలకు గ్లకోమా వచ్చే అవకాశం ఎక్కువన్నారు. పుట్టిన వెంటనే బిడ్డ కళ్ళల్లో నలుపు రంగు.. తెలుపు లేదా నీలం రంగులోకి మారడం గ్లకోమా సంకేతంగా భావించాలన్నారు. ఈ దశలో గ్లకోమాను గుర్తించి చికిత్స అందిస్తే, పిల్లలు సాధారణ చూపుతో పెరుగుతారన్నారు. అయితే, కొద్ది నెలల ఆలస్యం కూడా శాశ్వత అంధత్వానికి దారితీయవచ్చన్నారు. అవసరం లేని స్టెరాయిడ్ ఔషధాలను ఉపయోగించడం, ప్రత్యేకంగా కంటి చుక్కలను డాక్టర్ సలహా లేకుండా వాడటం గ్లకోమాకు కారణమవుతుందని చెప్పారు. ఈ సందర్భంగా ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ వైస్ చైర్ ఎమెరిటస్ డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. గ్లకోమా వల్ల ఒకసారి దెబ్బతిన్న చూపును తిరిగి తెచ్చుకోలేరన్నారు. అందుకే గ్లకోమా గురించి అవగాహన కలిగి ఉండటం ఎంతో అవసరమన్నారు. ముఖ్యంగా డయాబెటిస్ ఉన్న వారు కుటుంబంలో గ్లకోమా చరిత్ర ఉన్న వారు ప్రతి ఏడాది కంటి పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు.

సంక్షేమ సంఘాలు కాలనీ అభివృద్ధి కోసం పనిచేయాలి

● మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

130 డివిజన్ కార్పొరేట్ కార్యాలయంలో సుభాష్ నగర్ డివిజన్ పరిధిలోని కృషి కాలనీ నూతన సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డిని ఆదివారం కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా సురేష్ రెడ్డి మాట్లాడుతూ... ముందుగా నూతన కమిటీ అధ్యక్షులు ఎన్నికైన సత్య నారాయణ గౌడ్‌తో పాటు కార్యవర్గ సభ్యులను శాలువతో ఘనంగా సన్మానించి, కార్యవర్గ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. కాలనీ వాసులంతా ఐక్యమత్తంగా ఉన్నప్పుడు కాలనీ వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. కృషి కాలనీ అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. అనంతరం నూతన కార్యవర్గం పేర్లతో రూపొందించిన లెటర్ హెడ్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ కాలనీలా సంక్షేమ సంఘం సభ్యులు , నాయకులు , నూతన కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి

● డీవైఎఫ్ఐ హైదరాబాద్ సౌత్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సమావేశం

నవతెలంగాణ - ధూల్ పేట్

పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కృష్ణ నాయక్ అన్నారు. హైదరాబాద్ పాత నగరంలో యువతకు ప్రత్యేకంగా.. రాష్ట్ర బడ్జెట్ సమావేశంలో అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. సౌత్ జిల్లా డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో యువకులుతో జంగంమేట్ బంజారా కమ్యూనిటీ హాల్‌లో, యువజన రంగాలకు రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో అధిక నిధులు కేటాయింపులు పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన హాజరై మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని, నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి రూ.3 వేలు ఇస్తామన్నారన్నారు. సంవత్సర జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని యూత్ డిక్లరేషన్ అమలు చేస్తామని చెప్పారన్నారు. వాటిని అమలు చేయడంలో విఫలమయ్యారని ప్రభుత్వానికి గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర రెండో విడత బడ్జెట్ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో విద్య, ఉపాధి, ఉద్యోగం కే అధిక నిధులు కేటాయించాలన్నారు. వాటితో పాటు క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా ప్రతి డివిజన్ కేంద్రంలో క్రీడా మైదానాలు నిర్మాణంకు ప్రత్యేక బడ్జెట్ అందిం చాలని కోరారు. అదేవిధంగా



ప్రతి డివిజన్లలో గ్రంథాలయాలను నిర్మించి యువతకు చదువుకునే అవకాశం కల్పించాలన్నారు. వీటితోపాటు పాత నగరంలో కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలని కోచింగ్ సెంటర్ల తో నిరుద్యోగులకు ఉచిత కోచింగ్ అందించాలన్నారు. పోటీ పరీక్షల్లో పోటీ పడేందుకు కోచింగ్ సెంటర్లు హైదరాబాద్‌లో ప్రతి డివిజన్ లో కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలన్నారు. ఈ విధంగా హైదరాబాద్‌లో యువ తకు ఉపాధి అవకాశాలు సృష్టించడానికి ప్రభుత్వం కృషి చేయాల ని, అదే విధంగా బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వ పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉద్యోగం ఉపాధి కల్పించాలని బీజేపీ ప్రభుత్వానికి గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం యువతకు సబ్సిడీల తో ఉపాధి కల్పించాలని కోరారు. వీటితో ఈ బడ్జెట్ సమావేశంలో అధిక నిధులు విద్యారంగము అవుతుందని, పాత నగరంలో సాంకేతిక విద్య అందించే విధంగా పాలిటెక్నిక్ ఐటీఐ, ఐఐటి, త్రిబుల్ ఐటీ, కాలేజీలను ఒకటి రెండు మాత్రమే ఉన్నాయని వీటిని పదుల సంఖ్యలో మంజూరు చేయాలని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ ఫీజ్ రియంబర్మెంట్ స్కాలర్షిప్లు లేక చాలామంది విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ప్రవేటు కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యార్థులను ఇబ్బంది పెడుతున్నారన్నారు. వెంటనే వాటిని విడుదల చేయాలని కోరారు. పెండింగ్ నిధులు ఈ బడ్జెట్‌లో కేటాయించాలని ప్రభుత్వానికి గుర్తు చేశారు. విద్య రంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని, పెండింగ్ ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ల విడుదల చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాలకు నూతన భవనాలు రెండు లక్షల ఉద్యోగాలు నిరుద్యోగ యువతకు ఇవ్వాలన్నారు. నిరుద్యోగ భృతి అమలు చేయాలని, యూత్ డిక్లరేషన్ అమలు చేయాలని, జాబ్ క్యాలెండర్ ప్రకటించాలన్నారు. క్రీడ మైదానాలకు గ్రంథాలయలకు ప్రత్యేక నిధులు కేటాయించాలన్నారు. యువతకు కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలని, జిల్లాకి యువజన రంగం అభివృద్ధి కొరకు వందల కోట్ల బడ్జెట్‌ను ఇవ్వాలని తీర్మానించారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా నాయకులు శ్రీను, రాజేష్, నవీన్, మురారి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



ప్రముఖ చర్మ వైద్య నిపుణులు డాక్టర్ రజిత దామిశెట్టి కి మొక్కను అందించి శాలువాతో ఘనంగా సన్మానించిన ఐఎంఏ అధ్యక్షులు ద్వారకనాథరెడ్డి, కార్యదర్శి అశోక్, ఫైనాన్స్ సెక్రటరీ డాక్టర్ టి దయాల్ సింగ్, టీజీఎంసీ చైర్మెన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-సుల్తాన్ బజార్

మాజీ మంత్రి వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలి







నవతెలంగాణ-బాలానగర్

అసెంబ్లీలో స్పీకర్‌ను ఉద్దేశించి మాజీ మంత్రి జగ దీష్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్ అన్నారు. బండి రమేష్ ఆధ్వర్యంలో నిరసనగా బాలానగర్ శోభన సెంటర్‌లో జగదీష్ రెడ్డి దిష్టి బొమ్మ ను దగ్ధం చేశారు. తెలంగాణ ప్రతిపక్ష బీఆర్ఎస్ నాయ కులు అసెంబ్లీ సమావేశాల్లో అధికారం కోల్పోయి ఏం మాట్లాడుతున్నారో తెలియని పరిస్థితిలో పిచ్చి ప్రేలాపనలు చేస్తున్నారని బండి రమేష్ విమర్శించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఉన్నత స్థాయిలో ఉన్నవారు గౌరవ మర్యాదలు ఇచ్చి పుచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షు డు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి మాట్లాడుతూ దళిత స్పీకర్‌ను ఉద్దేశించి జగదీశ్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహ రించుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే బీఆర్ఎస్ నాయకులు మతి భ్రమించి మాట్లాడుతున్నారన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా, కాంగ్రెస్ పార్టీ జిందాబాద్.. రేవంత్ రెడ్డి జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ సీని యర్ నాయకులు, మార్కెటింగ్ కమిటీ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, బ్లాక్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షు రాలు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు, కార్యకర్తలు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోం..

కూకట్‌పల్లి: కాంగ్రెస్ నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోం..అని వివేకానంద నగర్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాయినేని చంద్రకాంత్ రావు అన్నారు. టీపీసీసీ ఆదేశాల మేరకు.. మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మ ను దగ్ధం చేయడం జరిగింది. నాయినేని చంద్రకాంత్ శేరిలింగంపల్లి కాంగ్రెస్ నాయకులు, ఆదివారం శేరిలింగంపల్లి నియోజకవర్గం, వివేకానంద నగర్ డివిజన్, రిక్షాపుల్లర్స్ కాలనీ గల మూడు విగ్ర హాల దగ్గర, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ని ఏకవ చనంతో సంబోధిస్తూ..అవమానించిన సందర్భంగా జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా చంద్రకాంత్ రావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పైన గానీ ,మంత్రులపై గానీ, ఎమ్మెల్యేలపై గానీ, కాంగ్రెస్ పార్టీ నాయకుల పై గానీ, ఎలాంటి తప్పుడు వ్యాఖ్యలు ఊరుకోం అని హెచ్చరిం చారు. అందుకు తగిన గుణపాఠం చెప్తామన్నారు. ఈ కార్యక్ర మంలో టీపీసీసీ రాష్ట్ర నాయకులు, చిరుమర్తి రాజలింగం, అల్వాల భాస్కర్, సంజీవ్ రెడ్డి, కచ్చిగళ్ళ రమేష్, సురేష్, దుర్గ, డీజే రాజు, బాబు, శ్యామ్ చారీ, తదితరులు పాల్గొన్నారు.

బాచుపల్లి చౌరస్తాలో జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం..

నిజాంపేట్: తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పట్ల అవమానకరంగా ప్రవర్తించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మను ఆదివారం నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి చౌరస్తాలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు దహనం చేశారు. దళిత బిడ్డ అయిన స్పీకర్‌పై అవమానకరంగా ప్రవర్తిం చిన ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్త లు నినాదాలు చేశారు. స్పీకర్ పై మరోసారి అనుచిత వ్యాఖ్యలు చేస్తే తగిన గుణపాఠం చెబుతామంటూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త లు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలను రాజశేఖర్ రెడ్డి, కమిటీ నారాయణ, కొలను జీవన్ రెడ్డి, రాజిరెడ్డి, నవీన్, వీరబాబు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

స్పీకర్ ప్రసాద్ కుమార్‌కు జగదీశ్వర్ రెడ్డి క్షమాపణ చెప్పాలి : ఆల్విన్ కాలని డివిజన్ కాంగ్రెస్ నాయకులు..

కూకట్‌పల్లి: బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి, అసెంబ్లీలో స్పీకర్ ప్రసాద్ కుమార్ పట్ల, ఏక వచనంతో సంబోధిస్తూ, సభా మర్యాదను మంటగలిపే విధంగా ప్రవర్తించినందుకు నిరసనగా, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని, గుడ్ విల్ హొటల్ చౌరస్తా వద్ద, కాంగ్రెస్ పార్టీ దళిత నాయకుల ఆధ్వర్యంలో.. యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, నాయకులు మరేళ్ల శ్రీనివాస్‌తో కలిసి, ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా యువనేత మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ నాయకులు దళిత నాయకుల పట్ల, దళిత ప్రజా ప్రతినిధుల పట్ల అనుచితంగా, అమర్యాదగా, అవమాన పరిచే విధంగా ప్రవర్తిస్తు న్నారని అన్నారు. అసెంబ్లీలో స్పీకర్‌ని అవమానించడం ఖండిం చాలని తెలిపారు. స్పీకర్‌ని ఏకవచనంతో సంబోదించి, మాట్లా డిన ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి వెంటనే స్పీకర్‌కి క్షమాపణలు చెప్పా లని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సూర్య వంశి రూబిన్, గుడ్ల శ్రీనివాస్, యాదగిరి, అగ్రవాసు, నాగరాజు, ఖలీమ్, ఎం.రాజు, సీహెచ్ రవి, నారాయణ, సుజాత, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.



మాజీ మంత్రి సస్పెన్షన్‌ను వ్యతిరేకిస్తూ నిరసన..



నవతెలంగాణ-కూకట్‌పల్లి

మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డిపై, అసెంబ్లీలో సస్పెన్షన్‌ను వ్యతిరేకిస్తూ శేరిలింగంపల్లి నియోజకవర్గంలో వివేకానంద నగర్ డివిజన్‌లో నిరసన కార్యక్రమం చేపట్టారు. వివేకానంద నగర్ డివిజన్ రిక్షా పుల్లర్స్ కాలనీ వద్ద బీఆర్ఎస్ నాయ కులు మాధవరం రంగారావు ఆధ్వర్యంలో.. అంబేద్కర్‌కి పూలమాలవేసి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా మాధవరం రంగారావు మాట్లా డుతూ కాంగ్రెస్ పార్టీ వారు చేసే నిరసనలకు మాత్రం పోలీసులు అనుమతి స్తున్నారని.. వారి సమక్షంలో దిష్టిబొమ్మలు దగ్ధం చేయించారని ఆరోపిం చారు. శాంతియుతంగా బీఆర్ఎస్ చేపట్టిన నిరసనని పోలీసులు అడ్డు కుంటున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇదే ధోరణిలో ముందుకి వెళ్తే.. తగిన గుణపాఠం చెప్తామని రంగారావు హెచ్చరించారు.

అనంతరం రవీంద్ర భారతిలో ఉపాధ్యాయుల నియామక పత్రంలో, ఉపాధ్యాయుల ఉద్దేశించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ మీద అనుచిత వ్యాఖ్యలు, స్టేటస్ నుంచి స్ట్రెచర్ నుంచి మార్చురీకి వెళ్తారని చేసిన నేపథ్యంలో.. మాజీ మంత్రివర్యులు సూర్యాపేట శాసనసభ్యులు జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మను కాంగ్రెస్ నాయకులు దహనం చేసినందుకు గాను, జగదిరిగుట్ట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గొట్టిముక్కల పెద్ద భాస్కర్, మాచర్ల భద్రయ్య, ఆంజనేయులు, బాబు, సత్యనారాయణ, యశ్వంత్, జగదీష్ గౌడ్, బాబు, ప్రవీణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గంజాయి సేవిస్తున్న యువకులు అరెస్ట్

● 60 గ్రాముల గంజాయి సీజ్

నవతెలంగాణ-నిజాంపేట్

పార్కులో గంజాయి సేవిస్తున్న ఐదుగురు వ్యక్తులను బాచుపల్లి పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. బాచుపల్లి ఎస్సై హరీష్ కథనం ప్రకారం శనివారం సాయంత్రం సుమారు ఏడు గంటల ప్రాంతంలో అత్యంత విశ్వాస నీయ సమాచారం పోలీస్ స్టేషన్‌కు అందింది. ఐదుగురు యువకులు సిగరెట్ల లో గంజాయి నింపుకొని ప్రగతి నగర్ పరిధిలోని ఆర్కే లే అవుట్లో గల పార్కు లో గంజాయి నింపిన సిగరెట్లు కాలుస్తున్నారు అంటూ సమాచారం అందింది. దీంతో బాచుపల్లి పోలీసులు గంజా యిని గుర్తించే క్లూస్ టీం ఇన్‌చార్జి అయిన స్పెషల్ పోలీస్ ఆఫీసర్ డి.వెంకటగిరి, మరో ఎస్‌పిఓ ఆంజనేయులుతో కలిసి ప్రగతి నగర్ ఆర్కే లే అవుట్ పార్కులో గంజాయి సేవిస్తున్న యువకుల వద్దకు చేరుకున్నారు. అక్కడ గంజాయి సేవిస్తున్న కడప జిల్లాకు చెందిన సాఫ్ట్వేర్ ఇంజనీర్ కంభం వేణుగోపాల్ రెడ్డి, ప్రగతి నగర్‌కు చెందిన విద్యార్థి అర్వపల్లి దుర్గ ప్రసాద్, రోడామేస్త్రి నగర్‌కు చెందిన విద్యార్థి జరపాల ప్రశాంత్ నాయక్,



నిజాంపేట్ బృందావన్ హిల్స్‌కు చెందిన విద్యార్థి కాసిన తనూజ్ నాగ కుమార్, కాకతీయ కాలనీ ప్రగతి నగర్‌కు చెందిన విద్యార్థి కొంగర సాయి బాలాజీలు పార్కులో సిగరెట్లలో గంజాయి పొడిని నింపుకొని సేవిస్తూ పోలీసులకు దొరికిపోయారు. దీంతో నింది తుల మూత్ర పరీక్షలు నిర్వహించి తద్వారా నిందితులు గంజాయి సేవిస్తున్నట్టు నిర్ధారించారు. నిందితులు ఐదుగురు తాము గంజాయి సేవించినామని పోలీసులకు తమ వాంగ్మూలంలో అంగీకరించారు. అయితే నిందితులు ఉపయోగించిన గంజాయి ని కంభం వేణుగోపాల్ రెడ్డి నగరంలోని గౌలిదొడ్డి నుంచి గుర్తు తెలియని వ్యక్తి ద్వారా కొనుగోలు చేసి మిగతా వారికి అమ్మినట్టు గా పోలీసులు నిర్ధారించారు. నిందితుల నుంచి స్కూటీలో దొరి కిన సుమారు 60 గ్రాముల గంజాయిని, అందుకు ఉపయో గించిన స్కూటీని, నిందితుల ఆరు సెల్ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు బాచుపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE, AT HUZURABAD
O.S No. 132 of 2024

Between:
Katipalli Sudhakar Reddy .....Plaintiff
And
Gurram Sridhar Reddy ...Defendant

To,
Gurram Sridhar Reddy, S/O. Narsimha Reddy, Aged about Major, Occ: Pvt Employee in Sriram Infra, R/o. 2-62/C, Muskanipet (Village), Ellanthakunta (Mandal), Siricilla (District), Pin code: 505402

WHERE AS the above named plaintiff has instituted a suit against you for recovery of money, Your are hereby summoned to appear in this court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the suit, or who shall be accompanied by some person, able to answer all such question, on **01-04-2025** at 10-30 Hrs, to answer the Claim, and you are here by directed to produce in that day all the documents upon which you intend to rely in support of your defense.

Take notice that, in default of your appearance on the day before mentioned, the suit will be heard and determined in your absence Given as per the orders in I.A No. 261 of 2025 in O.S No. 132 of 2024 this summons has been issued to the Defendant

By order of the Hon'ble Court
Sd/
KANKANALA AMARENDER REDDY
Advocate-Huzurabad
Counsel for the plaintiffs
Mobile No. 9441700956

'నగరంలో వినూత్న రుచుల వేదిక అన్‌టెరా కిచెన్ ప్రారంభం'



నవతెలంగాణ-హిమాయత్ నగర్

అసాధారణమైన వంటకాల అనుభవాలకు పర్యాయపదంగా పేరుగాంచిన అన్‌టెరా కిచెన్, బార్ నగరంలో టాలీవుడ్ నటుడు నిఖిల్ సిద్ధార్థ ప్రారంభించినట్లు అన్‌టెరా భాగస్వాములు ఆశిష్ రెడ్డి, అనురాగ్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నగర నడిబొడ్డున కొంపల్లిలో తెలుగు రుచుల గొప్ప వైవిధ్యాన్ని పరిచయం చేసిన అన్ టెరా విభిన్న ప్రాంతాలకు విస్తరిస్తుందన్నారు. అన్‌టెరా అనే పేరు ఆంధ్ర, తెలంగాణ, రాయలసీమ వంటకాల సమ్మేళనాన్ని ప్రతిబింబిస్తుందన్నారు. ఈ కార్యక్ర మం తెలుగు సంస్కృతి, స్థానిక వంటకాల వారసత్వం అద్భుత వేడుకగా నిలిచిందన్నారు. నగరంలోని ఆహార ప్రియులకు ఒక ప్రసిద్ధ ప్రదేశం అన్నారు. నిఖిల్ సిద్ధార్థ మాట్లాడుతూ వారు తెలుగు రాష్ట్రాలలోని ప్రతి ప్రాంతం నుండి వైవిధ్యమైన అనేక రకాల వంటకాలను అందిస్తారని తెలిపారు.

పాతబస్తీలో అభివృద్ధి కుంటుపడింది



నవతెలంగాణ-ధూల్‌పేట్

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి పాతబస్తీలో అభివృద్ధి కుంటూ పడిందని చార్మినార్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఇన్‌చార్జి సలాఉద్దీన్ లోది అన్నారు. ఆదివారం జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను కలిసి పాతబస్తీ సమస్యలను విన్నవించారు. మక్కా మస్జీద్‌లో అభివృద్ధి పనులు చేపట్ట లేదని, రంజాన్ మాసం తర్వాత పాతబస్తీలో పర్యటించాలని ఆమెను కోరారు. పాతబస్తీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకోనివెళ్లి పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా కవిత సలాఉద్దీన్ లోదిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పి.రాధాకృష్ణ, మొహమ్మద్ సైఫద్దీన్ లోది, విష్ణు, షైక్ మొహమ్మద్, తదితరులు పాల్గొన్నారు.



అర్హులకు రేషన్ కార్డులు వెంటనే ఇవ్వాలి

● రాష్ట్రంలో ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయాలి ● సీపీఐ(ఎం) గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ

నవతెలంగాణ-ముషీరాబాద్

రాష్ట్రంలో ప్రజా పంపిణీ వ్యవస్థను బలో పేతం చేసి అర్హులైన పేదలకు రేషన్ కార్డులు వెంటనే మంజూరు చేయాలని సీపీఐ(ఎం) గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ డిమాండ్ చేశారు. ఆదివారం ముషీరాబాద్ గోల్కొండ చౌరస్తా సీపీఐ(ఎం) నగర కార్యాలయంలో పేదలకు వెంటనే రేషన్ కార్డులు ఇవ్వాలని విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సీపీఐ(ఎం) గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి ఎం.వెంకటేష్, నగర కార్యదర్శివర్గ సభ్యులు ఎం.దశరథ్, ఎం.మహేందర్, నగర కమిటీ సభ్యులు ఆర్. వెంకటేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి ఎం.వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులు ప్రభుత్వం ఎప్పుడు ఇస్తారా అని ప్రజానీకం ఎదురుచూస్తున్నారని ఇప్పటికే రేషన్ కార్డుల కొరకు ప్రజాపాలన, ఈ సేవలో దరఖాస్తులు పెట్టుకున్నారు. వెంటనే అర్హులైన పేద ప్రజలందరికీ వెంటనే రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రేషన్ కార్డుల



విషయంలో ప్రజలకు చాలా అన్యాయం చేసిందని బైక్, అద్దె కారు, చెత్త ఆటో ఉన్నాయని కారణంతో గత పది సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో 4,76,282 రేషన్ కార్డులను, హైదరాబాదులో 1,63,392 రేషన్ కార్డులను తొలగించారు. రాష్ట్రంలో కొత్తగా 3,11,025, హైదరాబాద్ నగరంలో 56,065 రేషన్ కార్డులు మాత్రమే ఇచ్చారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు ఇచ్చిన దానికంటే 1,65,257 రేషన్ కార్డులను అదనంగా తొలగించిందన్నారు. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో ప్రజలు బీఆర్ఎస్‌ను ఫామ్ హౌస్‌కు పరిమితం చేశారని, కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ రేషన్‌కార్డుల విషయంలో ప్రజలకు అనేక ఆశలు రేకెత్తించింది. అధికారంలోకి వచ్చి ఒకటి న్నర సంవత్సరం గడుస్తున్నా రేషన్ కార్డులు ఇవ్వడంలో వాయిదాల మీద వాయిదాలు వేస్తుందని ప్రస్తుతం ఉగాది పండుగ నాటికి రేషన్ కార్డులు (ఏటీఎం కార్డు తరహాలో స్మార్ట్ కార్డులు) ఇస్తామని అంటుందని దాని పైన కూడా ప్రజలలో నమ్మకం లేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రస్తుతం హైదరాబాద్ నగరంలో రేషన్ కార్డులు లేని కుటుంబాలు సుమారు 7 లక్షల మంది వరకు ఉన్నారు. కొత్తగా పెళ్లయిన ఆడపిల్లలకు తల్లిదండ్రుల రేషన్ కార్డులో ఉన్న పేరు తొలగించుకుంటేనే కొత్త అప్లికేషన్ తీసుకుంటామని పెట్టిన నిబంధన చాలా ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. కొత్త కార్డు ఇవ్వడం కంటే ముందు ఉన్న పేరు కట్ అయిపోతుందని ఆరోగ్యశ్రీ తో పాటు ప్రభుత్వ పథకాలు అన్నింటికీ రేషన్‌కార్డునే పరిగణలోకి తీసుకుంటున్నారని తెలిపారు. రాష్ట్రంలో ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయాలని పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరల నేపథ్యంలో కేరళ, తమిళనాడు రాష్ట్రాలలో ఇస్తున్న విధంగా ప్రతి రేషన్ కార్డు పైన 14 రకాల వస్తువులు ఇవ్వాలని సన్న బియ్యం ఇస్తామన్న వాగ్దానాన్ని వెంటనే అమలు చేయాలని కోరారు. గతంలో కూడా సీపీఐ(ఎం) చేసిన పోరాటాల మూలంగానే పేద ప్రజలందరికీ రేషన్ కార్డులను ప్రభుత్వం ఇచ్చిందని అర్హులైన పేద ప్రజలందరికీ రేషన్ కార్డులు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మార్చి 20న జరగనున్న ధర్నాలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

బస్తీ సమస్యలు పరిష్కరించండి

సీపీఐ(ఎం) హైదరాబాద్ సౌత్ జిల్లా కార్యవర్గ సభ్యులు విట్టల్



నవతెలంగాణ-మెహిదీపట్నం/ధూల్‌పేట్

లంగర్ హౌస్ డివిజన్‌లోని పద్మానగర్‌లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని సీపీఐ(ఎం) హైదరాబాద్ సౌత్ జిల్లా కార్యవర్గ సభ్యులు విట్టల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బస్తీలో రోడ్డు నిర్మాణ పనులు నిలిచిపోవడంతో వాహనదారులు, ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని కమ్యూనిటీ హాల్ నిర్మాణం కూడా నిలిచి పోయిందన్నారు. ఈ సందర్భంగా కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మహియుద్దీన్‌ను బస్తీ వాసులతో కలిసి సమస్యలు పరి ష్కరించాలని వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) సభ్యులు నరసింహ, చారి, రాజు, సురేష్, సుధాకర్, గోవింద్, చంద్రకాంత్, దాసు తదితరులున్నారు.

మత రాజకీయాలను బీజేపీ మానుకోవాలి

సోషలిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా యునైటెడ్ తెలంగాణ వ్యవస్థాపకులు పురుషోత్తం



నవతెలంగాణ-ముషీరాబాద్

మత రాజకీయాలను బీజేపీ మానుకోవాలని హిందూ ముస్లిం క్రైస్తవులు ఒక్కటే అనే నినాదంతో ముందుకెళ్లాలని సోషలిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా యునైటెడ్ తెలంగాణ వ్యవస్థాపకులు పురుషోత్తం సూచించారు. ఆదివారం చిక్కడపల్లిలోని బీబీ భవన్ కామ్రేడ్ జయ ప్రకాష్ నారాయణ హల్ లో పార్టీ ముఖ్య నాయకుల సమావేశాన్ని పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి శేఖర్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి వ్యవస్థాపక అధ్యక్షులు బి.పురుషోత్తం హాజరై మాట్లాడుతూ రాబోయే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎలక్షన్‌లో సోషలిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా యునైటెడ్ తెలంగాణ స్టేట్ ఒంటరిగా లేదా కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకొని ఎన్నికల బరిలోకి వెళ్తామన్నారు. దేశంలో బీజేపీ మత రాజకీయాలు మానుకొని భారతదేశంలో నివసిస్తున్నటువంటి హిందూ ముస్లిం క్రైస్తవులు అందరూ సమానులే అంటూ ముందుకు సాగాలన్నారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాలలో బీసీలకు బడ్జెట్‌లో 42 శాతం నిధులు కేటాయించాలని బీసీలకు జనాభా ప్రకారం రిజర్వేషన్‌లు అమలు చేయాలని అందరికీ సమానంగా రాజ్యాంగ ఫలాలు అందినప్పుడే సామాజిక న్యాయం సాధ్యమవుతుందన్నారు. రేషన్‌కార్డు అందించకపోవడం చాలా విడ్డూరమని రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికలు వరకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అమలు జరపకుంటే ధర్నా చౌక్ వద్ద నిరాహార దీక్ష చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు ఏఐడబ్ల్యూటీయు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఝాన్సీ, ఏఐడిడబ్ల్యుఎఫ్ మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షులు బి.సుజాత, ఉపాధ్యక్షులు సంధ్యారాణి రాష్ట్ర కార్యదర్శి ఎం.అరుణ, ఏఐడీఎస్ఎఫ్ అఖిల భారత ప్రగతిశీల విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు బి.భాను ప్రసాద్, పార్టీ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గంధం లక్ష్మి నారాయణ, బాలాపూర్ మండల కార్యదర్శి బి. నవీన్‌కుమార్, నాగేంద్రమ్మ, రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి సిహెచ్.రాజ్, ఆఫీస్ బేరర్ జ్యోతి సూర్యాపేట జిల్లా కార్యదర్శి పి.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఐక్యమత్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు

● కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇందిరా శోభన్



నవతెలంగాణ-ముషీరాబాద్

మహిళలు ఐక్యమత్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చునని కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇందిరా శోభన్ తెలిపారు. ఆదివారం బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో మహిళలు తమ ఆటపాటలతో ఎంతగానో ఆకట్టుకున్నారు. ఆటల పోటీల్లో గెలిచిన మహిళలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ వేడుకలకు నాయకురాలు ఇందిరా శోభన్, వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పటోళ్ల సంగమేశ్వర్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సూర్య శ్రావణి మాశెట్టి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. మహిళలు తలచుకుంటే జరగని పని అంటూ ఏదీ లేదన్నారు ఐక్యమత్యంగా ఉండి ఆర్థిక రాజకీయ ప్రభుత్వ, ప్రయివేట్ రంగాలలో దూసుకుపోవాలన్నారు. మహిళలు సామాజిక స్ఫూర్తితో ముందడుగు వేస్తే యావత్ సమాజం మొత్తం వారి వెంటే ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా రక్షణకు అనేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దినేష్ పాటిల్, కోశాధికారి రాచప్ప, హైదరాబాద్ అధ్యక్షులు శివకుమార్, మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విద్యుల్ లత, కోశాధికారి మార్గపు అశ్విని, తదితర నాయకులు పాల్గొన్నారు.

క్రిమిలేయర్‌ను తొలగించేంత వరకు పోరాడాలి



● బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపీ ఆర్.కృష్ణయ్య

నవతెలంగాణ-ముషీరాబాద్

క్రిమిలేయర్‌ను తొలగించేంతవరకు పెద్ద ఎత్తున పోరాటం చేయాలని రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య పిలుపునిచ్చారు. ఆదివారం సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ఆలిండియా ఆదర్స్ బ్యాక్ వర్డ్ క్లాసెస్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ.. అధికారం ద్వారా మాత్రమే కులాలకు గౌరవం పెరుగుతుందన్నారు. ఇది రాజరిక వ్యవస్థ కాదు ప్రజాస్వామ్య వ్యవస్థ అని దేశంలో రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు. ప్రతి కులానికి ప్రభుత్వంలో ప్రాతినిధ్యం కల్పించాలన్నారు. కేంద్ర ప్రభుత్వంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీల మాదిరిగా బీసీలకు కూడా గ్రాంటులను మంజూరు చేసి సంక్షేమ పథకాలను అమలు చేయాలని కోరారు. మాజీ ఎంపీ వి.హనుమంతరావు మాట్లాడుతూ.. దేశంలో అత్యధిక శాతం ఉన్న బీసీలకు అన్నిరంగాలలో అన్యాయం జరుగుతుందన్నారు. ఓబీసీ రిజర్వేషన్లు పక్కందీగా అమలు చేయాలని కోరారు. కామారెడ్డి బీసీలకు 42శాతం డిక్లరేషన్‌ను తమ ప్రభుత్వం అమలు చేస్తుందని ఆశా భావం వ్యక్తం చేశారు. ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షులు వి.దాన కర్ణాచారి మాట్లాడుతూ.. జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు. ఎం ప్లాయిస్ ఫెడరేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి జి.కరుణా నిధి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. పాండు, రవికుమార్ ముదిరాజ్, రాంరాజు, రామ్మూర్తి, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

హెల్త్ కమిషన్ ఏర్పాటుకు కృషి

● ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

వైద్య హెల్త్ కమిషన్ ఏర్పాటుకు తన వంతు కృషిని అందిస్తానని ఎమ్మెల్సీ కోదండరాం అన్నారు. ఆదివారం ఐఎంఏలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో నకిలీ వైద్యులు ఉందన్న విషయం కాదనలేని సత్యమని, అయితే నియంత్రణకు తాను సిద్ధమేకానీ నిర్మూలన వెంటనే సాధ్యం కాదని దీనికోసం ప్రత్యేక కమిటీ అవసరమన్నారు. వైద్యులు విజ్ఞప్తి చేసిన విధంగా రాష్ట్రంలో విద్యా కమీషన్‌లాగానే హెల్త్ కమీషన్‌ను కూడా తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ఐఎంఎ అధ్యక్షులు డాక్టరు దువ్వూరు ద్వారకానాథరెడ్డి అధ్యక్షతన, సెక్రటరీ డాక్టర్ ఆశోక్, యాక్షన్ కమిటీ చైర్మెన్ డాక్టర్ ఆశోక్‌రెడ్డిల ఆధ్వర్యంలో ప్రజారోగ్యానికి వ్యతిరేకంగా నకిలీ వైద్యం అనే అంశంపై చర్చ జరిగింది. ఈ చర్చలో నకిలీ వైద్యాన్ని అందిస్తున్న క్వాక్స్‌కు తగిన శిక్షణ ఇప్పించి, పారామెడిక్స్ వ్యవస్థలో భాగం చేసి ప్రమాదకర వైద్యం ప్రజలకు అందకుండా చేయడానికి అందరం కృషి చేయాల్సింటుదన్నారు. ప్రతిపాదనపై పెద్ద ఎత్తున వైద్యులంతా సభలో నిరసన వ్యక్తం చేశారు. నకిలీ విత్తనాలు, నకిలీ మందుల్ని ప్రభుత్వం ఏరివేసినట్లుగా నకిలీ వైద్యం చేసే వారిని పట్టణాలు-గ్రామాల్లో ఉన్నవారికి గడువిచ్చి నిర్మూలించేలా చట్టం తీసుకురావాలని డాక్టర్ కోదండరాంను కోరారు. తెలంగాణ రాష్ట్రంలో తక్షణమే ప్రభుత్వం ద్వారా హెల్త్ కమీషన్ ఏర్పాటు చేసేలా అందరూ ఒత్తిడి తీసుకురావాలని వక్తలు ముక్తకంఠంతో ఇండియన్ మెడికల్ అసోసియేషన్, యాంటీ మైక్రోబయల్ రెసిస్టెన్స్ నిపుణులు, యాంటీ క్వాక్స్ కమిటీ, జనవిజ్ఞానవేదికల నాయకులు విజ్ఞప్తి చేశారు. అనంతరం కోదండరామ్‌ను సన్మానించారు ఈ కార్యక్రమంలో తెలంగాణ జూనియర్స్ డాక్టర్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ నాయకులు డాక్టర్ వెంకటేష్. డాక్టర్ మహాలక్ష్మి, డాక్టర్ ప్రభ వైద్యులు పాల్గొన్నారు.

జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బొప్పలి వెంకటేశ్ యాదవ్



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా బొప్పలి వెంకటేశ్ యాదవ్ ఎన్నికయ్యారు. ఆదివారం జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి అధ్యక్షులు, జాతీయ యుద్ధనౌక అవార్డు గ్రహీత మేకల రాములు యాదవ్, కార్యనిర్వాహక అధ్యక్షులు గుడిగే శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా బొప్పలి వెంకటేశ్ యాదవ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. ఈ సందర్భంగా జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు మేకల శ్రీరాములు యాదవ్, ఆర్య నిర్వహణ అధ్యక్షులు గుడిగె శ్రీనివాస్ యాదవ్, బొప్పలి వెంకటేష్ యాదవ్‌కు జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమిస్తూ జారీ చేసిన నియామక పత్రాన్ని ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా బొప్పలి వెంకటే శ్ యాదవ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు గా ఎన్నుకున్న యాదవ కుల బంధువులకు కృతజ్ఞతలు తెలిపారు. తనకు రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పదవీ బాధ్యతలు అప్పగించిన జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు మేకల రాముల యాదవ్, కార్యనిర్వాహక అధ్యక్షులు గుడిగే శ్రీనివాస్ యాదవ్ లకు వెంకటేశ్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు.

బాగ్‌లింగంపల్లి ఎల్ఐజీ క్వార్టర్స్‌లో పేరుకుపోయిన చెత్త దిబ్బలను తొలగించాలి

సీపీఐ (ఎం) ముషీరాబాద్ జోన్ కార్యదర్శి వర్గ సభ్యులు రమేష్



నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ నియోజకవర్గం రాంనగర్ డివిజన్‌లోని బాగ్‌లింగంపల్లి ఎల్ఐజీ కోటర్స్‌లో పేరుకుపోయిన చెత్త దిబ్బలను వెంటనే తొలగించాలని సీపీఐ (ఎం) ముషీరాబాద్ జోన్ కార్యదర్శి వర్గ సభ్యులు రమేష్ డిమాండ్ చేశారు. రాంనగర్ డివిజన్‌లోని స్థానిక సమస్యల పై సీపీఐ (ఎం) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సర్వేలో భాగంగా సుందరయ్య విజ్ఞాన కేంద్రం వెనకాల ఉన్న ఎల్ఐజీ కోటర్స్‌లో స్థానిక సమస్యల పైన సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సర్వేలో సీపీఐ(ఎం) ముషీరాబాద్ జోన్ కార్యదర్శి వర్గ సభ్యులు రమేష్ హాజరై మాట్లాడుతూ రాంనగర్ లోని పలు బస్తీలో డ్రయినేజీ సమస్య తీవ్రంగా ఉందన్నారు. డ్రయినేజీ పైప్ లైన్లు మార్చి చెత్త మట్టి మొత్తం రోడ్ల పైన పడవేశారని పనులు పూర్తయ్యి పదిరోజులు గడుస్తున్న వ్యర్థాలను ఇంతవరకు తొలగించకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. జీహెచ్ఎంసీ అధికారులు నిర్లక్ష్యం వీడి బస్తీల్లో మట్టి కుప్పలు, చెత్తాచెదారాన్ని వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మారి సంవత్సరం గడుస్తున్నా స్థానిక సమస్యలు పరిష్కరించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. ఇండ్లు లేని నిరుపేదలకు వెంటనే డబల్ బెడ్ ఇండ్లు, రేషన్ కార్డులు, మంచి నీటి సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో బస్తీ వాసులందరిని సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో టి.మహేందర్ నాయకులు సైదులు, శంకరయ్య తదితరులున్నారు.

అసంఘటిత కార్మికుల వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి

సీఐటీయూ ట్రాన్స్‌పోర్ట్ రంగ రాష్ట్ర కమిటీ సభ్యులు, సౌత్ జిల్లా కమిటీ కార్యదర్శి ఎల్.కోటయ్య



నవతెలంగాణ-ధూల్‌పేట్

అసంఘటిత కార్మికుల వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని సీఐటీయూ ట్రాన్స్‌పోర్ట్ రంగ రాష్ట్ర కమిటీ సభ్యులు, సౌత్ జిల్లా కమిటీ కార్యదర్శి ఎల్.కోటయ్య డిమాండ్ చేశారు. ఈ నెల 21న, అసంఘటిత రంగంలోని ట్రాన్స్‌పోర్ట్, ఆటో డ్రైవర్లు, హమాలీ వర్కర్లు, భవన నిర్మాణ కార్మికులు, తమ సమస్యల పరిష్కారానికై నిర్వహించనున్న చలో అసెంబ్లీ ఇంద్ర పార్కు మహాధర్నా కర పత్రాన్ని ఆటో కార్మికులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ మధ్యకాలంలో అసంఘటిత రంగ కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయన్నారు. బహిరంగ మార్కెట్‌లో ధరలు పెరుగుతున్న.. ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలు పెరగడంలేదన్నారు. దీనికి తోడు లేబర్ చట్టాలు, లేబర్ కోసం కాకుండా యజమానుల కోసం పనిచేయడం దారుణమని మండిపడ్డారు. కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం, నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చి కార్మికులకు వ్యతిరేకమైనటువంటి ఎన్నో నిర్ణయాలను అందులో పొందుపరిచిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే నరేంద్ర మోడీ ప్రభుత్వం రోజుకూలి రూ.175లు, ఉంటే సరిపోతుందని నిర్ణయించడం కార్మికుల పట్ల నరేంద్ర మోడీకి ఉన్నటువంటి చిత్తశుద్ధిని తెలియజేస్తుందన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి హైదరాబాదు నగరంలో గోషామహల్, బహదూర్‌పుర, ప్రాంతాలలో ఈ మహా ధర్నా కర పత్రాల పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు కనీస వేతనాల చట్టం అమలు చేయాలని అసంఘటిత రంగ కార్మికులకు సమస్యలు పరిష్కరించాలని, ఇందిరాపార్కు వద్ద ధర్నాలు నిర్వహించామన్నారు. కార్మికుల పట్ల నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నాయన్నారు. దీనికి వ్యతిరేకంగా 21న చలో అసెంబ్లీ పేరుతో ఇందిరాపార్కు వద్ద మహాధర్నా ఉంటుందని, అసంఘటిత రంగ కార్యకర్తలు, నాయకులు, కార్మికులు, పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆటో రంగా కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద గ్రీన్ రూఫ్ ఏర్పాటు చేయాలి

● ప్రోగ్రెసివ్ యూత్ లీగ్ పీవైఎల్



నవతెలంగాణ-ముషీరాబాద్

ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద గ్రీన్ రూఫ్ ఏర్పాటు చేయాలని ప్రోగ్రెసివ్ యూత్ లీగ్ (పీవైఎల్) రాష్ట్ర అధ్యక్షులు కె. ఎస్ ప్రదీప్ డిమాండ్ చేశారు. శనివారం విద్యానగర్‌లోని సంఘం రాష్ట్ర కార్యాలయంలో పీవైఎల్ గ్రేటర్ హైదరాబాద్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండ తీవ్రత ఎక్కువ కావడంతో ప్రయాణికులు ఎండలకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. హైదరాబాదులో ట్రాఫిక్ ఎక్కువ ఉండడం వలన ప్రయాణికులు సిగ్నల్స్ వద్ద అధిక సమయం వెచ్చించాల్సి వస్తుంది. దీని వలన మరి ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు వడ దెబ్బకి గురవుతున్నారు. కావున సిగ్నల్స్ వద్ద గ్రీన్ పరదాలు ఏర్పాటు చేయాలన్నారు. మార్చి నెలలోనే 40 డిగ్రీలు పైగా వేడి నమోదవుతుందని, దీనిని పరిగణలోకి తీసుకొని జీహెచ్ఎంసీ అధికారులు నగరంలో అన్ని సిగ్నల్స్ వద్ద గ్రీన్ రూఫ్‌లు ఏర్పాటు చేయాలన్నారు. నగర ప్రజల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకొని ముందస్తుగా గ్రీన్ రూఫ్‌లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పీవైఎల్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్ష కార్యదర్శులు రవికుమార్ బి.ఎస్ కృష్ణ మాట్లాడుతూ గ్రీన్ రూపులతో పాటు చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని రక్షణ చర్యలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పీవైఎల్ గ్రేటర్ హైదరాబాద్ ఉపాధ్యక్షులు కుంబోజి కిరణ్, కొల్లూరు భీమేష్, సహాయ కార్యదర్శులు బంగారి శ్రీనివాస్, మల్లేష్, కోశాధికారి బాలు, నగర సభ్యులు ప్రకాష్, కొల్లూరు శంకర్, ఎస్ రాజులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

తెలంగాణ గంగపుత్ర అడ్వకేట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నూతనంగా హైకోర్టుకు గడప మాధవి లత స్టాండింగ్ కౌన్సిల్ ఫర్ మున్సిపాలిట్స్, వంగళ పూర్ణ శ్రీ స్టాండింగ్ కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఇన్స్టిట్యూట్‌గా పదవీ బాధ్యతలు తీసుకున్న సందర్భంగా వారిని సన్మానించిన ఎమ్మెల్యే ముఠా గోపాల్, బీఆర్ఎస్ యూత్ లీడర్ జయసింహ, గంగపుత్ర అడ్వకేట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పాకా సర్జన్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ భూపతి, జనరల్ సెక్రెటరీ పల్లికొండ అరవింద్, మల్కాజ్గిరి అడ్వకేట్ అసోసియేషన్ వైస్ ప్రసిడెంట్ ఎల్లామోహన్, పూస మల్లేష్, గంగపుత్ర అడ్వకేట్స్ పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

నవతెలంగాణ-ముషీరాబాద్

గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన దోమలగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. దోమలగూడ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. లోయర్ ట్యాంక్ బండ్, కట్ట మైసమ్మ దేవాలయం సమీపంలో ఒక గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిపడి మృతి చెందిన వ్యక్తి సమాచారం కోసం క్షుణ్ణంగా తనిఖీ చేయగా మృతుడి ఆధార్ కార్డు లభించింది. మృతుడి పేరు గహ్వావాడ్ రాకేష్, ఎస్‌ఓ కిషన్ లాల్, వయస్సు (43) సంబంధిత ఆధార్ కార్డు ఆధారంగా మృతుడి చిరునామా కనుక్కొని కుటుంబ సభ్యులను సమాచారం అందించగా వారి కుమారై ఆర్తి తెలిపిన వివరాల ప్రకారం మానసిక కుంగుబాటుతో బాధపడుతున్నారని తెలియజేసిందన్నారు. మృతికి గల కారణాలను పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రభుత్వ హాస్టల్స్,గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలి

● బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపీ ఆర్.కృష్ణయ్య



నవతెలంగాణ-ముషీరాబాద్

ప్రభుత్వ హాస్టల్స్,గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని ప్రభుత్వ భూములను అమ్మకూడదని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపీ ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఆదివారం ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద బీసీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు జీలపల్లి అంజీ, నీల వెంకటేష్ అధ్యక్షతన హాస్టల్ విద్యార్థులతో కలిసి భారీ ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో ఆర్ కృష్ణయ్య హాజరై మాట్లాడుతూ హాస్టల్లో నిర్వాహణలో ప్రభుత్వ నిర్లక్ష్యం మార్చుకోవాలని హెచ్చరించారు. ప్రభుత్వ స్థలాలు ప్రజల ఆస్తులు వీటిని ప్రజా అవసరాలకు పేదలకు ఇండ్లు కట్టడానికి ప్రభుత్వ ఆఫీసులకు హాస్టళ్లు, స్కూళ్లకు నిర్మాణానికి ఉపయోగించాలి అంతేగాని అమ్ముకోవడానికి కాదని ఇప్పుడు అమ్మితే భావితరాలకు ఏమి ఉండదన్నారు. అమ్మడాన్ని ఆపేసి ప్రభుత్వ స్థలాలలో గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలన్నారు. బీసీ విద్యార్థులకు సొంత భవనాలు నిర్మించాలని ఆలోచన ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. మన రాష్ట్రంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 295 హాస్టలు, 320 బీసీ గురుకులాలకు ఒక్క హాస్టల్‌కు కూడా సొంత భవనం లేదన్నారు. విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్ షిప్ రూ. 4వేల కోట్లు తక్షణమే చెల్లించాలని కోరారు. పేద విద్యార్థులను చదువుకు దూరం చేయకూడదన్నారు. ఫీజుల బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థుల చదువుకు ఆటంకం అవుతుందన్నారు. వెంటనే ప్రభుత్వం హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించి విద్యార్థులకు అన్ని వస్తువులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు అనంతయ్య, మల్లేష్ యాదవ్, రవి కుమార్ యాదవ్, మణికంత, నిఖిల్, ఆశిష్ గౌడ్ ,తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ మానవి
www.navatelangana.com
సోమవారం
17 మార్చి 2025
హైదరాబాద్



'శవాలతో వ్యాపారం చేస్తావా' అనేవారు..

గూడూరు సీతామహాలక్ష్మి.. ఓ ఉపాధ్యాయురాలిగా చదువు విలువ తెలిసిన వ్యక్తి. అందుకే పేద పిల్లలను దత్తత తీసుకొని అక్షరాలు దిద్దిస్తున్నారు. చదువుల తల్లి సావిత్రీబాయి ఆశయ బాటలో నడవాలనే కోరికతో సావిత్రీబాయి పూలే ఎడ్యుకేషనల్ ట్రస్టు ఏర్పాటు చేశారు. అంతే కాదు శరీర అవయవదాన సంఘానికి వ్యవస్థాపక అధ్యక్షురాలిగా కూడా ఉన్నారు. ఇలా సుమారు 30 ఏండ్ల నుంచి సమాజం కోసం అంకితమై అలుపెరుగక శ్రమిస్తున్న ఆ నిత్య శ్రామికురాలి స్ఫూర్తిదాయ జీవిత పరిచయం నేటి మానవిలో...

సీతామహాలక్ష్మి పశ్చిమగోదావరి జిల్లాలోని భీమవరం దగ్గరి ఉండి గ్రామంలో పుట్టారు. అక్కడే ప్రాథమిక విద్య పూర్తి చేశారు. తల్లి చంద్రకాంతమ్మ, తండ్రి అర్జునుడు. ఈయన పాఠశాల ఉపాధ్యాయుడు. సీతామహాలక్ష్మి హైస్కూల్ విద్య కోసం ఏడు కిలోమీటర్లు నడిచి వెళ్లేవారు. ఆ పాఠశాలకు కలిదిండి రాఘవరాజు హెడ్ మాస్టర్. ఆయన వామపక్షవాది. యూటీఎఫ్‌లో పని చేసేవారు. ఈమె తల్లిదండ్రులు కూడా వామపక్ష భావజాలం కలిగినే వారే. ఉభయ కమ్యూనిస్టు పార్టీలో విశేషమైన సేవలు అందించారు. తండ్రి ఈమెను చిన్నప్పుడు విద్యార్థి సంఘ మహాసభలకు తీసుకెళ్లేవారు. అలాగే సీతామహాలక్ష్మి తాతయ్య(అమ్మ తండ్రి) ఇంటికి కమ్యూనిస్టు పార్టీ నాయకులు వస్తుండేవారు. చర్చలు బాగా జరుగుతుండేవి. వాటిని వింటూ పెరిగారు. ఆమె తల్లి పాటలు బాగా పాడేవారు. అలాగే నాటకాలు వేసే వారు, బుర్రకథలు కూడా చెప్పేవారు. బాల భటులు సంఘంలో నాయకురాలిగా ఉన్నారు. అలా ఇంట్లో, పాఠశాలలో అందరూ కమ్యూనిస్టు, అభ్యుదయ భావాలు కలిగిన వారే. అలా ఆమెకూ అవే భావాలు వచ్చాయి.

హేతువాద లక్ష్మిగా...

పదోతరగతి తర్వాత సీతామహాలక్ష్మి ఇంటర్ పూర్తి చేశారు. హెడ్ మాస్టర్ ప్రభావంతో స్కూల్లో ఉన్నప్పుడే హేతువాదిగా మారారు. శాస్త్రీయంగా ఆలోచించడం నేర్చుకున్నారు. మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా పని చేయడం అప్పుడే మొదలుపెట్టాను. ఆయన ఇచ్చిన స్ఫూర్తితో తన పాఠశాల విద్యార్థులతో కలిసి అప్పట్లో ప్రజలను మోసం చేస్తున్న దేవుడమ్మా అనే ఆమె ఆశ్రమాన్ని తీసిపడేశారు. మాష్టారు ప్రభావంతో అమ్మ నవల తొమ్మిదో తరగతిలోనే చదివారు. మాస్టార్‌కి సొంత లైబ్రరీ ఉండేది. వాళ్ల ఇంటికి వెళ్లి పుస్తకాలు బాగా చదివేవారు. అక్కడే ఆమె అభ్యుదయ సాహిత్యం చాలా వరకు అధ్యయనం చేశారు.

ఉద్యమ జీవితం

ఇంటర్ తర్వాత ఆమె డాక్టర్ కావాలనుకున్నారు. కానీ ఆర్థిక సమస్యల వల్ల టీచర్ ట్రైనింగ్ చేశారు. 1983 డీఎస్సీ ద్వారా తను చదువుకున్న పాఠశాలకే టీచర్‌గా వెళ్లారు. అలా 19 ఏండ్లకే ఉద్యోగం సంపాదించారు. టీచర్‌గా 1989లో పశ్చిమగోదావరి జిల్లా హేతువాద సంఘం ప్రధాన కార్యదర్శిగా వుండి ఎన్నో కార్యక్రమాలు చేశారు. సైన్స్‌ను అభివృద్ధి చేయడం కోసం ఎన్నో ఉద్యమాలు చేశారు. పని చేసిన ప్రతి పాఠశాలలో పిల్లలకు సాహిత్యం, సైన్స్, సామాజిక సేవ పట్ల అవగాహన కల్పించేవారు. కారంచేడులో దళితులపై జరిగిన మారణకాండపై కూడా గళమెత్తారు. పెండ్లి తర్వాత భర్త ఉద్యోగరీత్యా వైజాగ్‌కు బదిలీ చేయించుకొని వెళ్లారు. అక్కడ కూడా సామాజిక ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొనేవారు. పేద పిల్లలకు విద్య అందించడం కోసం 2003లో సావిత్రీబాయి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి వందల మంది పిల్లలకు విద్యాదానం చేస్తున్నారు.

అక్షర యజ్ఞం

వీరికి ఇద్దరు పిల్లలు. అమ్మాయి మెడిసెన్ చేసి అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా చేస్తుంది. అబ్బాయి బ్యాంక్ మేనేజర్. ఇటు సామాజిక కార్యక్రమాలు, ఇటు స్కూలు కాస్త ఇబ్బంది అయ్యేది. దాంతో పిల్లలు 'నీకు ఏది ఆసక్తి ఉంటే అదే చెయ్యి, నీకు సామాజిక సేవంటే ఇష్టం కాబట్టి ఉద్యోగం మానేసి అదే చెయ్యి, నీకు మేము సపోర్ట్ చేస్తాం' అన్నారు. పిల్లలిచ్చిన ధైర్యంతో ఉద్యోగానికి వీఆర్ఎస్ ఇచ్చి సమాజ సేవకే అంకితమయ్యారు. ఇప్పటి వరకు సుమారు 450 మంది పిల్లలను దత్తత తీసుకొని చదివించారు. ఇలా ఆనాడు సావిత్రీ బాయి ప్రారంభించిన అక్షర యజ్ఞాన్ని ఈమె కొనసాగిస్తున్నారు.

చలించిపోయారు

2000లో ఆమె కిడ్నీ సమస్యతో ఆస్పత్రిలో చేరినప్పుడు అక్కడ కిడ్నీ ఫెయిల్ అయ్యి చనిపోయిన ఓ బాబును చూసి చలించిపోయారు. అప్పుడే అవయవదానం ఎంత అవసరమో అర్థం చేసుకున్నారు. వెంటనే శరీర అవయవదాన ఉద్యమాన్ని ప్రారంభించారు. మొదట తనూ, తన తండ్రితో ప్రారంభమైన ఆ ఉద్యమంలో ఇప్పుడు అరవై వేల మంది భాగస్వాములయ్యారు. దీని కోసం 30 మంది సభ్యులు వాలెంటీర్‌గా పని చేస్తున్నారు. అయితే దాతల నుండి అవయవాలు తీసుకోవాలంటే అది ప్రభుత్వం ద్వారానే సాధ్యం. దీనికోసం కేంద్రం ఎప్పుడో తెచ్చిన జీఓను రాష్ట్రాల్లోనూ అమలు చేసేలా పోరాటం చేసి విజయం సాధించారు. అలా 2008లో శరీర అవయవదాన సంఘం ఏర్పాటు చేశారు.

తిడుతూ ఉత్తరాలు రాసేవారు



'మరణించినా జీవించండి మా స్లోగన్. దీన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ఎంతో పోరాటం చేశాం. మొదట్లో ప్రజలకు అర్థం కాలేదు. తర్వాత అర్థం చేసుకున్నారు. ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాల్లోనే చేస్తున్నాం. దేశం మొత్తం జరగాలని నా కల. దీని కోసం నా తర్వాతి తరాన్ని తయారు చేస్తున్నాను. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్‌లో ఈ ప్రయత్నం జరుగుతుంది. అలాగే శరీరాన్ని దానం చేసిన వారు అనాథలుగా వెళ్లిపోతున్నారు. వారికి ప్రభుత్వ లాంఛనాలతో దహనసంస్కారాలు చేయాలని కోరాము. దానికి సానుకూలంగా స్పందించి ఆంధ్రాలో జీఓ పాస్ చేశారు. మొదట్లో నన్ను చూసి పారిపోయేవారు. తిడుతూ ఉత్తరాలు కూడా రాశారు. శవాలతో వ్యాపారం చేస్తావా అనేవారు. వీరందరికీ అవగాహన కల్పించడం కోసం వందల సమావేశాలు, సదస్సులు పెట్టాము. ఇప్పుడిప్పుడే కాస్త మార్పు వస్తుంది. ఒక మనిషి చనిపోతూ 18 మందికి ప్రాణం పోయవచ్చు' అన్నారు సీతామహాలక్ష్మి

చదువుకుంటూనే...



చదువు నేర్చుకున్న బిడ్డకు సమాజంలో స్వతంత్రంగా బతికే అవకాశం ఉంటుంది. తమపై జరిగే అణిచివేత, దోపిడిని అర్థం చేసుకోగలుగుతారు. శాస్త్రీయంగా ఆలోచించగలుగుతారు. ప్రశ్నించేతత్వం, అణిచివేతను ఎదుర్కోగలిగే శక్తి వస్తుంది. అందుకే చదువుకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నాను. పేద పిల్లలు చాలా మంది మధ్యలోనే చదువు మానేస్తున్నారు. ఒక ఉపాధ్యాయురాలిగా చదువు ప్రాధాన్యం తెలుసు. అందుకే విద్యాదానం చేస్తున్నాను. దీని కోసం చాలామంది నాకు సహకారం అందిస్తున్నా రు' అంటూ ఆమె ఆనందంగా పంచుకున్నారు.

\- సలీమ

ఫొటోలు : నరహరి

సమాజాన్ని తెలుసుకో..?

అమ్మ లేఖ



వేణు గీతికకు ప్రేమతో...

ఎలా ఉన్నావు? ఉద్యోగంతో బాగా జీజీగా ఉండి వుంటావు. ఇంతకు ముందు నేను రాసిన ఉత్తరాలు చదివి ఉంటావని ఆశిస్తున్నాను. ఈ రోజు నీకు సమాజం గురించి చెప్తా. ఎందుకంటే సమాజం పట్ల నీ బాధ్యత ఏమిటో కూడా నువ్వు తెలుసుకోవాలి. అందరిలో మంచి పేరు తెచుకున్నప్పుడు ఈ సమాజమే నిన్ను మెచ్చుకునేది. మనం ఉండే సమాజంలో భిన్న సంస్కృతులు, భిన్న మనస్తత్వాలు ఉన్న వాళ్ళు, అలాగే మంచి, చెడు కూడా ఉంటాయి.

భిన్న మనస్తత్వాలు కలిగిన మనుషులతో కలిసి మాట్లాడినప్పుడు, రక రకాల అభిప్రాయాలు, ఆలోచనలు తెలుసుకునే అవకాశం కూడా నీకు కలుగుతుంది. మరి వీరంతా సమాజంలోని వారే కదా! అపుడే కదా నీకు తెలిసేది భిన్న మనస్తతత్వాలు ఉన్న వారితో ఎలా మెలాగాలో!

అలాగే చెడు అంటే ఏమిటి? ఎటువంటి వాటిని సమాజం చెడుగా పరిగణిస్తుంది, వాటికి దూరంగా ఎలా ఉండాలి అనేది కూడా నేర్చుకునేది సమాజం నుంచే. చాలా మంది ఈ సమాజం నాకేమి ఇచ్చింది అని అంటూ వుంటారు. కానీ ఈ సమాజం నుండే మనం ఎలా బతకలో, ఎలా మాట్లాడాలో, ఎలా ప్రవర్తించాలో నేర్చుకుంటాం. భిన్న సంస్కృతులు తెలుసుకుంటాం. ఆహారం, ఆహార్యం, కట్టు, బొట్టు అన్నీ కూడా నేర్చుకునేది సమాజం నుంచే.

నీ గురించి చెప్పగలిగేది సమాజమే. నువ్వు చేసే పనులను గుర్తించి మంచి అయితే మంచి, చెడు అయితే చెడు చెప్పేది సమాజమే. ఇన్ని నేర్చుకుంటున్నప్పుడు సమాజం కొరకు మన వంతుగా ఏదైనా చేయడం మన బాధ్యత. మంచిని పెంచడానికి నీ వంతుగా కృషి చేయాలి నాన్న. ఇక ఉంటాను...



ప్రేమతో అమ్మ
\- పాలపర్తి సంధ్యారాణి

విమర్శలను స్వాగతిస్తా

న్యూఢిల్లీ: విమర్శ అనేది ప్రజాస్వామ్యానికి ఆత్మ వంటిదని ప్రధాని మోడీ పేర్కొన్నారు. తాను విమర్శలను స్వాగతిస్తానని, అవి మరింత నిర్మాణాత్మకంగా ఉండాలన్నారు. అమెరికాకు చెందిన కృత్రిమ మేధ పరిశోధకుడు లెక్స్‌ఫ్రిడ్‌మ్యాన్ పాడ్‌కాస్ట్‌లో మోడీ పలు అంశాలపై మాట్లాడారు.

నా ప్రమాణస్వీకారోత్సవానికి పాకిస్థాన్‌ను ఆహ్వానించా. కానీ, శాంతి కోసం ప్రయత్నం చేసినప్పుడల్లా శతృత్వం, ద్రోహమే ఎదురైంది. ద్వైపాక్షిక సంబంధాలను మెరుగుపరిచేందుకు ఇస్లామాబాద్ నాయకత్వంపైనే ఆధారపడి ఉంటుంది. విమర్శలను స్వాగతిస్తా. అది ప్రజాస్వామ్యం ఆత్మ అని నా విశ్వాసం. అని చెప్పారు. "నా శక్తి పేరులో లేదు. 140 కోట్ల మంది భారతీయుల మద్దతు, దేశ సంస్కృతి, వారసత్వంలోనే ఉంది. నేను ప్రపంచ నేతలతో చేయి కలిపినప్పుడు.. అది మోడీ చేస్తున్నది కాదు. 140 కోట్ల మంది భారతీయులు చేస్తున్నట్లే. శాంతి గురించి మేం మాట్లాడినప్పుడు.. ప్రపంచం మా మాట వింటుంది. ఎందుకంటే గౌతమ బుద్ధుడు, మహాత్మా గాంధీ జన్మించిన నేల ఇది.అని వివరించారు. నా బాల్యమంతా పేదరికంలోనే గడిచింది. నా తెల్ల బూట్లను మెరిపించేందుకు పాఠశాలలో వాడి పడేసిన సుద్ద ముక్కలను సేకరించి తెచ్చుకునేవాడిని. ఓ గొప్ప సత్కార్యం కోసం ఉన్నత శక్తి నన్ను ఇక్కడకు పంపించింది. నేను ఒంటరిని కాదు. నన్ను ఇక్కడికి పంపించిన వారే నాకు తోడుగా ఎల్లప్పుడూ ఉంటారు. అని తెలిపారు.

ఆర్ఎస్ఎస్ నుంచి విలువలు నేర్చుకున్నా

మా నాన్న టీ దుకాణానికి వచ్చే వారిని చూసి నేనెంతో నేర్చుకున్నా. వాటినే నా ప్రజా జీవితంలో అమలు చేస్తున్నా. దేశమే ప్రధానమని ఆర్ఎస్ఎస్ బోధిస్తుంది. మానవ సేవే మాధవ సేవ. ఆ గొప్ప సంస్థ నుంచి ఎన్నో విలువలను నేర్చుకున్నా" అని ప్రధాని పేర్కొన్నారు.

జారుకుంటున్నారు

(మొదటిపేజీ తరువాయి)

పెట్టుబడులను భారీగా తరలించుకుపోతున్నారు. మార్చి నెల తొలి పక్షంలో ఈక్విటీ మార్కెట్ల నుంచి రూ.30,015 కోట్ల ఎఫ్ఐఐలు వెనక్కి వెళ్లిపోయాయి. ఇంతక్రితం ఫిబ్రవరిలో రూ.34,574 కోట్లు, జనవరిలో రూ.78,028 కోట్ల చొప్పున ఎఫ్ఐఐలు తరలిపోయాయి. 2025లో ఇప్పటి వరకు ఏకంగా రూ.1.42 లక్షల కోట్లు (16.5 బిలియన్ డాలర్లు) ఎఫ్ఐఐలు వెళ్లిపోయాయి. వరుసగా 14 వారంలోనూ నికరంగా పెట్టుబడులు తరలిపోవడం గమనార్హం. 2024లో నికరంగా రూ.427 కోట్లు, 2023లో రూ.1.71 లక్షల కోట్ల నికర ఎఫ్ఐఐ పెట్టుబడులు నమోదయ్యాయి.

దేశీయ ఈక్విటీ మార్కెట్లపై విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు ఆందోళనలో ఉన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పదవీ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఈ ఆందోళన తీవ్రస్థాయికి చేరుకుంది. దీంతో దేశీయ ఈక్విటీ మార్కెట్ల నుంచి భారీగా తమ పెట్టుబడులను తరలించుకుపోతున్నారు. అమెరికా ఆర్థిక వ్యవస్థ మరోసారి మాంద్యంలోకి జారుకుంటున్నట్లు వస్తోన్న రిపోర్టులతో ఎఫ్ఐఐలు తమ పెట్టుబడులను సురక్షితమైన బంగారం వైపు మళ్లిస్తున్నారు. దీనికి తోడు ఆటోమొబైల్, ఐటి రంగ షేర్లు తీవ్ర ఒత్తిడికి గురికావడం కూడా ఎఫ్ఐఐలు వెనక్కి తీసుకోవడానికి ప్రధాన కారణమని రెలిగేర్ బ్రోకింగ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ అజిత్ మిశ్రా తెలిపారు. బ్యాంకింగ్ రంగ సూచీ తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటుందన్నారు. దీంతో పాటు రియల్టీ, ఆటో, లోహ సూచీలు కూడా పతనం చెందడం వారి ఆందోళనను తీవ్రతరం చేస్తోందన్నారు. డాలర్‌తో రూపాయి విలువ దారుణంగా పడిపోవడమూ దలాల్ స్ట్రీట్‌పై ప్రతికూల ప్రభావం చూపుతోంది. మరోవైపు ఎఫ్ఐఐలను చైనా భారీగా ఆకర్షిస్తోంది. ఆ దేశం ఆర్థిక వ్యవస్థను మరింత వేగంగా అభివృద్ధి చేసుకునేలా ఇటీవల తీసుకున్న విధాన నిర్ణయాలతో విదేశీ పెట్టుబడులు అక్కడికి తరలిపోతున్నాయి. గతేడాదితో పోల్చితే హాంగ్‌సెంగ్ సూచీ ఏకంగా 24 శాతం మేర పెరిగింది.

ఈ వారమూ అప్రమత్తతే..!

ప్రస్తుత వారంలోనూ దేశీయ స్టాక్ మార్కెట్లలో అప్రమత్తత కొనసాగవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. డొనాల్డ్ ట్రంప్ అనిశ్చితి విధానాలు ప్రపంచ మార్కెట్లలో ప్రతికూలతలు కొనసాగేలా చేయనున్నాయని హెచ్చరిస్తున్నారు. వరుసగా 14 వారంలోనూ సెన్సెక్స్, నిఫ్టీలు నష్టాలు చవి చూసిన వేళ రిటైల్ మదుపర్లు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. ముఖ్యంగా ఐటి, వాహన షేర్లు బలహీనంగా కొనసాగే అవకాశాలున్నాయని భావిస్తున్నారు.

యెమన్‌పై అమెరికా వైమానిక దాడులు

(మొదటిపేజీ తరువాయి)

చెప్పారు. గతంలో హైతీలు అలాంటివి ఎన్నడూ చూసి ఉండరని కూడా అన్నారు. ధైర్య సాహసాలు ప్రదర్శిస్తున్న మా దళాలు ఉగ్రవాద స్థావరాలపై వైమానిక దాడులు జరుపుతున్నాయి. ఉగ్రవాద నేతలు, వారి క్షిపణి రక్షణ వ్యవస్థలే లక్ష్యంగా దాడులు కొనసాగుతున్నాయి. అమెరికా నౌకలను, వైమానిక, నావికాదళ ఆస్తులను రక్షించుకోవడానికి ఈ దాడులు చేస్తున్నాం. నౌకాయానానికి స్వేచ్ఛ కల్పించడమే మా ఉద్దేశం' అని ట్రంప్ సోషల్ మీడియా పోస్టులో వివరించారు. ప్రపంచ నౌకా మార్గాలలో సురక్షితంగా, స్వేచ్ఛగా ప్రయాణించేందుకు అమెరికా వాణిజ్య నౌకలను ఏ ఉగ్రవాద శక్తి అడ్డుకోకూడదని ట్రంప్ చెప్పారు. హైతీ రెబల్స్‌కు మద్దతు ఇవ్వవద్దని ఆయన ఇరాన్‌ను హెచ్చరించారు. అమెరికాకు ముప్పు కలిగిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని అన్నారు. జరిగే దానికి మీరే బాధ్యత వహించాల్సి ఉంటుందని చెప్పారు. కాగా దాడులపై హైతీ రెబల్స్ తీవ్రంగా స్పందించారు. ప్రతీకార దాడులు తప్పవని, అందుకు తమ దళాలు సిద్ధంగా ఉన్నాయని హెచ్చరించారు. అమెరికా దాడులను 'యుద్ధ నేరం'గా అభివర్ణించారు. అమెరికా చర్యను ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరఘ్చి ఖండించారు. తన విదేశాంగ విధానాన్ని శాసించే అధికారం అమెరికాకు లేదని స్పష్టం చేశారు. అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించి అమెరికా దాడులు చేస్తోందని ఆరోపించారు.

హైతీ రెబల్స్ అధీనంలోని రాజధాని సన్నా పైన, సాదా, అల్‌బైదా, రాదా ప్రాంతాల పైన అమెరికా వైమానిక దాడులు కొనసాగుతున్నాయి. ఈ దాడుల్లో 31 మంది చనిపోయారని, వంద మందికి పైగా గాయపడ్డారని హైతీ రెబల్స్‌కు చెందిన ఆరోగ్య శాఖ ఆదివారం తెలిపింది. మృతులు, క్షతగాత్రుల్లో ఎక్కువ మంది చిన్నారులు, మహిళలు ఉన్నారని మంత్రిత్వ శాఖ ప్రతినిధి అనిల్ అల్-అస్‌బాహీ చెప్పారు. కాగా వైమానిక దాడులతో యెమన్ ప్రజలు భయాందోళనలకు లోనవుతున్నారు. ముస్లింలకు పవిత్ర మాసమైన రంజాన్ నెలలో శనివారం రాత్రి భోజన సమయంలో రాజధాని సన్నాలో భారీ పేలుడు శబ్దాలు వినిపించాయని, భూకంపం వచ్చినట్లుగా ఇండ్లు కంపించాయని స్థానికులు తెలిపారు. తాను పది సంవత్సరాలుగా సన్నాలో నివసిస్తున్నానని, గతంలో ఇలా ఎన్నడూ జరగలేదని అహ్మద్ అనే వ్యక్తి భయంతో చెప్పాడు. జనవరిలో ట్రంప్ అమెరికా అధ్యక్షుడు అయిన తర్వాత మధ్యప్రాచ్యంలో అమెరికా విస్తృత దాడులకు దిగడం ఇదే మొదటిసారి. అణు చర్చలకు సంబంధించి ఇరాన్‌పై ఒత్తిడి తేవడానికి ఆ దేశంపై ట్రంప్ మరిన్ని ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే.

ఇంకెప్పుడు?



(మొదటిపేజీ తరువాయి)

అన్నారు. 18వ లోక్‌సభ తొలి సమావేశంలోనే లోక్‌సభ స్పీకర్ ఎన్నిక విషయంలో ఎన్‌డీఏ, ప్రతిపక్షాల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. స్వతంత్ర భారతదేశ చరిత్రలో నాలుగోసారి, దాదాపు 50 ఏండ్లలో మొదటిసారిగా స్పీకర్ పదవికి పోటీ జరిగింది. డిప్యూటీ స్పీకర్ పదవి విషయంలో ప్రతిపక్షం, ప్రభుత్వం ఏకాభిప్రాయానికి రావడంలో విఫలమవ్వడంతో స్పీకర్ పదవికి పోటీ అనివార్యమైంది. స్పీకర్లను ఎక్కువగా ఏకాభిప్రాయంతోనే ఎంపిక చేసినప్పటికీ, మోడీ ప్రభుత్వం డిప్యూటీ స్పీకర్ పదవిని ప్రతిపక్షానికి ఇవ్వడానికి నిరాకరించడంతో తమ అభ్యర్థిని నిలబెట్టాల్సి వచ్చిందని ప్రతిపక్షాలు స్పష్టం చేశాయి.డిప్యూటీ స్పీకర్ ఎన్నిక రాజ్యాంగంలో తప్పనిసరి నిబంధన అని రాజ్యాంగ నిపుణుడు పిడిటి ఆచారి అన్నారు. "అలా చేయకపోతే, అది ఆర్టికల్ 93ను ఉల్లంఘించడమే అవుతుంది. డిప్యూటీ స్పీకర్.. ప్రయివేట్ సభ్యుల బిల్లు, పార్లమెంటు హౌస్ బడ్జెట్ కమిటీ వంటి కమిటీలకు అధ్యక్షత వహిస్తారు" అని ఆయన తెలిపారు. రూల్ 8 ప్రకారం డిప్యూటీ స్పీకర్ పదవికి ఎన్నిక "స్పీకర్ నిర్ణయించే తేదీన జరగాలి" అని చెప్పారు. డిప్యూటీ స్పీకర్ పేరును ప్రతిపాదిస్తూ ఒక తీర్మానం ప్రవేశపెట్టిన తర్వాత ఆయన ఎన్నికవుతారు. లోక్‌సభలోని విధాన నిబంధనలు, కార్యకలాపాల ప్రవర్తనా నియమాల ప్రకారం డిప్యూటీ స్పీకర్ సభకు అధ్యక్షత వహించినప్పుడు స్పీకర్‌తో సమానమైన అధికారాలను పొందుతారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 180 ప్రకారం డిప్యూటీ స్పీకర్.. స్పీకర్ కుర్చీ ఖాళీగా ఉన్నప్పుడు స్పీకర్ విధులను నిర్వహించే అధికారం కలిగి ఉంటారు. ప్రస్తుతం, స్పీకర్ లేనప్పుడు సభ సమావేశాలకు చైర్‌పర్సన్‌ల ప్యానెల్ అధ్యక్షత వహిస్తుంది. 10 మంది ఎంపీల ప్యానెల్‌ను గత జులైలో స్పీకర్ నియమించారు. అయితే, 16వ లోక్‌సభలో ప్రధాని మోడీ మొదటి పదవీకాలంలో ఆ పదవిని అన్నాడీఎంకేకి చెందిన ఎం.తంబిదురై నిర్వహించారు. యూపీఏ-1 హయాంలో అప్పటి బీజేపీ మిత్రపక్షమైన అకాలీదళ్ నాయకుడు చరణ్‌జీత్ సింగ్ అత్వాల్ డిప్యూటీ స్పీకర్ పదవిని నిర్వహించారు. యూపీఏ-2 హయాంలో బీజేపీకి చెందిన కరియా ముండా డిప్యూటీ స్పీకర్ పదవిని నిర్వహించారు.

ఇచ్చే జీతంలో పావొంతు కట్

(మొదటిపేజీ తరువాయి)

వాచ్‌మెన్లు, వంట మనుషులు, కామెటీలు పని చేస్తున్నారు. ఔట్ సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా 10 ఏండ్ల కిందట నియామకమైన కార్మికులు తక్కువ వేతనాలకే పని చేస్తూ వస్తున్నారు. సాంఘిక సంక్షేమ హాస్టల్స్, కళాశాలల్లో ఖాళీలను బట్టి కార్మికుల్ని పనుల్లో పెట్టుకున్నారు. వీరితో రెగ్యులర్ సిబ్బంది కంటే ఎక్కువ పని చేయించుకుంటున్నారు. సంగారెడ్డి జిల్లాలో 86 మంది కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సాంఘిక సంక్షేమ హాస్టల్స్‌లో 2500 మంది వరకు కార్మికులు ఉన్నారు.

9 నెలలుగా వేతనాల్లేవు

సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్‌ల్లో పని చేస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికులకు 9 నెలలుగా జీతాలివ్వడం లేదు. కార్మికులను నియామకం చేసిన సదరు కాంట్రాక్టు ఏజెన్సీ నుంచి నెల నెలా జీతాలు చెల్లించాలి. అయితే సదరు సంస్థ కార్మికులతో పని చేయిస్తోంది తప్ప వేతనాలు చెల్లించడం లేదు. ఒకటి రెండు నెలల వరకు సర్దుకుపోయి పని చేసే కార్మికుల్ని మరింత ఇబ్బందులకు గురి చేస్తూ జీతాలివ్వడమే ఆపేశారు. నెలా నెలా కష్టం చేసిన సొమ్ము చేతికందకపోయే సరికి కుటుంబ పోషణ కోసం కార్మికులు అప్పులు చేస్తున్నారు. హాస్టల్స్, కళాశాలల్లో పని చేస్తున్న కార్మికుల్లో 100 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ సామాజిక తరగతుల వారే. జీతాలివ్వకపో వడంతో పేద కార్మికులు పస్తులుండి డ్యూటీ చేస్తున్నారు.

శ్రమ దోపిడీ

కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికుల్ని ఏజెన్సీ సంస్థ శ్రమ దోపిడీ చేస్తోంది. ఔట్ సోర్సింగ్ కార్మికులకు నెలకు రూ.19300 వేతనం చెల్లిస్తామని నియామక సమయంలో చెప్పారు. ఇచ్చేది మాత్రం రూ.13400. ఒక్కో కార్మికుడి నుంచి రూ.6 వేల వరకు కోత విధిస్తున్నారు. పీఎఫ్ పేరిట రూ.2350, మరో పేరు చెప్పి రూ.3550 చొప్పున మొత్తం రూ.5900 కార్మికుల వేతనాల్లోంచి కోత పెడుతున్నారు. అదే విధంగా కళాశాల హాస్టల్స్‌లో పని చేస్తున్న కార్మికులకు రూ.9300 వేతనం ఇవ్వాల్సి ఉండగా రూ.7000 మాత్రమే చెల్లిస్తున్నారు. కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని ట్రేడ్ యూనియన్స్ పోరాడుతుండగా ఇవ్వాల్సిన వేతనాల్ని కూడా చెల్లించడం లేదు. కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ వంటి సదుపాయాల కోసం జీతాల్లోంచి కోత పెడుతున్న డబ్బుల్ని వారి ఖాతాల్లో చెల్లించకుండా మోసం చేస్తున్న పరిస్థితి కూడా ఉంది. పదేండ్లకు పైగా పని చేస్తున్న కార్మికులకు ఉద్యోగ భద్రత కూడా లేదు.

కార్మికులకు రూ.26 వేల కనీస వేతనమివ్వాలి : అతిమేల మాణిక్, కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు

(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వం జోక్యం చేసుకోవాలి. సాంఘిక సంక్షేమ శాఖ అధికరులు సదరు కాంట్రాక్టు సంస్థపై చర్యలు తీసుకుని కార్మికులకు రావాల్సిన వేతనాలు అందేలా చూడాలి. వేతనాల్లో కోత పెట్టకుండా చర్యలు తీసుకోవాలి. కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి, పీఎఫ్, ఈఎస్ఐ సదుపాయం కల్పించాలి. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తాం.

ఎట్టకేలకు..

వాషింగ్టన్ : సునీతా విలియమ్స్, మరో వ్యోమగామి బచ్ విల్మోర్ స్థానంలో వెళ్లిన నలుగురు వ్యోమగాములు ఐఎస్ఎస్‌కు చేరుకున్నారు. అక్కడ సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్‌తో ఆన్ మెక్‌క్లెయిన్, నికోల్ అయర్స్, టకుయా ఒనిషి, కిరిల్ పెస్కోవ్‌లు కలిశారు. సునీత, విల్మోర్‌లు వారందరికీ స్వాగతం పలికారు. దీనికి సంబంధించిన వీడియోను నాసా విడుదల చేసింది. సునీత, బుచ్ విల్మోర్‌ను తిరిగి తీసుకురావడానికి నాసా-స్పేస్‌ఎక్స్‌లు ప్రయోగించిన క్రూ-10 మిషన్ ఆదివారం ఉదయం ఐఎస్-ఎస్‌తో విజయవంతంగా అనుసంధానమైంది. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో ఉండిపోయిన భారత సంతతి వ్యోమగామి సునీత విలియమ్స్‌ని తిరిగి భూమిపైకి తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతోన్న విషయం తెలిసిందే. సునీతతో పాటు మరో వ్యోమగామి బచ్ విల్‌మోర్ త్వరలోనే తిరిగి భూమ్మీద అడుగుపెట్టనున్నారు. వీరిని తీసుకొచ్చేందుకు నలుగురు వ్యోమగాములతో కూడిన ఫాల్కన్ 9 రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. నాసా-స్పేస్‌ఎక్స్ చేపట్టిన 'క్రూ-10' మిషన్‌లో భాగంగా భారత కాలమానం ప్రకారం శనివారం తెల్లవారు జామున 4.33 గంటలకు కెన్నడీ స్పేస్ సెంటర్ నుంచి ఫాల్కన్ 9 రాకెట్ నింగిలోకి ఎగిరింది. రాకెట్‌కు అమర్చిన అంతరిక్ష నౌక ఐఎస్ఎస్ లోని ఎయిర్‌లాక్‌కు అనుసంధానం చేస్తారు. ఒకసారి ఎయిర్‌లాక్‌లో డాక్ అయితే లోపల ఉన్న వాతావరణం బయటకు రాదు. దీని తర్వాత అన్ని భద్రతా తనిఖీలను పూర్తి చేసిన తర్వాత, వ్యోమగాముల కోసం అంతరిక్ష నౌక తలుపులు తెరుచుకుంటాయి.

ఈ సమయంలో వ్యోమగాములు తమ స్పేస్ సూటల్‌ను ధరించి అంతరిక్ష నౌక లోపలికి వెళ్తారు. డాక్ చేసిన అంతరిక్ష నౌకను ఐఎస్ఎస్ నుంచి వేరు చేసి, థ్రస్టర్‌లు (చిన్న జెట్ ఇంజన్లు) ఉపయోగించి నియంత్రించి, దాని నిర్దేశిత గమ్యంలోకి ప్రవేశపెడతారు. ఇలా వ్యోమగాములు భూమిపై నుంచి అంతరిక్షంలోకి వెళ్లిన అంతరిక్ష నౌకలోకి ప్రవేశిస్తారు. ఇక్కడి నుంచి వ్యోమగాములు తిరిగి భూమిపైకి చేరుకునే ప్రక్రియ మొదలవుతుంది.

అంతరిక్ష నౌక భూమికి తిరిగి రావడానికి సుదీర్ఘ ప్రక్రియను అనుసరించాల్సి ఉంటుంది. ఇందుకోసం అంతరిక్ష నౌకను సరైన పథంలోకి తీసుకువచ్చి నెమ్మదిగా భూమి వాతావరణంలోకి తీసుకువస్తారు. వాతావరణంలోకి ప్రవేశించేటప్పుడు ఉత్పన్నమయ్యే వేడి, మంటల నుంచి అంతరిక్ష నౌకను, ప్రయాణీకులను రక్షించడానికి అంతరిక్ష నౌక ముందు భాగంలో అధిక నాణ్యత గల ఉష్ణ కవచాలను అమర్చుతారు. ఇవి అగ్నిమాపక యంత్రాలతో పాటు లోపల ఉన్న పరికరాలను, ప్రయాణీకులను చల్లగా ఉంచుతాయి, తీవ్రమైన వేడి నుంచి వారిని రక్షిస్తాయి.

అంతరిక్ష నౌక సరైన ఎత్తు, వేగాన్ని చేరుకున్నప్పుడు, అంతరిక్ష నౌకకు అటాచ్ చేసిన పారాచూట్ తెరుచుకుంటుంది. ఈ పారాచూట్లు అంతరిక్ష నౌకను సేఫ్ ల్యాండింగ్‌కు సహాయపడుతాయి. ప్రయాణీకులను తిరిగి తీసుకువచ్చే అంతరిక్ష నౌకలు ఎక్కువ శాతం నీటిలో ల్యాండ్ అవుతాయి. ఇందుకోసం మహా సముద్రాలను ఎంచుకుంటారు. సముద్రంలో ల్యాండ్ కాగానే రికవరీ బందం వారి వద్దకు వస్తుంది. రికవరీ బందం వారిని వైద్య కేంద్రానికి తీసుకెళుతుంది, అక్కడ వారి ఆరోగ్య పరిస్థితులను చెక్ చేస్తారు. అనంతరం వారిని విడిగా ఉన్న ప్రత్యేక గదిలో ఉంచుతారు. కొన్ని వారాల తర్వాత వారిని భూమి గురుత్వాకర్షణ శక్తికి తిరిగి అలవాటు చేసి, ఆ తర్వాత బయటకు పంపిస్తారు.

డీలిమిటేషన్ భయాలు

- జమ్మూకాశ్మీర్ చెప్తున్న పాఠాలు
- హిందూ-మెజారిటీ జమ్మూకు లాభం
- జనాభాతో సంబంధం లేకుండానే యూటీలో 'పునర్విభజన'

డీలిమిటేషన్‌పై దేశంలో తీవ్ర చర్చ నడుస్తున్నది. అనేక రాష్ట్రాలు ఈ ప్రతిపాదనపై వ్యతిరేకతను తెలుపుతున్నాయి. కేంద్రంలోని మోడీ సర్కారుపై ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నాయి. కాంగ్రెస్, ఇతర బీజేపీయేతర పాలిత రాష్ట్రాల్లో అక్కడి స్థానిక ప్రభుత్వాలు దీనిపై ఏదో విధంగా తమ నిరసన గళాన్ని వినిపిస్తున్నాయి. తమిళనాడు, పంజాబ్ రాష్ట్రాల సీఎంలు ఇప్పటికే దీనిపై గట్టిగా స్పందించారు. ఇక తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వమైతే ఒక సమావేశాన్ని నిర్వహించటానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నది.



న్యూఢిల్లీ : జనాభా ఆధారంగా దేశంలో నియోజక వర్గాల పునర్విభజన జరిగే ప్రక్రియపై పలు రాష్ట్రాలు భయాందోళనలను వ్యక్తం చేస్తున్నాయి. ముఖ్యంగా, దక్షిణాది రాష్ట్రాల నుంచి ఈ నిరసన గళం బలంగా వినిపిస్తున్నది. ఎందుకంటే, దేశంలో ఏ ఇతర రాష్ట్రాలతో పోల్చినా.. దక్షిణాది రాష్ట్రాలు జనాభా నియంత్రణను ప్రభావవంతంగా నిర్వహించాయి. దీంతో ఇక్కడ జనాభా పెరుగుదల రేటు తగ్గిపోయింది. అదే సమయంలో ఉత్తరాది రాష్ట్రాల్లో మాత్రం పెరుగుదల నమోదైంది. ఇలాంటి తరుణంలో జనాభా ఆధారంగా డీలిమిటేషన్‌ను జరిపితే తమ రాష్ట్రాల్లో సీట్ల సంఖ్య తగ్గిపోయి, రాజకీయంగా చట్టసభల్లో తమ ప్రాధాన్యత తగ్గిపోతుందనే వాదనను దక్షిణాది రాష్ట్రాలు వినిపిస్తున్నాయి. ఈ విషయంలో తమిళనాడు సీఎం, డీఎంకే చీఫ్ ఎం.కె స్టాలిన్ అయితే ఈ డీలిమిటేషన్ ప్రతిపాదనను తీవ్రంగానే వ్యతిరేకిస్తున్నారు.

ఇలాంటి తరుణంలో కేంద్రపాలిత ప్రాంత (యూటీ)మైన జమ్మూకాశ్మీర్ డీలిమిటేషన్ ప్రక్రియ చర్చకు దారి తీస్తున్నది. ఇందులో జనాభా అనే అంశంతో సంబంధం లేకుండా హిందూ మెజారిటీ ప్రాంతమైన జమ్మూకు రాజకీయంగా మరింత ప్రాధాన్యత దక్కే విధంగా చేసింది మోడీ సర్కారు.

జమ్మూకు ఇలా..

జమ్మూకాశ్మీర్ డీలిమిటేషన్ తుది ఉత్తర్వు 2022 ప్రకారం.. జమ్మూకాశ్మీర్ మొత్తం జనాభా 2011 జనాభా లెక్కల ప్రకారం 1.22 కోట్లు. ఇందులో 53.5 లక్షల మంది జనాభాను కలిగి ఉన్న జమ్మూ ప్రావిన్స్‌కు ఆరు సీట్లు అదనంగా వచ్చి చేరాయి. దీంతో అసెంబ్లీ స్థానాల సంఖ్య 37 నుంచి 43కు పెరిగింది. జమ్మూ జనాభా వాటా 43 శాతం కాగా.. ఆ ప్రాంతం కలిగి ఉన్న సీట్లు మాత్రం 47 శాతం కావటం గమనార్హం.

కాశ్మీర్‌కు మాత్రం ఒక్క సీటే

ఇక ముస్లింలు అధికంగా ఉండే లోయ ప్రాంతం కాశ్మీర్‌కు అదనంగా ఒక్క సీటు మాత్రమే వచ్చి చేరింది. దీంతో లోయ ప్రాంతం సీట్ల సంఖ్య 47కు చేరింది. 68.88 లక్షల మంది (56 శాతం) జనాభాను కలిగి ఉన్న కాశ్మీర్‌కు దక్కిన సీట్లు 52 శాతం. గత దశాబ్దంతో పోలిస్తే ఈ రెండు ప్రాంతాలలో జనాభావృద్ధి జాతీయ సగటు కంటే చాలా తక్కువగా ఉన్నది.

ముస్లిం-మెజారిటీ కాశ్మీర్‌కు కోత

ప్రాంతం, సరిహద్దుకు ప్రాధాన్యత

భౌగోళిక కాంపాక్ట్‌నెస్, భౌతిక లక్షణాలు, పరిపాలనా యూనిట్ల సరిహద్దులు, కమ్యూనికేషన్ మరియు ప్రజా సౌలభ్యం వంటివి డీలిమిటేషన్‌లో అంశాలుగా ఉన్నాయి. డీలిమిటేషన్ కమిషన్ జనాభా కంటే ఎక్కువగా ప్రాంతం, 'సరిహద్దు ప్రాంతం'లపై ఆధారపడింది. అయితే, ఇవి కూడా సెలెక్టివ్‌గా ఉండటం గమనార్హం. ఎందుకంటే, ముస్లిం మెజారిటీ నియోజకవర్గాల సగటు సైజును పెద్దగా ఉంచి, హిందూ మెజారిటీ నియోజకవర్గాల సంఖ్యను పెంచారు. ఇక నియంత్రణ రేఖ (ఎల్‌ఓసీ) వెంట ఉన్న నియోజకవర్గాలను విస్మరించారు.

డీలిమిటేషన్‌కు ముందు కాశ్మీర్ ప్రావిన్స్ బారాముల్లా, శ్రీనగర్, అనంత్‌నాగ్ అనే మూడు పార్లమెంటరీ నియోజకవర్గాలను కలిగి ఉండేది. జమ్మూకు జమ్మూ, ఉధంపూర్ అనే రెండు స్థానాలుండేవి. అయితే, అనంత్‌నాగ్‌ను విభజించి, అందులో ఒక భాగాన్ని శ్రీనగర్‌కు, మరొక భాగాన్ని జమ్మూకాశ్మీర్‌లోని రాజౌరీకి జోడించారు. దీంతో అనంత్‌నాగ్‌లోని ముస్లిం ప్రాతినిధ్యాన్ని తగ్గించారు. అనంత్‌నాగ్-రాజౌరీ పార్లమెంటరీ నియోజకవర్గ ఏర్పాటు అసంబద్ధమన్న వాదనలు తీవ్రంగా ఉన్నాయి. ఎందుకంటే.. భౌగోళికంగా, సాంస్కృతికంగా ఇవి రెండు వేర్వేరు ప్రాంతాలు కావటమే. అయితే, చట్టసభలో కాశ్మీర్‌కు రాజకీయ ప్రాధాన్యతను తగ్గించి, ఆ ప్రాంత సంస్కృతిపై దెబ్బ కొట్టాలన్న ప్రయత్నమే డీలిమిటేషన్‌లో కనబడింది. డీలిమిటేషన్ కమిషన్ బీజేపీకి రబ్బరు స్టాంప్‌గా మారిందని జమ్మూలో కూడా పలు ప్రతిపక్ష పార్టీలు ఆరోపించాయి. కాగా, డీలిమిటేషన్ తర్వాత జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ తన ఎమ్మెల్యే సభ్యుల సంఖ్యా బలాన్ని 25 నుంచి 29కి పెంచుకున్న విషయం విదితమే.

అసమానంగా సీట్ల కేటాయింపు

డీలిమిటేషన్ ప్రక్రియలో భాగంగా కొత్తగా ఏర్పాటు చేసిన ఏడు నియోజకవర్గాలను రెండు ప్రాంతాలకు అసమానంగా పంచారు. జమ్మూకు ఆరు, కాశ్మీర్‌కు ఒక నియోజకవర్గాలను కేటాయించటం గమనార్హం. అంటే, ఇప్పుడు దక్షిణాది రాష్ట్రాలు ఆందోళన వ్యక్తం చేస్తున్న 'జనాభా ఆధారిత డీలిమిటేషన్'కు విరుద్ధంగా జమ్మూకాశ్మీర్‌లో నియోజవర్గాల పునర్విభజన జరిగింది. అయినప్పటికీ, అది చాలా లోప భూయిష్టంగా ఉన్నది. వాస్తవానికి జమ్మూలో బీజేపీకి పట్టు ఉన్నది. ముస్లింలు అధికంగా ఉండే కాశ్మీర్‌లో ఆ పార్టీకి బలం శూన్యం. దీంతో జమ్మూలో సీట్ల సంఖ్యను పెంచుకోవటం ద్వారా తన రాజకీయ బలాన్ని కాపాడుకోవాలనే స్వలాభంతోనే కేంద్రంలోని మోడీ సర్కారు ఈ ప్రక్రియను తనకు అనుకూలంగా మార్చుకున్న దని రాజకీయ పరిశీలకులు చెప్తున్నారు.



తొలి రేసు నోరిస్‌దే!

- రెండో స్థానంతో వెర్‌స్టాపెన్ సరి
- ఆస్ట్రేలియన్ గ్రాండ్ ప్రీ ఫార్ములా వన్

మెక్‌లారెన్ రేసర్ నోరిస్‌కు టైటిల్



మెల్‌బోర్న్ (ఆస్ట్రేలియా) : ఫార్ములా వన్ సీజన్ తొలి రేసు నాటకీయ పరిణామాల నడుమ ఆద్యంతం ఉత్కంఠ రేపుతూ సాగింది. తొలి రెండు రోజులు విపరీత ఉష్ణోగ్రతలు డ్రైవర్లకు సవాల్ విసురగా.. ప్రధాన రేసుకు వరుణుడు రంగ ప్రవేశం చేశాడు. ఎడతెగని వర్షం, తడిచిన ట్రాక్‌పై పట్టు కోసం డ్రైవర్లు నానా తంటాలు పడ్డారు. ప్రమాదకర మలుపుల వద్ద నియంత్రణ కోల్పోయి డ్రైవర్లు ట్రాక్ తప్పారు. ఇన్ని అవాంతరాలను సమర్థవంతంగా దాటుకుంటూ మెక్‌లారెన్ డ్రైవర్ లాండో నోరిస్ (గ్రేట్ బ్రిటన్) టైటిల్‌ను ఎగరేసుకుపోయాడు. నాలుగు సార్లు వరల్డ్ చాంపియన్, రెడ్‌బుల్ డ్రైవర్ మాక్స్ వెర్‌స్టాపెన్ (బెల్జియం) రెండో స్థానంతో సరిపెట్టుకున్నాడు. 58 ల్యాప్‌ల ఆస్ట్రేలియన్ గ్రాండ్ ప్రీ రేసును ఒక గంట 42 నిమిషాల 06.304 సెకండ్లలో లాండో నోరిస్ రేసును ముగించాడు. నోరిస్ కంటే 0.895 సెకండ్ల తర్వాత రేసును పూర్తి చేసిన వెర్‌స్టాపెన్‌కు నిరాశ తప్పలేదు. మెక్‌లారెన్ మరో డ్రైవర్, లోకల్ స్టార్ ఆస్కార్ పియాస్ట్రి తొమ్మిదో స్థానంతో రేసును ముగించాడు. తొలిసారి దిగ్గజ రేసింగ్ జట్టు ఫెరారీ తరఫున బరిలో నిలిచిన లూయిస్ హామిల్టన్ పదో స్థానంలో నిలిచాడు. అగ్రస్థానంలో నిలిచిన లాండో నోరిస్ 25 పాయింట్లను ఖాతాలో వేసుకుని డ్రైవర్ చాంపియన్‌షిప్‌లో సైతం టాప్ ప్లేస్‌లో సొంతం చేసుకున్నాడు. వెర్‌స్టాపెన్‌కు 18 పాయింట్లు, రస్సెల్ (మెర్సిడెస్) 15 పాయింట్లు దక్కాయి. ట్రాక్‌పై అవాంతరాలతో పలుమార్లు సేఫ్టీ కారు ట్రాక్‌పై చక్కర్లు కొట్టింది.

నోరిస్ దూకుడు :

ఆస్ట్రేలియన్ గ్రాండ్ ప్రీ అర్హత రేసులో పోల్ పొజిషన్ సాధించిన లాండో నోరిస్.. రేసులోనూ అదే జోరు చూపించాడు. కాస్త ఆలస్యంగా ఆరంభమైన రేసులో ఆది నుంచి ముందంజలో కొనసాగాడు. 58 ల్యాప్‌ల (వలయాలు) రేసులో 44వ ల్యాప్ వద్ద కీలక పరిణామం చోటు చేసుకుంది. అప్పటివరకు నువ్వా నేనా అంటూ పోటీపడిన నోరిస్, ఆస్కార్ పియాస్ట్రి, వెర్‌స్టాపెన్‌లు కీలక సవాల్ ఎదురైంది. 44వ ల్యాప్ 12వ మలుపు వద్ద నియంత్రణ కోల్పోయిన పియాస్ట్రి కారు పచ్చికపై చిక్కుకుంది. నోరిస్ కారు సైతం గులకరాళ్లపై నుంచి దూసుకెళ్లినా..గ్రేట్ బ్రిటన్ డ్రైవర్ ఎక్కువ సమయం వృథా కాకుండా చాకచక్యంగా ట్రాక్‌పైకి వచ్చాడు. ఈ సమయంలోనే వెర్‌స్టాపెన్ అగ్రస్థానంలోకి దూసుకెళ్లాడు. 46వ ల్యాప్ తర్వాత మళ్లీ వేగం పుంజుకున్న నోరిస్.. టాప్ గేర్‌లోకి దూసుకెళ్లాడు. చివరి రెండు ల్యాప్‌ల్లో వెర్‌స్టాపెన్ వెంబడించగా.. నోరిస్ గెలుపు గీతను ముందుగానే దాటాడు. 25 ఏండ్ల లాండో నోరిస్ డ్రైవర్ చాంపియన్‌షిప్‌లో ముందంజలో కొనసాగటం అతడి కెరీర్‌లోనే ఇది ప్రథమం. ' ఈ విజయం అద్భుతం. ఎంతో కఠిన రేసు. మాక్స్ వెర్‌స్టాపెన్ నా వెనకే ఉన్నాడు. చివరి రెండు ల్యాప్‌లకు ఒత్తిడికి లోనయ్యాను. సవాల్‌తో కూడిన పరిస్థితుల్లో అనూహ్య అవాంతరాలను ఎదుర్కొని రేసును ముగించటం సంతోషంగా ఉంది' అని లాండో నోరిస్ తెలిపాడు.

స్టార్స్‌కు చుక్కెదురు

సెమీస్‌లో అల్కరాస్, మెద్వదేవ్ ఔట్
ఇండియన్ వెల్స్ ఓపెన్ టెన్నిస్



ఇండియన్ వెల్స్ (యుఎస్‌ఏ) : బిఎన్‌పి పారిబస్ ఇండియన్ వెల్స్ ఓపెన్‌లో స్టార్ క్రీడాకారులకు చుక్కెదురైంది. పురుషుల సింగిల్స్‌లో రెండో సీడ్ కార్లోస్ అల్కరాస్ (స్పెయిన్), ఐదో సీడ్ డానిల్ మెద్వదేవ్ (రష్యా)లకు సెమీఫైనల్లో పరాజయం ఎదురైంది. బ్రిటన్ ఆటగాడు, 13వ సీడ్ జేక్ డ్రాపర్ 6-1, 0-6, 6-4తో కార్లోస్ అల్కరాస్‌పై గెలుపొందాడు. నాలుగు ఏస్‌లు, నాలుగు బ్రేక్ పాయింట్లతో మెరిసిన డ్రాపర్.. టైటిల్ ఫేవరేట్‌ను సాగనంపాడు. పాయింట్ల పరంగా 72-67తో డ్రాపర్ పైచేయి సాధించాడు. మరో సెమీస్‌లో రష్యా స్టార్ డానిల్ మెద్వదేవ్‌కు భంగపాటు తప్పలేదు. 5-7, 4-6తో వరుస సెట్లలోనే 12వ సీడ్ హోల్గర్ రూనె (డెన్మార్క్) చేతిలో ఓటమి చెందాడు. నేడు టైటిల్ పోరులో డ్రాపర్, రూనె తలపడనుండగా.. మహిళల సింగిల్స్ టైటిల్ వేటలో సబలెంక, ఆండ్రీవ పోటీపడుతున్నారు.

పాకిస్థాన్ ఢమాల్

కివీస్ చేతిలో 91 పరుగులకే ఆలౌట్



క్రైస్ట్‌చర్చ్ (న్యూజిలాండ్) : పాకిస్థాన్ పేలవ ఫామ్ కొనసాగుతుంది. న్యూజిలాండ్‌తో తొలి టీ20లో ఆ జట్టు 91 పరుగులకే కుప్పకూలింది. బాబర్, రిజ్వాన్ లేని జట్టు 18.4 ఓవర్లలో 91 పరుగులకు ఆలౌటైంది. ఖుష్దిల్ షా (32, 30 బంతుల్లో 3 సిక్స్‌లు), సల్మాన్ ఆఘా (18, 20 బంతుల్లో 2 ఫోర్లు), జహందాద్ ఖాన్ (17, 17 బంతుల్లో 1 సిక్స్) ఫర్వాలేదనిపించినా.. పాక్‌ను మూడంకెల స్కోరు దాటించలేకపోయారు. కివీస్ పేసర్లు జెమీసన్ (3/8), జాకబ్ డఫ్ఫీ (4/14) సహా స్పిన్నర్ ఇష్ సోధి (2/27) పాక్ పతనాన్ని శాసించారు. స్వల్ప లక్ష్యాన్ని న్యూజిలాండ్ 10.1 ఓవర్లలోనే ఊదేసింది. టిమ్ సీఫర్ట్ (44, 29 బంతుల్లో 7 ఫోర్లు, 1 సిక్స్), ఫిన్ అలెన్ (29 నాటౌట్, 17 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లు), టిమ్ రాబిన్సన్ (18 నాటౌట్) రాణించారు. జెమీసన్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలువగా... ఐదు మ్యాచుల టీ20 సిరీస్‌లో ఆతిథ్య కివీస్ 1-0 ఆధిక్యం సాధించింది.


నవచిత్రం

'కోర్ట్' సినిమా నన్ను గెలిపించింది : హీరో నాని



'నేను ఈ రోజు వరకు స్క్రిప్ట్, ప్రేక్షకులు.. ఈ రెండు విషయాలనే నమ్మాను. స్క్రిప్ట్ మా టీమ్‌ని గెలిపించింది. తెలుగు ప్రేక్షకులు సినిమాని గెలిపించారు. 'కోర్ట్' సినిమా నన్ను గెలిపించింది. ఈ సినిమా విషయంలో, టీమ్ విషయంలో చాలా ప్రౌడ్‌గా ఫీలౌతున్నాను. ఈ వీకెండ్ ఒక పండగలా గడిచింది. రానున్న రోజుల్లో 'కోర్ట్' పేరు మారు మోగుతుంది' అని హీరో నాని అన్నారు.

ప్రియదర్శి ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'కోర్ట్'. హీరో నాని వాల్ పోస్టర్ సినిమా సమర్పణలో ఈ చిత్రాన్ని రామ్ జగదీష్ దర్శకత్వం వహించారు. ప్రశాంతి తిపిర్నేని నిర్మించారు. దీప్తి గంటా సహ నిర్మాతగా వ్యవహరించారు. ఈనెల 14న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదలైన ఈ చిత్రం అద్భుతమైన రెస్పాన్స్, హౌస్ ఫుల్ కలెక్షన్స్‌తో యునానిమస్ బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచింది. ఈ నేపథ్యంలో సెలబ్రేషన్ ఆఫ్ ఆడియన్స్ వెర్డిక్ట్ పేరుతో మేకర్స్ ఈవెంట్ నిర్వహించింది. హీరో నాని మాట్లాడుతూ,' సినిమాని ముందుకు తీసుకెళ్తున్న అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. దర్శకుడు జగదీష్‌ని చూసిన వెంటనే నమ్మకం కుదిరింది. నేను మొదటి చూసినప్పుడు ఎలా ఉన్నాడో, పెద్ద బ్లాక్‌బస్టర్ కొట్టి కూడా అంతే సింపుల్‌గా ఉన్నాడు. ఇది గ్రేట్ క్వాలిటీ. ఇప్పటి నుంచే అసలు జర్నీ ఉంటుంది. దినేష్ అద్భుతమైన సినిమాటోగ్రఫీ ఇచ్చాడు. ఈ కథలో విజువల్ చేసే మ్యాజిక్ ప్రతి ఫ్రేంలో కనిపిస్తుంది. ఆర్ట్ డైరెక్టర్ విట్టల్, ఎడిటర్ కార్తిక్, మ్యూజిక్ విజయ్ అందరికీ థ్యాంక్స్. విజయ్ మ్యూజిక్ ఈ సినిమాకి సూపర్ స్టార్. తన మ్యూజిక్‌తో ఎమోషన్ తీసుకొచ్చాడు. ప్రశాంతితో కలసి ఇలాంటి మంచి సినిమాలు చేయడం చాలా ఆనందంగా ఉంది' అని తెలిపారు.



'రాబిన్‌హుడ్' బ్లాక్‌బస్టర్ ఖాయం : నితిన్

హీరో నితిన్ నటించిన తాజా కామెడీ ఎంటర్‌టైనర్ 'రాబిన్‌హుడ్'. శ్రీలీల కథానాయికగా నటించింది. వెంకీ కుడుముల దర్శకత్వం వహించిన ఈ సినిమాని మైత్రి మూవీ మేకర్స్ నిర్మించింది. ఈ చిత్రంలో రాజేంద్రప్రసాద్ కీలక పాత్ర పోషించారు. ఈ సినిమా ఈనెల 28న థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సందర్భంగా మేకర్స్ భీమవరంలోని ఎస్ఆర్‌కెఆర్ ఇంజనీరింగ్ కాలేజ్‌లో గ్రాండ్ ఈవెంట్ నిర్వహించారు.

హీరో నితిన్ మాట్లాడుతూ, 'ఈనెల 28న అందరికీ హాలీడే ఇవ్వాలని కాలేజ్ ప్రిన్సిపాల్‌ని కోరుతున్నాను (నవ్వుతూ). లేదంటే అందరూ మాస్ బంక్ కొట్టండి. మీ ఎనర్జీ చూస్తుంటే చాలా ఆనందంగా ఉంది. ఇది మా రవి చదువుకున్న కాలేజ్. ఇక్కడికి రావడం చాలా హ్యాపీగా ఉంది. అందరూ సినిమా చూడండి. మిమ్మల్ని డిజప్పాయింట్ చేయదు' అని అన్నారు.

'ఈనెల 28న సినిమా చూడండి. చాలా ఎంజాయ్ చేస్తారు. చదువుకునే సమయంలో మంచి బ్రేక్ కోసం చూసే సినిమా ఇది' అని హీరోయిన్ శ్రీలీల చెప్పారు. డైరెక్టర్ వెంకీ కుడుముల మాట్లాడుతూ,'మా సినిమా నుంచి వేర్ ఎవర్ యు గో, వన్ మోర్ టైం, అది దా సర్ ప్రైజ్.. మూడు పాటలు రిలీజ్ అయ్యాయి. ఈ మూడు పాటల్లానే ప్రతి కాలేజ్‌లో మూడు రకాల స్టూడెంట్స్ ఉంటారు. ఒకళ్ళు బాగా చదివి క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో వేర్ ఎవర్ యు గో ఐ ఫాలో అన్నట్లుగా జాబ్స్ కొట్టేశారు. రెండో క్యాటగిరీ వన్ మోర్ టైం అంటూ బ్యాక్ లాగ్స్ రాస్తుంటారు. రవి లాగా మూడో క్యాటగిరీ. ఆయన ఇంజనీరింగ్ చదివి ఇండియాస్ బిగ్గెస్ట్ ప్రొడ్యూసర్ అయ్యారు. ఏది చేసిన హార్ట్ ఫుల్‌గా చేయండి. డెఫినెట్‌గా సక్సెస్ అవుతారు. ఈ సినిమాని కూడా హార్ట్‌ఫుల్‌గా చేశాం. సినిమా చూసి మమ్మల్ని బ్లెస్ చేయండి' అని చెప్పారు.

'నేను ఈ కాలేజ్ ప్రోడక్ట్‌ని అని చెప్పులోవడం చాలా ఆనందంగా ఉంటుంది. నా క్లాస్‌మేట్స్, టీచర్స్ అందరికీ థ్యాంక్స్. ఈ సినిమా అద్భుతంగా వచ్చింది. ఈనెల 28న సినిమాకి వెళ్ళండి. చాలా ఎంజాయ్ చేశారు. ఈ సినిమా పెద్ద బ్లాక్ బస్టర్ అవుతుందనే నమ్మకం ఉంది' అని ప్రొడ్యూసర్ వై రవి శంకర్ తెలిపారు.

భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్



మోహన్‌లాల్

మోహన్ లాల్ హీరోగా పృథ్వీరాజ్ సుకుమార్ తెరకెక్కించిన లూసిఫర్‌కు సీక్వెల్‌గా 'ఎల్2 ఎంపురాన్'ను రూపొందించిన సంగతి తెలిసిందే. ఈ చిత్రాన్ని ఈనెల 27న రిలీజ్ చేయబోతోన్నారు. మురళి గోపి అందించిన ఈ కథను లైకా ప్రొడక్షన్స్, ఆశీర్వాద్ సినిమాస్, శ్రీ గోకులం మూవీస్ బ్యానర్లపై సుబాస్కరన్, ఆంటోనీ పెరుంబవూర్, గోకులం గోపాలన్ నిర్మించారు.

రిపబ్లిక్ డే సందర్భంగా రిలీజ్ చేసిన టీజర్ అందరినీ ఆశ్చర్యపరిచింది. అలాగే సినిమాలోని పాత్రలను పరిచయం చేస్తూ వదిలిన గ్లింప్స్ అందరినీ మెప్పించింది.

ఆశీర్వాద్ సినిమాస్, లైకా ప్రొడక్షన్స్ యూట్యూబ్ ఛానెల్‌లలో గత కొన్ని రోజులుగా సినిమాలోని అన్ని పాత్రలను రివీల్ చేస్తూ విడుదల చేసిన గ్లింప్స్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది.

ఖురేషి-అబ్రహం అలియాస్ స్టీఫెన్ నేడుంపల్లిగా మోహన్‌లాల్ పాత్రను గ్రాండ్‌గా రివీల్ చేయడంతో అభిమానులలో అంచనాలను మరింత పెంచింది. ఈ చిత్రంలో పృథ్వీరాజ్ సుకుమారన్, టోవినో థామస్, గేమ్ ఆఫ్ థ్రోన్స్ ఫేమ్ జెరోమ్ ఫ్లిన్, అభిమన్యు సింగ్, ఆండ్రియా తివాదర్, సూరజ్ వెంజరమూడు, ఇంద్రజిత్ సుకుమారన్, మంజు వారియర్, సానియా అయ్యప్పన్, సాయికుమార్ తదితరులు నటిస్తున్నారు.



'కిస్ కిస్ కిస్సిక్' రిలీజ్‌కి రెడీ

శివ్ హరే దర్శకత్వం వహించిన చిత్రం 'కిస్ కిస్ కిస్సిక్'. సుశాంత్, జాన్య జోషి, విధి నూతన నాయకానాయికలుగా ఈ సినిమాతో పరిచయం అవుతుండగా, విజయ్ రాజ్, మురళీ శర్మ వంటి నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.

ఈ చిత్రాన్ని గణేష్ ఆచార్య భార్య విధి ఆచార్య నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో కీలక పాత్ర పోషించిన గణేష్ ఆచార్య స్వయంగా కొరియోగ్రఫీ చేస్తున్నారు. అద్భుతమైన ట్రాక్ రికార్డ్ ఉన్న మైత్రి మూవీ డిస్ట్రిబ్యూటర్స్ మల్టీ లాంగ్వేజ్‌లో గ్రాండ్ రిలీజ్ చేస్తోంది. ఈ చిత్రం ఈనెల 21న తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ భాషల విడుదల కానుంది.

ఈ సందర్భంగా మేకర్స్ నిర్వహించిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో గణేష్ ఆచార్య మాస్టర్ మాట్లాడుతూ,'నన్ను, ఈ సినిమాని సపోర్ట్ చేసిన మైత్రీ మూవీ మేకర్స్ నవీన్‌కి, రవికి థ్యాంక్స్. 'పుష్ప 1, పుష్ప 2' ఈ రెండు చిత్రాలు కలిపి దాదాపు ఐదేళ్ళ వాళ్ళ కంపెనీలో పని చేశాను. వాళ్ళతో వర్క్ చేస్తున్నప్పుడు ఫ్యామిలీతో వర్క్ చేసినట్లుగానే వుంటుంది. ప్రతీదీ ప్లాన్‌గా చేస్తారు. ప్రతీదీ రెడీగా ఉంటుంది. నేను వర్క్ చేసిన బెస్ట్ కంపెనీ ఇది. పుష్ప2లో 'కిస్ కిస్ కిస్సిక్' సాంగ్ బిగ్ హిట్. ఇదే టైటిల్‌తో ఈ సినిమా ఈనెల 21న వస్తోంది. ఇందులో చాలా బ్యూటీఫుల్ కాన్సెప్ట్ ఉంది. ఇది ఫ్యామిలీ ఫిల్మ్. ఈ సినిమా హిందీ, తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం భాషలో అందుబాటులో ఉంది' అని అన్నారు.

ప్రతీకారం నేపథ్యంలో..



విక్రమ్, దుషార విజయన్

విక్రమ్, ఎస్.యు.అరుణ్ కుమార్ కాంబోలో హెచ్.ఆర్. పిక్చర్స్, రియా శిబు నిర్మించిన చిత్రం 'వీర ధీర సూర 2'.

యాక్షన్, ఫ్యామిలీ డ్రామాగా తెరకెక్కిన ఈ చిత్రం ఈనెల 27న విడుదల కానుంది. ఎస్.వి.ఆర్ సినిమా తెలుగు రైట్స్‌ని సొంతం చేసుకోగా, నైజాం రిలీజ్ మైత్రి మూవీ డిస్ట్రిబ్యూటర్స్ ద్వారా జరుగనుంది.

ఈ నేపథ్యంలో రిలీజ్ చేసిన టీజర్ అందరిలోనూ సినిమాపై క్యూరియాసిటీని పెంచింది. విక్రమ్ తన భార్య (దుషార విజయన్) కుమార్తెతో హార్ట్‌ఫుల్ మూమెంట్స్ పంచుకునే ఫ్యామిలీగా ప్రజెంట్ చేస్తూ టీజర్ బిగెన్ అవుతుంది. ఒక క్రైమ్ లోకల్ ఫెస్టివల్‌కు అంతరాయం కలిగించినప్పుడు ప్రశాంతత చెదిరిపోతుంది. విక్రమ్‌ను ప్రతీకారం తీర్చుకునేలా చేస్తుంది. ఈ టీజర్ విక్రమ్ గతాన్ని కూడా పరిచయం చేస్తుంది. ఇందులో ఎస్‌జే సూర్యను మానిప్యులేటివ్ పోలీస్ పాత్రలో, సూరజ్ వెంజరమూడును టెర్రిఫిక్ గ్యాంగ్‌స్టర్‌గా ప్రజెంట్ చేశారు. విక్రమ్ అద్భుతమైన నటనతో ఆకట్టుకున్నారు. ఫ్యామిలీ మ్యాన్‌గా, రివేంజ్ తీర్చుకునే ఇంటెన్స్‌పర్సన్‌గా రెండు కోణాల్లో ఆదరగొట్టారు. అరుణ్ కుమార్ టీజర్‌ను అద్భుతంగా కట్ చేశారు అని చిత్ర బృందం తెలిపింది. ఈ చిత్రానికి మ్యూజిక్ : జి.వి. ప్రకాష్ కుమార్, డీఓపీ : తేని ఈశ్వర్, ఎడిటర్ - ప్రసన్న జికె, ఆర్ట్ డైరెక్టర్ - సి.ఎస్.బాలచందర్.

యూనిక్ లవ్‌స్టోరీ..



ప్రదీప్ మాచిరాజు, దీపికా పిల్లి

'30 రోజుల్లో ప్రేమించడం ఎలా?' సినిమాతో అలరించిన హీరో ప్రదీప్ మాచిరాజు తన సెకండ్ మూవీ 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి'తో త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు.

ఈ యూనిక్ లవ్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను దర్శక ద్వయం నితిన్, భరత్ దర్శకత్వం వహిస్తున్నారు.

మాంక్స్ అండ్ మంకీస్ బ్యానర్ నిర్మిస్తున్న ఈ ఎంటర్‌టైనర్‌లో దీపికా పిల్లి కథానాయికగా నటిస్తోంది. మేకర్స్ ఈ చిత్ర విడుదల తేదీని అనౌన్స్ చేశారు. ఈ సినిమా వేసవిలో బిగ్గెస్ట్ ఎట్రాక్షన్‌లో ఒకటిగా ఏప్రిల్ 11న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.

'ఇప్పటికే విడుదలైన ఫస్ట్‌లుక్, సాంగ్స్‌కి ప్రేక్షకుల నుంచి పాజిటివ్ రెస్పాన్స్ రావడంతో సినిమాపై మంచి బజ్ నెలకొంది. యూనిక్ పాయింట్‌తో రాబోతున్న ఈ సినిమా కచ్చితంగా అన్ని వర్గాల ప్రేక్షకుల్ని అలరిస్తుందనే నమ్మకం ఉంది. అలాగే ఇందులో ప్రదీప్, దీపికాల పాత్రలు మనల్ని సర్‌ప్రైజ్ చేస్తాయి' అని చిత్ర యూనిట్ తెలిపింది.

ఈ చిత్రంలో వెన్నెల కిషోర్, సత్య, గెటప్ శ్రీను కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి సంగీతం: రధన్, డీఓపీ: ఎం.ఎన్. బాలరెడ్డి, ఎడిటర్: కోదాటి పవనకల్యాణ్, ప్రొడక్షన్ డిజైనర్: ఆశిస్తేజ పులాల, కథ - మాటలు: సందీప్ బొల్లా.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

ప్రముఖ ఒడియా కవి రమాకాంత రథ్ మృతి


(ఫైల్)

భువనేశ్వర్ : ప్రముఖ ఒడియా కవి, పద్మభూషణ్ అవార్డు గ్రహీత రమాకాంత రథ్ (90) మరణించారు. భువనేశ్వర్‌లోని ఖర్వెల్ నగర్ ప్రాంతంలోని తన నివాసంలో మ ృతిచెందినట్టు ఆయన కుటుంబసభ్యులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రమాకాంత రథ్‌కు ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు. రమాకాంత రథ్ మ ృతికి పలువురు సంతాపం ప్రకటించారు. రథ్ మ ృతిపట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నట్టు ఒడిశా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝి పేర్కొన్నారు. కేంద్ర సాహిత్య అకాడమీ అధికారిగా ఆయన అందించిన సేవ, సాహిత్య ప్రపంచానికి చేసిన కృషి ఎప్పటికి గుర్తుండిపోతాయని అన్నారు. రథ్ కుటుంబానికి సానుభూతి ప్రకటించారు. ప్రభుత్వ లాంఛనాలతో రథ్ అంత్యక్రియలు నిర్వహిస్తామని అన్నారు.1977లో సాహిత్య అకాడమీ అవార్డు, 1984లో సరళా అవార్డు, 1990 బిషువ సమ్మాన్, 2009లో సాహిత్య అకాడమీ ఫెలోషిప్‌లతో సత్కరించారు. సాహిత్యానికి ఆయన చేసిన విశేష కృషికి గుర్తింపుగా భారత ప్రభుత్వం 2006లో పద్మభూషణ్ పురస్కారంతో సత్కరించింది. 1993 నుంచి 1998 వరకు కేంద్ర సాహిత్య అకాడమీ ఉపాధ్యక్షుడిగా, 1998 నుండి 2003 వరకు అధ్యక్షుడిగా పనిచేశారు.

నేడు జస్టిస్ జాయ్‌మాల్య బాగ్చీ ప్రమాణస్వీకారం

- కోల్‌కతా హైకోర్టు జడ్జి నుంచి సుప్రీంకోర్టు జడ్జిగా..



న్యూఢిల్లీ : కోల్‌కతా హైకోర్టు జడ్జి జస్టిస్ జాయ్‌మాల్య బాగ్చీ సుప్రీంకోర్టు జడ్జీగా బాధ్యతలు చేపట్టనున్నారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సంజీవ్ ఖన్నా, ఇతర జడ్జీల సమక్షంలో సోమవారం ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. బాగ్చీ బాధ్యతల స్వీకరణతో.. సుప్రీంకోర్టులో జడ్జీల సంఖ్య 33కి చేరుకోనుంది. రాజ్యాంగం నిర్దేశించిన పరిమితి ప్రకారం సుప్రీంకోర్టులో గరిష్ఠంగా 34 మంది జడ్జీలు ఉండవచ్చు.1966 అక్టోబర్ మూడున జన్మించిన బాగ్చీ సుప్రీంకోర్టులో ఆరేండ్లపాటు జడ్జిగా కొనసాగనున్నారు. ఈ కాలంలోనే పదోన్నతి పొంది సుప్రీంకోర్టు ప్రధానన్యాయమూర్తిగానూ సేవలందించే అవకాశముంది. జస్టిస్ కేవీ విశ్వనాథన్ 2031 మే 25వ తేదీన రిటైర్ అయ్యాక జస్టిస్ బాగ్చీ సీజేఐగా సేవలందించే వీలుంది.2011 జూన్ 27న బాగ్చి కోల్‌కత్తా హైకోర్టు జడ్జిగా నియమితులయ్యారు. తర్వాత 2021 జనవరి నాలుగోతేదీన ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు బదిలీఅయ్యారు. అదే ఏడాది నవంబర్ 8న తిరిగి కోల్‌కతా హైకోర్టుకు బదిలీ అయ్యారు. అప్పటి నుంచి అదే హైకోర్టులో సేవలందిస్తున్నారు. కోల్‌కతా హైకోర్టులో మొత్తంగా 13 ఏండ్లపాటు పలు రకాల కేసులకు సంబంధించిన కీలక తీర్పులు వెలువర్చారు.

బెంగళూరు, ముంబయికి 59 ట్రిప్పులు

రూ.75 కోట్ల డ్రగ్స్ స్మగ్లింగ్

- విదేశీ మహిళల అరెస్టు



బెంగళూరు: కర్నాటక లో భారీగా మాదకద్రవ్యాలను పోలీసులు సీజ్ చేశారు. డ్రగ్స్ అక్రమరవాణా చేస్తూ పట్టుబడిన ఇద్దరు విదేశీ మహిళలను అరెస్టు చేశారు. బెంగళూరు విమానాశ్రయంలో వీరి నుంచి రూ.75 కోట్ల విలువైన 37 కిలోల మాదకద్రవ్యాలను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన మహిళలను నైజీరియాకు చెందిన బాంబా ఫాంటా (31), అబిగైల్ అడోనిస్ (30)గా గుర్తించారు. ఢిల్లీ నుంచి ఎండీఎంఏను ట్రాలీ బ్యాగుల్లో తరలిస్తుండగా వీరిని అదుపులోకి తీసుకున్నట్టు మంగళూరు పోలీస్ కమిషనర్ అనుపమ్ అగర్వాల్ మీడియాకు వెల్లడించారు. అలాగే, వీరి నుంచి మొబైల్ ఫోన్లు, పాస్‌పోర్టులతో పాటు రూ.18వేల నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు.వీరిద్దరూ ఢిల్లీలో నివాసం ఉంటూ దేశ వ్యాప్తంగా డ్రగ్స్ అక్రమ రవాణాకు పాల్పడుతున్నట్టుగా పోలీసులు గుర్తించారు. విమానాల్లో ప్రయాణిస్తూ డ్రగ్స్‌ను పలు ప్రాంతాలకు రవాణా చేస్తున్నారని.. ఏడాది కాలంలో ముంబయికి 37 సార్లు, బెంగళూరుకు 22సార్లు విమాన ప్రయాణాలు చేసినట్టుగా పోలీసులు వివరించారు. 2020లో ఫాంటా అనే మహిళ బిజినెస్ వీసాపై భారత్‌కు రాగా.. 2016 నుంచే అడోనిస్ భారత్‌లో ఉంటున్నట్లు తెలిపారు. గత రెండేండ్లుగా వీరిద్దరూ డ్రగ్స్ ముఠాలో భాగస్వాములయ్యారని అగర్వాల్ తెలిపారు.ఆరు నెలల క్రితం మంగళూరులో 15 గ్రాముల ఎమ్‌డీఎమ్‌ఏతో హైదర్ అలీ అనే వ్యక్తిని పోలీసులు పట్టుకున్నారు. అదే విధంగా అంతకు ముందుకు బెంగళూరులో మరో వ్యక్తి ఆరు కిలోల ఎమ్‌డీఎమ్‌ఏతో అధికారుల చేతికి చిక్కాడు. దీనిలో భాగమైన మిగిలిన వారిని కూడా గుర్తించేందుకు పోలీసులు ప్రత్యేక ఆపరేషన్ ప్రారంభించారు.

పద్మ అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

న్యూఢిల్లీ: వివిధ రంగాల్లో ప్రతిభ కనబర్చిన వారికి ప్రధానం చేసే దేశంలోనే అత్యున్నత పురస్కారం 'పద్మ' అవార్డుల కోసం కేంద్ర ప్రభుత్వం దరఖాస్తులను ఆహ్వానించింది. గణతంత్ర వేడుకల సందర్భంగా ప్రకటించే 2026 సంవత్సరానికి సంబంధించిన పద్మ అవార్డుల కోసం నామినేషన్ల ప్రక్రియ ప్రారంభించింది. ఆసక్తి ఉన్నవారు జులై 31 లోగా పద్మ అవార్డులకు సంబంధించిన నామినేషన్లు, సిఫారసులు రాష్ట్రీయ పురస్కార్ పోర్టల్ https://awards.gov.in లో అప్‌లోడ్ చేయాలని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది.

నేడు ఈడీ పిటిషన్‌పై ఢిల్లీ హైకోర్టులో విచారణ

- కేజ్రీవాల్‌కు బెయిల్ మంజూరు పిటిషన్‌పై వాదనలు..




న్యూఢిల్లీ : ఆప్ కన్వీనర్ కేజ్రీవాల్‌కు మంజూరు చేసిన బెయిల్‌ను సవాలు చేస్తూ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దాఖలు చేసిన పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు సోమవారం విచారించనుంది. ఈ పిటిషన్ జస్టిస్ రవీందర్ దుడేజా ముందు విచారణకు రానుంది. దర్యాప్తు సంస్థ తరపు న్యాయవాది ఇదే విషయంపై అభ్యర్థన చేయడంతో ఢిల్లీ హైకోర్టు విచారణను వాయిదా వేసింది. మనీలాండరింగ్ కేసులో ఇతర నిందితులందరికీ ఇప్పటికీ బెయిల్ మంజూరు చేయబడినందున తన బెయిల్‌ను పొడిగించాలని కేజ్రీవాల్ తరపు న్యాయవాది వాదించారు. లిక్కర్ పాలసీకి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో గతేడాది జూన్ 20న కేజ్రీవాల్‌కు ట్రయల్ కోర్టు రూ. లక్ష వ్యక్తిగత పూచీకత్తుపై బెయిల్ మంజూరు చేసిన సంగతి తెలిసిందే. ఈడీ పిటిషన్‌తో కేజ్రీవాల్ బెయిల్‌పై హైకోర్టు స్టే విధించింది. అనంతరం కేజ్రీవాల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. గతేడాది జులై 12న సుప్రీంకోర్టు కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది.

సొంత గూడు అందని ద్రాక్షే

- వేలెత్తి చూపిన పార్లమెంటరీ కమిటీ
- ద్రవ్యోల్బణంతో నిర్మాణ సామగ్రి ధరలకు రెక్కలు వచ్చాయని వ్యాఖ్య
- పట్టణ నిరుద్యోగుల కోసం కొత్త పథకం తేవాలని సూచన

పట్టణ పేదలకు చేయూత ఇవ్వని ప్రధానమంత్రి ఆవాస్ యోజన



న్యూఢిల్లీ : గృహనిర్మాణం, పట్టణ వ్యవహారాలపై ఏర్పాటు చేసిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ప్రధానమంత్రి ఆవాస్ యోజన-అర్బన్ (పీఎంఏవై-యు) 2.0 పథకం అమలుపై పెదవి విరిచింది. ఈ పథకం కింద అల్పాదాయ వర్గాలు, మధ్యతరగతి ప్రజలు, ఆర్థికంగా వెనుకబడిన తరగతుల వారు ఇళ్లు కొనుగోలు చేయలేకపోతున్నారని వ్యాఖ్యానించింది. ఈ పథకానికి కేంద్ర సాయాన్ని పెంచాలని సూచించింది. పట్టణ నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికి నేరుగా ఉపాధిని కల్పించే కొత్త పథకాన్ని ప్రవేశపెట్టాలని సిఫార్సు చేసింది. స్వచ్ఛ భారత్ మిషన్ (అర్బన్)కు కేటాయించిన నిధులను ఖర్చు చేయకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ మేరకు తెలుగుదేశం పార్టీ ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి నేతృత్వంలోని పార్లమెంటరీ కమిటీ తన మూడవ నివేదికను లోక్‌సభకు సమర్పించింది.

ద్రవ్యోల్బణంపై ఆందోళన

కోవిడ్ అనంతర కాలంలో ద్రవ్యోల్బణం పెరగడంపై కమిటీ ఆందోళన వ్యక్తం చేసింది. దీనివల్ల గృహ నిర్మాణ సామగ్రి కొనుగోలుకు ఎక్కువ డబ్బు ఖర్చు చేయాల్సి వస్తోందని తెలిపింది. మూడు లక్షల రూపాయల నుండి తొమ్మిది లక్షల రూపాయల వరకూ వార్షిక ఆదాయం కలిగిన కుటుంబాలు పీఎంఏవై-యు పథకం కింద కూడా పట్టణ ప్రాంతాల్లో ఇళ్లు కొనుగోలు చేయలేకపోతున్నాయని వివరించింది. దీనిని దృష్టిలో పెట్టుకొని కేంద్ర సాయాన్ని పెంచాల్సిన అవసరం ఉన్నదని నొక్కి చెప్పింది.

తాజా సమాచారం ఏది?

దేశంలో ఇళ్లు లేని వారు ఎంతమంది ఉన్నారన్న విషయంపై సమాచారం కోసం 2011 నాటి జనాభా లెక్కల పైనే ఆధారపడుతున్నామని కమిటీ ఎత్తిచూపింది. పథకాన్ని సరిగా అమలు చేయాలంటే గృహ వసతి లేని వారి సమాచారాన్ని తాజా పరచాల్సిన అవసరమున్నదని అభిప్రాయపడింది. పట్టణ ప్రాంతాల్లో ఉపాధి కల్పనకు ప్రస్తుతం పథకాలేవీ అమలులో లేవని గుర్తు చేసింది. ఈ సమస్య పరిష్కారానికి నేరుగా ఉపాధి కల్పించే కొత్త పథకాన్ని తీసుకురావాలని సూచించింది. పెరుగుతున్న పట్టణ జనాభాతో పాటే నిరుద్యోగం కూడా పెరుగుతోందని తెలిపింది. దీన్‌దయాళ్ అంత్యోదయ యోజన-నేషనల్ అర్బన్ లైవ్‌లీహుడ్స్ మిషన్ పథకం 2024లోనే ఆగిపోయిందని అంటూ దీని మద్దతుతో నడుస్తున్న నైపుణ్య కేంద్రాలు, స్వయం సహాయక గ్రూపులు, హోమ్‌లెస్ సెంటర్ల గురించి ఆందోళన వ్యక్తం చేసింది. ఈ పథకాన్ని వెంటనే తిరిగి ప్రారంభించాలని సూచించింది.

స్వచ్ఛ భారత్ నిధులు ఏమయ్యాయి?

స్వచ్ఛ భారత్ మిషన్ (అర్బన్) 2.0 కింద కేంద్రం తన వాటాగా ఖర్చు చేయాల్సిన రూ.30,000 కోట్లను నేటికీ వినియోగించలేదని పార్లమెంటరీ కమిటీ విమర్శించింది. 2025-26 బడ్జెట్ అంచనాల్లో కేటాయించిన నిధులన్నింటినీ తప్పనిసరిగా ఖర్చు చేయాలని, నిర్దేశించుకున్న లక్ష్యాలను పూర్తిగా చేరుకోవాలని సూచించింది. ఈ కార్యక్రమం ప్రారంభమైనప్పటి నుండి కేంద్రం తన వాటాగా రూ.36,465 కోట్లు ఖర్చు చేయాల్సి ఉన్నదని, కానీ ఈ సంవత్సరం జనవరి నాటికి కేవలం రూ.5,601.35 కోట్లు మాత్రమే ఖర్చు చేసిందని పార్లమెంటరీ కమిటీ తెలియజేసింది.

మన తెలంగాణ భాష మనకు గర్వకారణం

- తెలంగాణ భాష లో మరింత విస్తృతంగా సాహిత్య సృజన జరగాలి :తెలంగాణ భాషలో కవితలు, కథల పోటీల పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ కవిత

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మన తెలంగాణ భాష మనకు గర్వకారణమని, తెలంగాణ భాషను ముందు తరాలకు అందించడం మన ధ్యేయం కావాలని శాసనమండలి సభ్యురాలు, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. ఆదివారం హైదరాబాదులోని తన నివాసంలో హరిదా రచయితల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ భాషలో కవితలు, కథల పోటీలకు సంబంధించిన పోస్టర్‌ను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ తెలంగాణ భాషలో రాసే కవితలు, కథలతో మనుగడలో లేని తెలంగాణ పదాలు, సామెతలు, నుడికారాలు వెలుగులోకి వచ్చి తెలంగాణ అస్తిత్వం ఘనంగా నిలబడుతుందని ఆకాంక్షించారు. అంతర్జాతీయ స్థాయిలో ప్రపంచంలో ఎక్కడ నివసిస్తున్న తెలంగాణ భాషలో కవితలు కథలు రాసేవారికి ఇది గొప్ప అవకాశం అని అన్నారు. ఈ గొప్ప కార్యాన్ని తలపెట్టిన హరిదా రచయితల సంఘాన్ని ప్రత్యేకంగా అభినందించారు. ఉత్తమ కవితలను, కథలను పంపించి కవులు, రచయితలు పోటీని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో హరిదా రచయితల సంఘం అధ్యక్షుడు ఘనపురం దేవేందర్ మాట్లాడుతూ తెలంగాణ భాషలో కవితలు, కథలు రాసి మే 30వ తేదీ లోపు haridaasaraswathiraj@gmail.co ఎకు జిమెయిల్ చేయాలని, వివరాలకు 99480 32705 నెంబర్‌లో సంప్రదించాలని కోరారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో హరిదా రచయితల సంఘం అధికార ప్రతినిధి నరాల సుధాకర్, తెలంగాణ జాగృతి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రంగు నవీన్ ఆచారి, రామ్ స్మృతిక తదితరులు పాల్గొన్నారు.

కేదార్‌నాథ్ నుంచిహిందూయేతరులను బహిష్కరించాలి

- బీజేపీ ఎమ్మెల్యే ఆశా నౌతియాల్ వివాదాస్పద వ్యాఖ్యలు



డెహ్రాడూన్ : పుణ్యక్షేత్రమైన కేదార్‌నాథ్ ప్రాంతం నుంచి హిందూ యేతరులను బహిష్కరించాలంటూ ఉత్తరాఖండ్‌కు చెందిన బీజేపీ ఎమ్మెల్యే ఆశా నౌతియాల్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. అక్కడ నివసిస్తున్న హిందూ యేతరులు మాంసం, మద్యం విక్రయిస్తూ స్థానికుల మనోభావాలను గాయపరిచే చర్యలకు పాల్పడుతున్నారని ఆమె ఆరోపించారు. ఇలా చేయడం హిందువుల మత విశ్వాసాలను దెబ్బతీయడమే అవుతుందని కేదార్‌నాథ్ శాసనసభ్యురాలైన నౌతియాల్ చెప్పారు. ఆమె ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ 'నేను ఇక్కడి స్థానికులతో ఓ సమావేశాన్ని నిర్వహించాను. హిందూ యేతరులు మతపరమైన మనోభావాలను గాయపరుస్తున్నారని వారు చెప్పారు. ప్రపంచంలోని నలు మూలల నుండి భక్తులు ఇక్కడికి వచ్చి బాబా కేదార్‌ను ప్రార్థిస్తారు. కాబట్టి వారిని (హిందూ యేతరులు) అక్కడికి వెళ్లకుండా నిషేధించాలి. వారి చర్యలను స్థానిక వ్యాపారులు కూడా నిరసిస్తున్నారు' అని అన్నారు.కాగా నౌతియాల్ ప్రకటనపై కాంగ్రెస్ మండిపడింది. రాజకీయ లబ్ది కోసం ఒక ఎమ్మెల్యే ఇలా మాట్లాడడం దురదృష్టకరమని పీసీసీ అధ్యక్షుడు కరణ్ మహారా వ్యాఖ్యానించారు. ఒకరి మతం ఆధారంగా తప్పు, ఒప్పును నిర్ణయించలేమని ఆయన అన్నారు. రాజ్యాంగాన్ని అనుసరించి ఎమ్మెల్యేగా ఆమె ప్రమాణం చేశారని గుర్తు చేశారు. మన దేశంలో చట్టం ముందు అందరూ సమానులేనని చెప్పారు. అలాంటప్పుడు మైనారిటీలనే ఎందుకు లక్ష్యంగా చేసుకోవాలని ప్రశ్నించారు.

పీఆర్టీయూటీఎస్ రాష్ట్ర అధ్యక్షులుగా గుండు లక్ష్మణ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



పీఆర్టీయూటీఎస్ రాష్ట్ర అధ్యక్షులుగా గుండు లక్ష్మణ్ ఎన్నికయ్యారు. 33 జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల సమావేశాన్ని ఆదివారం హైదరాబాద్‌లో ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుల్గం దామోదర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. గుండు లక్ష్మణ్‌ను రాష్ట్ర అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆయన గతంలో పీఆర్టీయూటీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా, ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులుగా, ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బి మోహన్‌రెడ్డి, మాజీ అధ్యక్షులు పి వెంకట్‌రెడ్డి, నాయకులు వంగ మహేందర్‌రెడ్డితోపాటు 33 జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హాజరయ్యారు. నూతన అధ్యక్షులుగా ఎన్నికైన గుండు లక్ష్మణ్ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు సేవలందించే అవకాశం తనకు కల్పించినందుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు.

ఆరేండ్లయినా భర్తీ లేదు..

లడఖ్‌లో ఖాళీగా 1,275 గెజిటెడ్ పోస్టులు





లడఖ్ : కేంద్ర ప్రభుత్వ శాఖల్లోనూ..కేంద్ర పాలిత ప్రాంతాల్లోనూ ఉద్యోగాలు భర్తీకి నోచుకోవటంలేదు. ఆరేండ్లయినా.. 1,275 గెజిటెడ్ పోస్టులు ఖాళీగానే ఉన్నాయి. లడఖ్‌ను కేంద్రపాలిత ప్రాంతంగా మార్చినప్పటి నుంచి ఈ పోస్టులను భర్తీ చేయలేదని కేంద్రం పార్లమెంటరీ ప్యానెల్‌కు తెలిపింది.వివిధ విభాగాల్లో మొత్తం 3,596 నాన్-గెజిటెడ్ పోస్టులు కూడా ఖాళీగా ఉన్నాయని కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ మార్చి 10న సమర్పించిన నివేదికలో డిపార్ట్‌మెంట్-సంబంధిత పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఆన్ హెూం వ్యవహారాలకు తెలిపింది.3,172 పోస్టులకు నియామకాలు స్టాఫ్ సెలక్షన్ కమిషన్, అటానమస్ హిల్ డెవలప్‌మెంట్ సబార్డినేట్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్, లేహ్ , కార్గిల్, లడఖ్ పోలీస్ బోర్డు, ఇతర విభాగాల ద్వారా జరిగాయని పేర్కొంది.ఆగస్టు 5, 2019న బీజేపీ నేత ృత్వంలోని కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగంలోని ఆర్టికల్ 370 ప్రకారం జమ్మూ కాశ్మీర్ ప్రత్యేక హెూదాను రద్దు చేసి, రాష్ట్రాన్ని జమ్మూ కాశ్మీర్ , లడఖ్ కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించింది.

దీనితో పాటు.. లడఖ్‌లో శాసనసభ లేకపోవడం వల్ల, లడఖ్ నివాసితులలో వారి భూమి, ప్రక ృతి, వనరులు , జీవనోపాధి గురించి అభద్రతాభావం పెరిగింది . ఈ ప్రాంతం యొక్క సాంస్క ృతిక గుర్తింపు, పెళుసైన పర్యావరణ వ్యవస్థ ప్రమాదంలో పడుతుందనే భయాలు రేకెత్తించాయి.

కేంద్రపాలిత ప్రాంతంలో ఉద్యోగాలు, ఉపాధి అవకాశాల కొరతపై అనేక నిరసనలు జరిగాయి .లడఖ్‌కు రాష్ట్ర హెూదా, దానిని రాజ్యాంగంలోని ఆరవ షెడ్యూల్ కింద చేర్చడం, స్థానికులకు ఉద్యోగ రిజర్వేషన్లు, ఈ ప్రాంతానికి రెండు లోక్‌సభ, ఒక రాజ్యసభ స్థానాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ అక్టోబర్‌లో వాతావరణ కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ నిరవధిక నిరాహార దీక్ష ప్రారంభించారు.రాజ్యాంగంలోని ఆర్టికల్ 244 (షెడ్యూల్డ్ ప్రాంతాలు , గిరిజన ప్రాంతాల పరిపాలన) కింద ఆరవ షెడ్యూల్ భూమికి కొన్ని రక్షణలను , నియమించబడిన గిరిజన ప్రాంతాలలో పౌరులకు నామమాత్రపు స్వయంప్రతిపత్తిని హామీ ఇస్తుంది. లడఖ్‌లో, జనాభాలో 97 శాతం కంటే ఎక్కువ మంది షెడ్యూల్డ్ తెగలకు చెందినవారు ఉన్నారు.రాజ్యాంగ నిబంధనల ప్రకారం కేంద్ర భూభాగాన్ని రక్షించాలనే డిమాండ్లపై డిసెంబర్‌లో లడఖ్ ప్రతినిధులతో చర్చలు తిరిగి ప్రారంభిస్తామని కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ హామీ ఇచ్చిన తర్వాత సోనమ్ తన నిరాహార దీక్షను విరమించారు .

“లడఖ్ సబార్డినేట్ సర్వీసెస్ స్టాఫ్ సెలక్షన్ బోర్డ్” పేరుతో స్టాఫ్ సెలక్షన్ బోర్డును ఏర్పాటు చేసినట్టు మంత్రిత్వ శాఖ పార్లమెంటరీ ప్యానెల్‌కు తెలిపింది.

2025-26 ఆర్థిక సంవత్సరానికి లడఖ్‌కు నిధుల కేటాయింపులు 2024-25లో రూ.5,958 కోట్ల నుంచి రూ.4,692.15 కోట్లకు తగ్గించినట్టు ప్యానెల్ గుర్తించింది.

“బడ్జెట్ కేటాయింపులను తగ్గించడం వల్ల కేంద్రపాలిత ప్రాంతంలో జరుగుతున్న పనులు , పథకాలకు ఆటంకం కలుగుతుందని కమిటీ భావిస్తోంది” అని ఆ ప్యానెల్ పేర్కొంది. “లడఖ్ కేంద్రపాలిత ప్రాంతం తరువాతి దశలో అదనపు నిధులను కోరితే, ఆర్థిక మంత్రిత్వ శాఖతో అదనపు నిధుల అవసరాన్ని సవరించిన అంచనా దశలో ఎంహెచ్‌ఏ కొనసాగించాల్సి ఉంటుందని కమిటీ సిఫారసు చేస్తోంది.” అని ప్యానెల్ నివేదించింది.

డిజిటల్ అరెస్ట్ కుంభకోణాల్లో... భారత్‌కు రెండు వేల కోట్ల నష్టం



న్యూఢిల్లీ : గత మూడేండ్ల కాలంలో దేశంలో డిజిటల్ అరెస్ట్ కుంభకోణాల సంఖ్య పెరిగిపోయింది. మోసగాళ్లు బాధితులకు ఆడియో లేదా వీడియో కాల్స్ చేసి తాము సీబీఐ అధికారులమనో, ఈడీ అధికారులమనో, ఐటీ అధికారులమనో చెప్పి భయపెడుతూ వారి నుంచి సొమ్మును దోచుకుంటున్నారు. 2022లో ఇలాంటి డిజిటల్ అరెస్ట్ కుంభకోణం కేసులు 39,925 నమోదయ్యాయని జాతీయ సైబర్‌క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ (ఎన్‌సీఆర్‌పీ) తెలిపింది. వాటి కారణంగా బాధితులు రూ.91 కోట్లు నష్టపోయారు. అయితే 2024 నాటికి కేసుల సంఖ్య గణనీయంగా పెరిగి 1,23,672కు చేరుకున్నాయి. అంటే 2022లో నమోదైన కేసులతో పోలిస్తే సుమారు మూడు రెట్లు అధికంగా కేసులు నమోదయ్యాయి. గత ఏడాది ఈ కేసుల కారణంగా బాధితులు రూ.1,935.5 కోట్లు...2022లో కంటే 20 రెట్లు అధికంగా...నష్టపోయారు. ప్రస్తుత సంవత్సరం మొదటి రెండు నెలల్లోనే 17,718 కేసులు నమోదయ్యాయి. బాధితులు రూ.210.2 కోట్లు నష్టపోయారు.

ఏం చేయాలి?

ఇలాంటి సందర్భాలలో బాధితులు సాధ్యమైనంత త్వరగా పోలీసులకు ఫిర్యాదు చేయాల్సి ఉంటుంది. ఫిర్యాదు అందగానే వారు ఆ బ్యాంక్ ఖాతాను ఫ్రీజ్ చేయిస్తారు. బదిలీ చేసిన సొమ్మును విత్‌డ్రా చేయకుండా బ్లాక్ చేస్తారు. ఆ తర్వాత ఆ ఖాతా ఎవరిది, ఫోన్ చేసిందెవరు అనే దానిపై ఆరా తీస్తారు. మోసగాళ్లు తమ డిజిటల్ ఫుట్‌ప్రింట్లను చెరిపేసేందుకు ప్రయత్నించినప్పటికీ పోలీసులు పలు కేసుల్లో వారిని గుర్తించి కటకటాల వెనక్కి నెట్టారు.

డిజిటల్ అరెస్ట్ అంటే...

కుంభకోణానికి పాల్పడే వారు తాము ఈడీ లేదా సీబీఐ లేదా ఐటీ అధికారులమని చెబుతూ బాధితులకు వీడియో కాల్ చేస్తారు. మీ పైన లేదా మీ కుటుంబ సభ్యుల పైన మాదక ద్రవ్యాల అక్రమ రవాణా లేదా మనీ లాండరింగ్ కేసులు ఉన్నాయని భయపెడతారు. కేసు నుండి బయటపడాలంటే కొంత డబ్బు చెల్లించుకోవాల్సి ఉంటుందని సలహా ఇస్తారు. ఆన్‌లైన్‌లో సొమ్మును బదిలీ చేయాలని సూచిస్తారు. సమాచారాన్ని ధృవీకరించుకునేందుకు అధికారితో మాట్లాడుకోవచ్చని ఓ ఫోన్ నెంబర్ ఇస్తారు. అది బూటకపు అధికారిది. బాధితుడు ఫోన్ చేయగానే అతను మరింత భయపెడతాడు. వెంటనే డబ్బు చెల్లించాలని ఒత్తిడి తెస్తాడు. ఈ ఒత్తిడి (దీనినే డిజిటల్ అరెస్ట్ అంటున్నారు)ని తట్టుకోలేక చెప్పిన ఖాతాకు డబ్బు పంపారా...అంతే సంగతులు. తర్వాత బాధితుడు ఫోన్ చేసినా ఎవరూ సమాధానం ఇవ్వరు.

ఇందిరా మహిళా శక్తి బజార్‌లో ఉగాది, రంజాన్ ఉత్సవాలు

- 29 వరకు కొనసాగనున్న ప్రత్యేక మేళా

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

హైదరాబాద్‌లోని ఇందిరా మహిళా శక్తి బజార్‌లో సోమవారం నుంచి 29 వరకు ఉగాది, రంజాన్ ఉత్సవాలు జరుగనున్నాయి. ఈ మేరకు హైటెక్ సిటీలోని నైట్ బజార్‌ను రూ.9 కోట్ల రూపాయలతో వందకుపైగా షాపులను రాష్ట్ర ప్రభుత్వం ఆధునీకరించింది. సోమవారం సాయంత్రం ఐదు గంటలకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ ప్రారంభించనున్నారు. ఈ మేరకు సెర్ప్ ఒక ప్రకటన విడుదల చేసింది. మహిళా స్వయం సహాయక సంఘాలు, మహిళా వ్యాపారుల ఉత్పత్తుల ప్రదర్శన, అమ్మకానికి ఇందిరా మహిళా శక్తి బజార్ వేదిక కానున్నది.

లోయలో పడిన ఐఐటీ విద్యార్థులున్న బస్సు..

- పది మందికి గాయాలు

గ్యాంగ్‌టక్: ఐఐటీ విద్యార్థులతో వెళ్తున్న బస్సుపై డ్రైవర్ అదుపుకోల్పోయాడు. దీంతో అది లోయలోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో పది మంది గాయపడ్డారు. వారిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. సిక్కింలోని మంగన్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఐఐటీ ధన్‌బాద్ విద్యార్థులతో వెళ్తున్న బస్సుపై డ్రైవర్ నియంత్రణ కోల్పోయాడు. దారా అటవీ ప్రాంతంలోని పక్షేప్ సమీపంలో ఆ బస్సు ప్రమాదానికి గురైంది. వంద అడుగుల లోతైన లోయలోకి దూసుకెళ్లి బోల్తాపడింది.కాగా, బస్సు ప్రమాదం గురించి తెలిసిన వెంటనే పోలీసులు, భద్రతా సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు. సహాయక చర్యలు చేపట్టారు. ఈ ప్రమాదంలో డ్రైవర్‌తో సహా పది మంది గాయపడినట్టు అధికారులు తెలిపారు. గాయపడిన విద్యార్థుల్లో నలుగురు మహిళలు ఉన్నట్టు చెప్పారు. గాయపడిన వారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉండటంతో గ్యాంగ్‌టక్‌లోని ఆస్పత్రికి తరలించినట్టు వివరించారు. మిగతా విద్యార్థులకు మంగన్‌లోని హాస్పిటల్‌లో చికిత్స అందించినట్టు వెల్లడించారు.

పోస్టల్ ఉద్యమ నేత దాసు కన్నుమూత

విశాఖపట్నం : పోస్టల్ ఉద్యమ నేత, పోస్టల్ ఉద్యోగుల జెఎసి కన్వీనర్, కేంద్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ విశాఖ జిల్లా అధ్యక్షులు ఎస్.దాసు అనారోగ్యంతో విశాఖలోని ఓ ప్రయివేటు ఆస్పత్రిలో ఆదివారం సాయంత్రం కన్నుమూశారు. ఆయనకు ఒక కుమారుడు ఉన్నారు. దాసు ఉద్యోగ సమయంలోనూ, ఉద్యోగ విరమణ అనంతర కాలంలోనూ అనేక పోరాటాలకు నేతృత్వం వహించారు. 1939 నవంబర్ 1న ఉమ్మడి విశాఖ జిల్లాలోని అచ్యుతాపురం మండలం కొండకర్లలో ఆయన జన్మించారు. ప్రాథమిక విద్యాభ్యాసమంతా అక్కడే సాగింది. అనంతరం విశాఖలో చదువును కొనసాగించారు. ఉద్యోగంలో చేరిన తొలినాళ్లలోనే తపాలా శాఖలో ఉద్యమ బాట పట్టారు. 1997లో ఉద్యోగ విరమణ చేశారు. అనంతర కాలంలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగుల ఉద్యమాల్లో ఎత్తిన జెండా దించకుండా పోరుబాటలో నడిచారు. 85 సంవత్సరాల వయసులో కూడా ఆయన ఉద్యమాల్లో పాల్గొనడం అందరికీ ఉత్సాహాన్నిచ్చేది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని పోస్టల్ ఉద్యమ నాయకుల్లో ఒకరిగా ఉన్న ఆయన మృతి పలువురిని కలిచివేసింది. సోమవారం ఉదయం 8 గంటలకు గవర కంచరపాలెంలోని ఆయన ఇంటి వద్ద భౌతికకాయాన్ని ఉంచుతారు. అనంతరం అంత్యక్రియలు జరుగుతాయి.

లష్కరే తోయిబాకు చెందిన మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్ట్ హతం

పెషావర్ : పాకిస్తాన్ కేంద్రంగా జమ్మూకశ్మీర్‌లో ఉగ్ర కార్యకలాపాలు సాగిస్తున్న లష్కరే తోయిబాకు చెందిన మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్ట్ అబు ఖతల్ హతమయ్యాడు. శనివారం రాత్రి పాకిస్తాన్‌లో అతడు హత్యకు గురయ్యాడు.తన గార్డుతో కలిసి జీలం ప్రాంతంలో ప్రయాణిస్తుండగా.. గుర్తు తెలియని వ్యక్తులు కాల్పులు జరిపారు. దుండగులు 15 నుంచి 20 రౌండ్లు కాల్పులు జరపడంతో అబు ఖతల్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. అతడితోపాటు తన భద్రతా గార్డు కూడా ప్రాణాలు కోల్పోగా.. మరో గార్డుకు గాయాలైనట్టు సమాచారం.లష్కరే తోయిబా ఉగ్రవాద సంస్థలో అబు ఖతల్ కీలక వ్యక్తిగా ఉన్నాడు. జమ్మూకాశ్మీర్‌లో చోటుచేసుకున్న పలు దాడుల్లో ఇతడి హస్తం ఉంది. అంతేకాదు, 26/11 బాంబే ఉగ్రదాడుల సూత్రధారి హాఫీజ్ సయూద్‌కు అత్యంత సన్నిహితుడని భద్రతా బలగాలు తెలిపాయి.